12-07Pg1exHMNWJQEBPR:Layout 1 7/12/23 12:10 AM Page 1

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

శ్రీకాకుళం : fb.com/vaartha

PUBLISHED FROM SRIKAKULAM, VISAKHAPATNAM, VIJAYAWADA, HYDERABAD, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM

12-7-2023 బుధవారం సంపుటి : 29 సంచిక : 162, పేజీలు : 10+6 వెల : 6.50

పంచాయతి ఎన్నికల్లో తృణమూల్ జోరు
మహారాష్ట్రలో ఎంటిఎంను ఎత్తుకెళ్లిన దొంగలు 5లో

## పరిశ్రమల్లో 75% ఉద్యోగాలు స్థానికులకే..

● ప్రతి ఆరు నెలలకు కలెక్టర్ నుంచి నివేదిక ● అధికారుల సమగ్ర పర్యవేక్షణ ● నైపుణ్యాభివృద్ధికి రాష్ట్రంలో కొదవలేదు ● శ్రీసిటివద్ద కోకో బటర్, కోకో పౌడర్ ఫ్యాక్టరీ: సిఎం జగన్



**విజయవాడ,జూలై 11,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలోని పరిశ్రమల్లో 75శాతం ఉద్యోగాలు స్దానికులకే చెందాలన్నదే ప్రభుత్వ నిర్ణయమని సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు. ఈ విషయంలో అధికారులు పూర్తి సమగ్ర పర్యవేక్షణ నిర్వహించాలన్నారు. పరిశ్రమల్లో స్థానికులకే ఉద్యోగాలు ఇస్తున్నారో లేదో తెలుసుకునేందుకు జిల్లా కలెక్టర్లు పరిశీలించి ఆరు నెలలకు ఒక పర్యాయం నివేదికలను ప్రభుత్వానికి పంపాలన్నారు. ముఖ్యమంత్రి జగన్ అధ్యక్షతన ఆయన క్యాంపు కార్యాలయంలో స్టేట్ ఇన్వెస్ట్‌మెంట్ ప్రమోషన్ బోర్డు (ఎస్ఐపీబీ) సమావేశం జరిగింది. ఈ సమావేశంలో సిఎం జగన్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఎవ్వరు పరిశ్రమలు పెట్టినా స్దానికులకే ఉద్యోగాలు ఇవ్వాలనే నిబంధన ఇప్పటికే అమలులో ఉందన్నారు. ఇందుకు సంబంధించి చట్టం అమలులోకి తెచ్చామన్నారు. ఇది కచ్చితంగా అమలయ్యే విధంగా జిల్లా కలెక్టర్లు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రైవేటు సహా అన్ని రకాల పరిశ్రమల్లో కూడా 75శాతం ఉద్యోగాలు స్దానికులకే ఇవ్వాలన్నారు.

ఈ చట్టం అమలు విషయంలో అలసత్వం ఉండకూడదన్నారు. ఒక పరిశ్రమ ఏర్పాటు, అది సమర్ధవంతంగా నడవాలంటే ఆ ప్రాంతంలోని ప్రజలు మద్దతు చాలా అవసరమన్నారు. స్థానిక ప్రజల మద్దతుతోనే అది సాధ్యమన్నారు. అందుకనే ఈ ప్రభుత్వం రాగానే చట్టం తీసుకుని వచ్చామన్నారు. ఇప్పటికే ఏర్పాటై ఉన్న, నిర్మాణంలో ఉన్న, రాబోతున్న పరిశ్రమలో 75శాతం ఉద్యోగాలు స్థానికులకే ఇవ్వాలన్నారు. సరిపడా మానవ వనరులు రాష్ట్రంలో ఉన్నాయన్నారు. నైపుణ్యాభివృద్ధికి కొదవ లేదన్నారు. కంపెనీలు ఏవైనా సరే, రైతుల నుంచి పంటల ఉత్పత్తులు కొనుగోలు చేసినప్పుడు కనీస మద్దతు ధరకు కోనుగోలు చేయాల్సిందేన్నారు. ఈ మేరకు అధికారులు తగిన చర్యలు తీసుకోవాలన్నారు.

పరిశ్రమలులో శుద్ధి చేసిన, డీశాలినేషన్ నీటినే వినియోగించుకునేలా చూడాలన్నారు. జనాభా పెరుగుతున్న కొద్దీ తాగునీటికి, వ్యవసాయానికి మంచి నీటి కొరత రాకుండా చూడాలంటే ≫2


సిఎం రమేష్


బండి సంజయ్


సోయం బాపూరావ్


కె. లక్ష్మణ్

## కేంద్ర కేబినెట్ నేడు విస్తరణ?

ఎపి నుంచి సిఎం రమేష్‌కు స్థానం!

తెలంగాణ నుంచి బండి, సోయం, లక్ష్మణ్‌లలో ఒకరికి ఛాన్స్!

పరిశీలనలో జివిఎల్ పేరు కూడా

కేబినెట్ సమావేశం అనంతరం ప్రకటించే అవకాశం

**న్యూఢిల్లీ, జులై 11, ప్రభాతవార్త :** కేంద్ర కేబినెట్ సమావేశం మంగళవారం ప్రధాన మంత్రి నరేంద్రమోడి అధ్యక్షతన జరుగుతుంది. బుధవారం నుంచి మోడీ విదేశీ పర్యటనకు వెళ్లనున్న దృష్ట్యా మంత్రివర్గాన్ని పునర్వ్యవస్థీకరణ జరుగుతుందని గత కొన్ని రోజులుగా ప్రచారం జరుగుతోంది. 2021 జులై 7వ తేదీన జావదేకర్, రవిశంకర్ ప్రసాద్ సహా 1మంది మంత్రులును తొలగించి 36 మందికి స్థానంకల్పించారు. అప్పటి నుంచి మంత్రి వర్గంలో ఎటువంటి మార్పులు ≫2



జగ్గయ్యపేట ప్రభుత్వవైద్యశాలలోని అదనపు భవన నిర్మాణ సదుపాయాలను ప్రారంభించి శిలాఫలకం ఆవిష్కరిస్తున్న ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజని, ప్రభుత్వవిప్ సామినేని ఉదయభాను

## పేదలకు నాణ్యమైన చికిత్సలు

### గ్రామస్థాయినుంచి కార్పొరేట్ స్థాయి ఉచిత వైద్యం అందిస్తున్నాం: మంత్రి రజని

**జగ్గయ్యపేట, జులై 11, ప్రభాతవార్త :** పేదరికంతో ఇబ్బందులు పడే కుటుంబాలను ఆదుకుంటూ ప్రభుత్వాసుపత్రుల్లో నిరుపేదలకు నాణ్యమైన వైద్యసేవలు అందిస్తున్నామని, గ్రామస్థాయి నుండి కార్పొరేట్ స్థాయి ఉచిత వైద్యం ఆంధ్రప్రదేశ్‌లో అందుబాటులో ఉందని వైద్యఆరోగ్యశాఖ మంత్రి విడుదల రజని అన్నారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంలో మంగళవారం ఎంఎల్ఏ-ప్రభుత్వవిప్ సామినేని ఉదయభాను ఆధ్వర్యంలో మంత్రి విడదల రజని పలు అభివృద్ధి పనులను ప్రారంభించారు. జగ్గయ్యపేట ప్రభుత్వ వైద్యశాలలో రూ.3 కోట్ల నాబార్డ్ నిధులతో నిర్మించిన 50 పడకల సామాజిక ఆరోగ్య కేంద్రం ఆసుపత్రిభవనాన్ని, కొల్లా కాంప్లెక్స్ మిట్ట ≫2



## అర్చకులకు వేతనాలు పెంపు

### డి.సిఎం సత్యనారాయణ

**విజయవాడ, జులై11,ప్రభాతవార్తప్రతినిధి:** ఎపి ప్రభుత్వం దేవాలయాల అర్చకులకు శుభవార్త తెలిపింది. అర్చకులకు ఇకపై రూ.10వేల వేతనం ఇవ్వాలని నిర్ణయించింది. పలు దేవాలయాల అర్చకులు ప్రస్తుతం రూ.10వేల లోపు నేల వేతనాన్ని ఇస్తున్నారు. ప్రభుత్వ తాజా నిర్ణయంతో వారందరికి ఇక నెలకు రూ.10వేల వేతనాన్ని ఇస్తారు. రాష్ట్ర ఉపముఖ్యమంత్రి (దేవాదాయ శాఖ) కొట్టు సత్యనారాయణ ఈ విషయాన్ని మంగళవారం మీడియా సమావేశంలో వెల్లడించారు. అర్చకు ≫2

## పెళ్లింట పెను విషాదం

## సాగర్ కాలువలోకి దూసుకెళ్లిన బస్సు

ఏడుగురు దుర్మరణం

పలువురికి తీవ్రగాయాలు

ప్రకాశంజిల్లా పొదిలివద్ద ఘటన

సిఎం జగన్ దిగ్భ్రాంతి

రూ. 10 లక్షల పరిహారం ప్రకటన

**ప్రభాతవార్తప్రతినిధి, ఒంగోలు:** బంధువుల సందడితో కళకళలాడిన ఆ ఇంట్లో ఒక్కసారిగా విషాధం రాజ్యమేలింది. వివాహ వేడుకలు పూర్తి అయిన ఆ మధుర స్మృతులను తలచుకుంటూ ఉత్సాహంగా జరిగే విందు వేడుకల్లో పాల్గొనేందుకు బంధుమిత్రులతో ఇంద్ర బస్సులో కాకినాడకు బయలుదేరిన వారికి 20నిమిషాలకే ప్రమాద రూపంలో మృత్యువు దూసుకొచ్చింది. కళ్లుమూసి కళ్లు తెరిచే లోపే ఏడు ప్రాణాలు అనంత వాయువులో కలిసిపోయాయి. దర్శి కాలువ సమీపంలో ఒక్కసారిగా పెద్దశబ్దం రావడంతో అందులో ప్రయాణిస్తున్న వారు ఏమి జరిగిందో అర్థం కాక పెద్దగా కేకలు వేస్తున్నా పట్టించుకున్న వారే కరువయ్యారు.

ఎట్టకేలకు స్థానికులు ఆకేకలను గమనించి క్షతగాత్రులను రక్షించే ప్రయత్నంచేశారు. ఈ లోపు పోలీసులకు సమాచారం ఇచ్చారు. పోలీసులు, అధికారులు అక్కడకు చేరుకుని ప్రణాలను పణంగా పెట్టి ముమ్మరంగా సహాయక చర్యలు చేపట్టారు. సమాచారం తెలుసుకున్న బంధుమిత్రుల రోదనలు మిన్నంటాయి. స్థానిక ఎన్జీవోస్ కాలనీకిచెందిన శివరాజిదిన్, రామతునీసాకు చెందిన షేక్ ఫాతిమా మొహరన్, కాకినాడకు చెందిన ≫2



కాలువలో పడిన బస్సు

## ఇడి డైరెక్టర్ మిశ్రాకు 31తో ఉద్వాసన!

### 'సుప్రీం' సంచలన ఆదేశం

**న్యూఢిల్లీ, జులై 11:** దేశవ్యాప్తంగా విపక్షాల్ని కేంద్రం ఇడి సాయంతో టార్గెట్ చేస్తోందని ఆరోపణలు వెల్లువెత్తుతున్నవేళ సుప్రీంకోర్టు మంగళవారం సంచలన తీర్పు ఇచ్చింది. ఇడి డైరెక్టర్ ఎస్కే మిశ్రా పదవీ కాలం పొడిగిస్తూ కేంద్రం తాజాగా జారీచేసిన ఉత్తర్వుల్ని సుప్రీంకోర్టు రద్దు చేసింది. చట్టప్రకారం ఇది చెల్లదని స్పష్టం చేసింది. ఇది 2021లో తాము ఇచ్చిన తీర్పును ఉల్లంఘించేలా ఉందని తెలిపింది. జులై 31లోగా మిశ్రాతో రాజీనామా చేయించాలని కేంద్రాన్ని ఆదేశించింది. కేంద్ర ప్రభుత్వం దర్యాప్తు సంస్థ అయిన ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ మనీలాండరింగ్ కేసుల్ని ప్రధానంగా దర్యాప్తు చేస్తోంది. ≫2

## రూ.4 కోట్లకు కుచ్చు టోపీ

విశాఖలో మరో వైట్ కాలర్ మోసం

షేర్ మార్కెట్‌లో పెట్టుబడులు పేరిట టోకరా

కుటుంబ సభ్యులతో పరారైన

ఛాయిస్ స్టాక్ ఎండీ రాహుల్ సింగ్

పోలీసులను ఆశ్రయించిన

19 మంది బాధితులు

**విశాఖ క్రైమ్, జులై 11, ప్రభాతవార్త:** కొన్నేళ్ల క్రితం వరకు దోపిడీలు, దొంగతనాలు, బ్యాంకు లూటీలు తదితర నేరాలు భారీ స్థాయిలో జరిగేవి. టెక్నాలజీ పెరగడం, కమ్యూనికేషన్ వ్యవస్థ విస్తరించడంతో దోపిడీ గ్యాంగ్‌లు రూట్‌మార్చి ఆర్థిక నేరాల ద్వారా కోట్ల రూపాయలను సునాయసంగా కొట్టేస్తున్నాయి. తాజాగా విశాఖలో మరో వైట్ కాలర్ మోసం బయటపడింది. షేర్ మార్కెట్‌లో పెట్టుబడులు పెడితే తక్కువ సమయంలోనే అధిక లాభాలొస్తాయంటూ ఓ వ్యక్తి జనాల్ని మభ్యపెట్టి ఏకంగా రూ. 4 కోట్ల వరకు కుచ్చుటోపీ పెట్టాడు. దీంతో బాధితులు పోలీసుల్ని ఆశ్రయించారు. వివరాలిలా ఉన్నాయి. నగరంలోని సత్యం జంక్షన్‌లో 'ఈక్విటీ నాక్స్' పేరిట జార్ఖండ్‌కు చెందిన రాహుల్ సింగ్(45) అనే వ్యక్తి స్టాక్ మార్కెట్ కార్యాలయాన్ని తెరిచాడు. షేర్ల కొనుగోలు విక్రయాల ద్వారా తాను సంపాదిస్తున్నానని అందర్నీ నమ్మించాడు. అంతేనా విశాఖలోని ప్రముఖ వ్యాపారులంతా గ్రూపుగా ఉన్న 'బిజినెస్ నెట్‌వర్క్' ఇంటర్నేషనల్ (బీఎన్ఐ) పెద్దల్ని పరిచయం చేసుకున్నాడు. తనతో వ్యాపారం చేస్తే నెలనెలా పెట్టుబడి కంటే అధికమొత్తంలో డబ్బు సంపాదించవచ్చని ప్రకటించుకున్నాడు. ఇలా అందరి నమ్మకాన్ని సంపాదించి ఒక్కొక్కరి నుంచి రూ.30వేలు, రూ50 వేలు ≫2

## త్రిసభ్య ధర్మాసనానికి ఆర్-5 జోన్ కేసులు విచారణ

**విజయవాడ,జూలై11,ప్రభాతవార్తప్రతినిధి:** రాజధాని అమరావతిలో ఇతర ప్రాంతాల వారికి ఇళ్ల స్థలాలు కేటాయించేందుకు ఏర్పాటు చేసిన ఆర్-5 జోన్ అంశంపై మంగళవారం హైకోర్టులో విచారణ జరిగింది. రాజధాని అంశాల కేసులను విడదీసి ఆర్-5 జోన్ పిటిషన్లుపైనే విచారించాలని ఉన్నత న్యాయస్థానం నిర్ణయించింది. ఈ కేసులకు సంబంధించి విచారణను త్రిసభ్య ధర్మాసనానికి హైకోర్టు అప్పగించింది. పట్టాల పంపిణికి మాత్రమే సుప్రీంకోర్టు అనుమతించిందా? లేదా ఇక ఇళ్ల నిర్మాణాలకు అనుమతిచ్చిందా అనే దానిపై స్పష్టత ఇస్తూ వివరాలను తమ ముందు ఉంచాలని ఈనెల 5న జరిగినవిచారణలో ధర్మాసనం ఆదేశించింది. ఈ మేరకు వ్యక్తిగత హోదాలో ప్రతివాదులుగా ఉన్న పురపాలక శాఖ ప్రధాన కార్యదర్శి వై. శ్రీలక్ష్మితో పాటు అధికారులకు నోటీసులు జారీ చేసింది. రాజధాని కేసులతో ముడిపెట్టకుండా కేవలం ఆర్-5 జోన్ల పిటిషన్లు విచారణ చేయాలని పిటిషనర్లు తరపు న్యాయవాది కోరారు. అందుకు న్యాయమూర్తులు సమ్మతిస్తూ తదుపరి విచారణను ఈ నెల 17కి వాయిదా వేసారు. ఆర్-5 జోన్‌లో వేల సంఖ్యలో పేదలకు ఇళ్ల స్దలాలను కేటాయించింది. అక్కడ పేదలకు ఇళ్ల స్దలాలు ఇవ్వొద్దని కోరుతూ విపక్షాలకు చెందిన కార్యకర్తలు, అమరావతి రైతు ఉద్యమనేతల్లో కొందరు హైకోర్టును ఆశ్రయించారు. ఇక్కడ ఇళ్ల పంపిణీపై మధ్యాంతర స్టే ఇవ్వాలని కోర్టును కోరారు. అందుకు హైకోర్టు నిరాకరించడంతో సుప్రీంకోర్టును ≫2



12-07Pg2exHMNWJQE:Layout 1 7/12/23 12:11 AM Page 1





జీఎస్టీ మండలి 50వ సమావేశం సందర్భంగా న్యూఢిల్లీలో మంగళవారం కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, అధికారులు

# పేదలకు నాణ్యమైన చికిత్సలు

గూడెం వద్ద రెండు అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్లను మంత్రి రజని ప్రారంభించారు. సామాజిక ఆరోగ్య కేంద్రంలో అత్యవసర విభాగం, మైనర్ ఓటి డెంటల్ ఇంజక్షన్ సర్జికల్ వార్డు, ఆర్థోపెడిక్ ఓపి, జనరల్ మెయిల్, ఇసిజి అల్ట్రాసౌండ్‌ల్యాబ్, సర్జికల్ ఓపి తదితర విభాగాలను మంత్రి రజని, ప్రభుత్వవిప్ సామినేని ఉదయభాను, జిల్లా కలెక్టర్ ఢిల్లీరావు ప్రారంభించారు. అనంతరం ప్రభుత్వవైద్యశాల ప్రవేశద్వారం వద్ద కోదాడ రహదారిపై ఏర్పాటుచేసిన సభకు ప్రభుత్వవిప్ ఉదయభాను అధ్యక్షత వహించారు. సభలో మంత్రి ప్రసంగిస్తూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి పాలనలో విద్య, వైద్య రంగాలకు ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యతనిస్తుందన్నారు. గ్రామస్థాయి నుండి ఫ్యామిలీ ఫిజీషియన్ ద్వారా పేదలకు వైద్యసేవలను అందజేయటంతో పాటు ఉండి ప్రతి పేదవానికి ఆరోగ్య సేవలు అందించడం జరుగుతుందన్నారు.

**కోట్ల నిధులతో అభివృద్ధి పనులు : ప్రభుత్వవిప్ ఉదయభాను**

సభాధ్యక్షులు ప్రభుత్వవిప్ ఉదయభాను మాట్లాడుతూ జగ్గయ్యపేట నియోజకవర్గాన్ని అభివృద్ధిపథంలో నడిపిస్తున్నామని, పట్టణంలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్ (ప్రభుత్వవైద్యశాల)లో రూ.3 కోట్లతో నిర్మించిన అదనపు భవన నిర్మాణాలను, 30 పడకలను 50 పడకలకు విస్తరించటం, రూ.90 లక్షల వంతున నిధులతో నిర్మించిన రెండు అర్బన్ హెల్త్ సెంటర్లను మంత్రి రజని చేతుల మీదుగా ప్రారంభించుకోవటం జరిగిందన్నారు. టిడ్కో ఇండ్లను లబ్ధిదారులకు అందించేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఇందుకు జిల్లా కలెక్టర్ ఢిల్లీరావు పూర్తి సహాయ సహకారాలను అందిస్తూ త్వరితగతిన కోర్టు కేసుల పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నారన్నారు.

# ఇడి డైరెక్టర్ మిశ్రాకు 31తో ఉద్వాసన

ఇడి ప్రధానంగా విపక్షాల్ని టార్గెట్ చేస్తూ వరుసగా కేసులు నమోదు చేయడం, అరెస్టు చేయడం చేస్తోందని విపక్షాలు సుప్రీంకోర్టును కూడా ఆశ్రయించాయి. ఈ నేపథ్యంలో ఈడీ పరిధిపై విచారణ జరిపిన సుప్రీంకోర్టు, ఆయాన పిటిషన్లను తోసిపుచ్చింది. దీనిపై విపక్షాల పోరాటం కొనసాగుతూనే ఉంది. ఇలాంటి తరుణంలో కేంద్రం ఈడీ డైరెక్టర్ ఎస్కే మిశ్రా పదవీకాలం పొడిగిస్తూఇచ్చిన ఆదేశాలు వివాదాస్పదం అయ్యాయి. మరోవైపు విచారణ సందర్భంగా కేంద్రం ఫైనాన్షియల్ యాక్షన్ టాస్క్‌ఫోర్స్ ఆర్థిక అక్రమాలపై సమక్ష నిర్వహిస్తున్న వేళ వెంటనే ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ చీఫ్‌ను పదవి నుంచి తప్పిస్తే సమస్యలు వస్తాయని అభ్యంతరం తెలిపింది. దీనిని పరిగణనలోకి తీసుకున్న సుప్రీంకోర్టు ఆయన్ను ఈ నెల 31 వరకూ పదవిలో కొనసాగించేందుకు అభ్యంతరం లేదని పేర్కొంది. ఆలోపు మరో అధికారిని ఈడీ చీఫ్‌గా ఎంపిక చేయాలని సూచించింది. వాస్తవానికి 2018 నవంబర్‌లో మిశ్రా ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ చీఫ్‌గా నియమితులయ్యారు. రెండేళ్ల తర్వాత ఆయన 60 యేళ్లు పూర్తికావడంతో పదవీ విరమణ చేయాల్సి ఉంమది. కానీ 2020 నవంబర్‌లో కేంద్రం ఆయన పదవీకాలం పొడిగించింది.

# 75% ఉద్యోగాలు స్థానికులకే..

డీశాలినేషన్ లాంటి ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా లభ్యమయ్యే నీటిని పరిశ్రమలకు ఇవ్వడంపై తగిన చర్యలు తీసుకోవాలన్నారు.ఇక్కడి ఆధారిత విధానాలతో ముందుకు సాగాలన్నారు. వైఎస్సార్ కడప జిల్లా వేంపల్లె మండలం ఆకోకొనగారి,బక్కన్న వారి పల్లె వద్ద 1500 మెగావాట్ల హైడ్రోస్టోరేజ్ పవర్ ప్రాజెక్టును జెఎస్‌డబ్ల్యు నియో ఎనర్జీ లిమిటెడ్ పెట్టేందుకు ఎస్ఐపీబీ సమావేశం ఆమోదం తెలిపింది. డిసెంబరు 2024లో పనులు ప్రారంభానికి చర్యలు తీసుకోవాలన్నారు.ఏడాదికి దీని ఉత్పత్తి లక్ష్యం 3314.93 మిలియన్ కరెంటుగా తీసుకున్నారు.దాదాపు 1500 మందికి ఉద్యోగావకాశాలు కల్పిస్తారు.నంద్యాల జిల్లా కొటపాడులో సోలార్, అనంతపురం జిల్లా బోయల ఉప్పులూరు, నంద్యాల వైఎస్సార్ జిల్లాలో ప్రాజెక్టులు ఏర్పాటు చేస్తున్నారు.హీరో ఫ్యూచర్ ఎనర్జీస్ అనుబంధ సంస్థ క్లీన్ రెన్యూవల్ ఎనర్జీ ప్రాజెక్టు ఏర్పాటవుతుంది.225 మెగావాట్ల సోలార్, 150 మెగా వాట్ల విండ్ పవర్ ఉత్పత్తికి రూ.2450 కోట్లు పెట్టుబడి పెడతారు.ఈ పనులు అక్టోబరు 2023లో పనులు ప్రారంభమవుతాయి.చివరి దశ 2025 అక్టోబరు నాటికి పూర్తి చేయాలన్నది లక్ష్యం.ఇందుకు సమావేశం ఆమోదం తెలిపింది.విశాఖ జిల్లా అన్నవరంలో మే ఫెయిర్ హోటళ్లు, రిసార్ట్‌లకు రూ.525 కోట్లు పెట్టుబడులు,తద్వారా 750 మందికి ప్రత్యక్షంగా,1000మందికి పరోక్షంగా ఉద్యోగాలు నిర్మిస్తారు.నాలుగేళ్లలో ఈ ప్రాజెక్టు పూర్తవుతుంది.ఇందులో కన్వెన్షన్ సెంటర్,250 హోటల్ గదులు, మిని గోల్ఫ్ కోర్సు,షాపింగ్ మాల్ విల్లాలు ఏర్పాటు చేస్తారు..తిరుపతి పేరూరు వద్ద రూ.218 కోట్లతో హయత్ ఇంటర్నేషనల్ హోటళ్లను ఏర్పాటు చేస్తారు.ఇందులో 260 మందికి ఉద్యోగాలు లభిస్తాయి,విశాఖ పట్టణం జిల్లా అచ్యుతాపురం సమీపంలోని కృష్ణపాలెం వద్ద హిందుస్తాన్ కోకాకోలా బెవరేజెస్ ప్రైవేటు లిమిటెడ్ కంపెనీ రూ.1200 కోట్లు పెట్టుబడి పెడతారు.దీని ద్వారా ప్రత్యక్షంగా, పరోక్షంగా 1800ల మందికి ఉద్యోగావకాశాలు లభిస్తాయి.తిరుపతి జిల్లా వరదాయపాలెం మండలం కువ్వకోలి వద్ద సీసీఎల్‌ఫుడ్, బెవరేజెస్ లిమిటెడ్ కంపెనీని రూ.400కోట్లు పెట్టుబడి పెడతారు.దీని ద్వారా పరోక్షంగా,పరోక్షంగా 950 మంది ఉద్యోగావకాశాలు లభిస్తాయి. నెల్లూరు జిల్లా కృష్ణపట్టణం సమీపంలో గోకుల్ ఆగ్రో రిసోర్స్ లిమిటెడ్ కంపెనీతో ఎడిబుల్ ఆయిల్ తయారీ ఫ్యాక్టరీని రూ.250కోట్లు పెట్టుబడితో పెడతారు.రోజుకు 1400 టన్నుల ఉత్పత్తి ఇక్కడ జరుగుతుంది.2500మంది రైతులకు ఉపయోగం కలుగుతుంది. ప్రత్యక్షంగా 350 మందికి,850మందికి పరోక్షంగా ఉద్యోవకాశాలు లభిస్తాయి,తిరుపతి జిల్లా శ్రీసిటీ వద్ద కోకో బటర్, కోకో పౌడర్, కోకో మాస్ తయారీ ఫ్యాక్టరీ ఏర్పాటు చేస్తారు.ఈ పరిశ్రమ ఉత్పత్తి లక్ష్యం ఏడాదికి 40వేల టన్నులు,రూ.168కోట్లు పెట్టుబడిని ఇందుకోసం పెడతారు.250మందికి ప్రత్యక్షంగాను,800మందికి పరోక్షంగా ఉద్యోగాలు లభిస్తాయి,ఈ ప్రతిపాదనల న్నింటిని స్టేట్ ఇన్వెస్ట్‌మెంట్ ప్రమోషన్ బోర్డు(ఎస్ఐపీబీ) సమావేశం ఆమోదించింది.ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు,మంత్రులు గుడివాడ అమర్నాథ్,ఆర్కె రోజా,ఆదిమూలపు సురేష్,కాకాణి గోవర్ధన్‌రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కెఎస్ జవహర్‌రెడ్డి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# కాలువలోకి దూసుకెళ్లిన బస్సు

మహ్మద్ అబ్దుల్ షరీఫ్‌కు ఈనెల 9వ తేదీన పొదిలిలోని ఓ కళ్యాణ మండపంలో వివాహం జరిపారు. అయితే కాకినాడలో పెండ్లి కుమారుడి ఇంటి వద్ద ఇచ్చే విందు కార్యక్రమానికి ఒంగోలు డిపో నుంచి ఆర్టీసీ బస్సును అద్దెకు తీసుకుని సోమవారం రాత్రి బంధుమిత్రులతో కాకినాడకు బయలుదేరారు. పొదిలి నుంచి బయలు దేరిన 20 నిమిషాలకే ప్రమాద రూపంలో ఆ వాహనాన్ని మృత్యువు దూసుకొచ్చింది. ఈ ప్రమాదంలో అబ్దుల్ ఆజీజ్(65), అబ్దుల్ హాని(60), షేక్ రబీజా(48), ముల్లా నూర్జహాన్(48), ముల్లా జానిబేగం (65), షేక్ షబీనా(35), షేక్ హీనా(6)లు అక్కడికక్కడే మృతి చెందారు. వీరితో పాటు 18మందికి తీవ్రగాయాలు కాగా ప్రథమచికిత్స అనంతరం ఒంగోలు ఆసుపత్రికి తరలించారు. మరో ఆరుగురికి స్వల్ప గాయాలు అయ్యాయి. దర్శి వైద్యశాలలో చికిత్స నిర్వహిస్తున్నారు. జిల్లా కలెక్టర్ దినేష్‌కుమార్, జిల్లా ఎస్పీ మలికాగర్గ్, ట్రైనింగ్ ఐపీఎస్ సురానా, జడ్పీ చైర్మన్ బూచేపల్లి వెంకాయమ్మ, మార్కాపురం ఎమ్మెల్యే కే.నాగార్జునరెడ్డి, మార్కాపురం మాజీ ఎమ్మెల్యే, వైసీపీ జిల్లా అధ్యక్షులు జంకె వెంకటరెడ్డి, దర్శి మాజీ ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాదరెడ్డి, ఇతర ప్రజాప్రతినిధులు, జిల్లా స్థాయి అధికారులు కూడా ప్రమాద స్థలాన్ని పరిశీలించి బాధితులను పరామర్శించారు.

ఈ ప్రమాదంలో చనిపోయిన ప్రతి వ్యక్తికి రూ.10లక్షలు చొప్పున వారి కుటుంబానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నష్టపరిహారం ప్రకటించినట్లు కలెక్టర్ తెలిపారు. అదే విధంగా తీవ్రంగా గాయపడిన వారికి రూ.2లక్షలు, స్వల్పంగా గాయపడిన వారికి రూ.50వేలు చొప్పున ఇస్తామన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెంట టీడీసీ సుశీల, డీసీహెచ్ఎస్ ఎస్ఎన్‌మూర్తి, ఆర్టీసీ ఆర్ఎం సుధాకర్, డీర్‌డీఏ, మెప్మా పీడీ రవికుమార్ తదితర అధికారులు ఉన్నారు.



మంగళవారం హరిద్వార్‌లో శివభక్తులు గంగనుంచి పవిత్ర జలాలను తీసుకువెళ్తున్న దృశ్యం

# రూ.4 కోట్లకు కుచ్చు టోపీ

చొప్పున పెట్టుబడులుగా తీసుకొన్నాడు. అధిక లాభాలొస్తే నిర్ణీత మొత్తమే ఇస్తానని, నష్టం వస్తే మాత్రం ఇబ్బంది లేకుండా తానే పూడ్చేస్తానని రాహుల్ సింగ్ చెప్పుకొచ్చేవాడు. ఇలా ఏడాది పాటు లాభాలు చూపిస్తూ రావడంతో చాలా మందే ఆయనకు పెట్టుబడి పెట్టేందుకు ముందుకొచ్చారు. తన తండ్రి, బావ, తానూ నేవీలో ఉద్యోగం చేరి రిటైరయ్యామని, తన భార్య తరఫు వారంతా జార్ఖండ్‌లో అధికార పార్టీ నేతలేనని, తాను నగరంలోని ప్రముఖ విద్యా సంస్థలో గెస్ట్ లెక్చరర్‌గా పని చేస్తున్నానంటూ రాహుల్ చెప్పేవాడు. కానీ గత రెండు నెలలుగా ఫోన్ సరిగా ఎత్తక పోవడం, క్లాసులకెళ్లాలని చెబుతుండడం, ఆయన కార్యాలయ సిబ్బంది కూడా సరిగా సమాధానం చెప్పకపోవడంతో అనుమానం వచ్చి బాధితులు ఆరా తీయగా, కుటుంబ సభ్యులతో కలిసి పరారైపోయాడని తేలింది.

**కోల్‌కటా వెళ్లి వస్తానని...**

గత నెల 16వ తేదీన షేర్ మార్కెట్ పనిమీద కోల్‌కటా వెళ్లి వస్తానని చెప్పి వెళ్లిన రాహుల్ సింగ్ ఇప్పటివరకు తిరిగి విశాఖ నగరానికి రాలేదు. ఎన్నిసార్లు ఫోన్ చేసినా సెల్ స్విచ్ ఆఫ్ వస్తుంది. నగరంలోని పంజాబ్ హోటల్ జంక్షన్ దారి జ్యోతి నగర్ ప్రాంతంలో నివాసముంటున్న అపార్ట్‌మెంట్ ప్లాట్‌కు తాళాలు వేసి అతడి భార్య జార్ఖండ్ వెళ్లిపోవడం జరిగింది. ఆఫీసుకు కూడా తాళాలు వేసి ఉండడంతో చేసేదేమీ లేక బాధితులంతా పోలీసులను ఆశ్రయించారు. సోమవారం ఉదయం పోలీసు సమావేశం మందిరంలో జరిగిన స్పందన కార్యక్రమంలో డిసిపి క్రైమ్ జి.నాగన్న కలిసి ఫిర్యాదు చేశారు. ఆ తర్వాత ఎంవిపి పోలీసులను కలిసి బాధితులంతా తమ గోడును విలపించారు. ఈ సంఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# మృతుల కుటుంబాలకు ఆర్టీసీ రూ.5లక్షల నష్టపరిహారం

**విజయవాడ,జూలై11, ప్రభాతవార్తప్రతినిధి:** ప్రకాశం జిల్లా దర్శిలో జరిగిన ఆర్టీసీ బస్సు ప్రమాదంపై ఏపీ సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేసారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సంతాపం తెలియజేసారు.ఈ ఘటనలో ఏడుగురు ప్రాణాలు కోల్పోయారు. పలువురు గాయపడ్డారు.ఈ ఘటనలో గాయపడ్డ వారికి మెరుగైన వైద్యసేవలు అందించాలని సీఎం జగన్ ఆదేశించారు.మృతుల కుటుంబాలకు ప్రభుత్వం తోడుగా ఉంటుందని సిఎం జగన్మోహన రెడ్డి భరోసా ఇచ్చారు.మృతుల కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియో,క్షతగాత్రులకు నష్ట పరిహారం అందజేత ఇతర సహాయ చర్యలకు ప్రకాశం జిల్లా కలెక్టరు సీఎం జగన్ ఆదేశాలు జారీ చేసారు. సీఎం జగన్ ఆదేశా లకు అనుగుణంగా ఈ ప్రమాదం మృతి చెందిన వారి కుటుంబాలకు ఏపీఎస్‌ఆర్టీసీ ద్వారా ఒక్కో కుటుంబానికి రూ.అయిదులక్షల ఎక్స్‌గ్రేషియోను చెల్లిస్తోంది. బస్సు ప్రమాద ఘటనపై విపక్షనేత చంద్రబాబు, నారా లోకేష్, బిజెపి రాష్ట్ర అధ్యక్షు రాలు దగ్గుబాటి పురంద్రేశ్వరి, జనసేన అధ్యక్షుడు పవన్ కల్యాణ్‌లు విచారంవ్యక్తం చేసారు.

SINGAM KUIL GREEN TUESDAY
DrawDate on:11/07/23

DAY - SINGAM SERIES Dr No:195
1st Prize Rs.100000/- 475732
2nd Prize Rs.7000/- 16057
3rd Prize Rs.3500/-
02596 05848 32722 37375 45345
64380 71386 77189 90808 98059
4th Prize Rs.200/-
0070 2666 4759 6403 7407 7877 8287
8511 8659 9901
5th Prize Rs.100/-
0187 0299 0527 2895 3358 3489 3755
5736 6643 8476
6th Prize Rs.50/-
0125 1750 3337 4278 5385 6808 8559
0295 1787 3399 4281 5395 6856 8583
0323 2022 3476 4530 5511 6967 9025
0516 2152 3482 4554 5671 7068 9030
0546 2271 3512 4589 5810 7072 9044
0752 2333 3577 4629 5918 7376 9070
0971 2434 3600 4632 6044 7399 9246
1206 2447 3634 4740 6045 7641 9577
1233 2497 3699 4825 6207 7796 9869
1357 2789 3710 5123 6251 8021 9918
1448 2914 3784 5139 6267 8087
1478 2935 3797 5157 6272 8134
1621 2946 3856 5163 6630 8150
1703 3113 3971 5219 6677 8258
1716 3141 4033 5332 6767 8399

DAY - KUIL SERIES Dr No:195
1st Prize Rs.100000/- 359819
2nd Prize Rs.7000/- 82838
3rd Prize Rs.3500/-
10525 17167 28580 38820 45996
71158 86664 90312 92930 95826
4th Prize Rs.200/-
0267 0426 1798 2421 5823 7496 7808
7899 8497 8681
5th Prize Rs.100/-
1182 2702 3371 3598 4087 4160 5655
7638 8985 9036
6th Prize Rs.50/-
0124 1318 2828 4083 6154 7626 8930
0140 1381 2908 4347 6247 7628 8964
0228 1441 2953 4412 6324 7774 9041
0368 1452 2979 4503 6391 7784 9124
0439 1648 3178 4545 6404 7868 9274
0617 1731 3306 4569 6423 8056 9380
0639 1944 3548 4608 6511 8089 9459
0664 2127 3668 5016 6550 8316 9570
0700 2204 3750 5108 6604 8348 9713
0835 2247 3804 5163 6621 8515 9875
0843 2292 3813 5367 6668 8534
0880 2446 3876 5422 6770 8602
0979 2639 3877 5735 6898 8618
1006 2681 3913 5810 7017 8722
1108 2730 3924 6034 7290 8909

ROSA DEAR SUPER TUESDAY
DrawDate on:11/07/23

DAY - ROSA SERIES Dr No:195
1st Prize Rs.100000/- 263585
2nd Prize Rs.7000/- 21784
3rd Prize Rs.3500/-
00216 02174 05373 10413 12603
23817 35625 40269 48393 85339
4th Prize Rs.200/-
0646 2892 2970 4369 4510 4956 6007
6595 6649 8905
5th Prize Rs.100/-
1033 2565 3094 6185 6807 7566 8260
8452 8972 9312
6th Prize Rs.50/-
0040 1343 2670 4327 6165 7170 8963
0092 1421 2690 4382 6234 7500 9275
0103 1513 2708 4423 6272 7529 9284
0108 1653 2800 4597 6274 7531 9297
0172 1683 2805 4603 6281 7649 9453
0187 1715 3273 4625 6312 7702 9454
0429 1760 3458 4650 6396 7714 9582
0487 2020 3499 4829 6490 7900 9697
0514 2043 3599 4960 6623 8017 9840
0600 2054 3601 4994 6675 8072 9981
0630 2129 3693 5171 6823 8301
0665 2179 3697 5176 6847 8382
1024 2196 3815 5329 6928 8444
1277 2503 4109 6041 7074 8733
1330 2666 4257 6141 7154 8935

DAY - DEAR SERIES Dr No:195
1st Prize Rs.100000/- 762247
2nd Prize Rs.7000/- 66844
3rd Prize Rs.3500/-
01026 14299 24632 27943 28973
40395 51865 64404 77397 81307
4th Prize Rs.200/-
0249 0284 1209 2994 3265 4292 5666
7428 7531 7948
5th Prize Rs.100/-
0590 2384 2618 2958 3667 4177 4770
5372 7333 7349
6th Prize Rs.50/-
0016 1395 2943 4542 6207 7277 8454
0085 1517 2962 5097 6216 7319 8491
0243 1558 2996 5140 6229 7376 8774
0535 1665 3021 5183 6459 7455 9112
0613 1694 3107 5335 6462 7465 9172
0615 1863 3263 5346 6658 7502 9177
0700 1874 3544 5367 6662 7541 9653
0705 2075 3839 5407 6684 7653 9719
0806 2094 3846 5500 6963 7823 9856
0851 2153 3992 5585 6988 7889 9892
0946 2397 4008 5691 7019 7902
0970 2448 4118 5978 7044 8241
0971 2554 4215 6017 7148 8279
0977 2708 4367 6048 7234 8298
1301 2869 4539 6082 7238 8333

THANGAM VAIRAM CHANCE TUESDAY
DrawDate on:11/07/23

DAY - THANGAM SERIES Dr No:195
1st Prize Rs.100000/- 565154
2nd Prize Rs.7000/- 50920
3rd Prize Rs.3500/-
02579 26354 40019 42645 46101
47381 67709 86035 95804 96228
4th Prize Rs.200/-
3146 3528 5099 5165 5461 7032 7347
7374 9392 9912
5th Prize Rs.100/-
0686 0988 2195 4354 4388 5821 6067
6657 8146 8315
6th Prize Rs.50/-
0075 1125 2757 4382 5592 7403 9356
0154 1172 2825 4497 5618 7513 9366
0183 1229 2983 4591 5633 7578 9378
0217 1671 3080 4602 5658 7783 9416
0397 1682 3143 4629 6031 7848 9431
0405 1741 3224 4696 6041 8031 9441
0420 1753 3300 4785 6128 8176 9660
0428 1863 3729 4994 6279 8268 9665
0491 1957 3789 5001 6307 8275 9685
0584 2075 3790 5063 6335 8478 9716
0678 2082 4004 5086 6344 8623
0764 2264 4110 5172 6656 8689
0933 2532 4112 5292 6879 8738
0993 2554 4201 5533 6985 9260
1017 2638 4260 5591 7351 9315

DAY - VAIRAM SERIES Dr No:54
1st Prize Rs.50000/- 229996
2nd Prize Rs.7000/- 34777
3rd Prize Rs.3500/-
07891 08378 11249 14120 28639
29120 29974 59775 84331 99291
4th Prize Rs.200/-
1267 1796 3482 4330 5079 6001 7386
7950 8732 9218
5th Prize Rs.100/-
0215 0478 1968 2141 2821 3973 4111
8182 9600 9851
6th Prize Rs.50/-
0039 0649 2138 4087 6206 7538 9230
0055 0747 2442 4263 6319 7650 9493
0079 0779 2666 4283 6384 7657 9577
0115 0872 2685 4390 6597 7694 9592
0200 0891 2785 4643 6600 7895 9617
0254 0908 2925 4644 6610 7918 9810
0305 0911 3115 4753 6641 8312 9862
0378 0928 3135 4857 6665 8647 9954
0428 0944 3145 5085 6766 8738 9960
0438 1013 3146 5392 7234 8790 9967
0503 1136 3539 5531 7272 8802
0520 1253 3636 5740 7346 8809
0549 1460 3790 5911 7486 8818
0587 1535 3800 6018 7489 8867
0620 1999 4025 6198 7500 9036

NALLANERAM MANI CHANCE TUESDAY
DrawDate on:11/07/23

DAY - NALLANERAM SERIES Dr No:195
1st Prize Rs.50000/- 936349
2nd Prize Rs.7000/- 22510
3rd Prize Rs.3500/-
08027 11855 22538 23520 30106
38162 60151 82550 92687 96855
4th Prize Rs.200/-
0412 0724 1783 2152 3379 4169 5082
6101 6970 6977
5th Prize Rs.100/-
0882 2013 2150 3255 3281 4253 4840
6356 7953 8807
6th Prize Rs.50/-
0094 1480 3187 4363 5664 7714 9512
0162 1544 3239 4405 5810 7844 9545
0217 1695 3586 4546 5852 7971 9643
0277 1911 3611 4599 5962 8279 9646
0348 1962 3658 4734 6010 8324 9706
0459 1964 3669 4750 6024 8363 9709
0638 2088 3892 4982 6136 8394 9828
0658 2324 3965 5071 6176 8441 9839
0665 2467 4004 5166 6212 8595 9952
0785 2584 4023 5228 6448 8749 9960
1111 2615 4045 5373 6645 8804
1233 2777 4248 5474 7053 9053
1355 2943 4287 5516 7350 9129
1359 3020 4328 5584 7581 9263
1465 3063 4362 5598 7675 9481

DAY - MANI SERIES Dr No:54
1st Prize Rs.50000/- 645350
2nd Prize Rs.7000/- 09956
3rd Prize Rs.3500/-
06886 11601 11831 42286 48599
53472 57464 68050 73615 73960
4th Prize Rs.200/-
2470 4100 4414 5292 6312 6648 6935
7455 9165 9222
5th Prize Rs.100/-
0668 1596 1988 2508 4472 6279 7937
8798 9008 9710
6th Prize Rs.50/-
0093 1445 3643 5325 6389 7664 9032
0118 1482 3857 5352 6551 7844 9039
0296 2102 3959 5394 6623 7865 9059
0316 2133 4035 5581 6681 7874 9231
0529 2169 4055 5600 6774 7888 9261
0532 2427 4136 5772 6815 8073 9475
0650 2497 4205 5835 6818 8090 9553
0739 2723 4376 5849 6848 8215 9580
0758 3090 4537 5864 6933 8336 9757
0840 3172 4683 5920 6940 8350 9868
1183 3255 4684 5954 6995 8367
1204 3427 4972 5965 7409 8505
1332 3480 5009 6053 7422 8784
1409 3503 5045 6137 7479 8792
1421 3505 5123 6302 7577 8878

KUMARAN VISHNU MOON TUESDAY
DrawDate on:11/07/23

DAY - KUMARAN SERIES Dr No:195
1st Prize Rs.50000/- 469876
2nd Prize Rs.7000/- 58186
3rd Prize Rs.3500/-
18022 28052 33038 40427 57937
58563 72103 76828 78235 78626
4th Prize Rs.200/-
0989 2390 2480 4376 5641 5803 6610
7262 8370 8934
5th Prize Rs.100/-
3860 4189 4570 5124 5330 7234 7722
8067 8369 8942
6th Prize Rs.50/-
0044 1940 3379 5205 6853 8106 9301
0242 2042 3499 5208 6923 8123 9328
0312 2149 3533 5268 6998 8181 9372
0333 2205 3582 5285 7055 8334 9718
0878 2246 3598 5603 7060 8356 9743
0973 2277 3797 5665 7196 8450 9756
0977 2450 3851 5806 7337 8461 9757
1111 2610 3874 6049 7361 8536 9811
1233 2807 4156 6188 7545 8557 9835
1299 2825 4322 6199 7554 8633 9991
1316 2972 4603 6248 7625 8648
1411 3088 4645 6283 7631 8685
1507 3095 4739 6389 7660 8703
1797 3114 5063 6548 7911 9213
1837 3265 5092 6628 7967 9244

DAY - VISHNU SERIES Dr No:195
1st Prize Rs.50000/- 235998
2nd Prize Rs.7000/- 43752
3rd Prize Rs.3500/-
01969 11913 19142 25447 43670
57033 64906 77385 84508 89218
4th Prize Rs.200/-
1428 2114 2896 3218 5745 7257 7496
8477 9159 9200
5th Prize Rs.100/-
0368 1436 2338 3137 3996 4242 6301
7198 7525 7860
6th Prize Rs.50/-
0192 1384 2955 4238 5612 7361 8526
0208 1549 2967 4278 5896 7401 8922
0217 1568 3031 4453 5973 7674 9039
0458 1702 3085 4566 6042 7704 9162
0554 1928 3174 4658 6175 7852 9173
0567 1989 3272 4840 6294 7915 9280
0609 2276 3308 4875 6318 7942 9282
0726 2445 3381 4895 6443 8049 9317
0827 2547 3398 4929 6445 8108 9839
0946 2628 3470 4959 6464 8282 9844
1004 2640 3576 5105 6647 8313
1131 2742 3615 5150 6773 8356
1174 2763 4026 5227 7046 8383
1183 2765 4140 5349 7215 8502
1262 2814 4217 5496 7279 8520

SWARNALAXMI LION CORAL TUESDAY
DrawDate on:11/07/23

SWARNALAXMI SERIES Dr No:195
1st Prize Rs.50000/- 139502
2nd Prize Rs.7000/- 52981
3rd Prize Rs.3500/-
17417 28913 39741 41806 52508
63620 74702 85417 96114 96438
4th Prize Rs.200/-
1268 1536 3830 3858 3999 4704 5492
5887 8359 9277
5th Prize Rs.100/-
0438 0902 1515 1838 4753 5011 6487
7612 8652 8953
6th Prize Rs.50/-
0033 1370 2858 3975 5408 7372 9171
0093 1507 3137 4197 5794 7465 9317
0390 1527 3212 4199 6041 8041 9368
0394 1655 3354 4207 6222 8068 9530
0440 1748 3413 4244 6343 8105 9647
0523 1903 3433 4542 6414 8151 9663
0717 2075 3437 4671 6498 8303 9699
0774 2079 3443 4932 6591 8391 9700
0794 2313 3588 4964 6995 8461 9754
0822 2332 3694 4988 7113 8766 9885
0857 2389 3697 5023 7285 8775
0999 2408 3750 5164 7297 8820
1083 2468 3856 5346 7299 8848
1140 2625 3871 5394 7332 8863
1212 2643 3891 5405 7358 8934

DAY - LION SERIES Dr No:54
1st Prize Rs.50000/- 527692
2nd Prize Rs.7000/- 62292
3rd Prize Rs.3500/-
16967 27334 38383 49421 51586
62833 73190 84316 84789 95559
4th Prize Rs.200/-
1234 3129 3263 3468 4711 6359 7615
8496 8648 9576
5th Prize Rs.100/-
1261 1403 1831 5944 6098 6432 7122
8169 8198 8787
6th Prize Rs.50/-
0043 1733 3054 5077 5842 7483 9399
0338 2044 3282 5113 5870 7587 9495
0406 2200 3696 5123 5915 7620 9525
0701 2222 3747 5160 6019 7712 9551
0850 2412 3779 5297 6224 7752 9809
0963 2468 4082 5304 6420 7839 9813
1063 2538 4342 5316 6621 7891 9854
1082 2582 4366 5336 6690 7910 9881
1095 2665 4467 5367 6749 7943 9915
1253 2735 4478 5390 6994 7947 9964
1338 2744 4606 5454 7008 8338
1474 2758 4639 5492 7040 8759
1560 2809 5024 5535 7047 9203
1568 2956 5036 5633 7388 9311
1657 2992 5058 5706 7412 9352

# అర్చకులకు వేతనాలు పెంపు

లకు న్యాయం చేసేందుకు సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి ఈ నిర్ణయం తీసుకున్నారని తెలిపారు.రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 1,146 మంది అర్చకులకు జీతాలు పెరుగుతున్నాయని తెలిపారు.రాష్ట్రంలో ఉండే కేటగిరి-1 దేవాలయాల్లో పనిచేసే అర్చకులకు గౌరవ వేతనం రూ.15,625, కేటగిరి-2 ఆలయాల అర్చకులకు రూ.10వేల వేతనం ఇస్తుందన్నారు.అర్చకులకులకు 100శాతం వైద్యఖర్చులను ప్రభుత్వమే పెంచుతుందన్నారు.దేవాలయాల ఉద్యోగుల పదవి విరమణ వయస్సు పెంపుకు సంబంధించి బుధవారం జరిగే మంత్రి మండలి సమావేశంలో కీలక నిర్ణయం తీసుకుంటామని తెలిపారు.ఆలయాల్లో సాంకేతిక సిబ్బంది కొరత ఉందని,ఈ సమస్యను అధికమిస్తామన్నారు.గ్రామ/వార్డు సచివాలయాల వలంటీర్ వ్యవస్థపై పవన్ కల్యాణ్ చేసిన వ్యాఖ్యలపై కొట్టు సత్యనారాయణ మండిపడ్డారు. పవన్ కల్యాణ్ నెత్తిపై చంద్రబాబు అనే శని ఉన్నాడన్నారు. అందుకే అతను పిచ్చి మాటలు మాట్లాడుతున్నాడన్నారు. అన్ని ప్రామాణికాలు పాటించిన తరువాతే వలంటీర్ల ఎంపిక జరిగిందన్నారు.రూల్ ఆఫ్ రిజర్వేషన్ల ప్రకారమే వలంటీర్లు ఎంపిక జరిగిందన్నారు.వారిని అనడానికి పవన్‌కి నోరేలా వచ్చిందన్నారు.

# కేంద్ర కేబినెట్ నేడు విస్తరణ?

చేయలేదు. దీనితో ఈసారి తప్పనిసరిగా మార్పులుచేర్పులు ఉంటాయని భావిస్తున్నారు. ఈసారి 22 మందిని తొలగించి వారి స్థానంలో కొత్తవారిని నియమిస్తారని తెలుస్తోంది. దీనికి అనుగుణంగానే మోదీ, కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా, పార్టీ జాతీయ అధ్యక్షుడు జెపీ నడ్డాలు సుదీర్ఘ మంతనాలు సాగిస్తున్నారు. వివిధ రాష్ట్రాలకు చెందిన నేతలతో సమావేశాలు నిర్వహించి మంత్రివర్గ మార్పులు, చేర్పులపై సమీక్షిస్తున్నారు. దీనితో ఎవరికి మంత్రివర్గంలో స్థానం లభిస్తుంది, ఎవరికి ఉద్వాసన పలుకుతారన్న దానిపై ఊహాగానాలు చోటుచేసుకుంటున్నాయి. ఆశావహులు తమకు ఈసారి ఛాన్స్ తప్పనిసరిగా లభిస్తుందని అంచనాలు వేసుకుంటున్నారు. ఇటీవల పలు రాష్ట్రాల్లో పార్టీ సంస్థాగత మార్పులు జరిగాయి. ఈ సమయంలో ఆయా రాష్ట్రాల్లో పార్టీపరంగా అసంతృప్తి చెలరేగకుండా మంత్రివర్గాన్ని పునర్ వ్యవస్థీకరించాలని పార్టీ అధిష్టానం పావులు కదుపుతోంది. ఈసారి తెలుగు రాష్ట్రాల్లో కూడా మంత్రుల మార్పులు చేర్పులు ఉంటాయని భావిస్తున్నారు. కేబినెట్ సమావేశం ఉండటంతో అన్ని రాష్ట్రాల నుంచి మంత్రులు న్యూఢిల్లీకి చేరుకున్నారు. వీరితో పాటు ఆశావహులు కూడా సుమారు నాలుగైదు రోజుల నుంచే ఢిల్లీలో మకాం వేసి ఆతృతగా ఎదురుచూస్తున్నారు.

ప్రస్తుతం మంత్రులుగా ఉండి ఎన్నికల ఇన్‌ఛార్జిలుగా నియమించబడ్డ ప్రహ్లాద్ జోషి, భూపేంద్ర యాదవ్, అశ్వనీ వైష్ణవ్, మన్సుక్ మాండవీయాలను కేబినెట్ నుంచి తొలగించే అవకాశాలు కనిపిస్తున్నాయి. కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌ను ఉత్తరప్రదేశ్ ఎన్నికల ఇన్‌ఛార్జిగా నియమించే అవకాశాలు ఉన్నందున ఆయనను కూడా మంత్రివర్గం నుంచి తొలగించే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఇక తెలంగాణ నుంచి కేంద్రమంత్రిగా కొనసాగుతున్న కిషన్‌రెడ్డిని తాజాగా తెలంగాణ బిజెపి అధ్యక్షుడిగా నియమించారు. ఆయనను కూడా కేబినెట్ కొనసాగించవచ్చని తెలుస్తోంది. మహారాష్ట్రలో తాజాగా జరిగిన పరిణామాలతో అజిత్ పవార్ బిజెపిలోకి చేరారు. ఆ రాష్ట్రంలో ఆయనకు ఉప ముఖ్యమంత్రి పదవిని ఇవ్వడంతో పాటు ఆయన అనుచరులు 8 మందిని మంత్రివర్గంలో తీసుకున్నారు. ముందుగా జరిగిన ఒప్పందం ప్రకారం అజిత్‌పవార్ వర్గానికి చెందిన ఒక ఎంపీకి కేంద్ర మంత్రి హోదా కల్పించే అవకాశం ఉంది. ఎల్‌జెపీ నుంచి చిరాగ్ పాశ్వాన్‌కు ఈసారి మంత్రి పదవి దక్కే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. కేంద్ర లుంత్రులు నిర్మలా సీతారామన్, అర్జున్‌రామ్ మేఘ్వాల్, కిరణ్ రిజిజులతో సహ పలువురు మంత్రులు పార్టీ జాతీయ అధ్యక్షుడు జెపీ నడ్డాతో సమావేశం అయ్యారు. వీరిలో కొందరిని మంత్రివర్గం నుంచి తొలగిస్తారని భావిస్తున్నారు. మొత్తం మీద రాబోయే ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని ఒకపక్క పార్టీని బలోపేతం చేయడానికి సీనియర్ నేతలను పూర్తిస్థాయిలో ఉపయోగించుకోవడానికి వీలుగా వారిని మంత్రివర్గం నుంచి తొలగించడంతో పాటు, పలు రాష్ట్రాలో కొత్తవారిని మంత్రులుగా నియమించడం ద్వారా పార్టీ కేడర్‌ను ఉత్తేజం చేసేందుకు వీలుగా మంత్రివర్గంలో భారీ మార్పులు చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు.

ఇక తెలంగాణలో బండి సంజయ్‌ను రాష్ట్ర అధ్యక్షుడి స్థానం నుంచి తొలగించి కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డిని నియమించారు. తెలంగాణాలో అంతగా ఉనికి లేని బిజెపీని బండి సంజయ్ ఒకస్థాయికి తీసుకువచ్చారని పార్టీ అధిష్టానం కూడా భావిస్తోందని చెబుతున్నారు. దీనికి అనుగుణంగా బండి సంజయ్‌ను కేంద్ర కేబినెట్‌లో తీసుకుంటారని. అయితే తాజాగా బండిని పార్టీ జాతీయ కార్యవర్గంలో తీసుకోవడంతో మంత్రివర్గంలో స్థానం దక్కుతుందా అన్న అనుమానాలు తలెత్తుతున్నాయి. ఇక రాజ్యసభ సభ్యుడు కె.లక్ష్మణ్, సోయం బాబూరావుల పేర్లు కూడా వినిపిస్తున్నాయి. వీరిలో ఎవరో ఒకరికి స్థానం కల్పించే అవకాశం ఉంది. సోయం బాబూరావు పార్టీ మారుతున్నారనే ప్రచారం జోరుగా సాగింది. ఆయన పార్టీని వీడుతున్నారని అధిష్టానానికి కూడా సమాచారం అందింది. దీనితో ఆయనకు బెర్త్ రిజర్వ్ చేస్తారా అన్న విషయం కూడా అనుమానస్పదంగా మారింది. ప్రస్తుతం కిషన్‌రెడ్డి కేంద్ర కేబినెట్ మంత్రి హోదాలో ఉండటంతో ఆయన స్థానంలో తెలంగాణ నుంచి ఇద్దరు సహాయ మంత్రిపదవులును ఇచ్చే అవకాశం లేకపోలేదని పార్టీ వర్గాలు పేర్కొంటున్నాయి. ఆంధ్రప్రదేశ్ నుంచి ఇప్పటి వరకు కేంద్ర మంత్రివర్గంలో ఎవ్వరినీ తీసుకోలేదు. అక్కడ కూడా బిజెపి బలపడాలని యోచిస్తున్న తరుణంలో ఏపీకి మంత్రిపదవి వరించే అవకాశాలు కనిపిస్తున్నాయి. ముందు వరుసలో సిఎం రమేష్ పేరు పరిశీలనలో ఉందన్న ప్రచారం జరుగుతోంది. రాష్ట్రానికి చెందిన జివిఎల్ ఉత్తరప్రదేశ్ నుంచి రాజ్యసభకు ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ఈయన కూడా పార్టీ అధిష్టానంతో సత్సంబంధాలు కొనసాగిస్తున్నారు. ప్రస్తుతం ఆయన జాతీయ కార్యవర్గంలో ఉన్నారు. ఈయన పేరు కూడా పరిశీలనలో ఉందని తెలుస్తోంది. సిఎం రమేష్ కొన్ని రోజులుగా ఢిల్లీలో మకాం వేసి ఉన్నారు.

# ఆర్-5 జోన్ కేసులు విచారణ

ఆశ్రయించారు. సుప్రీం కోర్టు వారికి ప్రతికూలరీతిలో తీర్పును ఇచ్చింది. ప్రభుత్వం కోర్టు పట్టాల పంపిణీకి గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో అమరావతి ప్రాంతంలో 50 వేలమందికిపైగా ఇళ్ల స్థలాలు కేటాయించింది.ఈ ప్రాంతంలో ఇళ్ల నిర్మాణానికి లబ్ధిదారులకు అనుమతినిచ్చింది.ఈ అంశంపైన రైతులు హైకోర్టును ఆశ్రయించారు. ప్రస్తుతం హైకోర్టు ఈ కేసును విచారిస్తుంది.

**వారం - వర్జ్యం**

12-7-2023 బుధవారం

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం, ఆషాఢ మాసం, కృష్ణ పక్షం, కార్తి పునర్వసు

దశమి రా.08-37; భరణి రా.10-53

వర్జ్యం ఉ.08-40 ల 10-14

రా.కా. మ.12-00 ల 1-30

యమగండం ఉ.7-30 ల 9-00 వ

దుర్ముహూర్తం ఉ.11-36 ల 12-24 వ

**వార్తాఫలం**

**మేషం:** ఆర్థిక ఇబ్బందులను అధిగమిస్తారు. వివాదాలకు దూరంగా ఉండండి.

**వృషభం:** వృత్తి ఉద్యోగులకు బాగుంటుంది. వ్యాపారులకు పోటీ అధికం.

**మిథునం:** కుటుంబ సభ్యులతో సంతోషంగా గడుపుతారు.

**కర్కాటకం:** శ్రమ అధికం. ఉద్యోగులకు పని వత్తిడి అధికం.

**సింహం:** రుణాలు తీర్చడంలో ఇబ్బందులు. సామాజిక సంఘర్షణకు గురవుతారు.

**కన్య:** వ్యాపారులకు సమస్యలు. కోర్టు వ్యవహారాలు సానుకూలం.వర్తలు వాయిదా.

**తుల:** పనులు సకాలంలో పూర్తి. ఆర్థిక ఇబ్బందులు అధిగమిస్తారు.

**వృశ్చికం:** ప్రయత్నాలు ఫలిస్తాయి. వివాదాలకు దూరంగా వుంటే మంచిది.

**ధనస్సు:** ఆర్థికంగా బాగుంటుంది. సంతోషంగా గడుస్తుంది.

**మకరం:** ఉద్యోగులకు బాగుంటుంది. క్రయ-విక్రయాలు యథాతథం.

**కుంభం:** విద్యార్థులకు విజయం. కుటుంబ గౌరవం పెరుగుతుంది.

**మీనం:** కుటుంబ సౌఖ్యం. ధార్మిక కార్యక్రమాలు నిర్వహిస్తారు.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

12-07Pg3exHMNWJQE:Layout 1 7/12/23 12:11 AM Page 1



# నేటినుంచి చంద్రయాన్ 'లాంచ్ రిహార్సల్స్'

## 14న శ్రీహరికోట నుంచి ప్రయోగం

### సాఫ్ట్ ల్యాండింగ్ జరిగితే ఒక లూనార్ డే చంద్రునిపై పరిశోధన



**శ్రీహరికోట (తడ), జులై 11 ప్రభాతవార్త:** ప్రపంచ అంతరిక్ష పరిశోధనలో చంద్రయాన్-3కి ఎంతో ప్రాధాన్యత ఉంది. ఈ ప్రయోగం విజయం కోసం ఇటు ఇస్రో శాస్త్రవేత్తలతో పాటు అటు ప్రపంచ శాస్త్రవేత్తలు కూడా ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఈ నెల 14న తిరుపతి జిల్లా శ్రీహరికోటలోని సతీష్‌ధవన్ అంతరిక్ష కేంద్రంలో సెకండ్ లాంచ్ ప్యాడ్ నుంచి ఎల్‌విఎం3-ఎం4 రాకెట్ ద్వారా చంద్రయాన్-3ని ప్రయోగిస్తున్నారు. ఇందుకు సంబంధించి తుది ఏర్పాట్లు చకచకా జరుగుతున్నాయి. మంగళవారం గ్లోబల్ తనిఖీలతో పాటు కౌంట్‌డౌన్‌కు సంబంధించిన రిహార్సల్స్ జరిపారు. బుధవారం నుంచి లాంచ్ రిహార్సల్స్, కీలక సమావేశాలు నిర్వహించి ఈ రాకెట్‌ను ప్రయోగానికి సిద్ధం చేస్తారు. చంద్రయాన్-3 ప్రయోగం చంద్రునిపై పరిశోధనలకు మన దేశం జరుపుతున్న మూడవ ప్రయోగం. గతంలో రెండుమార్లు ఈ పరిశోధన కొంత కుదుపులకు గురైనప్పటికీ శాస్త్రవేత్తలకు చంద్రుని నుంచి విలువైన సమాచారం అందించింది. ఈ ఉత్సాహంతో చంద్ర పరిశోధనలకు మరోసారి ఇస్రో నడుంకట్టింది.

దీనికి ఇతర దేశాల అంతరిక్ష శాస్త్రజ్ఞుల సహకారంకూడా లభించింది. వరుస విజయాలతో దూసుకెళుతున్న ఇస్రో రాకెట్లపై నమ్మకం ఉంచి నాసా వంటి అత్యుత్తమ అంతరిక్ష ప్రయోగ కేంద్రం కూడా తన ఉపకరణాన్ని ఈ చంద్రయాన్-3లో ప్రవేశపెట్టింది. ప్రయోగం పూర్తిగా సాఫ్ట్ ల్యాండింగ్ జరిగితే ఒక లూనార్ డే.. అంటే 14 రోజుల పాటు చంద్రుని దక్షిణ ధ్రువంపై మన చంద్రయాన్-3లో ప్రవేశపెట్టిన ల్యాండర్, రోవర్‌లు పరిశోధన చేస్తాయి. చంద్రునిపై ఉన్న ఖనిజ నిక్షేపాలు, జల వనరులు, వాతావరణ పరిస్థితులను మనకు తెలియజేస్తాయి. ఈ పరిశోధన కోసం మనం 615 కోట్ల రూపాయలు వెచ్చిస్తున్నాం.

**ఎదురులేని మన బాహుబలి రాకెట్**

చంద్ర పరిశోధనల కోసం సుమారు 3900 కిలోల బరువైన చంద్రయాన్-3ని మోసుకెళ్లడానికి భారతీయ బాహుబలి రాకెట్ సిద్ధమైంది. షార్‌లోని రెండవ ప్రయోగ వేదికపై ఈ రాకెట్ గువ్వలా ఒదిగి ఉంది. అతి పెద్ద టవర్ల మధ్య రాకెట్‌ను తుది పరీక్షల కోసం శాస్త్రవేత్తలు సిద్ధం చేశారు. కౌంట్‌డౌన్ సమయంలో ద్రవ క్రయోజనిక్ ఇంధనాలు మాత్రం నింపవలసి ఉంది. ప్రయోగ సమయాన 642 టన్నుల బరువుతో ఈ రాకెట్ ఉంటుంది. 43.5 మీటర్ల పొడవు కలిగిన ఈ భారీ రాకెట్ మొదటి దశలో రెండు అతిపెద్ద స్ట్రాపాన్ బూస్టర్లు కలిగి ఉంది. ఒక్కొక్కటి 200 టన్నుల ఘన ఇంధనంతో వీటిని ఇప్పటికి నింపి ఉన్నారు. కోర్ స్టేజిలో 110 టన్నుల లిక్విడ్‌ను నింపనున్నారు.

అప్పర్ స్టేజిలో 25 టన్నుల అతి శీతల క్రయో ఇంధనాన్ని నింపనున్నారు. ఆపైన పేలోడ్ ఫైరింగ్ దశలో.. అంటే రాకెట్ శీర్షభాగాన 3880 కిలోల బరువు ఉన్న చంద్రయాన్‌లోని ముఖ్యమైన ఉపకరణాలను ప్రవేశపెట్టి ఉన్నారు. ఇందులో ప్రొపల్షన్ మాడ్యూల్, ల్యాండర్, రోవర్‌లు ఉన్నాయి. ఈ మూడింటిలోనూ మరో ఆరు ఉపకరణాలు ఉన్నాయి.

ఇవన్నీ చంద్ర పరిశోధనలకు ఉపయోగపడతాయి. ఈ ప్రయోగం విజయవంతం కావడానికి శాస్త్రవేత్తలు ఎంతో కష్టపడుతున్నారు. ఇస్రో ఛైర్మన్ ఎస్.సోమనాథ్ ఇప్పటికే మాట్లాడుతూ గత పరిశోధనలు ఎలా జరిగినప్పటికీ చంద్రయాన్-3ని ఆషామాషీగా తీసుకోవడం లేదన్నారు. ల్యాండర్, రోవర్‌ల విషయంలో కొన్ని మార్పులు చేశామని ఆయన స్పష్టం చేశారు. ఆయనతో పాటు వెహికల్ డైరెక్టర్‌గా విజుసి థామస్, శాటిలైట్ డైరెక్టర్‌గా వీరముత్తువేల్, మిషన్ డైరెక్టర్‌గా ఎస్.మోహన్‌కుమార్, అసోసియేట్ మిషన్ డైరెక్టర్‌గా నారాయణన్, షార్ డైరెక్టర్‌గా ఎ.రాజరాజన్ వంటి వారు ఈ చంద్రయాన్-3 ప్రయోగ సన్నాహాల్లో ఉన్నారు.



# మహాయజ్ఞంలా గోవిందుని ఆలయ శుద్ధి

### ఉదయం 11గంటలకు భక్తులకు సర్వదర్శనం అనుమతి

**తిరుమల,జులై 11ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగ ప్రత్యక్షదైవమ్ తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో మంగళవారం ఉదయం మహాయజ్ఞంలా కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం జరిగింది. ఈనెల 17వతేదీ సోమవారం ఆణివార ఆస్థానం పురస్కరించుకుని ఆలయంలో ఆనందనిలయం నుండి బంగారువాకిలి, ఉప ఆలయాలు, ధ్వజస్తంభం, మహాద్వారం వరకు ఆలయం ప్రాంగణం, గోడలు, పోటు, పైకప్పులు, పూజాసామాగ్రి తదితర వస్తువులను నీటితో శుభ్రంగాకడిగారు. ఆనందనిలయంలో సన్నిధిలో కొలువైన శ్రీవేంకటేశ్వరస్వామి మూల విరాట్టును వస్త్రంతో పూర్తిగాకప్పిఉంచారు. శుద్ధి అనంతరం నామకోపు,శ్రీచూర్ణం, కస్తూరిపసుపు, పచ్చాకు, గడ్డకర్పూరం, గంధంపొడి,కుంకుమ, కిచిలిగడ్డ తదితర సుగంధద్రవ్యాలు కలగలిపిన పవిత్ర పరిమళ జలాన్ని ఆలయమంతటా ప్రోక్షణం చేశారు. అనంతరం స్వామివారి మూలవిరాట్టుకు కప్పిన వస్త్రాన్ని తొలగించి ప్రత్యేక పూజ, నైవేద్యం కార్యక్రమాలను అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాలు ముగిసిన తరువాత భక్తులకు సర్వదర్శనంకల్పించారు.

ఆలయంలో మంగళ వారం ఉదయం స్వామివారికి జరిగే అష్టదళ పాద పద్మారాధనసేవ రద్దయ్యింది. సాధారణంగా ఏడాదిలో నాలుగుసార్లు ఆణివార ఆస్థానం, బ్రహ్మోత్సవాలు, ఉగాది ఆస్థానం, వైకుంఠ ఏకాదశి పర్వదినాలు ముందు వచ్చే మంగళవారం కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం శాస్త్రోక్తంగా నిర్వహిస్తారు. మంగళ వారం జరిగిన ఈ కార్యక్రమంలో టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి, బోర్డుసభ్యులు రాంభూపాల్‌రెడ్డి, మూరం శెట్టిరాములు, మారుతీప్రసాద్, మధు సూదన్ యాదవ్, టిటిడి డిఎల్ఒ జస్టిస్ వీర్రాజు, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథమ్, అర్చకుడు కిరణ్‌స్వామి, అర్చకులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## ఎపి సిఐడి ఇన్‌చార్జిగా సిఎస్ఆర్ ఆంజనేయులు

**విజయవాడ, జులై11. ప్రభాతవార్తప్రతినిధి:** ఎపి సిఐడీ ఇన్‌చార్జ్‌గా పిఎస్ఆర్ ఆంజనేయులు బాధ్యతలను స్వీకరించారు.ఏపీ ఇంటెలిజెన్ చీఫ్‌గా ఉన్న పిఎస్ఆర్ ఆంజనేయులుకు ప్రభుత్వం అదనంగా ఈ బాధ్యతలను అప్పగించింది.ఇప్పటి వరకు సీఐడీ చీఫ్‌గా ఉన్న సంజయ్ హృదయ సంబంధ అనారోగ్యంతో ఇబ్బంది పడుతున్నారు. ప్రస్తుతం ఆయన వైద్య చికిత్సలో ఉన్నారు. క్రమంగా కోలుకుంటున్నారు.ఈ క్రమంలో సంజయ్ తిరిగి బాధ్యతలను చేపట్టే వరకు ఆవిధుల్లో పిఎస్ఆర్ ఆంజనేయులును ప్రభుత్వం నియమించింది. సంజయ్ కోలుకుంటున్నారని, తిరిగి రాగనే ఆయన బాధ్యతలు చేపడతారని ఎపి సిఐడీ కార్యాలయం వెల్లడించింది.అప్పటి వరకు ఎపి సిఐడీ అదనపు బాధ్యతలను నిర్వహిస్తారు.



# తిరుపతి రైల్వే స్టేషన్‌లో అభివృద్ధి పనులు

### నేటి నుంచి నెలరోజుల పాటు రైళ్లకు అంతరాయం

**గుంతకల్లు రైల్వే, జులై 11 ప్రభాతవార్త:** దక్షిణ మధ్య రైల్వే, గుంతకల్లు డివిజన్ పరిధిలోని తిరుపతి రైల్వే స్టేషన్‌లో యుద్ధప్రాతిపదికన చేపట్టిన ప్రధాన నవీకరణ అభివృద్ధిపనులు వేగం పుంజుకున్నాయి. ప్రస్తుతం 2,3వ ప్లాట్ ఫారంలలో చేపట్టిన ఎయిర్ కన్కోర్స్ ఫౌండేషన్‌ల పనులకై రైళ్ల రాకపోకల నిర్వహణను నేటి నుంచి 30రోజులపాటు పలు రైళ్లను రద్దు చేయడంతోపాటు, మరి కొన్ని రైళ్లను పాక్షికంగా రద్దు చేయగా, ఇంకొన్ని రైళ్లను దారిమళ్లించి నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. ఆర్కోణం-తిరుపతి-ఆర్కోణంల మధ్య తిరిగే నెంబర్ 06753/54 ప్రత్యేకరైళ్లను, చెన్నైసెంట్రల్ సబర్బన్ రైల్వే స్టేషన్-తిరుపతి- చెన్నైసెంట్రల్ సబర్బన్‌రైల్వే స్టేషన్‌ల మధ్యతిరిగే నెంబం 06727/28 ప్రత్యేక రైళ్లను,చెన్నై సెంట్రల్- తిరుపతి-చెన్నై సెంట్రల్‌ల మధ్య తిరిగే నెంబర్ 16203/04 గరుడాద్రి ఎక్స్‌ప్రెస్ రైళ్లను ఈ నెల 12నుంచి ఆగస్టు 10 వరకురద్దుచేశారు. ఖజీపేట-తిరుపతి-ఖాజీపేటల మధ్య తిరిగే నెంబర్ 07091/92 ప్రత్యేక రైళ్లను ఈ నెల 18,25 ఆగస్టు 01, 08 తేదీల్లో రద్దు చేశారు.

**పాక్షికంగా రద్దు చేసిన రైళ్లు :**

కడప-విశాఖపట్నం-కడపలమధ్య తిరిగే నెంబర్ 18487/88 తిరుమల ఎక్స్‌ప్రెస్ లను, తిరుపతి నుంచి పాండిచ్చేరి వెళ్లే నెంబర్ 16111 ఎక్స్‌ప్రెస్‌ను నేటి నుంచి ఆగస్టు 11 వరకు, పాండిచ్చేరి నుంచి తిరుపతి వ ఎళ్లే నెంబర్ 16112 ఎక్స్‌ప్రెస్‌ను ఆగస్టు 10 వరకు, చెన్నై సెంట్రల్ నుంచి తిరుపతి వెళ్లే నెంబర్ 16057/58 సప్తగిరి ఎక్స్‌ప్రెస్‌తోపాటు, తిరుపతి-చెన్నై సెం ట్రల్-తిరుపతిల మధ్య తిరిగే నెంబర్ 16054/53 ఎక్స్‌ప్రెస్ రైళ్లను నేటి నుంచి ఆగస్టు 10 వరకు రేణిగుంట-తిరుపతి-రేణిగుంటల మధ్య పాక్షికంగా రద్దు చేశారు. చామాజ్‌నగర్ నుంచి తిరుపతి వెళ్లే నెంబర్ 16219 ఎక్స్‌ప్రెస్‌ను ఆగస్టు 10 వరకు, తిరుపతి నుంచి ఛామ్రాజ్ నగర్ వెళ్లే నెంబర్ 16220 ఎక్స్‌ప్రెస్‌ను ఆగస్టు 11 వరకు, ఈ నెల 13, 14, 16, 20, 21, 23, 27, 28, 30, ఆగస్టు 03, 04, 06, 10 తేదీల్లో రామేశ్వరం నుంచి తిరుపతికి బయల్దేరే నెంబర్ 16780 ఎక్స్‌ప్రెస్ రైలును, ఈ నెల 14, 15, 17, 21, 22, 24, 28, 29, 31 ఆగస్టు 05, 07 తేదీల్లో తిరుపతి నుంచి రామేశ్వరంకు బయల్దేరే నెంబర్ 16779 రైళ్లను, కదిరిదేవరపల్లి నుంచి తిరుపతి వెళ్లే నెంబర్ 07590 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్‌ను ఆగస్టు 10 వరకు, తిరుపతి నుంచి కదిరి దేవరపల్లి వెళ్లే నెంబర్ 07656 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్‌ను ఆగస్టు 11వరకు తిరుపతి-పాకాల- తిరుపతిల మధ్య పాక్షికంగా రద్దు చేశారు. విల్లుపురం-తిరుపతి-విల్లుపురంల మధ్య తిరిగే నెంబర్ కాట్పాడి-తిరుపతి-కాట్పాడిల మధ్య తిరిగే నెంబర్ 16854/53 ఎక్స్‌ప్రెస్ రైళ్లను ఈ నెల 12 నుంచి ఆగస్టు 10 వరకు పాక్షజకంగా రద్దు చేశారు. తిరుపతి-హుబ్లీ-తిరుపతిల మధ్య తిరిగే నెంబర్ 08657/58 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైళ్లను ఆగస్టు 10 వరకు, ఈ నెల 17, 24, 31 ఆగస్టు 07 తేదీల్లో పూర్ణా నుంచి తిరుపతికి బయల్దేరే నెంబర్ 07509, ఈ నెల 18, 25, ఆగస్టు 01, 08 తేదీల్లో తిరుపతి నుంచి పూర్ణాకు బయల్దేరే నెంబర్ 07610 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్‌లను, ఈ నెల 17, 24, 31 ఆగస్టు 07 తేదీల్లో హైదరాబాద్ నుంచి తిరుపతికి బయల్దేరే నెంబర్ 07643 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైళ్లను, ఈ నెల 18, 25 ఆగస్టు 01, 08 తేదీల్లో తిరుపతి నుంచి హైదరాబాద్‌కు బయల్దేరే నెంబర్ 07644 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను, ఈ నెల 15, 22, 29, 05 తేదీల్లో వారణ్యాసి నుంచి తిరుపతికి బయల్దేరే నెంబర్ 02809, ఈ నెల 16, 23, 30 ఆగస్టు 06 తేదీల్లో తిరుపతి నుంచి వారణ్యాసికి బయల్దేరే 02810 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను, ఈ నెల 1 5, 22, 29 ఆగస్టు 05 తేదీల్లో హౌరా నుంచి తిరుపతికి బయల్దేరే నెంబర్ 20889, ఈ నెల 16, 23, 30 ఆగస్టు 06 తేదీల్లో తిరుపతి నుంచి హౌరాకు బయల్దేరే నెంబర్ 20890 హంసఫర్ సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను రేణిగుంట-తిరుపతి-రేణిగుంటల మధ్య పాక్షికంగా రద్దు చేశారు.

# రేపటి నుంచి గోవిందరాజస్వామి ఆలయంలో ఆండాళ్ తిరువడిపురం ఉత్సవం



**తిరుమల,జులై 11ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలోని తిరుపతిలో ఉన్న గోవిందరాజస్వామి ఆలయంలో 13వతేదీ గురువారం నుండి 22వతేదీ శనివారం వరకు తొమ్మిదిరోజులపాటు ఆండాళ్ అమ్మవారి తిరువడిపురం ఉత్సవం ఘనంగా జరగనుంది. ఉత్సవ రోజుల్లో ఉదయం ఆండాళ్ అమ్మవారికి తిరుమంజనం, సాయంత్రం ఆస్థానం నిర్వహిస్తారు. జులై 22న ఆండాళ్‌అమ్మవారి సాత్తుమొర సందర్భంగా ఉదయం 9.30గంటల నుండి 10.30 గంటల వరకు గోవిందరాజస్వామి ,ఆండాళ్ అమ్మవారి ఉత్సవర్లకు స్నపనతిరుమంజనం నిర్వహిస్తారు. సాయంత్రం 4గంటల నుండి రాత్రి 8గంటల వరకు గోవిందరాజస్వామి, ఆండాళ్ అమ్మవారిని అలిపిరికి ఊరేగింపుగా తీసుకెళ్లి అక్కడ ఆస్థానం నిర్వహిస్తారు. ప్రత్యేక పూజలు అనంతరం అలిపిరి నుండి రామనగర్ క్వార్టర్స్‌లోని గీతా మందిరం, ఆర్ఎస్ మాఢవీధిలోని విఖనసాచార్యుల ఆలయం, చిన్నజీయర్‌స్వామి మఠం మీదుగా ఊరేగుతూ తిరిగి ఆలయానికి చేరుకుంటుంది.

# త్వరలో డిఎస్‌సి నోటిఫికేషన్

### - విద్యాశాఖ మంత్రి బొత్స

**విజయనగరం: జులై11ప్రభాతవార్త:** త్వరలో డిఎస్‌సి నోటిఫికేషన్ అని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ వెల్లడించారు. మంగళవారం రాజాంలో విలేకర్లతో ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయుల ఖాళీల భర్తీకి నోటిఫికేషన్ ఇవ్వనున్నట్లు ఆయన తెలియజేసారు.వలంటీర్లు జనసేన అధినేత పవన్‌కల్యాణ్ చేసిన వ్యాఖ్యలను ఆయన ఖండించారు.నోటికి ఏది వస్తే అనడం ఒక రాజకీయ నాయుకుడుకు తగదని అన్నారు. రాజకీయాలలో విమర్శలు విధాన పధంగా ఉండాలని అన్నారు. ఇటువంటి తప్పులు రాకుండా చూసుకోవలసిన బాధ్యత పవన్‌కు ఉందని అన్నారు.



# బెంగళూరులో వెంకన్న వైభవోత్సవాలు

### త్వరలో నిర్వహణకు ఏర్పాట్లు

**తిరుమల,జులై 11ప్రభాతవార్తప్రతినిధి:** టిటిడి ఆధ్వర్యంలో కర్నాటక రాజధాని బెంగుళూరు మహా నగరంలో శ్రీవేంకటేశ్వరస్వామి వైభవోత్సవాలు నిర్వహించనున్నారు. ఈ ఉత్సవాలకు తిరుమల తిరుపతి దేవస్థానం అన్ని ఏర్పాట్లు చేస్తోంది. ఈ ఏర్పాట్లపై టిటిడి జెఇఇ సదాభార్గవి, ఎస్ఇ జగదీశ్వర్‌రెడ్డి, ఎలక్ట్రికల్ డిఇ రవిశంకర్‌రెడ్డి, శ్వేత డైరెక్టర్ ప్రశాంతి, అదనపుఆరోగ్యఅధికారి డాక్టర్ సునీల్, తిరుమల ఆలయ ప్రధాన అర్చకుడు వేణుగోపాల్‌దీక్షితులు, ఏవిఎస్ఒ నారాయణతో కలిసి జెఇఒ సదాభార్గవి బెంగుళూరులోని బసవన్నగుడి సమీపంలోని నేషనల్‌కాలేజీ ప్రాంగణంలోని మైదానాన్ని పరిశీలించారు. గ్రౌండ్‌లో భక్తులకు చేయాల్సిన ఏర్పాట్లు, ప్రవేశ నిష్క్రమణ మార్గాలు, తాగునీరు, పార్కింగ్ సదుపాచం, వేలామంది భక్తులకు సరిపడేసీటింగ్ ఏర్పాట్లు తదితరాలపై సమీక్షించారు.

# తెలంగాణలో కాంగ్రెస్ విజయం తథ్యం

### అధికారపార్టీపై ప్రజల అసంతృప్తి

### తెలంగాణ సిఎల్‌పి నేత భట్టి విక్రమార్క



శ్రీకాళహస్తిలో రాహుకేతు పూజలు నిర్వహించుకుంటున్న భట్టివిక్రమార్క

**శ్రీకాళహస్తి, జులై 11, ప్రభాతవార్త:** తెలంగాణలో రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్‌పార్టీ విజయం తథ్యమని తెలంగాణా సిఎల్పీనేత భట్టివిక్రమార్క అన్నారు. మంగళవారం ఆయన కుటుంబసభ్యులతో కలసి శ్రీకాళహస్తీశ్వరుని దర్శనార్థం విచ్చేశారు. ఈసందర్భంగా ఆయనకు ఆలయధర్మకర్తల మండలి అధ్యక్షుడు అంజూరుతారకశ్రీనివాసులు స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేపట్టారు. ఆలయంలో మహిమాన్వితంగా నిర్వహించే రాహుకేతు పూజలు నిర్వహించుకుని స్వామి అమ్మవార్ల ప్రత్యేక దర్శనం చేసుకున్నారు. ఈసందర్భంగా ఆయనకు దక్షిణామూర్తి సన్నిధి వద్ద స్వామిఅమ్మవార్ల శేషవస్త్రాలను, తీర్థప్రసాదాలను అందించి వేదపండితుల ఆశీర్వచనాలను అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వచ్చే ఏడాది రానున్న తెలంగాణా ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం తథ్యమని, నేడు అధికారంలో ఉన్న బిఆర్ఎస్‌పై ప్రజలు తీవ్ర వ్యతిరేకత చూపుతున్నారని , అధికారపార్టీ ఆగడాలు, అవినీతి, అరాచకాలుకు ప్రజలకు విసిగిపోయారని, దీంతో కాంగ్రెస్‌పార్టీకి పట్టం కట్టేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. రాష్ట్ర విభజనలో తెలంగాణాకు కావాల్సిన కావాల్సిన సదుపాయాలు సమకూర్చిన ఘనత కూడా కాంగ్రెస్‌పార్టీదే అన్నారు. కర్నాటక ఎన్నికల్లో ఏవిధంగా ప్రజలు ఏవిధంగా కాంగ్రెస్‌పార్టీకి అండగా నిలబడ్డారో అదేవిధంగా నేడు తెలంగాణలోకూడా కాంగ్రెస్‌పార్టీకి ప్రజలు అండగా నిలబడతారన్నారు. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా తాము సిద్ధంగా ఉన్నామన్నారు. రానున్న ఎన్నికలు ప్రజలకు, ప్రజాస్వామ్యానికి జరిగే ఎన్నికలని ఈఎన్నికల్లో కాంగ్రెస్‌పార్టీ అధినేత రాహుల్‌గాంధీ ఇచ్చిన హామీలను అమలు చేసేందుకు సిద్ధంగా ఉన్నారని వివరించారు.

# నేటి నుండి తిరుపతిలో కోదండరామస్వామి పవిత్రోత్సవాలు



**తిరుమల, జులై 11ప్రభాతవార్తప్రతినిధి:** టిటిడి ఆధ్వర్యంలోని తిరుపతిలోని కోదండరామస్వామి ఆలయంలో ఈనెల12వతేదీ నుండి పవిత్రోత్సవాలు ప్రారంభమవుతున్నాయి. ఈపవిత్రోత్సవాల బుక్‌లెట్‌ను టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి ఆవిష్కరించారు. కోదండరామస్వామి పవిత్రోత్సవాల్లో భాగంగా12వతేదీ బుధవారం సాయంత్రం అంకురార్పణ జరుగుతుంది. 13వతేదీ గురువారం ఉదయం యాగశాలలో పవిత్ర ప్రతిష్ట, శయనాధివాసం నిర్వహిస్తారు. 14వతేదీ ఉదయం పవిత్ర సమర్పణ, యాగశాలలో వైదిక కార్యక్రమాలు నిర్వహిస్తారు. 15వతేదీ చివరగా యాగశాలలో వైదిక కార్యక్రమాలు, పూర్ణాహుతితో పవిత్రోత్సవాలు పరిసమాప్తమవుతాయి. ప్రతిరోజూ ఉదయం ఉత్సవర్లకు స్నపనతిరుమంజనం, సాయంత్రం తిరువీధి ఉత్సవం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో ఆలయ డిప్యూటీ ఇఒ నాగరత్న, ఆలయ ఇన్‌స్పెక్టర్ చలపతి పాల్గొన్నారు.

# కుమారస్వామికి విశేషాభిషేకాలు

### భక్తులతో కిట కిట లాడిన ఆలయాలు



**శ్రీకాళహస్తి,జులై 11 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో అధ్యాత్మిక చింతన వెల్లి విరుస్తుంది. మంగళవారం పట్టణంలోని సుబ్రమణ్య స్వామి ఆలయాలు భక్తులతో కిటకిట లాడుతున్నాయి.ఈ నేపధ్యంలో మంగళవారం శ్రీకాళహస్తి పట్టణంలోని తేరువీధిలో వెలసిన షణ్ముఖస్వామి ఆలయం అలాగే శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా ఉన్న కుమారస్వామి కొండపై వెలసిన సుబ్రమణ్యం స్వామిఆలయం, శ్రీకాళహస్తీశ్వరాలయంలో రంగుల గోపురం పక్కన వెలసిన స్వామి, ఆలయంలోని చెంగల్వరాయస్వామి ఆలయంలో విశేషాభిషేకాలు నిర్వహించారు. ముఖ్యంగా తేరువీధిలో వెలసిన 'షణ్ముఖ స్వామి' ఆలయంలో స్వామికి షోడశాభిషేకాలు నిర్వహించారు. వందలాది లీటర్ల పాలు, పెరుగు, తేనే,విభూది,గంధం, కుంకుమ, పసుపు, సకల సుగంధ ద్రవ్యాలతో పూజలు అభిషేకాలు నిర్వహించారు. చూపరులను ఆకట్టుకునే రీతిలో అర్చకులు ప్రసాద్,మురళిలు తీర్చిదిద్దుతున్నారు.

**కుమార స్వామి ఆలయానికి పోటెత్తున్న భక్తులు:**

శ్రీకాళహస్తి పట్టణంలోనూ, ఆలయంలో పలు సుబ్రమణ్యం స్వామి ఆలయాలున్నాయి. అయితే తేరువీధిలో ఆలయప్రధానార్చకులు స్వర్గీయ బాబు గురుకుల్స్‌కు చెందిన ఆలయం షణ్ముఖ స్వామి ఆలయం. ఇక్కడ సుబ్రమణ్యం స్వామి ఆరుముఖాలతో వెలసి దర్శనమిస్తున్నారు.ఈ ఆలయం పట్టణ నడిబొడ్డులో ఉండటంతో ఇక్కడకు పట్టణ నలు మూలల నుంచి భక్తులు తండోపతండాలుగా కదలి వస్తున్నారు. భక్తులు ప్రతి ఒక్కరు పాలను, పెరుగును అందిస్తున్నారు. వాటితో అభిషేకాలు నిర్వహిస్తున్నారు. ఇక ఇక్కడ స్వాములు నిర్వహిస్తున్న అలంకారాలు ఇట్టే ఆకట్టుకుంటున్నాయి.ఇక భక్తులు వచ్చిన వారికి దాన ధర్మాలు చేస్తున్నారు. ఇక్కడ వెలసిన వినాయకుడు మహిమాన్వితుడని చెబుతారు. ఉదయం సూర్యోదయం నుంచి రాత్రి 9గంటల వరకు ఈ ఆలయంలో విశేష పూజలు, అలంకారాలు నిర్వహిస్తున్నారు.కాగా ఆలయంలోని రంగుల గోపురం పక్కనే వల్లిదేవసేన సమేత సుబ్రమణ్యం వెలసి భక్తుల కొంగుబంగారంగా వరాలిస్తున్నారు. ముఖ్యంగా ఇక్కడి ఆలయాల్లో కణితలు వచ్చిన వారు స్వామికి బెల్లం ముద్దలను నైవేద్యంగా పెట్టి పట్టణ నడిబొడ్డులోని నారద పుష్కరణిలో వేస్తున్నారు. కొన్ని వారాలకు వారికి నయం అవుతుందనే నమ్మకం ఉంది.

# నారాలోకేష్ సంకల్పం నెరవేరుతుంది

### తిరుపతిలో టిడిపి నేతల సంబరాలు



**తిరుపతి,జులై 11ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో వైఎస్సార్సీ అరాచకపాలనతో విసిగిపోయిన ప్రజలను పలకరించి,వారి సమస్యలు, కష్టాలు నేరుగా తెలుసుకునేందుకు టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి,యువనేత నారాలోకేష్ యువగళం పాదయాత్ర 2వేల కిలోమీటర్లు విజయవంతం కావడంతో తిరుపతిలో తెలుగుదేశంపార్టీ నాయకులు సంబరాలు జరుపుకున్నారు. మంగళవారం ఉదయం తిరుపతి ఇన్‌ఛార్జి ఎం.సుగుణమ్మ, పార్టీ పరిశీలకుడు సురేంద్రకుమార్, పార్లమెంట్ ఇన్‌ఛార్జి నరసింహయాదవ్, రాష్ట్రకమిటీ నాయకులు ఆర్‌సి మునికృష్ణ, వి.పుష్పావతియాదవ్, సూరాసుధాకం రెడ్డి, బుల్లెట్‌రమణ; విజయలక్ష్మి, శ్రీధర్‌వర్మ, ఊకా విజయకుమార్, దంపూరి భాస్కర్‌యాదవ్, కంకణాల రజినీకాంత్‌నాయుడు, ఆర్‌పి శ్రీనివాసులు తదితరులు నగరంలో ఎన్టీఆర్ కూడలి నుంచి నాలుక్కాళ్లమండపం వరకు ప్రదర్శన చేశారు. లోకేష్ పాదయాత్ర చేపడిత వైఎస్సార్సీ జగన్ ప్రభుత్వం అడుగడుగునా అడ్డంకులు సృష్టించినా పట్టుదలతో లోకేష్ అధిగమించి ప్రజల కష్టాలు తెలుసుకున్నారన్నారు. 2వేలకిలోమీటర్లు పూర్తిచేసుకున్న సందర్భంగా తెలుగుదేశం సంకల్పం, ప్రజల సమస్యలు తెలుసుకోవడంలో నారాలోకేష్ విజయం సాధించడంపై నాయకులు ప్రత్యేకంగా వివరించారు. యువనేత లోకేశ్ ఎంతో పట్టుదలతో, సంకల్పంతో ఈ యాత్ర చేపట్టారని తెలిపారు. 2024 ఎన్నికల్లో ప్రజలు తెలుగుదేశంకు పట్టం గడతారని విశ్వాసం వ్యక్తం చేశారు.

వార్త


గుర్తుంచుకొని బాధపడే కంటే
మరచిపోవడమే మేలు.

-లెటీషియా ల్యాండన్

# మాటల్లోనే మహిళా రక్షణ!


మహిళా రక్షణ కోసం చట్టాల మీద చట్టాలు చేస్తున్నారు. అందుకు అనుగుణంగా నేరస్తులపై కేసులు పెడుతున్నారు. జైళ్లకు పంపుతున్నారు.అయినా అవేమీ ఆగడంలేదు. అంతకంతకు పెరిగిపోతుండడం ఆందోళన కలిగించే విషయం.మానవీయ సంబంధాలకు తిలోదకాలిస్తున్నారు. నైతిక విలువలను పట్టించుకోవడం లేదు. అగ్నిసాక్షిగా పెళ్లాడిన భర్తే కాలయముడిగా మారి కర్కశంగా హత్యలు చేస్తున్నారు. సొంత కూతురిపైనే అత్యాచారానికి ప్రయత్నించి మట్టుపెట్టాడు మరొక కామాంధుడు.ఇక ప్రేమించలేదని, అన్నెంపున్నెంఎరుగని అమాయక యువతులను దారుణంగా చంపిన సంఘటనలు కోకొల్లలు. దాదాపు అన్ని సంఘటనల్లోనూ పోలీసులు నిందితులను ఒకటి, రెండు రోజుల వ్యవధిలోనే పట్టుకుంటున్నారు. కటకటల వెనక్కి పంపుతున్నారు. అయినా మార్పురావడం లేదు. పోలీసులన్నా, చట్టాలన్నా జంకుగొంకులేకుండాపోయింది. మొన్న విశాఖపట్నంలో ఒక మైనర్ బాలికను అదే పాఠశాలలో ప్యూన్‌గా పనిచేస్తున్న ఒక కిరాతకుడు లైంగిక వేధింపులకు పాల్పడ్డాడు. ఆ బాలిక నగ్నంగా ఉన్న ఫొటోలు తీసి బ్లాక్‌మెయిల్ చేసి అత్యాచారానికి పాల్పడినట్లు ఆరోపణలువచ్చాయి. ఆ వ్యక్తితోపాటు మరి కొందరు కూడా ఈనేరంలో పాలుపంచుకున్నట్లు అభియోగాలు వెలువడ్డాయి. పోలీసులు నిందితులను అదుపులోకి తీసుకొని అమాయకురాలైన ఆ బాలికను చికిత్స కోసం ఆస్పత్రికి పంపించారు. ఇటీవల వివిధ కేసుల్లో నేరస్తుడు అయిన ఒక యువకుడు శిక్ష అనుభవించి బయటకు వచ్చి మరుసటి రోజే ముక్కుపచ్చలారని ఒక బాలికపై అత్యాచారం చేశాడు. గతంలో చెన్నైలో ప్రేమించలేదని ఒక యువతిని అందరు చూస్తుండగా రైల్వేస్టేషన్‌లో కామాంధుడు పొడిచి దారుణంగా హత్యచేశాడు. మొన్న బెంగళూరులో శ్రీకాకుళానికి చెందిన ఒక ఉద్యోగిని ప్రేమ తిరస్కరించినందుకు పట్టపగలు నడిబజారులో పొడిచి చంపాడు. ఉన్మాదిలాగా మారి ఇష్టానుసారంగా కత్తితో ఎక్కడపడితే అక్కడ పొడవడంతో రోడ్డుమీదపడి అర్తనాదాలు చేస్తూ ఆ యువతి కన్నుమూసింది. దేశవ్యాప్తంగా ఇలాంటి సంఘటనలు కోకొల్లలు జరుగుతున్నాయి. ఇక వేధింపులకు హద్దే లేకుండాపోతున్నది. జాతీయ నేరవిభాగం గణాంకాల ప్రకారం 2016-20 మధ్యకాలంలో మహిళలపై లక్షాఅరవైనాలుగువేల అత్యాచార కేసులు నమోదయ్యాయి. కానీ ఒక్క 2020లోనే ఇరవైఎనిమిదివేల నలభైఆరు కేసులు చోటుచేసుకున్నాయంటే ఏ స్థాయిలో పెరిగిపోతున్నాయో అర్థం చేసుకోవచ్చు.ఇందులో రెండువందల ఇరవైఆరుకుపైగా సామూహిక అత్యాచార కేసులు రికార్డు అయ్యాయి. రికార్డుకు రాని, వెలుగుచూడని కేసులు ఎన్నో ఉన్నాయి. భారత్‌లో 2020లో నాలుగు లక్షల ఇరవైమూడువేల మంది మహిళలు అదృశ్యమయ్యారు.ఇందులో దాదాపు ఎనభైవేల మంది బాలికలు ఉన్నారు. వారిలో చాలా మంది ఆచూకి లభించడం లేదు. వారు బతికి ఉన్నారో లేదో తెలియక కుటుంబ సభ్యులు పడుతున్న బాధలు వర్ణనాతీతం. నేరంజరిగిన తర్వాత రికార్డు సమయంలో నిందితులను పట్టుకోగలుగుతున్నారు కానీఅరికట్టేందుకుముందు జాగ్రత్త చర్యలు తీసుకోలేకపోతున్నారనే విమర్శలను కొట్టివేయలేం. నడిరోడ్డుపై మహిళలపై దాడులకు పాల్పడుతున్నా ప్రేక్షకుల్లాగాచూస్తూ వీడియోలుతీసి సామాజికమాధ్యమాల్లో పెట్టేందుకు ప్రయత్నిస్తున్నారే తప్ప అడ్డుకునేందుకు ఎవరూ సాహసించకపోవడం దురదృష్టకరం. చదువు సంధ్యలు పెరిగేకొద్దీ ప్రవర్తనలో కూడామార్పు రావాలి. సభ్యత,సంస్కారం పెరగాలి. సాంకేతికంగా అభివృద్ధి చెంది విజ్ఞానం ఆర్జించేకొద్దీ మంచేదో, చెడేదో గ్రహించే విచక్షణాజ్ఞానం పెరగాలి. చాలాసంఘటనల్లో నేరస్తులు అంతోఇంతో చదువుకున్నవారే, విద్యావంతులే.కానీ దురదృష్టవశాత్తు అలాంటి విద్యావంతులే ఇలాంటి దారుణాలకు పాల్పడుతున్నారు.జరిగిన, జరుగుతున్న సంఘటనలు ఆవేదనేకాదు ఆందోళన కలిగిస్తున్నాయి. సభ్యసమాజం తలవంచుకునేలా చేస్తున్నాయి. సంఘటనలు జరిగినప్పుడల్లా ఖండించడం,పునరావృతం కాకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటామని పాలకులు ప్రకటించడం సాధారణమైపోయింది. మొత్తంమీద ఈ విషసంస్కృతి పెరిగిపోతుందనే దానికి ఈసంఘటనలు అద్దంపడుతున్నాయి. మరొకపక్క మహిళలపై హింసకు చరమగీతం పాడాలన్న ముఖ్యఉద్దేశంతో ఎంతోకృషి జరుగుతున్నది.ఒక్క భారత్‌లోనేకాదు ప్రపంచవ్యాప్తంగా ఎన్నోదేశాలు చట్టాలు చేస్తున్నాయి.ఎన్నెన్నో పథకాలు ప్రవేశపెడుతున్నాయి.అయినా అవి సరిపోవడంలేదు. ఇప్పటికీ మనచుట్టూ సమాజంలో కోట్లాది మంది మహిళలు పలురకాల హింసలకు గురవుతున్నారు. ప్రపంచంలోని అన్ని దేశాల్లో స్త్రీ,పురుషుల మధ్య అసమానతలు లెక్కగడితే స్త్రీని దేవతలా కొలిచే సంప్రదాయం మన భారతావనిలోనే ఉంది.కానీ మహిళలపై జరుగుతున్న హింసలో కూడా భారత్ అగ్రస్థానంలో ఉండడం దురదృష్టకరం.ఏదిఏమైనా మహిళా రక్షణమాటల్లో కాకుండా చేతల్లో చూపాలి. ఈ భారం పాలకులపైనే వేయకుండా స్వచ్ఛంద సంస్థలు ముందుకురావాలి. సమాజం కూడా ఆలోచించాలి.అన్నింటికంటే ముందు పోలీసులు ఈ కేసుల విషయంలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకొని తిరుగులేని సాక్ష్యాలుసేకరించి నేరస్తులు ఏ పరిస్థితుల్లోనూ తప్పించుకోకుండా కోర్టుల ముందు రుజువు చేసి శిక్షలు వేయించాలి. అవసరమైతే చట్టాలకు మరింత పదును పెట్టాలి. దీనికితోడు ఇలాంటి కేసుల్లో రాజకీయ జోక్యాన్ని తగ్గించాలి. అప్పుడే నేరస్తుల్లో చట్టమన్నా, పోలీసులన్నా భయభక్తులు ఏర్పడతాయి. రాజకీయాలకు అతీతంగా అందరూ ఆలోచించాల్సిన సమయమిది.

ప్రతి మతం చెబుతుంది. తన మీద
తనకు నమ్మకం లేనివాడే
నాస్తికుడు అని.



స్వామి వివేకానంద

దూరంగా ఉన్నా ఎప్పుడూ
మనసులో ఉండేవారు నిజంగా
దగ్గరగా ఉన్నట్లే. దగ్గరగా ఉన్నా
ఎప్పుడూ మనసులో లేనివారు
దూరంగా ఉన్నట్లే.



చాణక్యుడు

## ప్రజావాక్కు



### పాడి రైతులకు మొండిచెయ్యి!

**అమూల్‌తో** రాష్ట్ర పాడి రైతులకు వేల కోట్ల రూపాయల లబ్ధి చేకూరుతుందని ముఖ్యమంత్రి చెబుతున్న మాటల్లో నిజం లేదు. గత నాలుగు సంవత్సరాలుగా అమూల్‌ని ప్రమోట్ చేయడం కోసం ప్రజాధనం వేల కోట్ల రూపాయలు ప్రభుత్వం ఖర్చుపెట్టింది. అయినా పాడి రైతులకు ఒరిగింది ఏమీ లేదు. తాము అధికారంలోకి వస్తే సహకార పాల డైరీలకు పాలు పోస్తే ప్రతి లీటరు పాలకు నాలుగు రూపాయలు ప్రభుత్వం సబ్సిడీ ఇస్తుందన్న హామీని తుంగలో తొక్కి కల్లబొల్లి కబుర్లు చెబుతున్నారు. పశువుల బీమా అతీగతీ లేదు. పశువైద్యుల నియామకాల్లేవు.ప్రజల్లో ప్రతివర్గాన్ని మభ్యపెట్టి ఓట్లు దండుకున్నారు. అందరినీ మోసగించారు. పాలకులకు రానున్న ఎన్నికల్లో భంగపాటు తప్పదు.

-జి.రామకృష్ణ, ముస్తాబాద, కృష్ణాజిల్లా

### రేషన్ కార్డులు అందివ్వాలి

సంక్షేమ పథకాలకోసం విధించిన నిబంధనల వల్ల ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వేలాది మంది పేద, కింది, మధ్యతరగతి ప్రజలు అర్హులుకాకుండాపోతున్నారు. దీంతో వార్డుగా, గ్రామసచివాలయాలు, ప్రజాప్రతినిధులు చుట్టూ సంవత్సరాలు తరబడి తిరిగినా ప్రయోజనం లేకుండాపోతుంది. రేషన్‌కార్డు లేకపోవడంతో ఉచితంగా ఇచ్చేరేషను బియ్యం,పింఛను, ఆరోగ్యశ్రీ లాంటి ముఖ్యమైన సంక్షేమపథకాలకు కూడా కొంతమంది సామాన్యులు దూరంగాఉంటున్నారు.జగనన్నకు చెబుదాం, జగనన్న సురక్షలాంటివి కార్యక్రమాలు చేసినాఅర్హులు అందరికీ సంక్షేమ పథకాలు అందడంలేదు. రేషన్‌కార్డులు లేక సంక్షేమ పథకాలు అందక సామాన్యులు ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారు. వి.ఆర్.వో లాంటి వారితో సోషల్ ఆడిట్ ద్వారా ఆర్థిక పరిస్థితి నిర్ధారించి అర్హులైన అందరికీ రేషన్ కార్డులు ఇవ్వాలి.

-బి.బి.రామకృష్ణరావు, కాకినాడజిల్లా

### చేపల చెరువుల నిర్మాణం

**తెలంగాణ** రాష్ట్రంలోకూడా చేపలచెరువు నిర్మాణం కోసం రైతులకు తగిన సౌకర్యాలు కల్పించాలి. రైతుల పంట పొలాల్లో నీటి వసతి ఉన్న రైతులకు చేపల పెంపకం తగిన శిక్షణ ఇచ్చి బ్యాంకుల ద్వారా రుణాలు ఇచ్చి స్వయం ఉపాధి మార్గంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపల పెంపకానికి చేపల చెరువులను నిర్మించాలి.తెలంగాణ రాష్ట్రంలోనిచెరువులలో ప్రభుత్వం చేప పిల్లల పెంపకం చేస్తుంది. చేపల మార్కెట్‌లో చేపలు ప్రజలకు అందుబాటులో ఉంటాయి..

-ఈదునూరి వెంకటేశ్వర్లు, వరంగల్‌జిల్లా

### ధరలను అదుపు చేయాలి

**దేశవ్యాప్తంగా** నిత్యావసర వస్తువుల ధరలు వేగంగా పెరుగుతూ సామాన్యులకు భారం అవుతున్నాయి. ప్రస్తుతం టమోటా ధరకిలో 100రూపాయలు పైగానే ఉంది. ఇదే టమోటా రెండు నెలల క్రితం మార్కెట్‌లో కిలో ధర ఒకరూపాయి కూడా లేకపోవడంతో రైతులు పొలాల్లోనే వదిలేయడం బాధాకరం. కూరగాయలు,పప్పుధాన్యాలు, పాలు,ఇతర నిత్యావసరాలధరలు అన్నీ ఆకాశాన్నంటాయి. అందువల్ల సామాన్య, పేద, మధ్యతరగతి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రభుత్వాలు ఉద్యానవన పంటల సాగును ప్రోత్సహించడంతోపాటు ధరల స్థిరీకరణ నిధిని ఏర్పాటు చేసి రైతులను ఆదుకోవాలి. తక్షణ ఉపశమన చర్యలతోపాటు సమగ్ర ప్రణాళికలు దీర్ఘకాలికంగా అమలు చేయాలి.

-భావన నరేష్‌చంద్ర, వానపల్లి

### కాలదోషం పట్టిన దిశ చట్టం?

**రాష్ట్రంలో** మహిళలపై జరుగుతున్న అత్యాచారాలు, అఘాయిత్యాలు సమర్థవంతంగా అరికట్టడానికి 2019లో దిశచట్టాన్ని రాష్ట్ర అసెంబ్లీలో ఆమోదించి కేంద్రానికి పంపించారు. ఆచట్టంలో అనేకలోపాలు కేంద్ర న్యాయశాఖగుర్తించి లోపాలు సరిచేసి బిల్లును మరోసారి పంపించామన్నారు. ఆ తర్వాత రాష్ట్ర ప్రభుత్వం దాదాపు నాలుగు సంవత్సరాలు గడిచినా ఆ బిల్లు చట్టంగా తీసుకురావడానికి ఎటువంటి ప్రయత్నం చేయనట్లు అవగతం అవుతుంది.మహిళలపై అత్యాచారాలు తగ్గకపోగా రోజురోజుకు పెరుగుతున్నాయి. పరిస్థితి ఎక్కడ వరకు వచ్చిందంటే మహిళలపై అఘాయిత్యాలకు వేధింపులకు పోలీసులపైనే కేసులు నమోదు అవుతున్నాయి. పాలకుల మాటలు, ప్రగల్భాలు తప్పితే ఆచరణలో మహిళలకు రక్షణ కల్పించడంలో పూర్తిగా వైఫల్యం చెందారు అనిచెప్పడానికి దిశ చట్టం ఓ ఉదాహరణ.

-జి.భారతీదేవి, ఏలూరు, ఏలూరుజిల్లా

### ఎమ్మెల్యేలదే తప్పా?

**ఈ అవినీతి** ఎమ్మెల్యే మాకు వద్దు అని పలు నియోజకవర్గాల్లో అధికార వైకాపా కార్యకర్తలు గగ్గోలు పెడుతూ తమ అసమ్మతి తెలియచేస్తున్నారు.నిజానికి ఈ ఎమ్మెల్యేలందరూ చాలా డబ్బు ఖర్చుపెట్టి ఎన్నికల్లో విజయం సాధించారు. ఖర్చుపెట్టిన దానికి నాలుగు రెట్లు సంపాదించడానికి అవకాశం కల్పిస్తామన్న హామీతోనేవారుబరిలోకిదిగారు.మరలఎన్నికల్లో గెలవాలంటే మరింత ఖర్చుపెట్టాలి? ఇళ్లస్థలాల నుంచి మట్టి, ఇసుక, కొండలు, గుట్టలు అన్నీ కబళిస్తున్నారు. ఇందుకు పాలకులదే బాధ్యత కాదా? ఈ దోపిడీలో అసలు ముద్దాయి ఎవరో కార్యకర్తలు గుర్తించాలి.

- గడ్డిపాటి శ్రీవారి, పోతునూరు

ఎడిట్ పేజీకి..
ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# రహదారి భద్రతపై అధ్యయనం అవసరం

**ట్రాఫిక్ నియమాలను ఉల్లంఘిస్తూ వాహనాలను నడిపేవారిపై పరస్పర సమన్వయంతో రవాణాశాఖ, పోలీసు శాఖలు కఠిన చర్యలు తీసుకోవాల్సిందే. ప్రమాదాలలో ప్రాణాలు కోల్పోతున్నవారిలో సింహభాగం ఉత్పత్తిశక్తిగా కొనసాగుతున్న యువతే ఉంటున్నందున తల్లిదండ్రులు తమపిల్లలు కౌమార దశకు చేరుకునే క్రమంలో మిగతాజీవన నైపుణ్యాలతోపాటు భద్రతతో కూడిన రహదారి ప్రయాణాలకు సంబంధించిన నైపుణ్యాలను కలగలిపి అందించాలి.ప్రభుత్వాలు సైతం రోడ్‌సేఫ్టీ నియమాలను పాఠ్యప్రణాళికలో చేర్చి విద్యార్థులకు బోధించాలి.**



డాక్టర్ నీలం సంపత్

దేశంలో మినిస్ట్రీ ఆఫ్ రోడ్ ట్రాన్స్‌పోర్ట్ అండ్ హైవేస్ గతేడాదికి సంబంధించిన రోడ్డు ప్రమాదాల నివేదిక తాలూకు గణాంకాల ప్రకారం సరైన కూడళ్లు లేని మూలంగా మెట్రోనగరాల్లో జరుగుతున్నరోడ్డు ప్రమాదాలలో దేశంలో మన రాష్ట్ర రాజధాని హైదరాబాదే నెంబర్ వన్. అదే విధంగా ట్రాఫిక్ నియంత్రణలేని కూడళ్లలో జరుగుతున్న రోడ్డు ప్రమాదాలలోసైతం దానిదే ద్వితీయ స్థానం. మద్యం మత్తులో వాహనాలు నడపడంతోపాటు వాహనాలు అదుపుతప్పడం ద్వారా జరుగుతున్న ప్రమాదాలలో మూడోస్థానం. బ్లాక్‌స్పాట్స్‌ల మూలంగా, బోల్తాపడడం ద్వారా, టీ జంక్షన్ల వద్ద జరుగుతున్న ప్రమాదాలలో నాలుగోస్థానం. ఎదురెదురుగా ఢీకొట్టడం ద్వారా జరుగుతున్న ప్రమాదాలలో ఐదోస్థానం. కాగా మితిమీరిన వేగంతో నడుపుతున్న మోటారు కార్లు,లారీలు, ఇతర వాహనాలతోపాటు హెల్మెట్ లేకుండా నడుపుతున్న ద్విచక్ర వాహనాల ప్రమాదాలలో ఆరోస్థానం. రోడ్లపై ప్రమాదకరమైన గుంతలతోపాటు లైసెన్సులు లేకుండానే వాహనాలు నడుపుతున్నవారి మూలంగా సంభవిస్తున్న రోడ్డు ప్రమాదాలలో ఎనిమిదో స్థానం. అదే విధంగా రాష్ట్రంలో విస్తరించి ఉన్న జాతీయరహదారులపై జరుగుతున్న రోడ్డు ప్రమాదాలలోనూ ఎనిమిదో స్థానంతో మన రాష్ట్రం అన్ని రకాలరోడ్డు ప్రమాదాల్లో దేశంలోనే తానే తొలి పది స్థానాలలో కొనసాగుతున్న అప్రతిష్టను మూటగట్టుకోవడం దురదృష్టకరం. దేశ సరిహద్దుల్లో యుద్ధభూమిలో సిపాయిల కన్నా రహదారులపై ప్రయాణించే వ్యక్తులే ఎక్కువ ప్రమాదాల బారినపడి మృత్యువాతపడుతున్న వైనం ఆందోళన కలిగిస్తోంది.ఏతావాతా అన్ని ఘోర రోడ్డు ప్రమాదాలకు కారణం మానవ తప్పిదాలే. అందులో మరీ ముఖ్యంగా అతివేగంతో వాహనాలను నడపడంతోపాటు మద్యంమత్తులో వాహనాలు నడపడం, ఏకాగ్రతను కోల్పోవడం, దృష్టిమరలడం, అలసిపోయి నిద్రలోకి జారుకోవడం, నిర్లక్ష్యంగా వాహనాలను నడపడంతోపాటు రహదారుల నిర్మాణ,నిర్వహణలోపాలే కాకుండా డ్రైవర్లు, ట్రాఫిక్ నియమాలను ఉల్లంఘించడాలే ప్రధాన కారణాలుగా రుజువవుతున్నాయి. నిన్నటికినిన్న హైదరాబాద్ మహానగరంలో లైసెన్స్‌లేని ఓ యువకుడు అపరిమిత వేగంతో నడిపిన కారు మూలాన ఉదయం వాకింగ్ చేస్తున్న తల్లీకూతుళ్ల మరణంతోపాటు బైక్ అత్యంత వేగంతో ఢీకొట్టిన ఫలితంగా పాఠశాలకు వెళ్తున్న బాలిక మరణం.రహదారిపై తన స్కూటీపై తన మానాన తాను వెళ్తున్న జిహెచ్ఎంసి ఉద్యోగిని అతి వేగంగా వచ్చిన ఓ బిఎండబ్ల్యూ కారు ఢీకొట్టి ప్రాణాలు తీసిన ఉదంతాలేకాదు, హైదరాబాద్ మహానగరంలో ఫ్లైఓవర్లపై నుండి కిందపడడం ద్వారానే కాకుండా జనసమ్మర్దం అధికంగా ఉన్న రద్దీప్రాంతాలలో కూడళ్లలో జంక్షన్లలోనే కాదు జాతీయ రహదారులపై కంటైనర్లు,లారీలలాంటి భారీ వాహనాలు పదుల సంఖ్యలో అమాయకులైన పాదచారులు, ప్రయాణికుల ప్రాణాలను తీస్తున్న వైనం ఆందోళన కలిగిస్తోంది. మొన్న వేకువ జామున నాలుగు గంటలకు పొరుగు రాష్ట్రంలో కడప శివారు ప్రాంతంలో వాహనాలను తనిఖీ చేస్తున్న మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్, అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ల అధికారిక వాహనాన్ని అతివేగంగా వచ్చిన లారీ ఢీకొట్టిన ఫలితంగా విధినిర్వహణలో సదరు అధికారులు మరణించడంగుండెల్ని పిండేస్తోంది. ఆదిలాబాద్‌లో గుర్తుతెలియని వాహనం ఢీకొని ఆటోలో ప్రయాణిస్తున్న నలుగురు ప్రయాణికుల హఠాన్మరణం. అత్యంత సురక్షిత ప్రయాణానికి హామీని కలిగించే ఓల్వో బస్సులు సైతం డివైడర్లను ఢీకొట్టి పదులసంఖ్యలో ప్రయాణికులను అగ్నికీలలకు ఆహుతి చేస్తున్నాయి. పత్రికలు, ప్రసార సాధనాలలో రోడ్డుప్రమాదాలకు సంబంధించిన వార్తలే పతాకశీర్షికలుగా కనపడుతున్న వైనం బాధాకరం. మిగతా అన్ని మౌలికాంశాలను గాలికొదిలి కేవలం ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘనలకు పాల్పడే



వారిపై భారీ జరిమానాలు విధించడం లాంటి చర్యలు తీసుకుంటే చాలు రోడ్డు ప్రమాదాల నివారణ దానంతటఅదే జరిగిపోతుందనే భ్రమతో ప్రభుత్వాలు పనిచేస్తున్న వైనంవిస్తుగొలుపుతోంది.నిజానికి రహదారులపై తిరుగుతున్న వాహనాలలో ట్రాఫిక్ ఎన్ఫోర్స్మెంట్ సిబ్బంది కొరత మూలాన వారి వలలో చిక్కుకునే వారి శాతం సింగిల్ డిజిట్ దాటడం లేదు.మరోవైపు ట్రాఫిక్ విధులను నిర్వర్తిస్తున్న పోలీసుల్లో అధికశాతం మంది సదరు డ్యూటీని పనిష్మెంట్‌గా భావించే క్రమంలో చిత్తశుద్ధితో పనిచేయలేకపోతున్నారేమోననే భావన కూడా వ్యాప్తిలోఉంది. ఫలితంగా రోడ్డుపై తిరగాడుతున్న వాహన చోదకులలో ట్రాఫిక్ వలలో చిక్కుతున్న వారు కేవలం తొమ్మిది శాతం మందే అని సర్కారు లెక్కలే స్పష్టంగా చెబుతున్నాయి. వారిపై జరిమానాల కొరడా విధిస్తే మిగతా 91 శాతం మంది వాహన చోదకుల ప్రవర్తన ఎలామారుతుందో బోధపడడం లేదు. ఇకపోతే బ్లాక్‌స్పాట్లను గుర్తించి హెచ్చరికలు చేయడం కాదు. వాటిని తొలగించడం ద్వారా ప్రమాదాలకు ఆస్కారమే లేని రహదారులను నిర్మించాలి. రహదారులపై అనునిత్యం తిరుగాడే వాహనాల ఫిట్‌నెస్‌పై ఫోకస్‌పెట్టాలి. డ్రైవర్లుగా లైసెన్స్‌లను పొందగోరే అర్హులైన వ్యక్తుల నైపుణ్యాలను శాస్త్రీయంగా పరీక్షించి లైసెన్సులను జారీచేయాలి.కాలానుగుణంగా వాహనాల తయారీలో వస్తున్న మార్పులకనుగుణంగా డ్రైవింగ్ కళాశాలల్లో నిపుణులచేత డ్రైవర్ల సామర్థ్యాన్ని అప్‌గ్రేడ్ చేసే శిక్షణాతరగతులు నిర్వహించాలి. ఇబ్బడిముబ్బడిగా రోడ్లపై తిరుగుతున్న వివిధరకాల వాహనాలకు,వాటి డ్రైవర్లకు సేఫ్ డ్రైవింగ్ స్కిల్స్‌ని నేర్పే ట్రాఫిక్ పాలసీని రూపొందించి అమలుపరచాలి. కాలానుగుణంగా మోటార్ వాహనాల నిర్మాణంలో అవి కలిగివుండే ఫీచర్లలో వస్తున్న మార్పులతోపాటు వాటినిఉపయోగిస్తున్న వినియోగదారుల డ్రైవింగ్ నైపుణ్యాలను ఎప్పటికప్పుడు అప్‌గ్రేడ్ చేస్తూ,సదరు వాహన అవసరాలకు సరిపడే రహదారుల నిర్మాణంతోపాటు లైసెన్సింగ్ విధానాన్ని రూపొందించి అమలుచేసే క్రమంలో మోర్త్‌చేసుకున్న కృషి అభినందనీయమే. అయితే 68 లక్షల కిలోమీటర్ల రోడ్ల విస్తీర్ణతతో కొనసాగుతున్న అమెరికా తర్వాత 63.7లక్షల కిలోమీటర్ల రోడ్డు విస్తీర్ణతతో ప్రపంచంలో రెండవస్థానానికి చేరుకున్న మనదేశంలో 140కోట్లపైచిలుకు ప్రజలు రోడ్డు యూజర్లుగా మారి సదరు రహదారులపై ట్రాఫిక్ నియమాలను గౌరవిస్తూ తమ ప్రయాణాన్ని కొనసాగించాలి. రెండేళ్ల క్రితం మోర్త్ మార్గదర్శకాలననుసరించి ప్రభుత్వం పారిశ్రామిక రంగం, అకాడెమియా పరిపూర్ణ భాగస్వామ్యంతో కృత్రిమ మేధస్సు ఆధారంగా డేటా ఎనలటిక్స్ తోడ్పాటుతో 2025వ సంవత్సరం వరకు 50శాతం రోడ్డుప్రమాదాలను నివారించే లక్ష్యంతో మహారాష్ట్రలో ప్రారంభమైన ఐరాస్టే ప్రాజెక్టు అమలు ఊసేతీయడంలేదు.ప్రపంచబ్యాంకు ప్రాయోజిత ఐరాడ్ పథకం అమలు ద్వారా ప్రమాదాల డేటాబేస్ తయారీ అందనిద్రాక్షగా మారుతోంది.రాజస్థాన్,ఢిల్లీ లాంటి ఇతర రాష్ట్రాలలో అమలుపరుస్తున్నా మన రాష్ట్రం దానిని కాగితాలకే పరిమితం చేయడం గమనార్హం.మోర్త్ తన రహదారిభద్రత కేలండర్‌లో భాగంగా ప్రతియేడాది దేశంలో జనవరినెలలో రహదారి భద్రత వారోత్సవాలను నిర్వహిస్తున్న వైనం ఓ సాంప్రదాయంగా కొనసాగుతోంది.అయితే సర్కారువారు యేటా తయారుచేసే నేరాల గణాంకాల ప్రకారం జనవరి మాసంలోనే అధికశాతం రహదారి ప్రమాదాలు జరుగుతుండడాన్ని పరిశీలించినప్పుడు డిసెంబర్ ఆఖరి వారంలో ప్రారంభమయ్యే క్రిస్మస్ పండగతోపాటు న్యూ ఇయర్ వేడుకలే అధికరోడ్డు ప్రమాదాలకు కారణమవు తున్నందున జాతీయరహదారి భద్రతా ఉత్సవాలను నవంబర్‌లేదా డిసెంబర్ మాసాలలో జరిపితే సదరుఉత్సవాల అవగాహనతో రోడ్డు ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చనే రవాణా రంగనిపుణుల అభిప్రాయాన్ని పరిగణనలోకి తీసుకోవాల్సిందే. ఐక్య రాజ్యసమితి నిర్దేశాలననుసరించి ప్రపంచబ్యాంకు ప్రాయోజిత పథకాల అమలు కోసం వందలకోట్ల రూపాయల నిధులను రహదారి ప్రమాదాల నివారణ కోసం ఖర్చుచేస్తున్నప్పటికీ ఘోర రోడ్డుప్రమాదాలను అరికట్టలేకపోతున్న వైనం ఆందోళన కలిగిస్తోంది. ఆధునిక మానవుల జీవనంలో అనివార్యమైన భాగంగా మారిన రహదారి ప్రయాణాన్ని పూర్తి భద్రతతో కొనసాగించడానికి అవసరమైన ట్రాన్స్‌పోర్ట్ పాలసీని రూపొందించడంతోపాటు దానిని అమలు పరచడానికి అవసరమైన స్థాయిలోయమ్.వి.ఐ, ఎ.యమ్.వి.ఐల నియామకాలను సత్వరమే పూర్తిచేయాలి. ట్రాఫిక్ నియమాలను ఉల్లంఘిస్తూ వాహనాలను నడిపేవారిపై పరస్పర సమన్వయంతో రవాణాశాఖ, పోలీసు శాఖలు కఠిన చర్యలు తీసుకోవాల్సిందే. ప్రమాదాలలో ప్రాణాలు కోల్పోతున్నవారిలో సింహభాగం ఉత్పత్తిశక్తిగా కొనసాగుతున్న యువతే ఉంటున్నందున తల్లిదండ్రులు తమపిల్లలుకౌమార దశకుచేరుకునేక్రమంలో మిగతాజీవన నైపుణ్యాలతోపాటు భద్రతతో కూడిన రహదారి ప్రయాణాలకు సంబంధించిన నైపుణ్యాలను కలగలిపి అందించాలి.ప్రభుత్వాలు సైతం రోడ్‌సేఫ్టీ నియమాలను పాఠ్యప్రణాళికలో చేర్చి విద్యార్థులకు బోధించాలి. ●

# పాఠశాల విద్యకు పట్టం కట్టేదెప్పుడు!

మధుపాళీ

ప్రపంచదేశాల్లో అతిపెద్ద విద్యావ్యవస్థగా పేరొందిన సువిశాల భారతంలో 14.9 లక్షల పాఠశాలలు, 95 లక్షల ఉపాధ్యాయులు, 26.5 కోట్ల విద్యార్థినీవిద్యార్థులు ఉన్నారని తెలుస్తున్నది. 2021-22 విద్యాసంవత్సరానికి సంబంధించిన తాజా నివేదిక ఆధారంగా వివిధ రాష్ట్రాల/ కేంద్రపాలిత ప్రాంతాల 'పెర్ఫామెన్స్ గ్రేడింగ్ ఇండెక్స్', పిజిఐ'లను నిర్ణయించి పలు ఆసక్తికరమైన విశ్లేషణలను బహిర్గతపరచింది. పాఠశాల విద్యపట్ల స్పష్టమైన శాస్త్రీయ అధ్యయనానికి ఆధారంగా ఇండికేటర్లతోపాటు వాటి వెయిటేజీ పాయింట్లుగా బోధన ఫలితాలు (లెర్నింగ్ అవుట్‌కమ్స్, వెయిటేజ్ 240 పాయింట్లు) అందుబాటు (ఆక్సెస్, వెయిటేజ్ 80పాయింట్లు), మౌలిక వనరులు/ ఇతర వసతులు/ (ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అండ్ ఫెసిలిటీస్, వెయిటేజ్ 190 పాయింట్లు) సమాన అవకాశాలు (ఈక్విటీ వెయిటేజ్ 260 పాయింట్లు)పాలన పద్ధతులు(గవర్నెన్స్ ప్రాక్టీస్, వెయిటేజ్ 130 పాయింట్లు),ఉపాధ్యాయ విద్య, శిక్షణ (టీచర్ ఎడ్యుకేషన్ అండ్ ట్రేనింగ్, వెయిటేజ్ 100 పాయింట్లు) అనబడే ముఖ్య అంశాలను తీసుకొని నివేదిక విడుదల చేశారు. వివిధ రాష్ట్రాలకు లభించిన పాయింట్లు ఆధారంగా వివిధ రాష్ట్రాలు యూటీలను దక్ష్, ఉత్కర్ష్, అతి ఉత్తమ్, ఉత్తమ్, ప్రచేష్ట, అకాన్ష్ గ్రూపులుగా వర్గీకరించారు. పిజిఐ 2.0 ఆధారంగా లభించిన పాయింట్లను బట్టి 940పైగా అత్యున్నత పాయింట్లు పొందిన రాష్ట్రాలు/యూటీలకు 'దక్ష్'గ్రేడ్‌ను కనిష్టంగా 460 పాయింట్లు లోపు పొందితే అకాన్షీ-3 గ్రేడ్‌ను ఇవ్వడానికి నిర్ణయించారు. అత్యున్నత 'దక్ష్' ఉత్కర్ష్, అతి ఉత్తమ్, ఉత్తమ్ గ్రేడ్‌లను ఏ ఒక్క రాష్ట్రంకూడా పొందలేకపోవడం విచారంగా ఉన్నది. తెలుగు రాష్ట్రాల్లో ఆంధ్రప్రదేశ్ 543.8 పాయింట్లతో ప్రచేష్ట-3 గ్రేడ్‌ను 479.9 పాయింట్లతో తెలంగాణ అకాన్షీ-1, గ్రేడ్‌ను పొంది జాబితా దిగువన చోటును పొందడం మనకు విచారకరంగా ఉన్నది. లెర్నింగ్ అవుట్‌కమ్స్‌లో ఎపికి 47.80,తెలంగాణకు 36.60 పాయింట్లు, విద్యాలయ అందుబాటు(ఆక్సెస్)లో ఎపికి 61.30,తెలంగాణకు 53.70 పాయింట్లు, మౌలిక వసతుల్లో ఎపికి 83.97, తెలంగాణకు 56.19 పాయింట్లు, సమాన అవకాశాల కల్పనలో ఎపికి 222.95, తెలంగాణకు 219.54 పాయింట్లు, ప్రభుత్వ పాలనలో ఎపికి 67.48, తెలంగాణకు 5330 పాయింట్లు, టీచర్ ఎడ్యుకేషన్ శిక్షణలో ఎపికి 60.29పాయింట్లు, తెలంగాణకు 60.58 పాయింట్లు లభించాయని నివేదికస్పష్టం చేసింది.ఉచిత పాఠశాల విద్యను అందరికీ అందుబాటులో ఉంచడం, డ్రాప్ అవుట్లను తగ్గించడం, నమోదులు పెంచడం,ఉన్నత విద్యవైపు పయనించేలా చర్యలు తీసుకోవడం నిరంతరం జరగాలి. పాఠశాల పరిసరాల పరిశుభ్ర వాతావరణం, సురక్షిత తాగునీరు, మరుగుదొడ్లు, విద్యుత్ సరఫరా,ఆటస్థలం,కంప్యూటర్ ఉపకరణాలు,ఇంటర్నెట్ గ్రంథాలయం, పాఠ్యపుస్తకాలు,యూనిఫామ్స్, వినోద వనరులు లాంటివి కల్పించడం అరుదుగా కనిపిస్తున్నది. సమాజంలోని అన్ని వర్గాల పిల్లలకు నాణ్యమైన విద్యను కల్పించడం, ఉన్నత విద్య నమోదును పెంచడం నిరంతరం జరగాలి. విద్యార్థుల హాజరు,అర్హత కలిగిన ఉపాధ్యాయుల నియామకాలు, ఉపాధ్యాయ ఖాళీలనుపూరించడం లాంటిచర్యలు చేపట్టాలి. సమయానుకూలంగా ఆధునిక శాస్త్ర సాంకేతిక అంశాల్లో తరచుగా ఉపాధ్యాయులకు సరైన శిక్షణలు ఇవ్వడంతోపాటు దేశవ్యాప్తంగా నాణ్యమైన ఉపాధ్యాయ విద్యను అందుబాటులో ఉంచడం తప్పనిసరి అని తెలుగురాష్ట్రాల ప్రభుత్వాలు గమనించి రానున్న రోజుల్లో పాఠశాల విద్యను దేశంలోనే అత్యున్నత దశకు చేర్చాలి. ●

# సమస్యల సుడిగుండంలో 'వృద్ధభారత్'

నేదునూరి కనకయ్య

మానవ సమాజంలో అనుభవం 'జ్ఞానం' వారసత్వ సంపదను, సంస్కృతిని భవిష్యత్ తరాలకు అందించే సమూహమే వృద్ధులు. మనదేశంలో 60 యేళ్లు పైబడిన వారిని వృద్ధులు, సీనియర్ సిటిజన్‌లు అంటారు. మానవ జీవితంలో వృద్ధాప్యం అనివార్యమైన, తప్పించుకోలేని దశ. ఈ వాస్తవాన్ని విస్మరించి అనేక కుటుంబాలు, సమాజం వృద్ధులను భారంగా భావిస్తున్నారు. వృద్ధులపై వేధింపులు ప్రపంచవ్యాప్త సమస్య. అభివృద్ధి చెందిన, అభివృద్ధిచెందుతున్న దేశాల్లో వృద్ధులపై జరుగుతున్న పలురకాల హింసలు జటిల సామాజిక సమస్యగా పరిణమించిందని సామాజికవేత్తలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. సామాజిక,ఆర్థిక,ఆరోగ్యం నిర్లక్ష్యం వృద్ధులకు శాపంగా పరిణమించింది.వృద్ధులకు ఆహారం, ఔషధాలు, భద్రత లేకపోవడం ఉమ్మడి కుటుంబాలు విచ్ఛిన్నం కావడం వల్లవృద్ధులు అనాథలుగా మారుతున్నారు. పౌష్టికాహారం పరిశుభ్రత, సహాయం, సకాలంలో వైద్య ఆరోగ్య చికిత్సలాంటి ప్రాథమిక అవసరాలు వారికి అందుబాటులో లేకపోవడం, వృద్ధులను బెదిరించడం, అరవటం, తిట్టడం, కొట్టడం మొన్నగు సమస్యలు ఎదుర్కొంటున్నారు. వృద్ధుల మీద జరుగుతున్న హింస నివారణకు చర్యలు సమావేశాలు నిర్వహించి వృద్ధుల సంక్షేమం పునరావాసం హక్కుల రక్షణకు ప్రభుత్వాలు విధానాలు రూపొందించాలి. ప్రభుత్వాలు బడ్జెట్ కేటాయింపులో సంపద పంపిణీలో వృద్ధుల అభివృద్ధిసంక్షేమానికి ప్రాధాన్యత ఇవ్వాలి. ఉచిత వైద్యసేవలు,రవాణా సౌకర్యాలు కల్పించాలి. ఐక్యరాజ్యసమితి అంతర్జాతీయ కార్యాచరణ ప్రణాళిక పెద్దల దుర్వినియోగాన్ని మానవ హక్కుల సమస్యగా పేర్కొనడం గమనార్హం. 2030 నాటికి ప్రపంచ వృద్ధుల జనాభా 1.4 బిలియన్స్‌కు చేరుతుందని అంచనా వేయబడింది. జనాభాలో నాలుగు నుండి ఆరు శాతం వృద్ధులు ఏదోఒక రకమైన దుర్వినియోగానికి గురవుతున్నారని పలు సామాజిక ఆర్థిక ఆరోగ్య సర్వేలు వెల్లడిస్తున్నాయి. జనాభా లెక్కల ప్రకారం భారతదేశంలో వృద్ధుల జనాభా 1951-1991 సంవత్సరాలమధ్య 20 మిలియన్లు ఉండగా 1991-2001 సంవత్సరాల మధ్య 57 మిలియన్లకు పెరిగింది. 2050 నాటికి వృద్ధులసంఖ్య దాదాపు 324మిలియన్లకు పెరుగుతుందనిఅంచనా. ప్రపంచంలో అత్యధికసంఖ్యలో వృద్ధులు ఉన్న దేశంగా భారతదేశం 'వృద్ధాప్యదేశం' అనే గుర్తింపు పొందింది. 2001 గణాంకాల ప్రకారం 75శాతం మంది వృద్ధులు గ్రామీణ ప్రాంతాల్లో నివసిస్తున్నారు.వృద్ధుల్లో 48.2 శాతం మహిళలు వీరిలో 55 శాతం మంది వితంతువులు మొత్తం 73 శాతం మంది వృద్ధులు నిరక్షరాస్యులు. శారీరక శ్రమపై ఆధారపడినవారు.రెక్కాడితే డొక్కాడని స్థితిలో జీవితాలను సాగదీస్తున్నారు. మూడింట ఒకవంతు మంది దారిద్ర్యరేఖ కింద జీవిస్తున్నారని నివేదికలో తేలింది. 66 శాతంమంది వృద్ధులు తగిన ఆహారం దుస్తులు నివాసం లేకుండా



దుర్భర పరిస్థితుల్లో జీవితాలు గడుపుతున్నారు. 90శాతం మంది ప్రైవేట్ అసంఘటిత రంగానికి చెందినవారు సాధారణ ఆదాయ వనరులులేవు. కనీస అవసరాలు తీర్చుకోలేని దుర్భర పరిస్థితుల్లో జీవితాలు గడుపుతున్నారు. భారతదేశంలో 60యేళ్ల వయసు పైబడిన వృద్ధులసంఖ్య దాదాపు 17కోట్లు వీరిలో 71శాతం గ్రామాల్లో 29శాతం. పట్టణాలలో నగరాలలో నివసిస్తున్నారు. దేశానికి స్వాతంత్ర్యం రాకముందు మనదేశంలో ప్రజల సగటు జీవితకాలం 32 సంవత్సరాలు. దేశంలో ఆధునిక వైద్య ఆరోగ్య సౌకర్యాలు ఆధునిక చికిత్సవిధానాలు అందుబాటులోకి వచ్చాయి. పౌష్టికాహారం ఆరోగ్యంపట్ల అవగాహనపెరిగింది. జీవన ప్రమాణాలు మెరుగుపడడంవల్ల నేడు ప్రజల సగటు జీవితకాలం 70ఏళ్లకు పెరిగింది. దేశంలో వృద్ధులు ద్వంద్వ వైద్యసమస్యలతో బాధపడుతున్నారు అనగా సంక్రమించే నాన్ కామ్యునికేబుల్ వ్యాధులతో బాధపడుతున్నారు. 70 శాతంకంటిచూపు సమస్య, 16శాతం వినికిడి సమస్య, 46శాతం గుండెజబ్బులు, 21 శాతం మధుమేహం, 12 శాతం నిద్రలేమి, ఒత్తిడి మానసిక సమస్యలతో బాధపడుతున్నారు.రోగనిరోధక శక్తి క్షీణత, సంబంధిత శారీరక మార్పులు అంటు వ్యాధులు, క్షయలాంటి వ్యాధులను వృద్ధులు ఎదుర్కొంటున్నారు. శ్వాసకోశ రుగ్మతల వల్ల 10 శాతం మరణాలకు కారణమవుతున్నారు. 81శాతం వృద్ధులు ఆధునిక సమాజంలో పెరుగుతున్న ఒత్తిడి మానసిక సమస్యలు ఎదుర్కొంటున్నారు.77శాతం మందిఅత్తగారు కోడళ్ల మధ్య విబేధాలు ఉన్నట్లు సర్వేలో తేలింది. ఒంటరిగా జీవిస్తున్న వృద్ధులు 9శాతం ఉన్నారు.హెల్ప్‌ఏజ్ ఇండియా చేసినసర్వే ప్రకారం 47శాతం వృద్ధులు తమ ఆర్థిక ఆరోగ్య అవసరాల కోసం తమ సంతానంమీద ఆధారపడి జీవిస్తున్నారు.37శాతం ప్రభుత్వం అందించే పెన్షన్ల మీద ఆధారపడి జీవితాలను నెట్టుకొస్తున్నారు. వృద్ధుల్లో సగం మంది తీవ్రమానసిక ఒత్తిడితో జీవితాలను గడుపుతున్నారు. విదేశీ చదువు, విదేశీ కొలువుపై మోజుతో ఉమ్మడి కుటుంబాలు విచ్ఛిన్నం కావడంవల్ల దేశజనాభాలో 12 శాతంఉన్న వృద్ధుల్లో మహిళలు, పురుషులు వృద్ధాశ్రమాల్లో జీవిస్తున్నారు. వృద్ధుల సంరక్షణ కొరకు చట్టాలు,పలు పథకాలు రాజ్యాంగపరమైన హక్కులున్నాయి.రాజ్యాంగంలోని 41,46 ప్రకరణలు వృద్ధుల సౌకర్యం గురించి తెలియచేస్తున్నాయి. భారతీయ హిందూ వివాహ చట్టం 1956లోని 20వ సెక్షన్ వృద్ధుల తల్లిదండ్రుల సంరక్షణ బాధ్యత గురించి చెబుతుంది. సిపిసిలోని 125వ సెక్షన్ తల్లిదండ్రులు తమ సంతానంనుండి జీవనభృతి కోరవచ్చు. వృద్ధులు, తల్లిదండ్రుల నిర్వహణ సంక్షేమ చట్టం 2007 ప్రకారం వారసులు తమ సంతానం వృద్ధుల కనీస అవసరాలు తీర్చాలి. వృద్ధుల దుర్వినియోగం, వృద్ధులపై వేధింపులు జరిగినప్పుడు పోలీసులకు లేదా స్థానిక దుర్వినియోగం నిరోధక సంస్థకు నివేదించాలి. వృద్ధుల వేధింపులు నివారణకు కావలసిన సమాచారాన్ని అందించే నేషనల్ సెంటర్ ఆన్ లాఅండ్ ఎల్డర్స్‌రైట్స్ లాంటి పోర్టర్లు అందుబాటులో ఉన్నాయి.వృద్ధుల వేధింపులకు సంబంధించిన వార్తలు సమాచారాన్ని మీడియా, సోషల్ మీడియాలో ప్రచారం చేయాలి. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు వృద్ధులకు ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలి. తల్లిదండ్రులను పోషించని ప్రభుత్వ ఉద్యోగుల మీద ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. ●

(రచయిత: అధ్యక్షులు తెలంగాణ ఎకనామిక్ ఫోరం)

12-07Pg5:Layout 1 7/12/23 12:12 AM Page 1



# బంగారం స్మగ్లింగ్: ఎస్ఐ అరెస్టు

## ఆయన ఇంటి నుంచి బ్లాంక్ చెక్ స్వాధీనం



**సూరత్, జులై 11:** దాదాపు 25 కోట్ల విలువైన బంగారం స్వాధీనానికి సంబంధించి ఓ పోలీసు అధికారిని డిఆర్ఐ అధికారులు అరెస్టు చేసినట్లు మంగళవారం అధికారి ఒకరు చెప్పారు. సూరత్ అంతర్జాతీయ విమానాశ్రయంలో పేస్టు రూపంలో బంగారాన్ని స్వాధీనం చేసుకున్న విషయం విదితమే.సూరత్ విమానాశ్రయంలోని ఇమ్మిగ్రేషన్ కార్యాలయంలో విధులు నిర్వహించిన ఎస్ఐ పరగ్‌దవే 48.2 కిలోల బంగారం ముద్దను స్మగ్లింగ్ చేయడానికి ప్రయత్నిస్తూ దొరికాడని డిఆర్ఐకి చెందిన పబ్లిక్ ప్రాసిక్యూటర్ నాయన్ సుఖద్వాలా తెలిపారు. అయితే సదరు ఎస్ఐ, ముగ్గురు విమానప్రయాణికులు తెచ్చిన బంగారంలో కొంతభాగాన్ని విమానాశ్రయంలోని శౌచాలయంలో దాచి ఉంచి స్మగ్లింగ్‌కు పాల్పడ్డాడని ఆయన అన్నారు. ఎస్ఐ దవేను విచారణ నిమిత్తం రెండురోజులపాటు డిఆర్ఐ కస్టడీకి మంగళవారం స్థానిక కోర్టు రిమాండ్ చేసినట్లు చేసినట్లు సుఖద్వాలా అన్నారు. షార్జా నుంచి సూరత్ విమానాశ్రయంలో దిగిన ముగ్గురు ప్రయాణికులను బంగారం స్మగ్లింగ్‌కు పాల్పడినందుకు అరెస్టు చేశారు. వీరు బంగారాన్ని పేస్టు రూపంలో తెల్ల రంగు ప్యాకెట్లలో దాచి తెచ్చారని సుఖద్వాలా అన్నారు. సదరు ప్రయాణికులు ఆ బంగారాన్ని ఇమ్మిగ్రేషన్ చెక్‌పాయింట్ వద్ద స్క్రీనింగ్ నుంచి తప్పించేందుకు దాన్ని అక్కడిశౌచాలయంలో దాచి ఉంచారని బంగారం ఉన్న పార్సిళ్లను నిందితుడు ఎస్ఐకి అందచేశారని పబ్లిక్ ప్రాసిక్యూటర్ వివరించారు. అయితే ఎప్పుడైతే ఆ ముగ్గురు ప్రయాణికులు అరెస్టయిన విషయం తెలియగానే ఎస్ దవే.. తనకు అనారోగ్యంగా ఉందని చెప్పి విమానాశ్రయం నుంచి వెళ్లిపోయాడని ఆయన అన్నారు. ఇదిలా ఉండగా.. బంగారం స్మగ్లింగ్‌లో ఎస్ఐ దవేకు సంబంధం ఉందని తెలియగానే పోలీసులు ఆయన ఇంటిపై దాడి చేసి రూ. 12 లక్షల విలువైన బ్లాంక్ చెక్కు స్వాధీనం చేసుకున్నారు. బంగారం స్మగ్లింగ్‌తో సంబంధం ఉన్న ఆరోపణలు ఎదుర్కొంటున్న ఎస్ఐపై అంతర్గత విచారణకు ఆదేశించామని సూరత్ పోలీసు కమిషనర్ అజయ్ తోమర్ తెలిపారు.

# ఎవరెస్ట్ శిఖరం సమీపంలో కూలిన హెలికాప్టర్

## ఐదుగురు మెక్సికన్లు, నేపాలీ పైలట్ మృతి

**ఖాట్మండు, జులై 11:** నేపాల్‌లో మనంగ్ ఎయిర్‌కు చెందిన ఓ హెలికాప్టర్ గల్లంతైంది. ఆ సమయంలో దానిలో ఆరుగురు ప్రయాణిస్తున్నారు. వీరిలో ఐదుగురు విదేశీయులే. వీరంతా మృతి చెందినట్లు తెలిసింది. గాలింపు చేపట్టిన సహాయక బృందాలు పైలట్‌తో పాటు ఐదుగురు మెక్సికన్ల మృతదేహాలను గుర్తించాయి. ఈ హెలికాప్టర్ సోలుకుంభు నుంచి ఖాట్మండుకు ప్రయాణిస్తుండగా దానితో సంబంధాలు తెగిపోయాయి. అధికారులు అప్రమత్తమై గాలింపు చర్యలు చేపట్టారు. 9ఎన్-ఎంవి కాల్ సైన్‌తో వ్యవహరించే ఈ హెలికాప్టర్ సోలుకుంభులోని సుర్కీ అనే ప్రదేశం నుంచి గాల్లోకి ఎగిరిన 15 నిమిషాల తర్వాత కంట్రోల్ స్టేషన్‌తో సంబంధాలు తెగిపోయాయి. ఈ ఘటన మంగళవారం ఉదయం 10 గంటల సమయంలో చోటు చేసుకుంది. దీనిని సీనియర్ పైలట్ చెట్ గురుంగ్ నడుపుతున్నారు. ఆతడితోపాటు ఐదుగురు విదేశీయులు కూడా ప్రయాణిస్తున్నారు. ఈ ఘటన చోటు చేసుకున్న ప్రదేశం ఎవరెస్ట్ శిఖరానికి సమీపంలో ఉంటుంది. ఈ విషయాన్ని నేపాల్ సివిల్ ఏవియేషన్ అధికారి జ్ఞానేంద్ర భుల్ నేపాల్‌కు వెల్లడించారు. ఆ హెలికాప్టర్లో అమర్చిన జీపిఎస్ సంకేతాలు లమ్జురాపాస్ వద్ద నిలిచి పోయినట్లు ఆయన చెప్పారు. ప్రస్తుతం ఆ హెలికాప్టర్ జాడను కనుగొనేందుకు అధికారులు ప్రయత్నిస్తున్నారు. దీనిలో భాగంగా ఓ విమానం ద్వారా హెలికాప్టర్‌తో కమ్యూనికేషన్ నెలకొల్పే



దిశగా యత్నాలు జరుగుతున్నాయి. ఈ హెలికాప్టర్లో ప్రయాణిస్తున్న ఐదురుగు మెక్సికన్ వాసులని తెలుస్తోంది. ఈ యేడాది జనవరిలో రాజధాని ఖాట్మండ్ నుంచి కాస్కీ జిల్లాలోని పొఖారాకు వెళ్తోన్న యతి ఎయిర్‌లైన్స్‌కు చెందిన విమానం కుప్పకూలింది. ఈ ప్రమాదంలో మొత్తం 72 మంది మరణించిన విషయం విదితమే.

# బ్రిజ్‌భూషణ్‌పై ఆరోపణలు విచారించదగినవే: పోలీసుల వెల్లడి



**న్యూఢిల్లీ, జులై 11:** బిజెపి ఎంపి, మాజీ భారత రెజ్లింగ్ సమాఖ్య అధ్యక్షుడు బ్రిజ్ భూషణ్ శరణ్ సింగ్ తమపై లైంగిక వేధింపులకు పాల్పడినట్లు మహిళా రెజ్లర్లు ఆరోపించిన విషయం విదితమే. దీనిపై ఢిల్లీ పోలీసులు దర్యాప్తు చేపట్టి ఛార్జిషీట్ దాఖలు చేశారు. నమోదైన ఆరు కేసుల్లో ఆయన వేధింపులకు పాల్పడినట్లు పేర్కొన్నారు. నేరం రుజువైతే ఐదేళ్ల వరకు జైలు శిక్ష పడే అవకాశం ఉందని తెలిపారు. ఇప్పటి వరకు 180 మందిని విచారణ జరిపి ఛార్జిషీట్ తయారుచేశామని చెప్పారు. ఈ మేరకు శుక్రవారం ఢిల్లీ కోర్టు బ్రిజ్ భూషణ్‌కు సమన్లు జారీచేసింది. కేసును విచారించడానికి తగినసాక్ష్యాలు ఉన్నాయని పేర్కొంది. జులై 18నకోర్టు ముందు హాజరుకావాలని ఆదేశించింది. ఒక మైనర్‌తో సహా ఏడుగురు రెజ్లర్లు, తమను బ్రిజ్ భూషణ్ లైంగికంగా వేధిస్తున్నాడని ఫిర్యాదు చేసిన విషయం విదితమే. ఆయనను అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తూ వినేష్ ఫోగట్, సాక్షి మలిక్, బజరంగ్ పునియా లాంటి ప్రముఖ రెజ్లర్లు ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద ఆందోళనలు చేపట్టారు. పార్లమెంట్ నూతన భవన ప్రారంభోత్సవం రోజున ర్యాలీ నిర్వహించేందుకు యత్నించగా, పోలీసులు వారిని కస్టడీలోకి తీసుకున్నారు. తర్వాత కేంద్ర మంత్రి అనురాగ్ ఠాకూర్‌ను కలిసిన తర్వాత వారు తమ నిరసనను విరమించారు. జూన్ 15లోగా ఈ కేసులో ఛార్జిషీటు దాఖలు చేస్తామని ఠాకూర్ వారికి హామీ ఇచ్చిన విషయం విదితమే.



# మళ్లీ ఇమ్రాన్ అరెస్టుకు రంగం సిద్ధం..

**ఇస్లామాబాద్, జులై 11:** పాకిస్థాన్ మాజీ ప్రధాని ఇమ్రాన్ ఖాన్ కష్టాలు ఇప్పట్లో తీరేట్లు లేవు. కొన్నాళ్ల క్రితమే అరెస్టై, కోర్టు ఆదేశాలతో బయటపడ్డ ఆయన్ను ఇప్పుడు ఎన్నికల కమిషన్ వేటాడు తోంది. తాజాగా ఈసీపీ మంగళవారం ధిక్కారణ అభియోగాలపై ఇమ్రాన్‌కు నాన్ బెయిలబుల్ అరెస్టు వారెంట్‌ను జారీ చేసింది. ఆయనతోపాటు పాక్ మాజీ సమాచార శాఖ మంత్రి ఫవాద్ చౌధ్రీ పేరిట వారెంటును జారీచేసింది. గతేడాది ఇమ్రాన్, ఆయన సహచరులు ఫవాద్, అసద్ ఉమర్‌లు ఎన్నికల సంఘం, ఎన్నికల కమిషనర్‌పై అభ్యంతరకరమైన భాషను వాడినట్లు ఆరోపణలున్నాయి. పలుమార్లు హెచ్చరించినా వీరిద్దరూ ఈసీపీ ఎదుట హాజరుకాకపోవడంతో చర్యలు చేపట్టింది. దీనిలో భాగంగా తాజా అరెస్టు వారెంట్లను ఈసీపీలో నలుగురు సభ్యుల బెంచ్ జారీచేసింది. మరోవైపు అసద్ మాత్రం తాను మరో కోర్టులో హాజరు కావాల్సి ఉందని పిటిషన్ దాఖలు చేయడంతో ఈసీపీ అంగీకరించింది. ఓ ట్రస్ట్‌కు సంబంధించిన కేసులో ఇప్పటికే ఇమ్రాన్‌ఖాన్ మే నెలలో అరెస్టయ్యారు. అప్పట్లో ఆయన అరెస్టు దేశం మొత్తాన్ని కుదిపేసింది. సైనిక కోర్ కమాండ్ కార్యాలయాలపై, లెఫ్టినెంట్ జనరల్ ఇంటిపై దాడులు జరిగాయి. భారీ ఎత్తున ఆస్తినష్టం సంభవించింది. ఆ తర్వాత ఆయనకు న్యాయస్థానం బెయిల్ మంజూరు చేసింది. ఈ హింసకు సంబంధించి పాక్ సైన్యం ఒక లెఫ్టినెంట్ జనరల్ సహా పలువురు సీనియర్లను విధుల నుంచి తొలగించింది. గతేడాది ప్రధాని పదవి నుంచి వైదొలగిన నాటి నుంచి ఇమ్రాన్‌ఖాన్ పలు కోర్టుల్లో కేసులను ఎదుర్కొంటున్నారు.

# మహారాష్ట్రలో ఎటిఎంను ఎత్తుకుపోయిన దొంగలు

**ముంబై, జులై 11:** మహారాష్ట్రలోని నాసిక్‌లో కొంతమంది దొంగలు ఏకంగా ఎటిఎం మెషిన్‌నే ఎత్తుకెళ్లారు. దర్జాగా లారీ తీసుకొచ్చి, మెషిన్‌ను అందులోకి ఎక్కించి తీసుకెళ్లారు. ఈ ఎటిఎం ఉన్న చోటుకు కూతేటు దూరంలోనే పోలీస్ ట్రైనింగ్ సెంటర్ ఉండడం విశేషం. నిత్యం పోలీసులు, అధికారులు ఈ ఏటిఎంలో డబ్బులు తీసుకునేందుకు వస్తుంటారని, అలాంటి చోటుకువచ్చి మెషిన్‌నే ఎత్తుకెళ్లారని తెలిసి నమ్మలేకపోయామని స్థానికులు చెబుతున్నారు. ఈ సంఘటన జరిగిన రెండు రోజుల తర్వాత కానీ విషయం బయటకు రాలేదు. ఈ కేసును సవాల్‌గా తీసుకున్న పోలీసులు, దొంగల కోసం తీవ్రంగా గాలిస్తున్నారు. నలుగులు దుండగులు ఎటిఎంలోకి చొరబడి దొంగతనానికి ప్రయత్నించారు. ముఖాలు కనిపించకుండా మాస్క్‌లు వేసుకుని, రెయిన్ కోట్లు ధరించి ఎటిఎం మెషిన్‌ను తెరిచేందుకు విఫలయత్నం చేశారు. ఆపై తమ వెంట తెచ్చుకున్న లారీలోకి ఎటిఎం మెషిన్‌ను ఎక్కించి తీసుకెళ్లారు. ఇదంతా



అక్కడున్న సిసిటివి కెమెరాలలో రికార్డయింది. మరుసటి రోజు ఉదయం ఎటిఎం సెంటర్‌లో మెషిన్ లేకపోవడం గుర్తించిన స్థానికులు వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. దొంగలు ఎత్తుకెళ్లిన ఎటిఎంలో సుమారు రూ.10 లక్షలు ఉన్నాయని బ్యాంకు అధికారులు చెప్పారు. దీంతో రంగలోకి దిగిన పోలీసులు సిసిటివిల ఫుటేజీని సేకరించి, విజువల్స ఆధారంగా దొంగలను గుర్తించేందుకు ప్రయత్నిస్తున్నారు.

# ఉక్రెయిన్ శాంతి సాధనలో భారత్ పాత్రను ఆహ్వానిస్తాం: యుఎస్

**వాషింగ్టన్, జులై 11:** ఉక్రెయిన్‌లో శాంతి సాధనకు భారత్ కీలక పాత్ర పోషించడాన్ని తాము ఆహ్వానిస్తామని అమెరికా వెల్లడించింది. ఈ విషయాన్ని స్టేట్ డిపార్ట్‌మెంట్ ప్రతినిధి మాథ్యూ మిల్లర్ పేర్కొన్నారు. భారత్ లేదా ఆ దేశ ప్రధాని నరేంద్ర మోడీ, రష్యా-ఉక్రెయిన్ మధ్య సంఘర్షణ నివారణకు ప్రయత్నిస్తున్నారా? అన్న ప్రశ్నకు సమాధానంగా మిల్లర్ ఈ విషయాన్ని వెల్లడించారు. భారత్‌తో సహా మరే దేశమైనా ఉక్రెయిన్ సార్వభౌమత్వం, ప్రాదేశిక సమగ్రతతో రాజీపడకుండా శాంతి స్థాపనకు చేసే ప్రయత్నాలను స్వాగతిస్తామని వివరించారు. ఉక్రెయిన్‌లో యుద్ధం రష్యా వ్యూహాత్మక వైఫల్యమని మిల్లర్ అభివర్ణించారు. ఈ యుద్ధంలో మాస్కో భారీ స్థాయిలో ఆయుధ, సైనిక



నష్టాలను చవిచూస్తోందని పేర్కొన్నారు. ఈ సంఘర్షణ మొదటి నుంచి ఉక్రెయిన్‌కు అందుతున్న అంతర్జాతీయ మద్దతును అమెరికా స్వాగతించింది. దీంతోపాటు ఆంక్షల దెబ్బకు రష్యా అతలాకుతలమైందన్నారు. జూన్‌లో ప్రధాని నరేంద్రమోడీ, అమెరికా అధ్యక్షుడు బైడెన్‌లు ఉక్రెయిన్ యుద్ధంపై ఆందోళన వ్యక్తం చేశారు. అంతర్జాతీయ చట్టాలు, నియమాలను, ఐక్యరాజ్యసమితి ఛార్టర్, ప్రాదేశిక సమగ్రతలను, సార్వభౌమత్వాలను గౌరవించాలని వీరిద్దరు సంయుక్త ప్రకటనలో పేర్కొన్నారు. ఉక్రెయిన్ యుద్ధ ప్రభావం ప్రపంచ ఆర్థిక వ్యవస్థలపై ప్రతికూల ప్రభావాన్ని చూపుతోందని పేర్కొన్నారు. ఇక మే నెలలో జీ7 భేటీ సందర్భంగా ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీతో ప్రధాని మోడీ సమావేశమయ్యారు. యుద్ధం ముగించేందుకు అవసరమైన పరిష్కారానికి భారత్ కృషిచేస్తుందని హామీ ఇచ్చారు.

# ఇజ్రాయెల్ న్యాయ సంస్కరణలకు పార్లమెంట్ ఆమోదం

**న్యూఢిల్లీ, జులై 11:** దేశ సుప్రీంకోర్టు అధికారాలను నియంత్రిస్తూ ఇజ్రాయోల్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బిల్లుకు ప్రాథమికంగా పార్లమెంట్ ఆమోదముద్ర వేసింది. ప్రధాని బెంజిమన్ నెతన్యాహు చేపట్టిన న్యాయ సంస్కరణల్లో భాగంగా ఈ బిల్లు పార్లమెంట్ వద్దకు వచ్చింది. ఈ బిల్లు ప్రతిపక్షాల్లో, దేశవ్యాప్తంగా తీవ్ర ఆందోళనలకు కారణమైంది. అంతర్జాతీయంగా అమెరికా వంటి దేశాలు కూడా దీనిని తప్పుబట్టాయి. మొత్తం 124 మంది సభ్యులున్న పార్లమెంటులో 64 మంది దీనికి అనుకూలంగా ఓటు వేశారు. దీంతో దేశవ్యాప్తంగా ఆందోళనలు మరింత తీవ్రమయ్యే అవకాశం ఉంది. పార్లమెంట్, మంత్రులు ఇతర ఎన్నికైన సభ్యుల నిర్ణయాలు సహేతుకంగా ఉన్నాయనే పేరిట ఇక నుంచి సుప్రీంకోర్టు కొట్టేయడానికి అవకాశం లేదు. ఇక ఈ బిల్లు చర్చకోసం కమిటీ వద్దకు రానుంది. అక్కడచర్చల అనంతరం మార్పులు చేర్పులు చోటు చేసుకొని తిరిగి తుది ఓటింగ్‌కు వెళుతుంది. దీనిపై ప్రధాని నెతన్యాహు మాట్లాడుదూ ‘ఇది ప్రజాస్వామ్యానికి ముగింపు కాదు, ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయడం’ అని అభివర్ణించారు. న్యాయవ్యవస్థను సంస్కరిస్తామనే హామీతో తమ కూటమి అధికారంలోకి వచ్చిందని నెతన్యాహు, ఆయన సంకీర్ణ ప్రభుత్వ భాగస్వాములు మొదటి నుంచి చెబుతూ వచ్చారు. వామపక్ష భావజాలం గల జడ్జీలతో న్యాయవ్యవస్థ నిండిపోయిందన్నది వారి ఆరోపణ. ప్రజలు ఎన్నుకున్న ప్రభుత్వ నిర్ణయాలను తిరస్కరించే హక్కు ప్రజలు ఎన్నుకోని న్యాయమూర్తులకు ఉండదని నెతన్యాహు వర్గం వాదిస్తోంది. సుప్రీంకోర్టుతో పాటు



దేశంలోని ఇతర కోర్టులకు జడ్జీలను నియమించే అధికారం ప్రభుత్వానికే ఉండాలంటున్నారు. బ్రిటన్, ఫ్రాన్స్, జర్మనీ దేశాధినేతలూ ఇజ్రాయెల్ న్యాయవ్యవస్థ ప్రక్షాళనపై ఆందోళన వ్యక్తం చేశారు. మీరు వెళుతున్న దారి సరైనది కాదంటూ గతంలో నెతన్యాహుఎను అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ హెచ్చరంచారు.

# ఎస్‌యువి కారును ఢీకొట్టిన స్కూల్ బస్సు.. ఆరుగురి మృతి, పలువురికి గాయాలు



**లక్నో, జులై 11:** ఉత్తరప్రదేశ్‌లో ఘోర ప్రమాదం చోటు చేసుకుంది. ఘాజియాబాద్‌లో ఓ కారును స్కూల్ బస్సు ఢీకొట్టింది. ఈ ఘటనలో కారులో ప్రయాణిస్తున్న ఆరుగురు మరణించారు. మరికొందరికి గాయాలయ్యాయి. రాహుల్ విహార్ సమీపంలోని ఢిల్లీ-మీరట్ ఎక్స్‌ప్రెస్ వే మీద మంగళవారం ఉదయం ఈ ప్రమాదం జరిగింది. ఘటనకు సంబంధించిన భయంకర దృశ్యాలు స్థానిక సిసిటివి ఫుటేజీలో రికార్డయ్యాయి. ఇందులో ఎస్‌యువి కారు, స్కూల్ బస్సు ఎదురెదురుగా రావడం కనిపిస్తుంది. రాంగ్ రూట్‌లో వస్తున్న పాఠశాల బస్సు గురుగావ్ వైపు వెళ్తున్న ఎస్‌యువి కారును ఢీకొట్టింది. దీంతో కారు ముందుభాగం నుజ్జునుజ్జయింది. ఈ దుర్ఘటనలో ఆరుగురు ప్రాణాలు కోల్పోగా, ఎనిమిదేళ్ల బాలుడు తీవ్రంగా గాయపడ్డాడు. అతడిని చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించగా, ప్రస్తుతం బాలుడి పరిస్థితి విషమంగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు. ప్రమాదం విడియో నెట్టింట్లో వైరల్‌గా మారడంతో నెటిజన్లు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. బస్సు రాంగ్ రూట్‌లో వస్తుంటే ట్రాఫిక్ పోలీసులు ఏం చేస్తున్నారని మండిపడుతున్నారు. బస్సు డ్రైవర్, ట్రాఫిక్ పోలీసుల నిర్లక్ష్యం వల్లే ఆరుగురి ప్రాణాలు పోయాయని ఆరోపిస్తున్నారు.



# ఆర్టికల్ 370 రద్దు పిటిషన్లు.. ఆగస్టు 2 నుంచి పూర్తిస్థాయి విచారణ

**న్యూఢిల్లీ, జులై 11:** జమ్ముాకశ్మీర్‌లో ఆర్టికల్ 370 రద్దును సవాల్ చేస్తూ సుప్రీంకోర్టులో పలు పిటిషన్లు దాఖలైన విషయం విదితమే. వాటిని మంగళవారం పరిశీలించిన సిజెఐ జస్టిస్ డివై చంద్రచూడ్ నేతృత్వంలోని ఐదుగురు సభ్యుల రాజ్యాంగ ధర్మాసనం, ఆగస్టు 2 నుంచి పూర్తిస్థాయి విచారణ చేపట్టనున్నట్లు వెల్లడించింది. సోమ, శుక్రవారాలు మినహా మిగతా రోజుల్లో పిటిషన్లపై రోజువారీ విచారణ ఉంటుందని తెలిపింది. ఈ కేసులో దస్త్రాలు, రాతపూర్వక వివరణల సమర్పణకు జులై 27ను తుది గడువుగా నిర్ణయించింది. ఈ క్రమంలోనే ఆర్టికల్ 370 రద్దును సవాలు చేసిన పిటిషనర్ల జాబితా నుంచి తమ పేర్లను తొలగించాలని కోరుతూ ఐఎఎస్ అధికారి షా ఫైజల్, శెహలా రషీద్‌లు చేసిన అభ్యర్థనకు సర్వోన్నత న్యాయస్థానం అనుమతి ఇచ్చింది. ఇదిలా ఉండగా, ఆర్టికల్ 370 రద్దు తర్వాత ఆ ప్రాంతంలో మునుపెన్నడూ లేని విధంగా ప్రశాంత పరిస్థితులు నెలకొన్నాయని సుప్రీంకోర్టుకు కేంద్రం సోమవారం ఓ అఫిడవిట్ సమర్పించిన విషయం విదితమే. దీన్ని పరిశీలించిన రాజ్యాంగ ధర్మాసనం తాము విచారించనున్న కేసుపై ఈ అఫిడవిట్ ప్రభావం ఉండదని స్పష్టం చేసింది. జమ్మూ-కశ్మీర్‌కు ప్రత్యేక ప్రతిపత్తి కల్పించే ఆర్టికల్ 370ను కేంద్ర ప్రభుత్వం 2019 ఆగస్టు 5న రద్దుచేసింది. జమ్మూ-కశ్మీర్‌ను రెండు కేంద్రపాలిత ప్రాంతాలుగా విభజించింది. దీని తర్వాత స్థానికంగా హింసాత్మక ఘటనలు తగ్గిపోయాయని, అభివృద్ధిలో, సుసంపన్నతలో కశ్మీర్ దూసుకుపోతుందని తన అఫిడవిట్‌లో కేంద్రం పేర్కొంది.

## పంచాయతీ ఎన్నికల్లో తృణమూల్ జోరు

# 13 వేల స్థానాల్లో విజయం



**కోల్‌కతా, జులై11:** పశ్చిమబెంగాల్ పంచాయతీ ఎన్నికల ఫలితాల్లో అధికార తృణమూల్ కాంగ్రెస్ పార్టీ జోరు కనబరుస్తోంది. సాయంత్రం వరకు ఎన్నికల కమిషన్ వెల్లడించిన గణాంకాల ప్రకారం మొత్తం 63,329 గ్రామ పంచాయతీల్లో టిఎంసి పార్టీ 12,518 స్థానాల్లో విజయం సాధించగా మరో 3,620 స్థానాల్లో ఆధిక్యంలో కొనసాగుతోంది. ఇక బిజెపి 2,781 స్థానాల్లో గెలుపొంది, మరో 915 స్థానాల్లో ముందంజలో ఉంది. లెఫ్ట్‌ఫ్రంట్ 959 స్థానాల్లో గెలిచి మరో 550 స్థానాల్లో ఆధిక్యంలో ఉంది. కాంగ్రెస్ 625 స్థానాలను దక్కించుకుని, మరో 276 స్థానాల్లో ముందంజలో కొనసాగుతోంది. ఇక, 928 జిల్లా పరిషత్ స్థానాల్లో టిఎంసి 16 చోట్ల ఆధిక్యంలో కొనసాగుతోంది. పంచాయతీ సమితిల్లోనూ తృణమూల్ హవా కొనసాగుతోంది. రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 74 వేల పంచాయతీ స్థానాలకు గత శనివారం పోలింగ్ జరిగిన విషయం తెలిసిందే. మంగళవారం ఉదయం 8గంటలకు ఓట్ల లెక్కింపు ప్రారంభించారు. రాష్ట్రవ్యాప్తంగా 22 జిల్లాల్లోని 339 కేంద్రాల వద్ద కౌంటింగ్ కొనసాగుతోంది. ఈ కేంద్రాల వద్ద భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. 144 సెక్షన్ విధించారు. రాష్ట్ర, కేంద్ర బలగాలను రంగంలోకి దింపారు. ఓట్ల లెక్కింపు పూర్తయ్యే వరకు మరో రెండు రోజులు పట్టే అవకాశముందని రాష్ట్ర ఎన్నికల అధికారులు తెలిపారు. ఆ ఎన్నికల్లో చెలరేగిన హింసతో 15 మంది ప్రాణాలు కోల్పోయారు. ఘర్షణల నేపథ్యంలో కొన్ని చోట్ల పోలింగ్‌ను నిలిపివేశారు. అలా 696 పోలింగ్ కేంద్రాల్లో రీపోలింగ్ నిర్వహించారు. వచ్చే ఏడాది లోక్‌సభ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ఈ ఎన్నికలను రాష్ట్రంలోని అన్ని ప్రధాన పార్టీలు ప్రతిష్టాత్మకంగా తీసుకున్నాయి. 2018లో జరిగిన బెంగాల్ పంచాయతీ ఎన్నికల్లో దాదాపు 34 శాతం సీట్లలో టిఎంసి ఏకగ్రీవంగా ఎన్నికైంది. మిగతా స్థానాల్లో 90 శాతం విజయం సాధించింది.

# విండీస్‌లో కొత్త నీరెక్కువ ,మరి భారత్‌కు పోటీ ఇవ్వగలదా?

**న్యూఢిల్లీ:** భారత్, విండీస్ ఇప్పటివరకు 98 టెస్టుల్లో తలపడ్డాయి. ఇందులో భారత్ 22 మ్యాచ్‌లు, విండీస్ 30 మ్యాచ్‌ల్లో గెలిచాయి. మిగిలిన 46 డ్రాగా ముగిశాయి. ఇదంతా గతం. 1990 వరకు విండీస్ జట్టంటే ప్రత్యర్థికి వణుకు పుట్టేదే. రిచర్డ్స్, క్లైవ్‌లాయిడ్, సోబర్స్, గ్రీనిడ్జ్, ఆంబ్రోస్, కోట్నీ వాల్ష్ వంటి భీకరమైన బ్యాటర్లు, బౌలర్లు ఆ జట్టులో ఉండేవారు. ఆ తర్వాత చంద్రపాల్, లారా, జిమ్మి ఆడమ్స్,కార్ల్‌హోపర్, శర్వాన్, బ్రావో, గేల్, రామ్‌దిన్ వంటి ఆటగాళ్లు విండీస్ క్రికెట్ చరిత్రను కొనసాగించారు. ఇప్పుడు మాత్రం దాదాపు కొత్తవారితోనే మళ్లీ క్రికెట్‌ను ఆడుతున్నట్లుగా విండీస్ పరిస్థితి తయారైంది. విండీస్ జట్టులో నలుగురు మాత్రమే భారత క్రికెటర్లకు పరియమున్న క్రికెటర్లు. వారిలో కెప్టెన్ క్రెయిగ్ బ్రాత్‌వైట్, జాసన్ హోల్డర్, అల్జారీ జోసెఫ్, కీమర్‌రోచ్ ఉన్నారు. బ్లాక్‌వుడ్ కూడా 54 టెస్టులు ఆడినప్పటికీ, మనకు కొంచెం కొత్తే. ఇక భారీకాయుడు రకీమ్ కార్న్‌వాల్ ఆడింది తక్కువ మ్యాచ్‌లే కానీ ఫేమస్ అయిపోయాడు. అల్జారీ, కీమర్, జాసన్‌లను ఎదుర్కోవడం భారత బ్యాటర్లకు పరీక్షే. మిగతా ఆటగాళ్లు ఎలా ఆడతారనేది టీమిండియా అంచనావేయడం కష్టమే. కాబట్టి భారత ఆటగాళ్లు తేలికగా తీసుకోకుండా



ఆడితేనే విజయం సాధించేందుకు ఎక్కువ అవకాశం ఉంటుంది. కొత్త ఆటగాళ్లతో కూడిన విండీస్‌తో తలపడటం వల్ల భారత్‌కు కలిగే ప్రయోజనం ఏంటనేది సగటు క్రికెట్ అభిమానికి వచ్చే సందేహం. టీమిండియా జట్టులో అనుభవజ్ఞులే ఎక్కువ. అలాగే యువ క్రికెటర్లకు ఈ సారి అవకాశం దక్కింది. రోహిత్, గిల్, విరాట్, రహానె వంటి సూపర్‌బ్యాటర్లతో పాటు యశస్వి, జైస్వాల్,రుతురాజ్ గైక్వాడ్, ఇషాన్ కిషన్, శ్రీకర్ భరత్ వంటి ఆటగాళ్లఉన్నారు. తుది జట్టులోకి వచ్చే యంగ్ క్రికెటర్లకు ఇదొక మంచి ఛాన్స్. సిరాజ్ నేతృత్వంలోని పేస్ దళంలో జయ్‌దేవ్ ఉనద్కత్, నవ్‌దీప్ సైని, ముకేష్‌కుమార్ ఉన్నారు. తమను నిరూపించుకుని తదుపరి సిరీస్‌ల కోసం రేసులో ఉండేందుకు అవకాశం ఉంటుంది.

# సిఎస్‌కెలో చోటిస్తారా? కమెడియన్‌కు అదిరిపోయే రిప్లై ఇచ్చిన ధోని

**చెన్నై:** సిఎస్కే కెప్టెన్ ఎంఎస్ ధోని తన సొంత సినీ నిర్మాణ సంస్థపై రూపొందించిన తొలి చిత్రం ‘లెట్స్ గెట్ మ్యారీడ్’.ఈ సినిమా ఆడియో లాంచ్ ఈవెంట్ నిన్న చెన్నైలో ఘనంగా జరిగింది. ఈ ఈవెంట్లో ఓ ఆసక్తికరమైన ఘటన చోటు చేసుకుంది. మహేంద్రసింగ్ ధోనికి తమిళస్టార్ కమెడియన్ యోగిబాబు వీరాభిమాని అని తెలిసిన విషయం తెలిసిందే. వీళ్లిద్దరి మధ్య ఆ ఈవెంట్‌లో జరిగిన సంభాషణ నెటిజన్లను ఆకట్టుకుంటోంది. లెట్స్ గెట్ మ్యారీడ్‌లో యోగిబాబు ఓ కీలక పాత్రలో నటించారు. ఆయన స్టేజ్‌పై మాట్లాడుతూ చెన్నై సూపర్ కింగ్స్ జట్టులోకి తనను తీసుకోవాలని ధోనిని కోరారు. దీనికి ధోని కూడా అంతే సరదాగా సమాధానం చెప్పారు. మా ఆటగాడు అంబటిరాయుడు ఇటీవలే ఐపిఎల్‌కు రిటైర్మెంట్ ప్రకటించాడు. కాబట్టి ఆ స్థానం ఖాళీగానే ఉంది. నేను మేనేజ్‌మెంట్‌తో మాట్లాడతాను. అయితే మీరు నిలకడగా ఆడాల్సి ఉంటుంది. కానీ మీరేమో సినిమాలతో బిజీగా ఉంటారు కదా. నేను మీకు ముందే చెబుతున్నాను. వాళ్లు మిమ్మల్ని గాయపరచాలని మాత్రమే బౌలింగ్ వేస్తారు అని చెబుతూ నవ్వులు పూయించారు ధోని. ఇక ఈ సినిమా విషయానికొస్తే హరీష్ కల్యాణ్, ఇవానా ప్రధాన పాత్రల్లో నటించారు. తాజాగా విడుదలైన ఈ ట్రైలర్ ప్రేక్షకాదరణ పొందుతోంది. రమేష్ తమిళమణి దర్శకత్వం వహించిన ఈ చిత్రం త్వరలోనే ప్రేక్షకుల ముందుకురానుంది. ధోనికి ఉన్న అభిమానుల్లో కమెడియన్ యోగి బాబు ఒకరు. ధోనీ గతంలో అతడి కోసం ఆటోగ్రాఫ్ చేసిన బ్యాట్‌ను గిఫ్ట్‌గా పంపిన విషయం తెలిసిందే. ఈ విషయాన్ని తెలుపుతూ యోగి



బాబు చేసిన ట్వీట్ అప్పట్లో వైరలైంది. ఎంతో ఆనందంగా ఉంది స్వయంగా ధోనినే తన బ్యాట్‌ను నా కోసం పంపాడు. ఎప్పటికీ దాచు కుంటాను. థ్యాంక్యూ సర్ అంటూ ఈ కమెడియన్ తన ఆనందాన్ని తెలియజేశాడు. ఇప్పుడు వీరిద్దరి సంభాషణ మరో సారి నెటిజన్లను ఆకర్షిస్తోంది.

# అకాడెమీలు పథకాలు పండించే ప్రాంగణాలు కావాలి: ఆంజనేయగౌడ్

**హైదరాబాద్,జూలై 11,ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలోని స్పోర్ట్స్ స్కూళ్లు,అకాడమీలు పతకాలు పండించే ప్రాంగణాలుగా మారి అదర్శంగా నిలవాలని స్పోర్ట్‌అథారిటీ ఆఫ్ తెలంగాణ (శాట్స్) చైర్మన్ ఆంజనేయగౌడ్ ఆకాంక్షించారు. ఈమేరకు ఎల్బీస్టేడియంలోని తనకార్యాలయంలో స్పోర్ట్స్ స్కూళ్లు, అకాడమీలతో రెండోరోజు సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ సిఎం కెసిఆర్ మార్గనిర్దేశనం, మంత్రి శ్రీనివాస్‌గౌడ్ సూచనలను అనుసరిస్తూ దేశానికి ఆదర్శప్రాయంగా నిలిచి క్రీడల్లోనే కాకుండా విద్యాపరంగా కూడా మంచి ఫలితాలు సాధించే సంస్థలుగా తీర్చిదిద్దా లన్నారు. ముఖ్యంగా క్రీడాకారుల ఎంపిక వివిధరంగాల్లో నిష్ణాతులైలు, అనుభవజ్ఞులచే సెలక్షన్ కమిటీలు ఉండాలని. స్పోర్ట్స్ సూళ్లలో విద్యార్థినీ విద్యార్థులకు రెగ్యూలర్ హెల్త్‌చెకప్ నిర్వహించాలన్నారు. అలాగే ప్రతి విద్యార్థి హెల్త్ ప్రొఫైల్ తయారు చేసి డైట్ విషయంలో పూర్తి జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. ఈసమావేశంలో స్పోర్ట్ అథారిటీ ఓఎస్‌డీ డా.కె.లక్ష్మీ, డైరెక్టర్ చంద్రారెడ్డి, స్పోర్ట్స్ సూల్ ప్రత్యేక అధికారి హరికృష్ణ, చైర్మన్ ఓఎస్‌డి నర్సయ్య, స్పోర్స్ స్కూల్ ప్రిన్సిపల్ ఆర్‌కె బోస్‌లతోపాటు వివిధ జిల్లాల డివైఎస్‌ఓలు అధికారులు పాల్గొన్నారు.



## ఘనంగా ఎమ్మెల్యే యువి రమణ మూర్తి రాజు జన్మదిన వేడుకలు



యలమంచిలి, జూలై 11, ప్రభాతవార్త

యలమంచిలి పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎంపీపీ బోదుపు గోవింద్, పట్టణ వైసీపీ అధ్యక్షుడు దొర ఆధ్వర్యంలో ఎమ్మెల్యే యువి రమణమూర్తి రాజు జన్మదిన వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ గోవింద్ మాట్లాడుతూ నేను ఈ పదవిలో ఉన్నానంటే అది ఎమ్మెల్యే యువి రమణమూర్తి రాజు దయతో ఉన్నదేనని ఆయన తలుచుకుంటే సాధించలేనంత ఏమీ లేదని ఎలమంచిలి నియోజవర్గం క్రమశిక్షణతో ఉన్నదంటే అది ఒక్క యువి రమణ మూర్తి రాజు వల్లేనని నేను జీవితాంతం ఎమ్మెల్యే యువి రమణమూర్తి రాజుకి రుణపడి ఉంటానని ఈ విషయాన్ని గర్వంగా చెప్పుకుంటున్నానని అన్నారు. అనంతరం కార్యకర్తలు నాయకులు మధ్య కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు నిర్వహించారు. అనంతరం స్థానిక గవర్నమెంట్ హాస్పిటల్‌లో రోగులకు పండ్లు బ్రెడ్ పంచారు. మున్సిపల్ వైస్ చైర్మన్ బెజవాడ నాగేశ్వరరావు, గుప్త, కర్రి శివ, కొక్కిరాపల్లి ప్రాథమిక వ్యవ సాయ సంఘ చైర్‌పర్సన్ మల్ల కొండబాబు, కో-ఆప్షన్ సభ్యులు దూది నరసింహమూర్తి, డాక్టర్ త్రినాథ్, సయ్యద్ బీబీ,మండల పార్టీ అధ్యక్షుడు త్రినాథ్, కర్రి శివ, దాసరి కుమార్, బాలిక ఉన్నత పాఠశాల స్కూల్ కమిటీ చైర్మన్ గంధం శివ, కౌన్సిలర్లు, నాయకులు, గోపి, శేఖర్ కార్యకర్తలు, పాల్గొన్నారు.

## తెదేపా నాయకుల ఆధ్వర్యంలో మూడు కిలోమీటర్ల పాదయాత్ర



యలమంచిలి, జూలై 11, ప్రభాతవార్త

యువగళం పాదయాత్ర 2000 కిలోమీటర్లు చేరుకున్న సందర్భంగా యలమంచిలి పట్టణంలో నియోజకవర్గ ఇన్చార్జి ప్రగడ నాగేశ్వరరావు, సీనియర్ తెలుగుదేశం నాయకులు మాజీ ఎంపీ పప్పల చలపతిరావు, మాజీ ఎమ్మెల్సీ అనకాపల్లి టిడిపి జిల్లా అధ్యక్షుడు బుద్ధ నాగ జగదీశ్వరరావు ఆధ్వర్యంలో మంగళవారం సుమారు మూడు కిలోమీటర్ల పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా యువ నాయకుడు చేపట్టిన యువగళం పాదయాత్రకు విశేష స్పందన వస్తుందని లక్షలాది ప్రజలను నేరుగా కలుసుకునే అవకాశం ఉన్నందున ప్రజలు తమ పడుతున్న ఇబ్బందులను నారా లోకేష్ కి తెలియజేస్తున్నారని రాబోయే రోజుల్లో తెలుగుదేశం అధినేత చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కాయడం ఖాయం అని అన్నారు. అనంతరం పట్టణంలోని పార్టీ కార్యాలయం నుండి అయ్యప్ప స్వామి గుడి వద్ద మీదుగా సుమారు మూడు కిలోమీటర్ల పాదయాత్ర నిర్వహించారు కొలకలూరు విజయబాబు, రాజానరాయణమ్మ పట్టణ అధ్యక్షుడు గొర్ల నానాజీ ఆడారి ఆదిమూర్తి ఆడారి రమణబాబు, తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు భారీగా తరలివచ్చారు.

## నీటి సరఫరాకు అంతరాయం

యలమంచిలి, జూలై 11, ప్రభాతవార్త

యలమంచిలి పురపాలక సంఘం పరిధిలోగల వార్డు నెంబరు 9, 10, 15, 16 వార్డులకు ధర్మవరం నెహ్రూ నగర్ ఫైర్ ఆఫీస్ కాలనీ నీటి సరఫరా అంతరాయం కలుగుచున్నదని మున్సిపల్ కమిషనర్ తెలియజేశారు. యలమంచిలి పురపాలక సంఘమునకు ప్రధాన మంచినీటి వనరులైన సోందేపల్లి హెడ్ వాటర్ వర్క్స్ వద్ద అకాల వర్షాల వలన విద్యుత్ సరఫరాకు అంతరాయం కలిగినందున నేడు ఎలమంచిలి పురపాలక సంఘంలో పైన తెలిపిన వార్డులకు మంచినీటి సరఫరా అంతరాయం కలిగినని ఆ వార్డుల్లో ట్యాంకర్ ద్వారా మంచినీటి సరఫరా చేయబడినని మున్సిపల్ కమిషనర్ తెలియజేశారు.

## 2వ వార్డులో ఓటర్ లిస్టు వెరిఫికేషన్



భీమునిపట్నం, జూలై 11, ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు మంగళవారం జి.వి.ఎం.సి. 2వ వార్డ్, పోలింగ్ బూత్ నెంబర్ 155, 156లో 2వ వార్డ్ కార్పోరేటర్, గాడు చిన్నికుమారి లక్ష్మి ఆధ్వర్యంలో ఓటర్ లిస్టు వెరిఫికేషన్, డబల్ వోటర్లు, డెత్ వోటర్లు, వలస వెళ్లిన వారు, ఫేక్ ఓటర్స్‌ని గుర్తించడం జరిగింది. ఓటర్ హౌసు మ్యాపింగ్ చేయడం జరిగింది. తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు గాడు అప్పలనాయుడు, జీరు సత్యం రెడ్డి, సరగడ గోపిరెడ్డి చిల్ల ఎర్రయ్య రెడ్డి, చిల్ల అప్పల రెడ్డి సార్, సరగడ జగదీశ్వర్ రెడ్డి నీలాపు త్రినాథ్ రెడ్డి,నరిసమ్మ, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రపంచ జనాభా దినోత్సవం



భీమునిపట్నం, జూలై 11, ప్రభాతవార్త

స్థానిక ఎస్‌విఎల్ఎన్ఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రపంచ జనాభా దినోత్సవం పురస్కరించుకొని కళాశాలలో డిపార్ట్మెంట్ ఆఫ్ ఎకనామిక్స్, ఎన్ఎస్ఎస్ యూనిట్ల ఆధ్వర్యంలో కళాశాలలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ జి.అనురామ అధ్యక్షత వహించగా ముఖ్య ఉపన్యాసకులుగా వ్యవహరించి కళాశాల ఎకనామిక్స్ డిపార్ట్మెంట్ అధిపతి డా.ఎం.రమణ మాట్లాడుతూ ప్రపంచ జనాభాలో భారతదేశ జనాభా 16%గా ఉందని జనాభా పెరుగుదల అంచనాలకు మించి పెరగడం వలన వనరులు కొరత ఏర్పడి ఆర్థిక అసమానతలతో పాటు నిరుద్యోగ సమస్య అధికమై తద్వారా భారతదేశ వృద్ధిరేటుపై తీవ్ర ప్రభావం చూపుతుందని వివరిస్తూ,అధిక జనాభా వలన భవిష్యత్తులో ఎదుర్కొనే అనేక సమస్యలను ఎలా ఎదుర్కోవాలనే విషయంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఐ క్యూ ఎసి కో-ఆర్డినేటర్ ఎం రాజేశ్వరరావు, జెకెసి కోఆర్డినేటర్ మాధురి, రూసా కో-ఆర్డినేటర్ ఆర్ ఉమామహేశ్వరరావు, ఎన్ఎస్ఎస్ యూనిట్స్ 1,2,3 పీవోలు డా.సిహెచ్ జ్యోతి, డా.ఎస్.అప్పల నాయుడు, ఎస్.శ్రీను తదితర అధ్యాపకులు పాల్గొన్నారు.

## జనసేన వైకాపా కార్యకర్తల మధ్య తోపులాట.. ఒకరిపై ఒకరు ఆరోపణలతో ఉద్రిక్తత

### వైకాపా పవన్ దిష్టిబొమ్మ దగ్ధం, జనసేన పవన్‌కు పాలాభిషేకం



భీమునిపట్నం, జూలై 11, ప్రభాతవార్త

తగరపువలస జంక్షన్‌లో అంబేద్కర్ సాక్షిగా జనసేన వైకాపా కార్యకర్తల మధ్య తోపులాట జరిగింది. ఒకరిపై ఒకరు ఆరోపణలతో ఉద్రకతగా మారడంతో పోలీసులు రంగ ప్రవేశం చేశారు. మంగళవారం జనసేన, వైకాపా ఒకేసారి ధర్నాకు పిలుపునిచ్చారు. జంక్షన్లో అంబేద్కర్ విగ్రహం దగ్గర పవన్ కళ్యాణ్ దిష్టిబొమ్మను దగ్నం చేసేందుకు వైకాపా యువజన నాయకులు బింగి హరికరణ్ రెడ్డి, కె.ప్రభాకర్ నాయుడు, నీలాపు సురేష్ రెడ్డి ఉపక్రమించారు. అప్పటికే జనసేన నాయకులు పరిమి భువనేశ్వరి, నీలాపు శంకర్ రెడ్డి, కృష్ణయ్య, చంద్రరావు ఆధ్వర్యంలో జనసేన కార్యకర్తలు అంబేద్కర్ విగ్రహం దగ్గర వాలంటరీలు విషయంలో వైకాపా తప్పుడు ప్రచారం చేస్తుందని పవన్ మాటలు వక్రీకరించి చెప్తున్నారు అని జనసేన ఆందోళన చేపట్టింది. వాలంటరీల చేత వెట్టి చాకిరీ చేస్తున్నారని పవన్ కళ్యాణ్ మాటలు వక్రీకరించడం సరికాదని వాలెంటరీ పక్షాన పవన్ కళ్యాణ్ ప్రభుత్వాన్ని నిలదీశారని జనసేన నాయకులు చెప్పారు. జనసేన నాయకులు ఇక వెళ్ళిపోతారు అనే సమయానికి వైకాపా నాయకులు అక్కడ చేరుకొని పవన్ కళ్యాణ్ దిష్టిబొమ్మను దగ్ధంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. అన్న సురేష్ రెడ్డి పవన్ కళ్యాణ్ దిష్టిబొమ్మను అంటించగా జనసేన నాయకుడు తమ్ముడు శంకర్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం కాకుండా నీటితో ఆర్పే ప్రయత్నం అందరినీ ఆశ్చర్యపరిచింది. ఒకరిపై ఒకరు ఆరోపణలతో తగరపువలస ఉద్రిక్తంగా మారింది. పోలీసులు ఇరు వర్గాల మధ్య నిలబడి కొట్లాట జరగకుండా నిరోధించారు. ఓ దశలో అన్న తమ్ముడు నీలాపు సురేష్ రెడ్డి, నీలాపు శంకర్ రెడ్డి ఒకరిపై ఒకరు తోసుకున్నారు. వైకాపా నాయకులు అక్రమాని రామునాయుడు, జగ్గుపల్లి ప్రసాద్, వెంపాడ రమణారెడ్డి అక్కడ చేరుకొని వైకాపా కార్యకర్తలను నివారించారు. జనసేన నాయకులు కృష్ణయ్య, చంద్రరావు వారి కార్యకర్తలను ఉద్రేకపడకుండా నివారించారు. ఒక దశలో పోలీసులు ఇరు వర్గాలకు మధ్య వ్యాన్ పెట్టి నివారించే ప్రయత్నం చేశారు. వైకాపా యువజన నాయకుడు బింగి హరికరణ్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలకు ఎంతో సేవలు చేస్తున్న వాలంటరీ వ్యవస్థను కించపరిచే విధంగా పవన్ కళ్యాణ్ మాట్లాడడం సరికాదన్నారు. వైకాపా పవన్ దిష్టిబొమ్మ దగ్ధం దగ్గరే జనసేన పవన్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఒకరినొకరు చాలెంజ్లతో ఉద్రిక్త పరిస్థితుల్లో ప్రత్యేక పోలీసులు రావడం ఇద్దరినీ పంపించడం జరిగింది.

## మాజీ కేంద్రమంత్రి దగ్గుబాటి పురంధేశ్వరిని కలిసిన భీమిలి నియోజకవర్గం కన్వీనర్ కంటుభుక్త రామానాయుడు



భీమునిపట్నం, జూలై 11, ప్రభాతవార్త

భారతీయ జనతా పార్టీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షురాలిగా నియమితులైన మాజీ కేంద్రమంత్రి దగ్గుబాటి పురంధేశ్వరిని హైదరాబాద్‌లో వారి నివాసంలో మర్యాద పూర్వకంగా భీమిలి నియోజకవర్గం కన్వీనర్ కంటుభుక్త రామానాయుడు కలిశారు.

## సీజనల్ వ్యాధులపట్ల అప్రమత్తత అవసరం



చింతపల్లి, జూలై 11, ప్రభాతవార్త

సీజనల్ వ్యాధులపట్ల గిరిజనులు అప్రమత్తంగా ఉండాలని స్థానిక ప్రాంతీయ వైద్యాలయం సూపరింటెండెంట్ డా.వారద రుక్మిణి అన్నారు. ఈ సందర్భంగా ఆమె మంగళవారం మాట్లాడుతూ సాధారణంగా ఏప్రిల్ నెల నుంచి ఆగస్టు నెల వరకు ఏజెన్సీ వ్యాప్తంగా అపిడమిక్ సీజన్ పరిగణిస్తున్నట్టు ఆమె తెలిపారు. ఈ కాలంలో వైరల్, మలేరియా, టైఫాయిడ్, డెంగ్యూ జ్వరాలతో పాటు డయేరియా ప్రబలే ప్రమాదం ఉందన్నారు. జ్వరం వచ్చిన వెంటనే గిరిజనులు ఖచ్చితంగా రక్త పరీక్షలు చేయించుకోవాలని ఆమె సూచించారు. వ్యాధి నిర్ధారణ జరిగితే వైద్యులు సూచించిన మందులు వాడాలన్నారు. కొంత మంది వ్యాధి లక్షణాలు కనిపించిన వెంటనే ప్రైవేటు వైద్యుల వద్ద వైద్యం చేయించుకొని చివరి నిమిషంలో ఆసుపత్రిని ఆశ్రయిస్తూ ప్రాణాల మీదకు తెచ్చుకుంటున్నారని ఆమె అన్నారు. వ్యాధులు సోకితే సమీప ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వెళ్లి పరీక్షలు చేయించుకుంటే చికిత్స సులభమవు తుందన్నారు. నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలని, దోమ తెరలు వాడాలని, కాచిచల్లార్చిన నీటిని తాగాలన్నారు. అలాగే చనిపోయిన జంతు మాంసాన్ని తినరాదని, నాటు వైద్యం వద్దని, పసర మందులు వినియోగించకూడదన్నారు.

## నెలరోజులు నిర్వహించే జగనన్న సురక్షను సద్వినియోగం చేసుకోండి : పెదబరడ సర్పంచ్ గోపాల్



చింతపల్లి, జూలై 11, ప్రభాతవార్త

పథకాలకు అవసరమైన ధృవపత్రాలను జగనన్న సురక్ష ద్వారా తక్షణమే పొందాలని పెదబరడ సర్పంచ్ సమిడి గోపాల్ పంచాయతీ ప్రజలకు సూచించారు. పెదబరడ పంచాయతీ ప్రజలు జగనన్న సురక్ష కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్నటువంటి సంక్షేమ పథకాలు, ప్రభుత్వం అందిస్తున్న వివిధ సేవలు ఈ జూలై 1 నుంచి జూలై 31 దాకా జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా అమలవుతుందని, దీని ద్వారా లబ్ధిదారులకు అవసరమయ్యే 11 రకాల ధృవపత్రాలు త్వరితగతిన పొందేందుకు అవకాశం ఉంటుందని, పంచాయతీ ప్రజలు సురక్ష కార్యక్రమంను వినియోగించుకోవాలని కోరారు.

## అంగన్వాడీ కేంద్రాలు బలోపేతం చేయాలి

### సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం కనీస వేతనం రూ.26 వేలకు పెంచాలి -ర్యాలీ, మానవహారంతో ముగిసిన 36గం.ల ధర్నా -గిరిజన సంఘం జాతీయ కార్యవర్గ సభ్యుడు పి.అప్పలనర్స డిమాండ్



పాడేరు, జూలై11, ప్రభాతవార్త

అంగన్వాడీ కేంద్రాల వ్యవస్థను బలోపేతం చేయడం ద్వారా ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించడం ద్వారా ఆరోగ్యవంతం మైన దేశం అభివృద్ధి చెందుతుందని, ఆ దిశగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు చర్యలు తీసుకోవాలని గిరిజన సంఘం జాతీయ కార్యవర్గ సభ్యుడు పి.అప్పలనర్స డిమాండ్ చేశారు. తమ న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సోమవారం ఏపీ అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ పిలుపుమేరకు అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు ఐటిడిఏ కేంద్రం వద్ద 36గం.లు మహాధర్నా నేడు ర్యాలీ, మనోహరంతో ముగిసింది. ఆర్.టి.సి కాంప్లెక్స్ నుండి పాత బస్ స్టాప్ వరకు భారీ ర్యాలీ సాగింది. అంబేడ్కర్ సెంటర్‌లో మనోహరం నిర్వహించగా సంఘం జిల్లా కార్యదర్శి కె.భాగ్యలక్ష్మి అద్యక్షన జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గిరిజన సంఘం జాతీయ కార్యవర్గ సభ్యుడు పి అప్పలనర్స మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాలు బలోపేతం చేయడం ద్వారానే ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించే ప్రక్రియకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రారంభించాలని అన్నారు. అధికారం రాకముందు వైసిపి జగన్ పాదయాత్రలో అంగన్వాడీలకు ఓట్లు రాబట్టడం కోసం అనేక రకమైన హామీలు ఇచ్చారని ఏ ఒక్కటి నెరవేర్చలేదని తెలిపారు. తెలంగాణ కంటే అదనంగా జీతం చెల్లిస్తామని హామీ ఇచ్చారని అన్నారు. అంగన్వడీ టీచర్స్‌కు 15 వందలు, అయకు 12వందలు, మినీ కేంద్రాలను మెయిన్ కేంద్రాలుగా మారుస్తామని హామీ ఇచ్చి కనీసం పట్టించుకోవడం లేదని, నూతన విద్య విధానం అమలు చేసి అంగన్వాడీ కేంద్రాల్లో 3వ తరగతి వరకు విద్య బోధన చేయాలనీ అంటు గ్రామాల్లో ఉన్న ప్రాథమిక పాఠశాల విద్యను రద్దు చేశారు. రేషన్ లైజేషన్ పేరుతో ప్రాథమికోన్నత పాఠశాలల్లో టీచర్స్ పోస్టులు రద్దు చేశారని అన్నారు. సెంటర్స్ నిర్వహణకు యాప్ వర్క్ కూడ పెంచని, కానీ పనికి తగ్గ వేతనం మాత్రం ఇవ్వకుండా వెట్టిచాకిరి చేయిస్తుందని అన్నారు. పార్లమెంటు స్టాండింగ్ కమిటీ సిఫార్సును బుట్టదాఖలు చేశారని, కనీసం సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం కనీస వేతనం రూ.26వేలకు పెంచలేదని, గ్రాట్యుటీ పెన్షన్ స్కీమ్ అమలు చేయాలనే సుప్రీం కోర్టు ఆదేశాలను లెక్క చేయడం లేదనీ, న్యాయ వ్యవస్థపై కూడ పాలకులకు గౌరవం లేదని విమర్శించారు. పైగా ప్రభుత్వ ఉద్యోగి అంటు రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు సంక్షేమ పథకాలు రద్దు చేశారు. అంగన్వాడిని రాష్ట్ర ప్రభుత్వం జగన్ మోసం చేశారని అన్నారు. తక్షణం రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీలకు వేతనాలు పెంచే ఆలోచన చేసి నిర్ణయం తీసుకోవాలని లేకుంటే రాజధాని కేంద్రాన్ని ముట్టడిస్తామకి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. సిఐటియు జిల్లా అధ్యక్షులు బోనంగి చెన్నయ్య పడాలి మాట్లాడుతూ ఐసిడిఎస్ బడ్జెట్ను పెంచాలని డిమాండ్ చేశారు. అర్హత లేని బోయ వాల్మీకిను ఎస్టీ జాబితాల్లో చేర్చేస్తు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం వ్యతిరేకించాలని కోరారు. జీవో నెంబర్ 3ను రద్దు చేసిన తరువాత ఏజెన్సీ ప్రాంతంలో ఉద్యోగ నియామకం లేక స్థానిక గిరిజన యువత తీవ్ర ఇబ్బందులు పడుతున్నా రాని అన్నారు. అనంతగిరి జెడీపటీసీ డి.గంగ రాజు మాట్లాడుతూ ధరలు పెరిగిపోతున్న వేతనాలు పెరిగిపోవడంతో అంగన్వాడీలు ఆర్థిక ఇబ్బందుల్లో పడుతున్నారని పని ఒత్తిడి భారంగా ఉందని అన్నారు. పనికి తగ్గ వేతనాలు చెల్లించడం లేదని తెలిపారు. గిరిజన మహిళ సంఘం జిల్లా కార్యదర్శి ఎస్.హైమవతి పాల్గొని మహిళపై జరుగుతున్న దాడులను అరికట్టండని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమానికి ఏపీ అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి కె.భాగ్యలక్ష్మి అధ్యక్షతన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎస్బిఐ పోతురాజు, భగత్ రామ్, సహకార దర్శి కిలో మొస్సాయ, సన్నీ బాబు, శంకర్రావు, ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకులు మంగమ్మ, గిరిజన సంఘం నాయకులు ఎల్.సందర్భంగా, అంగన్వాడి జిల్లా నాయకులు కళావతి, కొండమ్మ, వెంకటలక్ష్మి, పెంటమ్మ పాల్గొన్నారు.

## గిరిజన ఆశ్రమ, గురుకుల, పోస్ట్ మెట్రిక్ వసతి గృహాలలో మెనూ ఇంప్లిమెంటేషన్ అమలు చేయాలి : ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ప్రభు

పాడేరు,జూలై 11,ప్రభాతవార్త

అల్లూరి జిల్లాలో గిరిజన ఆశ్రమ గురుకుల పోస్ట్ మెట్రిక్ వసతి గృహాలలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు మెనూ పూర్తి స్థాయిలో అమలు చేయాలని, వచ్చిన పత్రిక ప్రకటన మేరకు, అలాగే విద్యార్థులు తల్లిదండ్రులు ఫోన్లు చేసి ఇచ్చిన సమాచారంతో భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) స్పందించి ఈ ప్రకటన విడుదల చేస్తుంది.. విద్యను అభ్యసిస్తున్న ప్రతి విద్యార్థులు కూడా అర్థ ఆకలితో అలమటించకూడదని ఓ ప్రకటనలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ప్రభు డిమాండ్ చేశారు. మెనుపై వసతి గృహాలలో సంబంధిత అధికారులు వెంటనే పర్యవేక్షణ నిర్వహించి, విద్యార్థులతో మాట్లాడి నేరుగా విద్యార్థుల సమస్యలు నెరవేర్చాలని కోరారు. గతంలో ఎస్ఎఫ్ఐ హాస్టల్ నిద్ర పేరుతో వసతి గృహాలలో పర్యటించగా గిరిజన ఆశ్రమ గురుకుల పోస్ట్ మెట్రిక్ వసతి గృహాలలో వార్డెన్లు గేట్లకు తాళాలు వేసి, లోపలకు రానీయకుండా, విద్యార్థులతో మాట్లాడనీయకుండా, విద్యార్థి సంఘ నాయకులతో ఘర్షణ చేసిన సందర్భాలు మేము చూసామని చెప్పారు. ఇటువంటి దుర్మార్గపు చర్యలు మానుకొని విద్యార్థులకు అందవలసిన మెనూ సక్రమంగా అందించి విద్యార్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. డిప్యూటీ డైరెక్టర్ (డిడి) స్పందించి పర్యవేక్షణ చేసి, బాధ్యతరహితంగా ఉన్న వార్డెన్లపై చర్యలు తీసుకోవాలన్నారు లేదంటే ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘాలుగా, విద్యార్థి సర్వే పేరుతో మేము వెళ్తామని ప్రభు డిమాండ్ చేశారు.

## ప్రతి చిన్నారికి విధిగా వ్యాక్సినేషన్ వేయాలి

### శిశు మరణాలు నివారణే లక్ష్యంగా సేవలు -బర్త్‌వెయిటింగ్ హాల్స్ సక్రమంగా వినియోగం : జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదేశం



పాడేరు, జూలై 11, ప్రభాతవార్త

పుట్టిన ప్రతీ చిన్నారికి విధిగా వ్యాక్సినేషన్ వేయాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదేశించారు. జిల్లాలో శిశు మరణాల నివారణే లక్ష్యంగా వైద్య సేవలందించాలని స్పష్టం చేశారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయం సమావేశ మందిరంలో జిల్లాలోని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బుధ, శనివారాలలో వ్యాక్సినేషన్ ప్రక్రియ నిర్వహించాలని పేర్కొన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో వ్యాక్సినేషన్ కొరత ఉంటే ఐటిడిఏ పిఓల దృష్టికి తీసుకుని రావాలన్నారు. ఐటిడిఏ పిఓలు పి.హెచ్.సిలను తనిఖీ చేయాలని సూచించారు. శిశు మరణాల గణాంకాలు అంగన్వాడీ కేంద్రాలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ఒకే విధంగా ఉండాలని, శిశుమరణాలలో వ్యత్యాసాలు ఉండకూడదన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో శిశు మరణాల వ్యాక్సినేషన్ రిజిష్టర్లు సక్రమంగా నిర్వహించాలని పేర్కొన్నారు. ఎఎన్ఎం పోర్టల్‌ను వైద్యాధికారులు తనిఖీ చేయాలని ఆదేశించారు. గర్భవతులకు బ్యాంకు ఖాతాలు తెరవడానికి ఎ.ఎన్,ఎంలు, ఆశాలు బ్యాంకులను సంప్రదించి బ్యాంకు ఖాతాలు ప్రారంభించాలన్నారు. జననీ సురక్షా యోజన, ప్రధాన మంతి మాతృ వందన యోజన ప్రోత్సాహకాలు అందించాలన్నారు. ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకాలు గిరిజనులకు ఆర్థిక ఆసరాగా ఉంటుందన్నారు. గిరి శిఖర గ్రామాల గర్భవతులను బర్త్ వెయిటింగ్ హాల్సుకు తరలించి సుఖ ప్రసవం జరిగేవిధంగా వైద్య సేవలు అందించాలని సూచించారు. ఏడువేల డెంగ్యూ కిట్లును ప్రభుత్వం సరఫరా చేస్తోందని, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు ఏరియా ఆసుపత్రులకు, సామాజిక ఆరోగ్య కేంద్రాలకు పంపిణీ చేస్తామని చెప్పారు. డెంగ్యూ, మలేరియా కేసులపై వైద్యాధికారులు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ఈ సమావేశంలో ఐటిడిఏ పిఓలు వి.అభిషేక్, సూరజ్ గనోరే, జిల్లా వైద్యాధికారి డా.జమాల్ బాషా, జిల్లాక్షయ నివారణాధికారి డా.టి.విశ్వేశ్వర నాయుడు, పి.హెచ్.సిల వైద్యాధికారులు పాల్గొన్నారు.

## సచివాలయ సిబ్బంది సేవలు భేష్

### 1723 ధృవపత్రాలు మంజూరు

### - 1267 ధృవపత్రాలు పంపిణీ : మండల ప్రత్యేకాధికారి గోవింద రాజులు



పాడేరు,జూలై 11,ప్రభాతవార్త

అర్హులందరికీ లబ్ధి చేకూరే విధంగా అధికారులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు కృషి చేస్తున్నారని, అందులో భాగంగా వాలంటీర్లు ఇంటింటి సర్వే చేసి ప్రజలు అవసరమైన ధృవపత్రాల కోసం టోకెన్లు నమోదు చేస్తు న్నారని మండల ప్రత్యేకాధికారి, డిపిఆర్ఓ పి.గోవింద రాజులు స్పష్టం చేశారు. మంగళవారం జి.మాడుగుల మండలం పాల మామిడి, వంజరి-2 (వేర్ల మామిడి) సచివాలయాల పరిధిలో ఏర్పాటు చేసిన జగనన్న సురక్ష కార్యక్రమంలో పాల్గొన్న ప్రత్యేకాధికారి మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల గూర్చి వాలంటీర్లు అవగాహన కలిగి ఉన్నందునే ఈ రెండు సచివాలయాల పరిధిలో సుమారు మూడు వేల టోకెన్లు జారీ చేశారని, సచివాలయ సిబ్బంది కూడా అత్యధికంగా 1723 దరఖాస్తులను ఆన్లైన్ చేయటంతో పాటు సంబంధిత అధికారుల ఆమోదం కూడా పొందటం జరిగిందన్నారు. ఈ రెండు సచివాలయాల పరిధిలో ఒక్క రోజే రికార్డు స్థాయిలో 1267 ధృవ పత్రాలు పంపిణీ చేయటం జరిగిందని, ఆమోదం పొంది మిగిలిన 456 ధృవపత్రాలను రెండు రోజుల్లో ప్రింట్ చేసి లబ్ధిదారుల ఇంటికే పంపించటం జరుగుతుందని వివరించారు. తదుపరి ఈ నెల 13న కోరాపల్లి, పెద లువ్వాసింగి సచివాలయాల ఫరిధిలో జగనన్న సురక్ష కార్యక్రమాలు నిర్వహించటం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమాలలో తహశీల్దార్ అప్పలస్వామి, ఎంపిడిఓ సిహెచ్.చంద్రశేఖర్, వైస్ ఎంపిపి సత్యనారాయణ, సర్పంచ్లు ఎస్.రామక్రిష్ణ, కె.రవిని, కె.రాంబాబు, కొండబాబు, ఎంపిటిసిలు జి.సన్యాసిదొర, కె.చిన్నారావు, వి.మధు, జేఎస్ఎస్ ఇంచార్జ్ లెంకల కళ్యాణ్, అంద్రయ్య, సిడిపిఓ సువర్ణమ్మ, ఇఓపిఆర్డి రవి శాస్త్రి, తదితరులు పాల్గొన్నారు.

## వర్షంలోనూ గ్రామాల్లో ఆగని జెడ్పీ చైర్పర్సన్ పర్యటన

### ఎన్నికల్లో ఇచ్చిన హామీల నెరవేర్చే దిశగా సాగుతున్న రచ్చబండ కార్యక్రమాలు



ముంచంగిపుట్టు, జూలై 11, ప్రభాతవార్త

ఓ జెడ్పిటిసిగా తనను గెలిపించిన ప్రజల కోసం వర్షాన్ని సైతం లెక్కచేయకుండా ముందుకు సాగుతున్నారు. జిల్లా పరిషత్ చైర్పర్సన్ జల్లిపల్లి సుభద్ర. జెడ్పిటిసి అభ్యర్థిగా ఎన్నికల సమయంలో ప్రచార కార్యక్రమంలో ఇచ్చినటువంటి హామీలు నెరవేర్చేందుకు జిల్లా పరిషత్ చైర్పర్సన్ జల్లిపల్లి సుభద్ర సోమవారం నుంచి గ్రామాల పర్యటన చేస్తున్న విషయం తెలిసిందే. మొదటి రోజు నాలుగు గ్రామాల్లో పర్యటించిన సుభద్ర రెండో రోజు ముంచంగిపుట్టు మండలం బరడా పంచాయతీ వాంద్రంగుల గ్రామంలో ఆమె పర్యటించారు. ముందుగా గ్రామంలో కలియతిరిగి ఎక్కడెక్కడ సమస్యలు ఉన్నాయో గుర్తించే ప్రయత్నం చేశారు. అనంతరం గ్రామస్తులందరితో రచ్చబండ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలు తన దృష్టికి తీసుకువచ్చిన సమస్యల పరిష్కారాన్ని కృషి చేస్తారని హామీ ఇచ్చారు. జెడ్పిటిసి అభ్యర్థిగా తాను ఇచ్చినటువంటి హామీల్లో రూ.5 లక్షలతో డ్రైనేజీ, రూ.1.20 లక్షలతో రచ్చబండ నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తున్నట్లు హామీ ఇచ్చారు. మరో రూ.5 లక్షలతో రోడ్డు నిర్మాణానికి కూడా కృషి చేస్తానని చెప్పారు. నెలరోజుల్లో వీటికి సంబంధించిన పనులు ప్రారంభమవుతాయని సుభద్ర వెల్లడించారు. ఈ సందర్భంగా జడ్పీ చైర్‌పర్సన్ మాట్లాడుతూ జెడ్పిటిసి అభ్యర్థిగా తాను ఎన్నికల సమయంలో గ్రామ గ్రామానికి తిరుగుతున్నప్పుడు ఆయా గ్రామస్తులు తనకు తెలియజేసిన సమస్యలన్నిటిని నమోదు చేసుకోవడం జరిగిందన్నారు. ముంచంగిపుట్టు మండల ప్రజల ఆశీర్వాదంతో జెడ్పిటిసిగా విజయం సాధించిన తాను ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి దయవలన జిల్లా పరిషత్ చైర్పర్సన్‌గా సేవలందించే భాగ్యం లభించిందన్నారు. అందుకే తనను గెలిపించిన ప్రజలకు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చేందుకు ఈ గ్రామాల పర్యటనలు చేస్తున్నట్లు తెలిపారు. తనను తమ ఆడబిడ్డగా, కుటుంబ సభ్యురాలుగా ఆదరించి జెడ్పిటిసిగా గెలిపించిన మండల ప్రజలందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ముంచంగిపుట్టు మండల ప్రజలు తనకు అండగా ఉండి ఉండకపోతే తాను ఈరోజు పదవిలో ఉండే దాన్ని కాదని ఆమె తెలిపారు. భగవంతుడు దయ, జగనన్న ఆశీర్వాదం ఉంటే భవిష్యత్తులో మరింత విస్తృతంగా సేవలు అందించేందుకు కృషి చేస్తానన్నారు. మండలంలో నన్ను ఆదరించిన ప్రతి గ్రామంలో పర్యటించి ఆ గ్రామంలో తాను ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నెరవేర్చేందుకు ప్రస్తుతం కృషి చేస్తున్నట్లుగా తెలిపారు. ఎంపీపీ అరిసెల సీతమ్మ, వైస్ ఎంపీపీ భాగ్యవతి, వైఎస్ఆర్సిపి నాయకులు బాలరాజు, బంగారమెట్ట సర్పంచ్ రత్నాలమ్మ, బంగారుమెట్ట ఎంపీటీసీ కొండమ్మ, జెర్రెల సర్పంచ్ భాగ్యవతి, పనసపుట్టు సర్పంచ్ తిరుపతిరావు, జర్జుల సర్పంచు పద్మా రెడ్డి, బూచిపుట్టి సర్పంచ్ నాగేశ్వరరావు, వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు అరబీరు జగబంధు, మండల కన్వీనర్ కొండలరావు, నాయకులు రామకృష్ణ, రాంప్రసాద్, సన్యాసిరావు, దామోదరం, జయదేవ్, పాల్గొన్నారు.

## సినీనిర్మాత రామకృష్ణరాజు ఆధ్వర్యంలో చైర్‌పర్సన్ సుబ్బలక్ష్మికి సత్కారం



నర్సీపట్నం, జూలై 11,ప్రభాతవార్త

సినీ నిర్మాత, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బెల్లంకొండ రామకృష్ణరాజు ఆధ్వర్యంలో మంగళవారం నర్సీపట్నం మున్సిపాలిటీ 12వ వార్డులో మున్సిపల్ చైర్‌పర్సన్ బోడపాటి సుబ్బలక్ష్మికి. సత్కార సభ ఏర్పాటు చేశారు. ఇటీవల చైర్‌పర్సన్‌గా బాధ్యతలు స్వీకరించిన సుబ్బలక్ష్మి కుటుంబం రామకృష్ణరాజుకు చిన్ననాటి నుంచి స్నేహితులు కావడంతో హైదరాబాద్ నుంచి ప్రత్యేకంగా వచ్చి ఈ సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. చైర్ పర్సన్‌తో పాటు ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్‌కు, వైస్ చైర్మన్ కోనేటి రామకృష్ణ, తమరాన అప్పలనాయుడు, వైసిపి పట్టణ అధ్యక్షులు ఏకా శివ, మున్సిపాలిటీ జగనన్న సచివాలయాల కన్వీనర్ తమరాన శ్రీను, పెదబొడ్డేపల్లి గ్రామ పెద్ద గుడివాడ లచ్చుబాబులకు సన్మానం చేశారు. ఈ సందర్భంగా తనకు జరిగిన ఈ సన్మానం. మరువలేనని సుబ్బలక్ష్మి భావోద్వేగానికి గురయ్యారు. సినీ నిర్మాత రామకృష్ణరాజు మాట్లాడుతూ సినీ దర్శకుడు పూరి జగన్నాథ్, ఎమ్మెల్యే గణేష్ మేమంతా పెదబొడ్డేపల్లిలో చదువుకున్నామన్నారు. చిన్నప్పటి నుంచి కలిసి పెరిగామన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ వీరమాచినేని జగదీశ్వరి, చిన్నపిల్లల వైద్య నిపుణులు డాక్టర్ కెవి. సత్యనారాయణ, వైసీపీ నాయకులు అన్నపూర్ణ, లలిత, వరలక్ష్మి, చోటి, షేక్ రోజా, దుర్గామల్లేశ్వరస్వామి దేవస్థానం చైర్మన్ చెరుకూరి సత్యనారాయణ, మామిడి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీలు ఆందోళన



నర్సీపట్నం, జూలై 11, ప్రభాతవార్త

కనీస వేతనం 26వేల జీతం సుప్రీంకోర్టు నిబంధనల మేరకు అమలు చేయాలంటూ అంగన్వాడీ అసోసియేషన్ (ఏఐటీయూసీ) అనుబంధ సంఘం ఆధ్వర్యంలో నర్సీపట్నం విజన్ పరిధిలో ఆర్డీవో కార్యాలయం ఎదుట మంగళవారం ఆందోళన, నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. అబీద్ సెంటర్లో మానవహారాన్ని చేశారు. ప్లకార్డులు చేతబూని నినాదాలు చేపట్టారు. ఏఐటియుసి రాష్ట్ర సీనియర్ నాయకులు జెవి. సత్యనారాయణమూర్తి మాట్లాడుతూ ప్రభుత్వం సరైన రీతిలో స్పందించకపోతే రాష్ట్ర సచివాలయం ముట్టడి ఉంటుందని హెచ్చరిక జారీ చేశారు. వారి కనీస డిమాండ్ల పరిష్కరించకపోవడం శోచనీయమని తెలిపారు. మూడు సంవత్సరాలుగా టివి, ఏ బిల్లులు చెల్లించలేదని ఆవేదన ఎవ్యక్తం చేశారు. అప్పులు చేసే అంగన్వాడీ కేంద్రాలను నెట్టుకు రావలసిన దుస్థితి నెలకొందన్నారు. ఏ నెలా కూడా ఒకటో తేదీకి జీతాలు అందే పరిస్థితి లేదన్నారు. అంగన్వాడీ కార్యకర్త విధుల్లో చనిపోతే కనీసం వారిని పట్టించుకునే శ్రీనాథుడు కరువయ్యారన్నారు. రిటైర్మెంట్ సమయంలో కనీసం ఐదు లక్షల రూపాయలు రిటైర్మెంట్ బెనిఫిట్ కల్పించకపోవడం దారుణమన్నారు. ప్రభుత్వ పింఛను మంజూరు చేసే విషయంలో కూడా చాలా అన్యాయం ఎదుర్కొంటున్నామన్నారు. ప్రభుత్వ పథకాలు విషయంలో వివక్షత కొనసాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు ఎం.అప్పలరాజు, జిల్లా కార్యవర్గ సభ్యులు దొంగల సత్య వరలక్ష్మి, ఆశాజ్యోతి, కృష్ణవేణి, నవర మణి, చిన్నారి, రొంగలపాలెం సత్య, అధిక సంఖ్యలో అంగన్వాడీ కార్యకర్తలు, హెల్పర్లు పాల్గొన్నారు.

## కోడిగుడ్డు మంత్రికి పవన్ కళ్యాణ్‌ను విమర్శించడం తప్పా వేరే పనిలేదు


### జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్-చార్జ్ సూర్యచంద్ర



నర్సీపట్నం, జూలై 11,ప్రభాతవార్త

కోడి గుడ్డు మంత్రి అమర్నాథ్‌కి జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్‌ను విమర్శించడం తప్పా వేరే పని లేదని జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్చార్జ్ రాజాన వీర సూర్యచంద్ర ఘాటుగా విమర్శించారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ మంత్రి అమర్నాథ్ పవన్ కళ్యాణ్‌పై చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. రాష్ట్రానికి ఐటీ శాఖా మంత్రిగా ఉండి కమిడియన్‌లా కామిడీ చేస్తుంది నువ్వు కాదా అని ప్రశ్నించారు. పరిశ్రమల గురించి అడిగితే కోడి గుడ్డు స్టోరీ చెప్పి నువ్వుల పాలైన విషయం మర్చిపోయారా అని అన్నారు. పవన్ కళ్యాణను తిట్టడం వలనే అమర్నాథ్‌కి మంత్రి పదవి ఇచ్చారన్నారు. అందుకే పవన్ కళ్యాణ్ ఎప్పుడు సభలు పెట్టినా వెంటనే మీడియా ముందుకు వచ్చి లేనిపోనివి ఆరోపణలు గుప్పించడం అలవాటు అయిపోయిందన్నారు. దేశంలోనే ఏపీని గంజాయికి అడ్డాగా మార్చింది వైసిపి నాయకులేనన్నారు. ఇక్కడ పరిశ్రమలు లేక రాష్ట్రంలో యువత పక్క రాష్ట్రాలకు వలస వెళుతుంటే ఐటి శాఖా మంత్రిగా ఉండి పవన్ కళ్యాణ్‌ను విమర్శించడం తప్పా చేసేది ఏమి లేదని ఆరోపించారు. పవన్ కళ్యాణ్‌ను తిట్టడం వల్ల మీరు ఊహించిన పదవి వచ్చింది కాదా... ఇప్పటికైనా ఆ పదవికి న్యాయం చేయాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో నర్సీపట్నం టౌన్ అధ్యక్షులు అద్దేపల్లి గణేష్, గొలుగొండ మండల అధ్యక్షులు గండెం దొరబాబు, గొలుగొండ మండల సీనియర్ నాయకులు రేగుబల్ల శివ నాతవరం మండల అధ్యక్షులు వెలగల వెంకటరమణ, వాసం వెంకటేష్, కర్రి సంతోష్, ఠాగూర్, గొలుగొండ ఎంపిటిస్ అభ్యర్థి బాలకుమారి తదితరులు పాల్గొన్నారు.

## గెస్ట్ లెక్చరర్ పోస్టుకు దరఖాస్తులు ఆహ్వానం



నర్సీపట్నం, జూలై 11, ప్రభాతవార్త

నర్సీపట్నం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎంఎస్సీ (ఆర్గానిక్ కెమిస్ట్రీ) బోధించుటకు గెస్ట్ లెక్చరర్ పోస్టుకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్.రాజు కోరారు. ఎంఎస్సీ (ఆర్గానిక్ కెమిస్ట్రీ)లో 55 శాతం మార్కులతో పాసై ఉండి నెట్/ ఎన్ఎస్ఈటీ/ పీ హెచ్ అర్హత కలిగిన అభ్యర్థులు తమ బయోడేటాను సమర్పించి ఈ నెల 15వ తేదీన కళాశాలలో జరిగే ఇంటర్వ్యూకి హాజరు కావాలని సూచించారు.

## యువగళం పాదయాత్రలో నారా లోకేష్‌తో నడిచిన మాడుగుల టిడిపి నేత పైలా ప్రసాదరావు



మాడుగుల, జూలై 11, ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర 2000 వేల కిలోమీటర్లు పూర్తి చేసుకున్న సందర్భంగా నెల్లూరు జిల్లా కావలి నియోజకవర్గంలో నారా లోకేష్‌తో కలిసి మాడుగుల నియోజకవర్గ తెలుగుదేశం నాయకులు పైలా ప్రసాదరావు పాదయాత్రలో నడిచారు. కోవూరు నియోజకవర్గం కొత్తపల్లిలో ఆవిష్కరించిన శిలా ఫలకం వద్ద టిడిపి నాయకులు, కార్యకర్తలతో కలిసి లోకేష్ యువగళం పాదయాత్రకు మద్దతుగా పైలా నినాదాలు చేశారు. లోకేష్ నేతృత్వంలో స్థానిక ప్రజలతో నిర్వహించిన భ్యవిష్యత్తుకు గ్యారెంటీ హామీలపైనా, టీడీపీ ప్రవేశపెట్టిన మేనిఫేస్టో, మిషన్ రాయలసీమ అంశాలపై జరిగిన చర్చలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పైలా ప్రసాదరావు మాట్లాడుతూ అధికార వైకాపా ఎన్ని అడ్డంకులు సృష్టించినా నారా లోకేష్ పాదయాత్ర ప్రభంజనంలా 2 వేల కిలోమీటర్లకు చేరుకోవడం విశేషమని అన్నారు. యువగళం పాదయాత్ర రాష్ట్ర యువతలో స్ఫూర్తి నింపడంతో పాటు యువత భవిష్యత్తుకు భరోసా ఇస్తున్నదని అన్నారు. పాదయాత్రలో లోకేష్ వాస్తవాలను ప్రజల ముందు ఉంచుతూ అధికార పార్టీ దోపిడీని వివరంగా బట్టబయలు చేస్తున్నారని అన్నారు. యువగళం పాదయాత్రతో రాష్ట్రంలో టిడిపికి మరింత ఆదరణ పెరుగుతున్నదని, వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం విజయకేతనం పక్కాగా ఎగురవేస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు.



# శాకాంబరీ దేవిగా భక్తులకు దర్శనమిచ్చిన మోదకొండమ్మ

మాడుగుల, జూలై 11, ప్రభాతవార్త

ఉత్తరాంధ్ర ఆరాధ్యదైవం ఈ ప్రాంత ఇలవేల్పు మాడుగుల మోదకొండమ్మ వారు ఆషాద బహుళ నవమి మంగళవారం పురస్కరించుకొని శాకాంబరీ దేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా అమ్మవారికి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. వివిధ ప్రాంతాలకు చెందిన అనేకమంది భక్తులు శాకాంబరీ అమ్మవారిని దర్శించుకొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. వివిధ రకాల కూరగాయలు పళ్ళు ఆకుకూరలతో అమ్మవారిని అందంగా అలంకరించి భక్తుడు దర్శనార్థం ఏర్పాటు చేశారు. ఆషాడమాసంలో శాకాంబరీ దేవిని దర్శించుకుంటే సత్ఫలితాలు వస్తాయని ప్రజల నమ్మకం. దీంతో ప్రతి ఏడాది ఆషాడమాసంలో అమ్మవారి శాకాంబరి దేవిగా అలంకరించి ప్రజల దర్శనార్థం ఏర్పాటు చేస్తారు.

# జగన్మోహన్‌రెడ్డి చేసింది రిలే పాదయాత్ర

## మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు



విశాఖపట్నం, జూలై 11, ప్రభాతవార్త

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి చేసింది రిలే పాదయాత్ర అని మాజీ మంత్రి ఉత్తర నియోజకవర్గం ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అన్నారు. మంగళవారం జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో గంటా మాట్లాడుతూ మిగతా 9లో

# సచివాలయంలో అవినీతి జలగ

-ఎసిబికి చిక్కిన అడ్మినిస్ట్రేషన్ సెక్రటరీ భాస్కరరావు -అగనంపూడి ప్రశాంత్‌నగర్‌లో సచివాలయంలో ఎసిబి దాడులు -రూ.20 వేలు లంచం తీసుకుంటూ పట్టుబడిన వైనం -ఇంటి పన్ను మార్చేందుకు డబ్బులు డిమాండ్







9లో

# సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

## డెంగ్యూ అదుపునకు ప్రత్యేక చర్యలు చేట్టాలి : జిల్లా కలెక్టర్ డా. ఎ.మల్లికార్జున

విశాఖపట్నం, జూలై 11, ప్రభాతవార్త

సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ డా.ఎ.మల్లికార్జున వైద్యాధికారులను ఆదేశించారు మంగళవారం ఉదయం జిల్లా కలెక్టర్ సమావేశ మందరంలో జివిఎంసి కమిషనర్ సాయికాంత్ వర్మతో కలిసి వైద్యారోగ్య శాఖ అధికారులతో సీజనల్ వ్యాధులపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర మాట్లాడుతూ సీజనల్ వ్యాధులు (డెంగ్యూ, మలేరియా) పట్ల ప్రజలకు అవగాహన కలిగించాలన్నారు. సీజనల్ వ్యాధులు సోకకుండా అవసరమైన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ముఖ్యంగా పరిసర ప్రాంతాలు ఎప్పుడూ శుభ్రంగా ఉంచుకోవాలని అదేవిధంగా మన చుట్టు పక్కల ప్రాంతాలు కూడా పరిశుభ్రంగా ఉండేటట్టు చూసుకోవాలన్నారు. దోమలు వా వ్యాప్తి చెందకుండా చర్యలు చేట్టాలలన్నారు. పూల కుండీలు, కొబ్బరి బొండాలు, టైర్ల, ఖాళీ సీసాలు, ఫ్రిడ్జ్ వెనుక భాగంలో నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలన్నారు. డెంగ్యూ దోమ మంచినీటిలోనే పుడుతుందని సాయంత్రం వేళ ప్రజలు కిటికీలు మూసుకోవాలని లేదా దోమ తెరలు వాడాలని సూచించారు. ప్రతి శుక్రవారం డ్రై డే కార్యక్రమాన్ని క్షేత్రస్థాయిలో ఎఎన్ఎం లు, ఆశాలు సచివాలయం సిబ్బందితో పాటు వాలంటీర్లను భాగస్వాములుగా చేసి ప్రతి ఇంటిని తనిఖీ చేయించి డెంగ్యూను వ్యాప్తి చేసే దోమ లార్వాలను నిర్మూలించి వాటిపై ప్రజలకు మిగతా 9లో



# జివిఎంసీ స్థాయి సంఘం ఎన్నికల బరిలో 20 మంది అభ్యర్థులు

## జివిఎంసీ కమిషనర్ సిఎం సాయికాంత్‌వర్మ



విశాఖపట్నం, జూలై 11, ప్రభాతవార్త

విశాఖపట్నం, నగరపాలకసంస్థ స్థాయి సంఘం ఎన్నిక బరిలో 20మంది అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారని జివిఎంసీ కమిషనర్ సిఎం సాయికాంత వర్మ పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు. మంగళవారం స్థాయి సంఘం ఎన్నికల బరిలో ఉన్న అభ్యర్థుల జాబితాను ప్రకటించారు. నామినేషన్ వేసిన వారిలో శరగడం రాజశేఖర్ గంధం శ్రీనివాసరావు, గోడి విజయలక్ష్మి, పిసిని వరలక్ష్మి నరసింహం బల్ల శ్రీనివాసరావు, పిల్ల మంగమ్మ, బొమ్మిడి రమణ, నొల్లి నూకరత్నం, ముక్కా శ్రావణి, ఉరుకూటి నారాయణరావు, కొడిగుడ్ల పూర్ణిమ, అక్రమాని పద్మ, గుడ్ల విజయసాయి, బల్లా లక్ష్మణరావు, పీలా లక్ష్మీ సౌజన్య భూపతిరాజు సుజాత, కంటిపాము కామేశ్వరి బట్టు సూర్యకుమారి, మిగతా 9లో

# ఏయూకి భూ దాత, ఉత్తరాంధ్ర జిల్లాల మహారాజు రాజా విక్రమ్ దేవ్‌వర్మ విగ్రహాన్ని ప్రతిష్టించాలి

## ఎంపీ జీవీఎల్ డిమాండ్



విశాఖపట్నం, జూలై 11, ప్రభాతవార్త

విశాఖపట్నంలో ఆంధ్ర విశ్వవిద్యాలయం నిర్మాణానికి అత్యంత విలువైన భూమిని కోట్ల కొద్దీ డబ్బుని విరాళంగా ఇచ్చిన ఒడిశా జేపూర్ సంస్థానం మహారాజు రాజా విక్రమ్ దేవ్‌వర్మ విగ్రహాన్ని ఆర్కే బీచ్ రోడ్డులో ప్రతిష్టించాలని బిజెపి ఎంపి జీవీఎల్ నరసింహారావు డిమాండ్ చేశారు. రాజా విక్రమ్‌దేవ్ వర్మ బహుముఖ ప్రజ్ఞాశాలి బహు భాషాకోవిదులు అనీ, ఆంధ్రా ఉత్కళ విశ్వవిద్యాలయాల స్థాపకులు అనీ జీవీఎల్ కొనియాడారు. విద్య మీద ఉన్న మక్కువతో వేరే ప్రాంతాలకు తరలిపోవలసిన ఆంధ్రా విశ్వవిద్యాలయానికి అవసరమైన కోట్లాది రూపాయల విలువైన భూమిని ఆ రోజుల్లోనే లక్షలాది రూపాయల ధనాన్ని వెచ్చించారని విశాఖకు మాత్రమే కాక ఉత్తరాంధ్ర అభివృద్ధికి విద్యను మాత్రమే సరైన మార్గంగా గుర్తించి విద్యాభివృద్ధికి అవిరళకృషి చేసిన విద్యాప్రదాత రాజా విక్రమ్‌వర్మ అని జీవీఎల్ అన్నారు. జీవీఎల్ మంగళవారం రాజావారి మనుమని భార్య ప్రస్తుత జేపూర్ సంస్థానం రాజమాత మహారాణి మయంకా కుమారిదేవని వారి హవా మహల్ నందు కలవడం జరిగింది. వారితో సమావేశమైన జీవీఎల్ తరువాత మాట్లాడుతూ విశాఖలో దేశంలోనే మొదటిసారిగా ఎంబీయే న్యూక్లియర్ ఫిజిక్స్ వంటి ఉన్నత విద్యలకుపునాది వేసిన వ్యక్తి రాజా విక్రమ్ దేవ్ వర్మ అనీ జీవీఎల్ కొనియాడారు. ఇంకా ఎన్నో విద్యాలయాలకు దేవాలయాలకు గొప్ప విరాళాలిచ్చి తరాలపాటు గుర్తుంచుకోవాల్సిన రాజా విక్రమ్ దేవ్ వర్మ విగ్రహాన్ని ఆర్కేబీచ్ రోడ్‌లో ప్రతిష్టించడానికి అనువైన స్థలాన్ని కేటాయించమని రాజవంశీకులు ఎంతో కాలంగా విజ్ఞప్తి చేస్తున్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం పూర్తి నిర్లక్ష్యాన్ని ప్రదర్శిస్తున్నదని ఇకనైనా నిర్లక్ష్యం వీడి వెంటనే రాజావారి విగ్రహాన్ని ప్రతిష్టించడానికి అవసరమైన స్థలాన్ని ఆర్కేబీచ్ రోడ్‌లో కేటాయించాలని జీవీఎల్ రాష్ట్రా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తద్వారా విశాఖకు మేలు చేసిన వారిలో ప్రముఖంగా గుర్తుంచుకోవలసిన రాజావారి ఔనత్యాన్ని తరాలపాటు విశ్వవిద్యాలయంలో చదివే ప్రతి ఒక్క విద్యార్థికి విశాఖ వాసులకు గుర్తు చేసినట్టు అవుతుందని ఎంపీ జీవీఎల్ అన్నారు.

# టీడీపీ ఆధ్వర్యంలో పెదవాల్తేర్ విశాఖ ఐ ఆసుపత్రి నుంచి పోలమాంబ గుడి వరకు పాదయాత్ర

## తూర్పు నియోజకవర్గం ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు

విశాఖపట్నం, జూలై 11, ప్రభాతవార్త

పెదవాల్తేర్ విశాఖ ఐ ఆసుపత్రి నుంచి శ్రీకరకచెట్టు పోలామంబ అమ్మవారి గుడి వరకు తూర్పు నియోజకవర్గం శాషనసభ్యులు వెలగపూడి రామకృష్ణబాబు ఆధ్వర్యంలో పాదయాత్ర నిర్వహించారు. జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువగళం పాదయాత్ర 2వేల కిలోమీటర్లు పూర్తి అయినా సందర్భంగా తూర్పు నియోజకవర్గం మహిళలు నాయకులు కార్యకర్తల ఆధ్వర్యంలో పోలమాంబ అమ్మవారికి మొక్కబడిగా సారె, కొబ్బరికాయలతో పాదయాత్రగా వెళ్లి అమ్మవారికి మొక్కుబడి తీర్చడం జరిగింది. ఈ కార్యక్రమంను ఉద్దేశించి ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు మాట్లాడుతూ నేటికి యువగళం పాదయాత్ర 152 రోజుల నుంచి 2వేల కిలోమీటర్లు పూర్తి చేసుకొని తన పాదయాత్ర ద్వారా ప్రజల కష్టనష్టాలు తెలుసుకొని వారికి భరోసా కల్పిస్తూ వైఎస్ఆర్‌సీపీ ప్రభుత్వ వ్యతిరేక విధానాలు తెలియజేస్తూ మరలా తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తేనే ఇటు సంక్షేమానికి రాష్ట్ర అభివృద్ధి జరుగుతుందని మిగతా 2వేల కిలోమీటర్లు యువగళం పాదయాత్ర విజయవంతంగా జరగాలని 14 గ్రామాల ఇలవేల్పు అయిన శ్రీకరకచెట్టు పోలమాంబ అమ్మవారికి మొక్కులు చెల్లించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఆర్గనైజింగ్ కార్యదర్శి చోడే వెంకట పట్టాభిరామ్, జోన్-1, మీడియా కోఆర్డినేటర్ బైరెడ్డి బొట్ట వెంకటరమణ, వార్డు కార్పొరేటర్స్ గొలగాని మంగవేణి, నొల్లి నూకరత్నం విశాఖ పార్లమెంట్ ఎస్‌సి సెల్ అధ్యక్షులు బుడుమూరి గోవింద్ విశాఖ పార్లమెంట్ ఆర్గనెగింగ్ కార్యదర్శి ఒమ్మి పోలారావు, తూర్పు నియోజకవర్గం ఐటీడాపీ అధ్యక్షులు బాదరు బాలరాజు, నియోజకవర్గం మహిళా అధ్యక్షురాలు పల్లా ఉమారాణి, వార్డు అధ్యక్షులు కాళ్ళ మిగతా 9లో



# పెరుగు బజార్ రోడ్డు విస్తరణ పనులు పరిశీలించిన జివిఎంసీ కమిషనర్



విశాఖపట్నం, జూలై 11, ప్రభాతవార్త

అనకాపల్లి పెరుగు బజారు నుంచి రైల్వే స్టేషన్ వెళ్ళే రోడ్డు విస్తరణ పనులు వేగవంతం చేయాలని జివిఎంసీ కమిషనర్ సీఎం సాయికాంత్ వర్మ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఆయన అనకాపల్లి జోన్ పరిధిలోని 81, 83 వార్డుల పరిధిలో చింతావారి వీధి పూల్ బాగ్ రోడ్డు పెరుగు బజార్ రైల్వే స్టేషన్ రోడ్డు జివిఎంసి డంపింగ్ యార్డ్ తదితర ప్రాంతాలలో 81వ వార్డు కార్పొరేటర్ పీలా లక్ష్మి సౌజన్యంతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ పెరుగు బజార్ రోడ్డు విస్తరణ పనులను పరిశీలించి అధికారులకు తగు సూచనలు చేశారు. జివిఎంసీ అనకాపల్లి జోనల్ కార్యాలయానికి వద్ద ఉన్న డంపింగ్ యార్డు మార్పు చేసేందుకు స్థల పరిశీలన జరిగిందని స్థలం జీవీఎంసీ ఆధీనంలోకి వచ్చిన వెంటనే డంపింగ్ యార్డ్‌ను తరలించడం జరుగుతుందని కమిషనర్ తెలియజేశారు. ప్రసుతతం డంపింగ్ యార్డ్‌లో చెత్త ఎంత సేకరిస్తున్నారు. కాపులప్పాడ డంపింగ్ యార్డ్ కు ఎంత చెత్త తరలిస్తున్నారని ప్రధాన వైద్యాధికారిని ఆరా తీశారు. నగర సుందరీకరణలో భాగంగా అనకాపల్లి జోన్ మొత్తం స్వచ్ఛ సర్వేక్షన్ 2023లో ప్రథమ స్థానం వచ్చేందుకు అధికారులు విశేష కృషి చేసి నగర పౌరులను చైతన్యవంతులను చేయాలని స్థానం వచ్చేందుకు అధికారులు విశేష కృషి చేసి నగర పౌరులను చైతన్యవంతులను చేయాలని తద్వారా స్వచ్ఛ సర్వేక్షన్‌కు మంచి ఫీడ్ బ్యాక్ ఇచ్చేలా చర్యలు చేపట్టాలన్నారు. నూకాంబిక అమ్మవారి మందిరం నుంచి పూల్ బాగ్ జంక్షన్ వరకు ప్రధాన రహదారి ఇరువైపులా కాలువలు ఏర్పాటు చేయాలని అలాగే అమ్మవారి గుడి వెనుక కాలనీకి రోడ్లు కాలువలు మంజూరు చేయాలని రాజీవ్ గాంధీ స్టేడియంలో విద్యుద్దీపాలు, మిగతా 9లో

# రూ.4 కోట్లకు కుచ్చు టోపీ

-విశాఖలో మరో వైట్ కాలర్ మోసం -షేర్ మార్కెట్‌లో పెట్టుబడులు పేరిట టోకరా -కుటుంబ సభ్యులతో పరారైన ఛాయిస్ స్టాక్ ఎండీ రాహుల్ సింగ్ -పోలీసులను ఆశ్రయించిన 19 మంది బాధితులు - ఎంవీపీ పీఎస్‌లో కేసు నమోదు... దర్యాప్తు

*మాటలే పెట్టుబడి మోసమే వ్యాపారం... సామాన్యుల ఆశలతో ఆశావాదులు సాగిస్తున్న మోసాలెన్నో.. ఎక్కడ చూసినా ఇదే తీరు.. కాస్త పెట్టుబడి పెట్టండి... వారం రోజుల్లోనే రూ. లక్షలు కళ్ల చూడడండి అంటూ షేర్ మార్కెట్ పేరిట జరుగుతున్న మోసాలు బాగా పెరిగిపోతున్నాయి... తాజాగా ఇదే తరహాలో విశాఖలో వైట్ కలర్ మోసం వెలుగులోకి వచ్చింది... షేర్ మార్కెట్లలో పెట్టుబడుల పేరిట చాయిస్ స్టాక్ ఎండీ రాహుల్ సింగ్ రూ. 4.కోట్లకు కుచ్చు టోపీ పెట్టి వెళ్లిపోయాడు.*






(విశాఖ క్రైమ్-ప్రభాతవార్త)

కొన్నేళ్ల క్రితం వరకు దోపిడీలు, దొంగతనాలు, బ్యాంకు లూటీలు తదితర నేరాలు భారీ స్థాయిలో జరిగేవి. టెక్నాలజీ పెరగడం, కమ్యూనికేషన్ వ్యవస్థ విస్తరించడంతో దోపిడీ గ్యాంగ్‌లు రూట్‌మార్చి ఆర్థిక నేరాల ద్వారా కోట్ల రూపాయలను సునాయసంగా కొట్టేస్తున్నాయి. తాజాగా విశాఖలో మరో వైట్ కాలర్ మోసం బయటపడింది. షేర్ మార్కెట్‌లో పెట్టుబడులు పెడితే తక్కువ సమయంలోనే అధిక లాభాలొస్తాయంటూ ఓ వ్యక్తి జనాల్ని మిగతా 9లో

## అరట్లకోటలో గడప గడపకు వైఎస్సార్ ప్రభుత్వం

పాయకరావుపేట రూరల్, జూలై 11 ప్రభాతవార్త



పాయకరావుపేట మండలం అరట్లకోట గ్రామంలో మంగళవారం గడపగడపకు వైఎస్సార్ ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యే గొల్ల బాబూరావు వైకాపా నాయకులు కార్యకర్తలతో గడపగడపకు వెళ్ళి ప్రజల సమస్యలను అడిగితెలుసుకున్నారు. ప్రభుత్వపథకాలు సక్రమంగా అందుతున్నాయో లేదో స్వయంగా అర్హులైన లబ్దిదారులతో ఆరాతీసారు. అరట్లకోట గ్రామంలో ప్రధానంగా ఉన్న డ్రేనేజీ సమస్యలపై చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు సమస్యను ఎమ్మెల్యే గొల్లబాబూరావు దృష్టికి తీసుకువచ్చారు. దీంతో డ్రెనేజీసమస్య పరిష్కారమార్గంగా చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడిజిల్లాల వ్యవసాయ సలహామండలి అభివృద్ధికమిటీ చైర్మన్ చిక్కాల రామారావు, జిల్లాప్రచారవింగ్ అధ్యక్షులు దగ్గుపల్లి సాయిబాబా, మండల పార్టీఅధ్యక్షులు ధనిశెట్టి బాబూరావు, మార్కెట్‌యార్డు ఉపాధ్యక్షులు గూటూరుశ్రీనివాస్, జెడ్పీటిసి లంక సూరిబాబు, జగతా శ్రీను, ఎంపిటిసి సబిత, కేశనకుర్తి సత్తిబాబు, తహసిల్దార్ జయప్రకాష్, ఎండీఓ సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

## రెండవ విడత ఐటిఐలో ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం

పాయకరావుపేట, జూలై 11 ప్రభాతవార్త

రెండవ విడత ఐటిఐలో ప్రవేశానికి దరకాస్తులకు ఆహ్వానిస్తున్నట్టు పాయకరావుపేట ప్రభుత్వ ఐటిఐ ప్రిన్సిపాల్ కె.సత్యనారాయణ మంగళవారం తెలియజేశారు. అభ్యర్దులు అన్ని ధృవపత్రాలతో ఐటిఐ ఎపి జీవోవి ఇన్ వైబ్‌సైట్‌లో జూలై 31వ తేదీ సాయంత్రం 5 గంటలలోపు స్థానిక ప్రభుత్వ ఐటిఐ నందు నిబంధనల ప్రకారం రిజిస్ట్రేషన్ అలాగే సర్టిఫికెట్ల వెరిఫికేషన్ తప్పక చేయించుకోవాలన్నారు. 10వ తరగతి పాస్ సర్టిపికెట్, కుల ధృవపత్రం, పాస్‌ఫోర్టుసైజ్ పోటోలు, ఇమెయిల్ ఐడి, ఫోన్‌నెంబర్, ఆధార్‌కార్డు వంటి ధృవపత్రాలు అవసరంగా తెలిపారు. వచ్చేనెల ఆగష్టు 3వ తేదీన కౌన్సెలింగ్ ప్రక్రియ ఉంటుందని సందేహని వృత్తి కోసం అభ్యర్దులు ఐటిఐను సంప్రదించాల్సిందిగా ప్రిన్సిపాల్ కెసత్యనారాయణ తెలియజేశారు.

## రోడ్డు పక్కన ఆగిఉన్న వాహనాన్ని ఢీకొట్టిన ద్విచక్రవాహనం

### ఈ ప్రమాదంలో వ్యక్తికి తీవ్రగాయాలు

పాయకరావుపేట, జూలై 11 ప్రభాతవార్త



పాయకరావుపేట జాతీయ రహదారి వైజంక్షన్ పెట్రోల్ బంక్ సమీపంలో రోడ్డుప్రక్కన ఆగి ఉన్న ట్రాన్సుఫోర్టు లారీని ద్విచక్రవాహనం ఢీకొనడంతో ఒకవ్యక్తికి తీవ్రగాయాలయ్యాయి. తమిళనాడుకు చెందిన అంటివేలు కుమార్ (45) తుని ప్రాంతంలో నివాసంఉంటున్నాడు. మంగళవారం తెల్లవారు ప్రాంతంలో పాయకరావుపేట నుంచి నక్కపల్లివైపుగా వెళుతుండగా స్థానిక పెట్రోల్ బంక్ సమీపంలో రోడ్డు పక్కన ఆగి ఉన్న ట్రాన్సుఫోర్టు లారీ వెనుభాగాన్ని బలంగా ఢీకొనడంతో తలకు తీవ్రంగా గాయమైంది. 108 సిబ్బంది ఫైలట్‌రాము, ఇఎంటిశ్రీనివాస్ హుటాహుటిన చేరుకుని తలకు తీవ్రరక్తస్రావం జరుగుతున్న కుమార్‌ను తునిప్రభుత్వఆసుప్రతికి తరలించారు. అక్కడనుండి వైద్యుల సిఫార్సు మేరకు మెరుగైన వైద్యంకోసం కాకినాడకు తీసుకువెళ్ళారు. సిఐ అప్పలరాజు ఆదేశాలమేరకు కేసునమోదుచేసి దర్యాప్తు సాగిస్తున్నట్టు ఎఎస్ఐ గోవిందరావు తెలియజేశారు.

## పేదల సాగు భూములకు పట్టాలు ఇవ్వాలి



నక్కపల్లి, జూలై 11 ప్రభాతవార్త

పేదలసాగుభూములకు పట్టాలు ఇవ్వాలని డిమాండ్‌చేస్తూ ఏపిరైతుసంఘం అనకాపల్లి జిల్లాకమిటీ ఆధ్వర్యంలో నక్కపల్లి తహసిల్దార్ కార్యాలయం ఎదుట ధర్నానిర్వహించి అనంతరం తహసిల్దార్ అంబేద్కర్‌కు వినతిపత్రం అందచేసారు. ఈసందర్భంగా తహసిల్దార్ అంబేధ్కర్ మాట్లాడుతూ సర్వేచేసి అర్హత కలిగిన లబ్ధిదారులను గుర్తించి ప్రభుత్వ ఆదేశాలమేరకు పట్టాలు ఇస్థామని తెలిపారు. ఏపిరైతుసంఘం అనకాపల్లిజిల్లా ప్రధానకార్యదర్శి అప్పలరాజు మాట్లాడుతూ నక్కపల్లి మండలంలో దోసలపాడు, చీడిక, ముకుందరాజుపేట, నీలకుండీలు, నర్సాపురం, గునిపూడి, బంగారమ్మపేట గ్రామాలలో అనేక సంవత్సరాలనుంచి పేదలు ప్రభుత్వబంజరు భూములను వేలాదిరుపాయలు రుణాలుచేసి పెట్టుబడులు పెట్టి జీడిమామిడితోటలు పెంచి తద్వారా వచ్చిన ఫలసాయంతో కుటుంబాలను పోషించుకుంటున్నట్లు తెలిపారు. ప్రభుత్వం డీఫారం పట్టాలు ఇవ్వకపోవడం వలన రైతుభరోసా, పిఎంకిసాన్ వంటి పథకాలను పొందలేకపోతున్నారని తెలిపారు. ప్రభుత్వం రాష్ట్రంలో పేదలసాగులో ఉన్న భూములకు పట్టాలు ఇస్థామని ప్రకటించారని దానికి అనుగుణంగా నక్కపల్లి మండలంలో పేదలసాగులో ఉన్న భూములకు పట్టాలు ఇవ్వాలని కోరారు. గతంలో పట్టాలుపొందిన వారికి చాలాగ్రామాల్లో ఆన్‌లైన్ చేయలేదని దీని కారణంగానే వారిపేర్లు అన్‌లైన్‌నందు 18వ అడంగళ్‌నందు నమోదు కాలేదన్నారు. వారికి కూడా రైతుభరోసా, పిఎంకిసాన్ అందలేదన్నారు. ఈవిషయంపై చర్యలు చేపట్టాలని తహసిల్దార్ అంబేధ్కర్‌కు ఇచ్చిన వినతిపత్రం ద్వారా వీరు కోరారు. ఈకార్యక్రమంలో నాయకులు ఎంనానాజీ, పిరాజు, జిఅప్పారావు, కెకొండబాబు, విరమణమ్మ తదితరులు పాల్గొన్నారు.

## కాలేజీల సమస్యలపై ఆందోళన

చోడవరం, జూలై 11, ప్రభాతవార్త



చోడవరం మండలంలో వున్నటువంటి కాలేజీ విద్యార్థుల సమస్యలపై ప్రభుత్వ జూనియర్ కాలేజీ దగ్గర నుంచి ర్యాలీ చేసి అనంతరం తహసీల్దారుకు వినతిపత్రం పీడీఎస్‌వో ఆధ్వర్యంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్‌వో జిల్లా నాయకుడు సియాద్రి రుద్ర మాట్లాడుతూ అనేక సంవత్సరాలుగా చోడవరం ప్రభుత్వ జూనియర్ కాలేజీలో రెగ్యులర్ లెక్చరర్స్ లేకపోవడం కారణంగా కొన్ని సబ్జెక్టులకు పూర్తిగా లెక్చరర్స్ లేకపోవడంతో ప్రతి ఏడాది విద్యార్థులు అధిక సంఖ్యలో ఫెయిల్ కావడం జరుగుతోంది. మరోపక్క మరుగుదొడ్లు సంవత్సరాలనుండి నేటివరకు వాడుకలో లేకపోవడంతో మరింత ఇబ్బంది పడుతున్నారు. పాఠ్యపుస్తకాలు కూడా ప్రభుత్వం అందించడం లేదు. అలాగే గ్రామీణ పట్టణ ప్రాంత విద్యార్థ ఉళలకు బస్సు సౌకర్యాలు తగినంతగా లేకపోవడంతో అలాగే బస్‌పాస్ ధరలను కూడా పెంచేయడంతో అనేక మంది విద్యకు దూరమవుతున్నారు. బస్సుపాస్‌లు ప్రభుత్వం చోడవరంలో నిర్మించడం లేదు. జిల్లాలో అనేక కాలేజీ హాస్టళ్లకు సొంత భవనాలు లేవు. వున్న భవనాలు కూడా అధ్వాన్న స్థితిలో పడి వున్నాయి. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా మెస్ చార్జీలను పెంచడం లేదు. కావున స్థానికంగా వున్న అధికారులు ప్రభుత్వం వెంటనే స్పందించి సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్‌వో నాయకులు ఏ.హౌసిక, ఎం.సన్యాసమ్మ, శ్రీహరి, రాజేష్, ప్రశాంత్, హేమ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సమీక్షా సమావేశం

చోడవరం, జూలై 11, ప్రభాతవార్త



చోడవరం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. చోడవరం, మాడుగుల నియోజకవర్గాలలో ఎంపికైన మండలాల ఎంఈఓలు, మనబడి నాడునేడు హెచ్‌ఎంలకు ఫీల్డు ఇంజనీర్లకు సీఆర్పీలకు ఎమ్మెస్ కోఆర్డినేటర్లకు డేటా ఎంట్రీ ఆపరేటర్ లకు మరియు ఆకౌంటెంట్లకు సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి డీఈవో లెంకల లక్ష్మమ్మ అసిస్టెంట్ డైరెక్టర్ రవిబాబు, అసిస్టెంట్ స్టాటిస్టికల్ ఆఫీసర్ సత్యప్రసాద్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నారాయణరావు ఏపీఈడబ్ల్యూసీ డివిజనల్ ఇంజనీర్ ప్రసాద్ హాజరయ్యారు. ఈ సందర్భంగా డీఈవో మాట్లాడుతూ మనబడి నాడునేడు పనులలో ఎటువంటి అలసత్వం లేకుండా ఈ నెలాఖరు నాటికి పనులు పూర్తి చేయాలని జగనన్న విద్యా కానుక పంపిణీ పూర్తి చేసి శాతం అడంటెకేషన్ పూర్తి చేయాలని తెలియజేశారు. అసిస్టెంట్ డైరెక్టర్ రవిబాబు మాట్లాడుతూ మధ్యాహ్న భోజన పథకంలో మెనూ కచ్చితంగా పాటించాలని వర్షాకాలంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని డ్రై ఇన్స్ వెంటనే చేయాలని తెలియజేశారు. నంతరం ఎనిమిది మండలాల నాడునేడు హెచ్‌ఎంలతో పాఠశాల వారీగా ప్రగతిని పరిశీలించి చేయవలసిన పనులపై దిశానిర్దేశం చేశారు. అసిస్టెంట్ స్టాటిస్టికల్ ఆఫీసర్ సత్యప్రసాద్ మాట్లాడుతూ డ్రై ఇన్వోస్ డ్రాప్ బ్యాక్ వెంటనే క్లియర్ చేయాలని బడికిరాని పిల్లలు ఎవరైనా బడిలోకి చేర్పించాలని అందుకు అందరూ కృషి చేయాలని డేటాను ఇంటర్మాట్యికల్ స్టాల్ పానెల్ గురించి వివరించారు. సమావేశంలో చోడవరం ఎంఈవో-1 జయలక్ష్మి, ఎంఈవో-2 సింహాచలం పాల్గొన్నారు.

## నేడు రెండు గంటలు పాటు విద్యుత్ అంతరాయం

రాజవొమ్మంగి, జూలై 11, ప్రభాతవార్త

అల్లూరి జిల్లా రాజవొమ్మంగి మండలంలో 12 తేదీ బుధవారం మధ్యాహ్నం మూడు గంటలు నుండి సాయంత్రం ఐదు గంటలు వరకు విద్యుత్ సరఫరా నిలుపుదల జరుగుతుందని డిఇ శ్రీనివాసరావు తెలిపారు. రాజవొమ్మంగి సబ్‌స్టేషన్‌లో మరమ్మత్తులు కారణంగా జరుగుతున్న అంతరాయానికి వినియోగదారులు సహకరించాలని కోరుతున్నారు.

## ఆర్టీసి బస్సును ఢీకొన్న ద్విచక్రవాహనం

### యువకుడు దుర్మరణం: మరోక యువకుడికి తీవ్రగాయాలు:



పాడేరు, జూలై 11, ప్రభాతవార్త

పాడేరు నుంచి ద్వీఛక్రవాహనంపై వెళుతున్న యువకుడు విశాఖపట్నం నుంచి పాడేరు వస్తున్న ఆర్టీసి బస్సును ఢీ కొనడంతో యువకుడు దుర్మరణం చెందగా వెనుక ఉన్న మరో యువకుడికి తీవ్రగాయాలు తగిలాయి. పాడేరు పోలీస్ సబ్‌ఇన్స్పెక్టర్ జి.లక్ష్మణరావు స్థానిక విలేకరులకు అందించిన వివరాలు ఈవిధంగా ఉన్నాయి. అనకాపల్లి జిల్లా పరవాడ మండలం ముత్యాలమ్మపాలెం గ్రామానికి చెందిన సిహెచ్ సతీష్(23) అదే గ్రామానికి చెందిన విక్రం(23) మంగళవారం మధ్యాహ్నం పాడేరు పట్టణానికి వచ్చి తిరిగు ప్రయాణంలో అమ్మవారిని దర్శించుకుని ద్వీఛక్రవాహనంపై వెళుతుండగా పాడేరు ఘాట్ వంజంగికాంతమ్మ వ్యూ పాయింట్ మలుపు వద్ద విశాఖపట్నం నుంచి పాడేరు వస్తున్న ఆర్టీసి ఎక్స్‌ప్రెస్ బస్సును ఢీ కొట్టారు. దీంతో పరవాడ మండలం ముత్యాలమ్మపాలెం గ్రామానికి చెందిన సిహెచ్ సతీష్(23) అక్కడికక్కడే మృతి చెందగా వెనుక ఉన్న విక్రం అనే యువకుడికి తీవ్రగాయాలు తగిలాయి. దీంతో ప్రమాదంలో మృతి చెందిన సతీష్ మృతదేహాన్ని పోస్టు మార్టం నిమిత్తం పాడేరు జిల్లా ఆస్పత్రికి తరలించామని అలాగే గాయాలు తగిని విక్రంకు ఆస్పత్రిలో చికిత్స అందజేసినట్టు ఎస్ఐ లక్ష్మణరావు తెలిపారు. ఈ ప్రమాదంపై కేసు నమోదు చేసి ఆర్టీసి డ్రైవర్ ను అదుపులోకి తీసుకున్నామని ఎస్ఐ తెలిపారు.

## భూముల రీ సర్వే లక్ష్యాలను సాధించాలి

### అల్లూరి జిల్లా కలెక్టర్ సుమిత్‌కుమార్:

పాడేరు, జూలై 11, ప్రభాతవార్త



భూములు రీ సర్వే లక్ష్యాలను సకాలంలో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదేశించారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయం వీడియో కాన్ఫరెన్స్ హాలు నుండి పాడేరు, రంపచోడవరం డివిజన్ల పరిధిలోని తహశీల్దార్లు, సర్వే అధికారులతో రీ సర్వే పురోగతిపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. మండలాల వారీగా పూర్తి చేసిన సర్వే పై కలెక్టర్ సమీక్షించారు. రెండు వందల గ్రామాల్లో రీ సర్వే ప్రకృయ పూర్తయిందన్నారు. మరో రెండు వందల గ్రామాల్లో సర్వే చేయవలసి ఉందని లక్ష్యాలను నిర్ధేశించారు. నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం రీ సర్వే జరగాలన్నారు. 9(2) నోటీసులు జారీ చేసి రైతుల నుండి అభ్యంతరాలు స్వీకరించాలన్నారు. మ్యూటేషన్లు పూర్తి చేయాలన్నారు. ఈనెల 13వ తేదీ నుంచి 19వ తేదీ వరకూ ఎన్ని గ్రామాలో లసర్వే చేస్తారని అడిగి తెలుసుకున్నారు. ఈ సమావేశంలో జెసి జె.శివశ్రీనువాసు, పాడేరు, రంపచోడవరం డివిజన్ల పరిధిలోని తహశీల్దార్లు పాల్గోన్నారు.

## జీతాలు చెల్లించాలంటూ షిప్‌యార్డు వద్ద కార్మికుల నిరసన



గాజువాక, జులై 11, ప్రభాతవార్త

హిందూస్థాన్ షిప్‌యార్డు గేటు వద్ద లీడ్ ఇంజనీరింగ్ కార్మికులు మంగళవారం నిరసనకు దిగారు. గత నాలుగు నెలలుగా జీతాలు చెల్లించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. సుమారు 80మంది కార్మికులు తమ విధులు బహిష్కరించి నిరసన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాలుగు నెలలు గడుస్తున్న లీడ్ ఇంజనీరింగ్ సంస్ధ తమ జీతాల పై పట్టించుకోవడం లేదని ఇలా అయితే కుటుంబాలతో ఎలా బ్రతకాలని ప్రశ్నించారు. ఇప్పటికైనా యాజమాన్యం స్పందించి తమ జీతాలు వచ్చేలా కృషి చేయాలని కోరారు.

## వైసిపి సీనియర్ నాయకుడు మృతి

రాజవొమ్మంగి, జూలై 11, ప్రభాతవార్త



అల్లూరి జిల్లా రాజవొమ్మంగి మండలం గడుఒకుర్తి పంచాయతీ దోనెలపాలెం గ్రామానికి చెందిన వైసిపి సీనియర్ నాయకులు పడాల వెంకటరమణ (55) మంగళవారం బిపి ఎక్కువ కావడంతో మరణించారు. భార్య సుభద్ర, ముగ్గురు సంతానం కలరు. వెంకటరమణ మృతి పట్ల సర్పంచ్ సవిరాల చంద్రుడు, ఉపసర్పంచ్ పొత్తూరి రమాదేవి, వార్డు మెంబరు సుంకర రాజబాబు సంతాపం తెలిపారు. అంత్యక్రియలు దోనెలపాలెం బుధవారం జరుగతాయని సర్పంచ్ అన్నారు. వెంకటరమణ మృతి పట్ల మండల వైసిపి కన్వీనర్ శింగిరెడ్డి రామకృష్ణ, యంపిపి గోము వెంకటలక్ష్మి, మండల సచివాలయాల కన్వీనర్ కొంగర మురళీకృష్ణ, జెడ్‌పిటిసి వడుగుల జ్యోతి పలువురు సంతాపం తెలిపారు. ఈకార్యక్రమంలో పడాల కాశంరెడ్డి, నారాయణ, చిన్నబ్బాయి పలువురు వెంకటరమణ కుటుంబీకులను పరామర్శించి సంతాపం వ్యక్తం చేసారు.

## నేడు జగన్నన సురక్ష జరిగే పంచాయతీలు ఇవే

రాజవొమ్మంగి, జూలై 11, ప్రభాతవార్త

అల్లూరి జిల్లా రాజవొమ్మంగి మండలంలో 12 తేదీ బుధవారం వాతంగి, రాజవొమ్మంగి..2 సచివాలయాల వద్ధ జగన్నన సురక్ష కార్యక్రమాలు జరుగుతాయని యంపిడిఓ యల్.యాదగిరేశ్వరరావు తెలిపారు.



## చికిలింత పంచాయతీ కార్యదర్శిగా రాంబాబు

రాజవొమ్మంగి, జూలై 11, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా రాజవొమ్మంగి మండలం చికిలింత పంచాయతీ కార్యదర్శిగా కె.రాంబాబు విధుల్లోకి చేరినట్లు యంపిడిఓ యల్.యాదగిరేశ్వరరావు తెలిపారు. కాకినాడ జిల్లా శంఖవరం మండలం గవరంపేట నుండి రాంబాబు బదిలీపై వచ్చారు. ఇప్పటివరకూ బడదనాంపల్లి పంచాయతీ కార్యదర్శి చికిలింత పంచాయతీకి ఇన్‌చార్జిగా విధులను నిర్వహించారు.

## సిఎం నుంచి ఎపి ఇన్నోవేషన్ అవార్డు అందుకున్న విద్యార్థులు

జగదాంబ, జూలై 11, ప్రభాతవార్త

గీతం విశ్వవిదా ్యలయం నుంచి విద్యార్థి ఆవిష్కర్తల సమూహం, బృందం కోయాక్ట్, ప్రతిష్టాత్మకమైన ఎపిఎస్‌సిహెచ్‌ఈ విద్యార్థి ఆవిష్కరణ బహుమతుని గెలుచుకుని, ఆంధ్రప్రదేశ్ సిఎం జగన్మోహన్‌రెడ్డి నుంచి గుర్తింపు పొంది, ఒక విశేషమైన ఘనత సాధించారు. కె.ఉష్కశ్రీదేవి, పి.సుష్మాదేవి, (గీతం స్కూల్‌ఆఫ్ బిజినెస్), ఎంరాహుల్ (గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ) ఉన్న ఈ బృందం విశ్వవిద్యాలయం వెంచర్ డెవలప్మెంట సెంటర్ (విడిసి)లో తమ ఆలోచనను అభివృద్ధి చేసారు. దృష్టిసమస్య ఉన్న బాలికలు, మహిళలకోసం రుతుక్రమ పరిశుభ్రత సమస్యలను పరిష్కరించడం వారి సంచలనాత్మక ఆలోచన, బిఐ, లక్ష్యం. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉన్నత విద్యా కౌన్సిల్ (ఎపిఎస్‌సిహెచ్‌ఇ) ద్వారా నిర్వహించబడే ఈ విద్యార్థి ఆవిష్కరణ బహుమతి, రాష్ట్రంలోని విద్యార్థుల ద్వారా అభివృద్ధి చేయబడే విన్నూత్న ఆలోచనలను గుర్తిస్తుంది, ప్రోత్సహిస్తుంది. ఈ సంవత్సరం, ఈ బహుమతి ప్రధానోత్సవంలో చాలా మంది పాల్గొన్నారు. ప్రతి ఒక్కరు తమ ప్రత్యేకమైన నమూనాలను చూపించి, భవిష్యత్‌ను మార్చడంలో తమ సామర్థ్యాన్ని ప్రదర్శించారు. ఈ గట్టిపోటీలో , కోయాక్ట్ బృందం యొక్క పరిస్కారము ఉత్తమంగా నిలిచి, ప్రాక్టికల్ , సమర్థవంతమైన సమస్య-పరిస్కారానికి వారి అంకితభావాన్ని తెలిపింది. సమాజంపై సానుకూల ప్రభావం కలిగించడంలో వారి అంకితబావం ఆవిష్కరణలు, సామాజిక భాధ్యతల పట్ల వారినిబద్దతను ప్రతిబింబిసు_ంది. వారు క్యాంపస్‌లో వివిధ వ్యవస్థాపకత కార్యకలాపాలకు నిలయమైన, పూర్తిగా విద్యార్థులచే నిర్వహించబడే ఈ-క్లబ్ అయిన విడిసితో అభివృద్ధి చెందారు. ఈ విజయం గురించి గీతం విద్యార్థులు బాలకుమార్ జిమార్థి, డీన్-వ్యవస్థాపకత, ఆవిష్కరణ ఇలా అన్నారు. మా విడిసి విద్యార్థి వెంచం బృందం సభ్యులు కె.ఉష్కశ్రీదేవి, పి.సుష్మా దేవి, ఎం.రాహుల్ ఆం ధ్రప్రదేశ్ ప్రభుత్వం ఉండి గుర్తింపును, మరియు నగదు బహుమతిని పొందడం నాకు చాలా సంతోసంగా ఉందన్నారు. బహుమతి గెలుచుకున్న వారి ఆలోచన మహిళల పరిశుభ్రత పరిష్కారాల గురించి తెలుపుతుందన్నారు. ఒక గొప్ప సామాజిక ప్రాముఖ్యత కలిగిన సమస్యను పరిష్కరిస్తుంది. ఈ బృందం చాలా అవరోధాలను అధిగమించింది. కాని సమాజానికి సహాయం చేయగల సామర్థ్యం ఆ ప్రయత్నాలను విలువైనదిగా చేసింది. సుస్థిరమైన , అత్యధిక అనన్యతకలిగిన శిక్షణ సహకారానికి విడిసి శిక్షకులు గాయత్రి, చంద్రికలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ బృందం యొక్కవిజయం విశ్వవిద్యాలయానికి కీర్తిప్రతిష్టలు తీసుకురావడమే కాకుండా, ఇతరవిద్యార్దులు తమ సామర్థ్యాలను తెలుసుకుని దేశాభివృద్ధికి తోడ్పడడానికి ప్రేరణగా కూడా నిలుస్తుంది. గుర్తింపు పొందం గురించి మాట్లాడుతూ బృందం తెలయచేస్తు విజయానికి మాకు దారిచూపిన విడిసిలో భాగం అయినందుకు మేమెంతో రుణపడి ఉన్నామన్నారు. ఎపిఎస్‌సిహెచ్‌ఈ ఎక్సెలెన్స అవార్డుయొక్కఫైనలిస్ట కావడం నుండి గౌరవ ముఖ్యమంత్రి వైఎస్‌జగన్మోహనరెడ్డి నుండి ఈప్రతిష్టాత్మక బహుమతినిఅందుకోవడం వరకు ప్రయాణం చాలా గొప్పదన్నారు.

## వలంటీర్లపై అనుచిత వ్యాఖ్యలు చేసిన పవన్ కళ్యాణ్ క్షమాపణ చెప్పాలి

### జెడ్డంగిలో నిరసన కార్యక్రమం

రాజవొమ్మంగి, జూలై 11, ప్రభాతవార్త



వలంటీర్లుపై అనుచిత వ్యాఖ్యలు చేసిన పవన్‌కళ్యాణ్ క్షమాపణ చెప్పాలంటూ మంగళవారం అల్లూరి జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలం జెడ్డంగి గ్రామంలో నిరసన కార్యక్రమాన్ని చేసారు. జెడ్డంగి, చెరుకుంపాలెం సచివాలయాలకు చెందిన వలంటీర్లు జెడ్డంగి ప్రధాన రహదారిపై నిరసన తెలిపారు. పవన్ కళ్యాణ్ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఎదుర్కొన లేక ఇలాంటి ఆరోపణలు చేయడం తగదని వలంటీర్లు అన్నారు. రెండు సచివాలయాల వలంటీర్లు పాల్గొన్నారు.

## వైఎస్ఆర్ విలేజ్ క్లినిక్.. ప్రజారోగ్యానికి టానిక్

### బంగారంపేట, అంతాడ ప్రారంభోత్సవాల్లో ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి

కొయ్యూరు, జూలై11, ప్రభాతవార్త



రాష్ట్రప్రభుత్వం అమలుల్లోనికి తెచ్చిన వైఎస్ఆర్ విలేజ్‌క్లినిక్‌లు ప్రజారోగ్యానికి టానిక్‌లవంటివని పాడేరు ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి అభివర్ణించారు. మంగళవారం మండలంలోని అంతాడ, బంగారంపేట సచివాలయాలపరిధిలోని వైఎస్ఆర్‌క్లినిక్‌లను ఆమె ప్రాకంభించారు. ఈ సంధర్భంగా ఆమె మాట్లాడుతూ-గ్రామీణప్రజలకు సైతం నాణ్యమైన వైద్యం అందించాలన్న ఉద్ధేశ్యంతో సిఎంజగన్ వైఎస్ఆర్ క్లినిక్‌లను ప్రారంభించడం జరిగిందన్నారు.



2వేలజనాభా ఉన్న ప్రతిగ్రామంలో సచివాలయం, రైతుభరోసాకేంద్రంతోపాటు వైఎస్ఆర్‌క్లినిక్ అనుసంధానం చేయాలన్నదే జగన్ ఉద్ధేశ్యమన్నారు. ప్రజలకు కార్పొరేట్ తరహాలో వైద్యం అందించడమే వీటి లక్ష్యమన్నారు. నిత్యం ప్రజాసంక్షేమంకోసం, ప్రజారోగ్యం కోసం ఆలోచనచేసే సిఎంను మరలా గెలిపించుకోవాల్సిన బాధ్యత ప్రతీఒక్కరిపైనా ఉందన్నారు. దేశవ్యాప్తంగా రాష్ట్రంలోని సిఎం జగన్ పాలనపట్ల ప్రశంసలు కురుస్తున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి బడుగురమేష్‌బాబు, జెడ్పీటిసి వారానూకరాజు, వైసిపి మండలాధ్యక్షుడు జల్లిబాబులు, బిసిడైరెక్టర్ గాడినాగమణి, మండలకన్వీనర్ సుధాకర్, డౌనూరు ఎంపిటిసి బిడిజనఅప్పారావు, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు ముసిలినాయుడు, సీనియర్‌నేత గాడిసత్యనారాయణ, ఎస్టీసెల్‌అధ్యక్షుడు రీమెల గంగాధర్, నీలాపుసూరిబాబు, పాటిచంద్రశేఖర్, వనంబాబు, ఉల్లిరామ్మూర్తి, తదితరులు పాల్గొన్నారు.

## వైసిపిప్రభుత్వ సంక్షేమం..'గిరి'జీవితాల్లో సంతోషం

### చీడిపాలెం గడప గడపకూ మనప్రభుత్వంలో ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి

కొయ్యూరు, జూలై11, ప్రభాతవార్త



వైఎస్ఆర్‌కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోనికి వచ్చిననాటినుండి రాష్ట్రంలో చేపట్టిన సంక్షేమకార్యక్రమాలు గిరిజనుల జీవితాల్లో సంతోషం నింపిందని పాడేరు ఎమ్మెల్యే కొట్టగుల్లిభాగ్యలక్ష్మి అన్నారు. మంగళవారం మండలంలోని చీడిపాలెం గ్రామసచివాలయం పరిధిలోని పోతవరం, ములకలపాడు, చీడిపాలెం గ్రామాల్లో గడపగడపకూ మనప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా హాజరైన ఆమె 245 గడపలను సందర్శించి ప్రజాసమస్యలు అడిగితెలుసుకున్నారు. ఆయా గ్రామాల్లో తాగునీరు, డ్రైనేజీసమస్యలు ఆమెకు విన్నవించారు. ఈ సంధర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ-వైఎస్ఆర్ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోనికి రాకముందు, వచ్చినతరువాత అనే బేధం చాలాస్పష్టంగా కనబడుతోందన్నారు. ఈరోజు గిరిజనుల్లో పెరిగినటువంటి జీవప్రమాణాలే దీనికి సాక్ష్యమన్నారు. ఈరోజు సంక్షేమపధకాలవల్ల ప్రతీకుటుంబం ఆర్ధికపురోభివృద్ధి సాధించేందుకు మార్గాలు ఏర్పడ్డాయని ఆమె తెలిపారు. ప్రతీఇంటిలోనూ 3లేదా4లక్షల వరకు వివిధ సంక్షేమపథకాల రూపంలో ప్రభుత్వం డైరెక్టుగా లబ్ధిదారుల అకౌంట్లలో సొమ్ము జమచేసిందన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ నత్తూరుసొమన్నదొర, వైస్‌సర్పంచ్ మల్లయ్య, ఎంపిటిసి పిల్లాగంగాభవాని, ఎంపిపి బడుగురమేష్, జెడ్పీటిసి వారానూకరాజు, మండలవైసిపిఅధ్యక్షుడు జల్లిబాబులు, మండలకన్వీనర్ బండిసుధాకర్ , ఫోరంఅధ్యక్షుడు ముసిలినాయుడు, బిసిడైరెక్టర్ గాడినాగమణి, సీనియర్‌నేత గాడిసత్యనారాయణ, ఎంపిటిసి బిడిజనఅప్పారావు, వారుమెంబరు మద్దికొండబాబు, సోషల్‌మీడియా కన్వీనర్ బల్లాప్రసాద్, మండలస్థాయి అధికారులు, నేతలు, సచివాలయసిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

## వాలంటీర్లపై పవన్ వ్యాఖ్యలు హాస్యాస్పదం

### పాడేరు ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి ధ్వజం-పవన్ దిష్టిబొమ్మ దగ్ధం

కొయ్యూరు, జూలై11, ప్రభాతవార్త



నిరంతరం ప్రజాసేవలో నిమగ్నమైఉంటూ ప్రజలకు సంక్షేమఫలాలను అందించడంలో కీలకపాత్ర పోషిస్తున్న గ్రామవాలంటీర్లపై జనసేననేత పవన్‌కళ్యాణ దిగజారుడు వ్యాఖ్యలు చేయడం హాస్యాస్పదమని పాడేరు ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి ధ్వజమెత్తారు. మంగళవారం స్థానికనేతలతో కలిసి ఆమె మాట్లాడుతూ వాలంటీర్లు సంఘవిద్రోహశక్తులుగా సమాచారమివ్వడంవలన హ్యూమన్ ట్రాఫికింగ్ ఉమెన్ ట్రాఫికింగ్ జరుగుతుందని ఏలూరులో పవన్‌చేసిన వ్యాఖ్యలపై భాగ్యలక్ష్మి మండిపడ్డారు. ఈ సంధర్భంగా స్థానిక విలేకరులతొ మాట్లాడుతూ-వాలంటీర్లు వ్యవస్థ ఈరోజువచ్చింది కాదని, 2019 నుండి ఉందన్నారు. గతంలో పెన్షన్ రావాలంటే లబ్ధిదారులు అవస్థలు పడాల్సి వచ్చేదన్నారు. నేడు నేరుగా వాలంటీర్లు ఇందివద్దకే నెలలోమొదటిరోజు తెచ్చి ఇస్తున్నారన్నారు. వాలంటీర్ల వ్యవస్థపై దేశమంతా ప్రశంసలు వస్తున్నాయన్నారు. పవన్ తనవ్యాఖ్యలకు క్షమాపణ చెప్పాలని, లేదంటే నిరశన కార్యక్రమాలు జరుగుతూనే ఉంటాయన్నారు. పవన్ దిష్టిబొమ్మను అంతాడలో వాలంటీర్లు దగ్ధంచేసారు, కార్యక్రమంలో ఎంపిపి బడుగురమేష్, జెడ్పీటిసి వారానూకరాజు, బిసిడైరెక్టర్ గాడినాగమణి, ముసిలినాయుడు, బిడిజనఅప్పారావు, గాడిసత్యనారాయణ, బండిసుధాకర్. జల్లిబాబులు, వనంబాబు, పాటిశేఖర్ పాల్గొన్నారు.

## అభివృద్ధి సంక్షేమమే ధ్యేయంగా జగన్మోహనరెడ్డి ప్రభుత్వం ముందుకు సాగుతుంది

### -ఎమ్మెల్యే తిప్పలనాగిరెడ్డి



జగదాంబ, జూలై 11, ప్రభాతవార్త

అభివృద్ధి సంక్షేమమే ధ్యేయంగా జగన్మోహనరెడ్డి ప్రభుత్వం ముందుకు సాగుతుందని గాజువాక శాసనసభ్యులు తిప్పల నాగిరెడ్డి అన్నారు. మంగళవారంజివిఎంసి 85వ వార్డుపరిధి ఫార్మాసిటీకాలనీలో జగనన్న సురక్ష కార్యక్రమంలో భాగంగా గడపగడపకు వెళ్ళి లబ్దిదారులతో ముఖాముఖి మాట్లాడారు. నవరత్నాలతోపాటు ఎన్నికల మెనిఫెస్టోలో చెప్పినవి, చెప్పనవి 98 శాతం సమస్యలను పరిష్కారం చేయడం జరిగిందన్నారు. ఇంకా మిగిలిపోయిన అరకొర సమస్యలను కూడా తక్షణమే పరిష్కరించేందుకు గడపగడపుకు వెళ్ళాలని సిఎం ఆదేశించారన్నారు. అదేవిధంగా సచివాలయ వాలంటీర్ వ్యవస్థ ద్వారా గ్రామ స్వరాజ్యస్థాపనకు జగన్మోహనరెడ్డి ప్రభుత్వం శక్తివంచన లేకుండా పాటుపడుతుందన్నారు. మహిళలను లక్షాధికారి చేయడంలో భాగంగా పెద్దఎత్తున మహిళా సాధికారతకు ప్రభుత్వం నడుంబిగించిందన్నారు. అలాగే పేదల సొంత ఇంటికల నెరవేర్చేందుకు లక్షల ఇళ్ళు నిర్మించేందుకు ప్రభుత్వం పూనుకుందన్నారు. వాలంటీర్లు స్వచ్ఛందంగా ప్రజాసేవకు అంకితమై పనిచేస్తూ ఉంటే వారిని ప్రశంసించాల్సిందిపోయి సంఘ విద్రోహక శక్తులుగా పవన్‌కళ్యాన్ వ్యాఖ్యానించడం అత్యంత దారుణమన్నారు. ఇలాంటి వారిని రాజకీయాల నుండి బహిష్కరించాలన్నారు. సమాజం పట్ల మహిళలపట్ల గౌరవం ఉన్నవారు ఎవరూ ఇలాంటి వ్యాఖ్యలుచేయరని ఉన్మాదులు మాత్రమే ఇలా చేస్తారన్నారు. ముందుగా హైమాస్ట్ లైట్లు ఎమ్మెల్యే నాగిరెడ్డి, కార్పొరేటర్ ఇల్లపు వరలక్ష్మిప్రసాద్ ప్రారంభించారు. వైయస్సార కాం గ్రెస్‌పార్టీ గాజువాక ఇన్‌చార్జి తిప్పల దేవన్‌రెడ్డి, వైసిపి రాష్ట్ర సేవాదళ్ ప్రధానకార్యదర్శి ఇల్లపు ప్రసాదు, వైయస్సార్ కాంగ్రెస్‌పార్టీ సీనియర్ నాయకులు బోర సోమనాయుడు, యలమంచిలి అప్పారావు ఇల్లపు వాసుగొల్లవిల్లి సన్యాసిరావు, జివిఎంసి సచివాలయ సిబ్బంది పాల్గొనగా, దువ్వాడపోలీస్‌లు బందోబస్తు నిర్వహించారు.

## ఉత్తమ ప్రదర్శనగా 'నిశ్శబ్ధమా నీ ఖరిదేంత?

### -జాతీయ స్థాయి నాటిక పోటీలో ప్రత్యేక జ్యూరీ బహుమతులు'

### -రచయిత పిటి.మాధవ్‌కు ప్రశంసలు

జగదాంబ, జూలై 11, ప్రభాతవార్త



ప్రముఖ రచయిత, న్యాయవాది పిటి.మాధవ్ రచించిన నిశ్శబ్దమా నీ ఖరీదెంత? నాటిక జాతీయస్తాయి పోటీల్లో ప్రత్యేక జ్యూరీ బహుమతులను సొంతంచేసుకుంది. అలాగే ఏలూరులో హిందూ యువజన సంఘం , హేలాపురి కళాపరిషత్ సంయుక్తంగా నిర్వహించిన అల్లూరి సీతారామరాజు స్మారక ఆహ్వాన నాటక పోటీలలో 'నిశ్శబ్ధమా నీ ఖరీదెంత? నాటిక ఉత్తమ ప్రదర్శనగా నిలిచింది. ఈ నాటికలో నటించిన వరప్రసాద్‌కు ఉత్తమ నటుడుగాను, ఉత్తమ నటి హేమ, ఉత్తమ సంగీతం లీలా మోహన్, ప్రత్యేక జ్యూరీ బహుమతి రాంబాబు గెలుచుకున్నారు. ఈ నాటికనిర్వహణ భాధ్యతలను వైఎస్‌కె ఎన్ స్వామి చేపట్టగా, దర్శకత్వం చలసానికృష్ణప్రసాద్ వహించారు.

**ప్రత్యేక జ్యూరీ బహుమతులు:**

ప్రముఖరచయిత , న్యాయవాది పిటి మాధవ్ రచించిన నిశ్శబ్దమా నీ ఖరీదెంత? ఈ మధ్యనే కాకినాడలో దియంగ్‌మెన్స్ హాపీ క్లబ్, కాకినాడ కల్చరల్‌అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయస్థాయి నాటిక పోటీలో ఉత్తమ ప్రదర్శన, ఉత్తమ దర్శకత్వం, ఉత్తమ రచన, ప్రత్యేక జ్యూరీ బహుమతులను గెలుచుకుంది. విశాఖపట్నంకుచెందిన తెలుగు కళాసమితి వారు ఈ నాటికను ప్రదర్శించారు.

# 23న ప్రజా సింహగర్జనకు తరలిరండి

## పిలుపునిచ్చిన జాతీయ బీసీ నేత బొడె రామచంద్రయాదవ్



విశాఖపట్నం, జూలై 11, ప్రభాతవార్త

రాష్ట్రంలో వైసీపీ ఆరాచక పాలనను గద్దె దించి బీసీలకు రాజ్యాధికారం వచ్చేలా త్వరలో నూతన పార్టీ ఆవిర్భావం జరగనున్నదని బీసీ జాతీయ నేత బోడె రామచంద్రయాదవ్ పేర్కొన్నారు. నగరంలో స్థానిక ప్రముఖ హోటల్‌లో అనకాపల్లి జిల్లా భారతీయ యాదవ మహాసభ వర్కింగ్ ప్రెసిడెంట్ మొల్లి సన్నిబాబు ఆధ్వర్యంలో మంగళవారం సాయంత్రం నూతన పార్టీ ఆవిర్భావ సన్నాహక సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిధిగా హాజరై మాట్లాడుతూ ఈనెల 23వ తేదీన దళిత బహుజన, రైతు, శ్రామిక మైనారిటీల వెనుకబడిన తరగతుల రాజ్యాధికారం కోసం ఆంధ్రప్రదేశ్ ప్రజా సింహ గర్జన భారీ బహిరంగ సభ ఏర్పాటు చేశామన్నారు. ఈ కార్యక్రమానికి లక్షలాది మంది హాజరౌతున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమం గుంటూరు విజయవాడ జాతీయ రహదారి నాగార్జున విశ్వవిద్యాలయం ఎదురుగా సాయంత్రం నుంచి 7 గంటల వరకు ప్రజా చైతన్యవేదిక నిర్వహించనున్నట్లు తెలిపారు. విశాఖలో భూకబ్జాలు, ఆరాచకాలుకు విజయసాయిరెడ్డి నాంది పలికారని ఆయన హయంలో విశాఖలో ఉన్న భూములు ఆస్తులు అన్యాక్రాంత మయ్యాయన్నారు. అదే కోవలో ఇప్పుడు వైవి సుబ్బారెడ్డి కనుసన్నలో ప్రశాంత విశాఖలో రౌడీ రాజ్యాన్ని సృష్టిస్తున్నారని మండపడ్డారు. ఇప్పటికైనా అన్ని వర్గాలు మైనారిటీలు అందరూ ఏకమై రాజ్యాధికారం కోసం పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో భారతీయ యాదవ మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ నమ్మి అప్పలరావు యాదవ్, బీసీ సంక్షేమ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ కిలాడి అప్పలరావు అధికసంఖ్యలో బీసీ సంఘం నాయకులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి వైఎస్సార్ బీమా అందజేత



ఆరిలోవ, జూలై 11, ప్రభాతవార్త

స్థానిక 13వ వార్డు పరిధిలోగల లక్ష్మీపార్వతి నగర్ సచివాలయం - 8లో పిట్టా ఉమాపతి(35) అనే వ్యక్తి ఆనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందడంతో మంగళ వారం వైఎస్సార్ బీమా కింద లక్ష రూపాయలకు గాను తక్షణ సహాయం 10వేల నగదును బాధిత కుటుంబానికి వార్డు కార్పొరేటర్ కెల్ల సునీత సత్యనారాయణ చేతుల మీదుగా అందజేశారు. కార్పొరేటర్‌తో పాటు సచివాలయం సెక్రటరీలు రామకష్ణ, అరుణ, వాలంటీర్లు, వార్డు మహిళ అధ్యక్షురాలు కె.శిరీషా, సచివాలయం కన్వీనర్లు విమల, పార్టీ నాయకులు వెంకటరెడ్డి, పోలారావు, సాయిబాబు తదితరులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

7వ పేజీ తరువాయి

అవగాహన కల్పించాలన్నారు. దోమల నిర్మూలనకు అవసరమైన సిబ్బంది తాత్కాలిక ప్రాతిపదికన నియమించుకోవాలని జివిఎంసీ అధికారులకు తెలియజేశారు. వర్షాల సమయంలో నీటి నిల్వలు ఎక్కువ ఉండకూడదని వర్షం పడిన మరుసటి రోజున ముఖ్యంగా ఖాళీ స్థలాలలో పేరుకుపోయిన నీటి నిల్వలను వెంటనే తొలగించాలని అధికారులను ఆదేశించారు. ఇంటిపై కప్పు భాగంలో నీటి నిల్వలు లేకుండా ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు. రాబోయే నాలుగు నెలలు చాలా కీలకమని క్షే త్రస్థాయి సిబ్బందితో తరుచూ సమావేశాలు వీడియో కాన్ఫరెన్సులు నిర్వహించుకోని జిల్లాలో ఎటువంటి కేసలు నమోదు కాకుండా తగు చర్యలు తీసుకోవాలన్నారు. వాధి నిర్ధారణ చేసే పరీక్షా సామర్ధ్యం పెంచాలని ప్రయివేట్ ఆసుపత్రులు నుంచి సమాచారము ప్రతి రోజు తెప్పించి జివిఎంసీ పంచాయితీ అధికారులకు సకాలంలో పంపించి ప్రభావిత ప్రాంతాలలో అధికారులందరూ విస్తృతంగా క్షేత్రపర్యటన నిర్వహించాలని ఆదేశించారు. రాబోయే నాలుగు నెలల్లో ఆగస్టు నుంచి నవంబరు వరకు వారంలో ఐదు రోజులపాటు అన్ని ప్రభుత్వ ప్రైవేట్ విద్యాసంస్థలు వసతి గృహములనందు దోమలు వృద్ధి చెందకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని దోమల నివారణకు స్ప్రేయింగ్ చేపట్టాలని డిఇఓకి సూచించారు. ప్రతి పాఠశాలలో అంగన్వాడీ కేంద్రాలలో, హాస్టల్స్‌లో డెంగ్యూనివారణ కిట్లను ఏర్పాటు చేయాలని తద్వారా పిల్లలకు సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చూడాలన్నారు. డెంగ్యు వ్యాధిగ్రస్తులకు పూర్తి చికిత్స అందజేయుటకు సంసిద్ధంగా ఉండాలని కెజిహెచ్ ఏరియా ఆసుపత్రి అగనంపూడి సిహెచ్‌సి ఇతర ఆసుపత్రుల వైద్యాధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి జగదీశ్వరరావు, కెజిహెచ్ సూపరింటెండెంట్ డా.శివానంద్, జిల్లా మలేరియా అధికారి తులసి, జివిఎంసి చీఫ్ మెడికల్ ఆఫీసర్ డా.నరేష్‌కుమార్, మున్సిపల్ మెడికల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నగర రంగస్థల కళాకారిణి గంటి సీతామహాలక్ష్మికి ఉత్తమ నటి బహుమతి



జగదాంబ, జూలై 11, ప్రభాతవార్త

పొలపల మల్లిఖార్జునరావు మెమోరియల్ ఫైన్ ఆర్ట్స్ మరియు వైయస్ఆర్ కళాపరిషత్తు సంయుక్తంగా విజయవాడలో మొగల్ రాజపురం సిద్ధార్థ ఆడిటోయంలో నిర్వహించిన 43వ జాతీయస్థాయి నాటికపరిషత్ పోటీలు ముగిసాయి. ఈనెల 8 నుంచి పదో తేదీ వరకు నిర్వహించిన పోటీల్లో నగరానికి చెందిన జాస్మాన్ ఆర్ట్స్ కల్చరల్ అసోసియేషన్ ప్రదర్శించిన సంకల్పం నాటికలో నటించిన అన్నపూర్న పాత్రధారిణి గంటి సీతామహాలక్ష్మికి ఉత్తమ నటి బహుమతి లభించింది. విశాఖజిల్లా వాసిరావి నాగేశ్వరరావు రచించిన ఈ నాటికకకు సంధ్యా ప్రియదర్శిణజ ధర్శకత్వం వహించారు. దీంతోకలిపి గంటి సీతామహాలక్ష్మి ఇదే పాత్రకు రెండుసార్లు ఉత్తమ నటి, రెండుసార్లు ప్రత్యేక బహుమతులు అందుకున్నారు. ఈ సందర్భంగా ఆమెను రంగసాయి నాటక గ్రంధాలయం వ్యవస్థాపకుడుబాదంగీర్ సాయి, విశాఖ నగరానికి చెందిన పలువురు అభినందించారు. ప్రభుత్వాలు, ప్రకృతి వ్యవసాయం ఆవశ్యకత, గుర్తించి ప్రోత్సహించాలి అనే నేపథ్యంలో సాగిన ఈ నాటిక ఆలోచింపచేసింది.

# గిరిజన సంక్షేమ ప్రణాళిక కోసం ఎస్‌టిఐ 3.65 కోట్ల రాయితీ

జగదాంబ, జూలై 11, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్‌లోని అల్లూరి సీతారామరాజు జిల్లాలో గిరిజన సంక్షేమ ప్రణాళిక కోసం గీతం ఎస్‌టిఐ 3.65 కోట్లరాయితీ అందుకుంది. ప్రతి ఒకొక్కటి నైగర్ సీడ్ ఆయిల్‌మిల్ యూనిట్లు, తేనె ప్రొసెసింగ్ యూనిట్లు, సోలార్ ఆధారిత కోల్డ్‌స్టోరేజ్ యూనిట్లు, కూరగాయల ప్రొసెసింగ్ యూనిట్లు వంటి ఆర్థిక సంస్థలను ప్రారంభించే నాలుగు వ్యాపార యూనిట్లు ఏర్పాటు చేయబడతాయి. ఆంధ్రప్రదేశ్‌లోని కొన్ని ఎంపిక చేయడిన గ్రామాలలో స్థానిక షెడ్యూల్డ్ తెగ (ఎస్‌టి) జనాభా సామాజిక ఆర్థిక పరిస్థితులను మెరుగుపరచుటకోసం గీతం విశ్వవిద్యాలయంగా పరిగణించబడింది. ఒక సంచలనాత్మక ప్రయత్నములో పరివర్తనాత్మక విధానాని ్న ప్రారంభించింది. నాలుగు సైన్స్‌టెక్నాలజీ ఆవిష్కరణ హబ్స్ (గీతం ఎస్‌టిఐ హబ్స్) స్థాపించడం ద్వారా, ఈప్రతిష్టాత్మక విద్యాసంస్థ, వ్యవస్థాపకతకోసం ఒక వేదికను సృష్టించడానికి వారి జీవనశైలిలో గణనీయమైన పురోగతికి దారితీసే విధంగా, గిరిజనయువతకు సాధికారతను అందించడానికి, విద్యాసంబంధ పరిశోధన, సామాజిక సేవలను సమ్మిళితం చేస్తుంది. భారత ప్రభుత్వం శాస్త్రీయ, సాంకేతిక మంత్రిత్వశాఖ ద్వారా నిధులు సమకూర్చబడి, శాస్త్రీయ మరియు సాంకేతిక విభాగం (డిఎస్‌టి) పర్యవేక్షణలో అమలు చేయబడాల్సిన ఈ ఎస్‌టిఐ హబ్స్ పాడేరు, అరకులోయ మండలాలలో ఇటువంటి రకాలలో మొదటివి. ప్రస్తుతం ఈ ప్రాజెక్ట్ కోసం లబ్దిదారులను గుర్తించడం, నమోదుచేయడంకోసం ఒక క్షేత్రస్థాయి సర్వే జరుగుతోంది. ఇది మూడు సంవత్సరాల కాలవ్యవధి వరకు నిర్వహించబడుతుంది. గీతం ఎస్‌టిఐ ఐసిఎఆర్ కృషివిజ్ఞాన్ కేంద్ర, సమగ్ర గిరిజన వికాసమండలి, జాతీయ వ్యవసాయ, నాబార్డ్, కాదీ గ్రామీణ పరిశ్రమల కమిషన్, జిసిసి, అనేక ఇతర స్థానిక ఎన్‌జిఒలో కలిసి పనిచేస్తుంది. కనుక ఈ ప్రాజెక్ట్ అనేక శాఖలు సమిష్టిగా కృషిచేయడానికి అవకాశం ఇస్తుంది. అసోసియేట్ ప్రొఫెసర్ డా.ఐ.శరత్‌బాబు, బయోటెక్నాలజి విభాగము, గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీ ప్రధాన పరిశధకులు, గీతం యొక్క సైన్స్ సాంకేతికత, ఆవిష్కరణ హబ్‌లోని పరిశోధకుల బృందానికి ఒక ఆర్థిక వనరు నమూనాను ఏర్పాటుచేయడం ద్వారా గిరిజన జనాభా సామాజిక-ఆర్థిక స్థితిని మెరుగుపరిచే లక్ష్యంతో రూ.3.65 కోట్ల నిధులు మంజూరు చేయబడ్డాయన్నారు. డా.బాబు సహా-పరిశోధకులు, డా.రాజా ఫణి పప్పు, డైరెక్టర్, పరిశోధన అండ్ కన్సల్టెన్సీ, డా.పి.మంజుశ్రీ, ప్రొఫెసర్‌గీతం స్కూల్ ఆఫ్ బిజినెస్‌లతో కలిసి ఈ బృందానికి నాయకత్వం వహిస్తున్నారు. ఈ ప్రయత్నం గురించి డా.రాజపప్పు ఇలా అన్నారు. తమఅబివృద్ధి పురోగతికి అవరోధం కలిగించే అనేక సామాజిక-ఆర్థికసవాళ్ళను గిరిజన సంఘాలు ఎంతోకాలంగా ఎదుర్కొంటున్నారు. గీతం విశ్వవిద్యాలయంగా పరిగణించబడింది. ఈ సంఘాలలో దాగిఉన్న సామర్థ్యాలను గుర్తించింది., వారికి స్వయం-జీవనోపాధి, విజయాలకు అవసరమైన సాధనాలు, వనరులు విజ్ఞానాన్ని అందించే ఒక ప్రయత్నానికి నాయకత్వం వహిస్తుంది.

# అంగన్వాడీ వర్కర్లను మోసం చేసిన జగన్మోహన్‌రెడ్డి

## అంగన్వాడీ న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరించాలి



అనకాపల్లి, జూలై 11, ప్రభాతవార్త

అంగన్వాడీలను స్వచ్ఛంద సంస్థలకు అప్పగించే పని వైసీపీ ప్రభుత్వం విరమించు కోవాలని మాజీ శాసనసభ్యులు నియోజక వర్గం టీడీపీ ఇంచార్జ్ పీలా గోవింద సత్యనారాయణ డిమాండ్ చేశారు. జగన్‌రెడ్డి ఎన్నికల్లో సందర్భంగా తెలంగాణ కంటే అంగన్వాడీలను పెంచుతానని ఇచ్చిన హామీని ఇప్పుడు హామీని తుంగలో తొక్కి అంగన్వాడి జీవితాలతో చెలగాటం ఆడుతున్నారని అన్నారు. అంగన్వాడీ వర్కర్లపై పోలీసులు జులుం విధించడం అమానుషమని అన్నారు. మంగళవారం అనకాపల్లి జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద అంగన్వాడీ మహాధర్నాకు మద్దతు తెలిపారు. ఎన్నికలలో జగన్‌రెడ్డి అంగన్వాడీ వర్కర్లకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. అంగన్వాడీ హెల్పర్ల ప్రమోషన్లకు వయోపరిమితి 50 సంవత్సరాలు పెంచాలని 300 జనాభా దాటిన మినీ సెంటర్లను మెయిన్ సెంట్రల్‌గా మార్చాలని వర్కర్స్‌తో సమానంగా వేతనాలు ఇవ్వాలని అంగన్వాడి విద్యను బలోపేతం చేయాలని పిల్లలకు యూనిఫారం అమ్మ ఒడి అమలు చేయాలని, వైఎస్సార్ సంపూర్ణ పోషణ మెనూ చార్జీలు పెంచాలి గ్యాసను ప్రభుత్వమే సరఫరా చేయాలని, 2017 నుంచి పెండింగ్‌లో ఉన్న టిఏ బిల్లులు వెంటనే చెల్లించాలని సర్వీసులో ఉండి బీమా అమలు చేయాలని సీనియార్టీ ప్రకారం వేతనాలు ఇవ్వాలని వారు చేస్తున్న న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలని కోరారు. అంగన్వాడీలపై లాఠీచార్జీలు చేయడం అక్రమ కేసులు బనాయించడం వైసీపీ ప్రభుత్వానికి అలవాటుగా మారిపోయిందని వారు దీర్ఘకాలికంగా పోరాటం చేస్తున్న న్యాయమైన కోరికలను వైసీపీ ప్రభుత్వ తక్షణమే అంగీకరించి వారికి న్యాయం చేయాలని జగన్‌రెడ్డి ప్రభుత్వం తక్షణమే అంగీకరించి వారికి న్యాయం చేయాలని జగన్‌రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు మళ్ళ సురేంద్ర కోణతాల రత్నకుమారి, తలారి కాశీ నాయుడు, కర్రి బాబీ, కరణం రమణ, పిట్ల రాజు, కరణం పవన్‌కుమార్ సిలపరశెట్టి శ్రీనివాసరావు భాను చంద్ర అఖిల సత్తిబాబు, ఆళ్ల జగన్ తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమైన పెండింగ్ ట్రయిల్ కేసులను సమీక్షించండి

## -కోర్టులో నిందితులకు శిక్షలు పడేవిధంగా అధికారులు చర్యలు చేపట్టాలి : జిల్లా ఎస్పీ కెవి మురళీకృష్ణ





అనకాపల్లి, జూలై 11, ప్రభాతవార్త

అనకాపల్లి జిల్లాలోని పెండింగ్ ట్రైల్ కేసులను రివ్యూ చేయడం జరిగింది. దీనిలో భాగంగా డీఎస్పీలు సిఐలు, ఎస్సైలుకు ప్రత్యేకమైన శ్రద్ధతో పర్య వేక్షించవలసిన కేసుల్లో పురోగతిని విశ్లేసించి వారికి మార్గదర్శకాలు జారీ చేయడంతో పాటు నేరం నిరూపణ అయ్యేవిధంగా దర్యాప్తు అధికారులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు సూచనలు చేశారు. ఈ సమీక్షలో ఎస్పీ ప్రతి అధికారికి ముందుగా అప్పగించిన 10 కేసుల చొప్పున సుమారు 438 కేసులను సమీక్షించి దిశా నిర్దేశం చేసినారు. వీటితోపాటు ప్రతి అధికారి ముఖ్యమైన మరో 10 కేసులను చొప్పున సుమారు 450 కేసులను కొత్తగా గుర్తించమని ఆదేశాలు యిచ్చారు. వీటితోపాటు జిల్లాలోని పెండింగ్‌లో ఉన్న ఎన్‌బి డబ్ల్యు కూడా రివ్యూ చేసి ప్రత్యేకమైన టీమ్స్‌ను ఏర్పాటు చేయడం ద్వారా ఎన్ బి డబ్ల్యులను క్లియర్ చేసే విధంగా సంబంధిత అధికారులకు సూచనలు ఇవ్వడం జరిగింది. కోర్టులో ఉన్న కేసులపై ఎప్పటికీ అప్పుడు ఉన్నతాధికారులకు సూచనలు ఇవ్వడం జరిగింది. కోర్టులో ఉన్న కేసులపై ఎప్పటికీ అప్పుడు ఉన్నాతాధికారులు సమీక్షించి తగు సూచనలు సలహాలు ఇస్తున్నట్లు తెలియజేశారు. ఈ సమీక్షా సమావేశంలో అదనపు ఎస్పీలు బి విజయభాస్కర్, పి సత్యనారాయణ, డిసీఆర్బీ ఇన్స్పెక్టర్ ఎస్ లక్ష్మణమూర్తి జిల్లాలో ఉన్న డీఎస్పీలు సీఐలు ఎస్సైలు పాల్గొన్నారు.

# టీడీపీ ఆధ్వర్యంలో పెదవాల్తేర్ విశాఖ ఐ ఆసుపత్రి నుంచి పోలమాంబ గుడి వరకు పాదయాత్ర

7వ పేజీ తరువాయి

శంకర్, నెక్కంటి సత్తిబాబు, అక్కరబోయిన రాంబాబు రాగతి అచ్చుతారావు ముగడ రాజారావు, ఒమ్మి అప్పలరాజు గాడి సత్యం, ధర్మారావు, బాలస్వామి పీతల అవినాష్, గోలగాని పోలారావు బుగత సత్యనారాయణ, మల్ల రవి కుమార్, నారు గోపి, గొలగాని పురుషోత్తం గాలి అప్పలరెడ్డి తదితర ముఖ్యనాయకులు పాల్గొన్నారు.

# పెరుగు బజార్ రోడ్డు విస్తరణ పనులు పరిశీలించిన జివిఎంసీ కమిషనర్

7వ పేజీ తరువాయి

మరుగుదొడ్లు, స్టేడియం ఫ్లోర్ మరమ్మత్తులు మొదలైన పనులు చేయడంతో పాటు గౌరీ పరమేశ్వరి పార్క్ పర్యవేక్షణ లేనందున పార్కును పర్యవేక్షించేందుకు పర్యవేక్షకుడిని ఏర్పాటు చేయాలని స్థానిక కార్పొరేటర్ కమిషనర్ దృష్టికి తీసుకురాగా, ఆయన స్పందిస్తూ స్వతరణమే అవకాశం ఉన్న పనులు చేపట్టేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశిస్తూ మిగిలిన పనులు అంచెలంచెలుగా చేపడతామని హామీ ఇచ్చారు. ఈ పర్యటనలో జివిఎంసి పట్టణ ప్రణాళిక అధికారి సునీత ప్రధాన వైద్యాధికారి నరేష్ కుమార్ జోనల్ కమిషర్ ఎస్‌వి రమణ, పర్యవేక్షక ఇంజనీరు రామోమ్మహారావు, కార్యనిర్వహాక ఇంజనీర్ చిరంజీవి ఇతర జివిఎంసి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పవన్ వ్యాఖ్యలను ఖండిస్తూ వాలంటీర్ల పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు



ఆరిలోవ, జూలై 11, ప్రభాతవార్త

ఏలూరు సభలో జనసేన అధినేత పవన్‌కళ్యాణ్ వాలంటీర్లపై చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా ఆరిలోవ పోలీసు స్టేషన్ ఎదుట మంగళవారం తూర్పు నియోజకవర్గం సమన్వయకర్త అక్కరమాని విజయనిర్మల ఆధ్వర్యంలో 9, 10, 11, 12, 13 వార్డుల వాలంటీర్లలందరూ కలిసి పవన్ కళ్యాణ్‌ను అరెస్టు చేయాలని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా అక్కరమాని విజయనిర్మల మాట్లాడుతూ ప్రజలకు, ప్రభుత్వానికి వారధిగా పనిచేస్తూ నిత్యం ప్రజలకు సేవ చేస్తున్న వాలంటీర్లపై పవన్ కళ్యాణ్ చేసిన వ్యాఖ్యలు సరికాదని ఆగ్రహం వ్యక్తం చేశారు. కరోనా సమయంలో వాలంటీర్ల ప్రజలకు చేసిన సహాయ సహాకారాలు మరివలేని వన్నారు. ప్రభుత్వం నుండి ప్రజలకు నేరుగా పథకాలు అందజేస్తున్న వాలంటీర్లను అవమానించడం సరికాదన్నారు. వెంటనే వాలంటీర్లకు పవన్ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు కార్పొరేటర్ అక్కరమాని రోహిణిరామన్, 13వ వార్డు కార్పొరేటర్ కెల్ల సునీత సత్యనారాయణ, జగుపల్లి అప్పలరాజు, సత్తిమందారెడ్డి, కన్నెటి సుబ్బారెడ్డి తదితర ముఖ్యనాయకులు పాల్గొన్నారు.





# విశాఖ ప్రభుత్వ మహిళా కళాశాలలో ప్రపంచ జనాభా దినోత్సవం





విశాఖపట్నం, జూలై 11, ప్రభాతవార్త

విశాఖ ప్రభుత్వ మహిళా కళాశాలలో ఆర్థశాస్త్ర విభాగం, ఎన్ఎస్ఎస్ యూనిట్ సమన్వయంతో ప్రపంచ జనాభా దినోత్సవం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ రీజినల్ జాయింట్ డైరెక్టర్ జోన్-1 డా. ఎస్ శోభారాణి అధ్యక్షత వహించారు. ప్రపంచంలో జనాభా పెరుగుదల వలన కలిగే పరిణామాలను విద్యార్థులకు తెలియజేశారు. కార్యక్రమంలో భాగంగా ఆంధ్ర మెడికల్ కాలేజీ లింగ సమానత్వం అనే అంశంపై అవగాన సదస్సు నిర్వహించారు. అర్ధశాస్త్ర విభాగాధిపతి డాక్టర్ కె ఎల్ శిరీష, అధ్యాపకురాలు డా.కె గీతాంజలి, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్స్ మెడికల్ కాలేజీకి చెందిన డా.ఎస్ సుష్మ, డా.చంద్రిక, ఆంధ్రా మెడికల్ కళాశాల పీజీ విద్యార్థులు కళాశాల విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# సచివాలయంలో అవినీతి జలగ

## -ఎసిబికి చిక్కిన అడ్మినిస్ట్రేషన్ సెక్రటరీ భాస్కరరావు

## -అగనంపూడి ప్రశాంత్‌నగర్‌లో సచివాలయంలో ఎసిబి దాడులు

## -రూ.20 వేలు లంచం తీసుకుంటూ పట్టుబడిన వైనం

## -ఇంటి పన్ను మార్చేందుకు డబ్బులు డిమాండ్

(విశాఖ క్రైమ్/అగనంపూడి ప్రభాతవార్త)

అగనంపూడికి చెందిన మామిడిసోమనాయుడు డాక్‌యార్డ్‌లో ఉద్యోగం చేస్తున్నాడు. తన తల్లిపేరిట ఉన్న ఇంటి పన్నును తన పేరిట మార్చాలనికోరుతూ వారం రోజుల క్రితం అగనంపూడిప్రశాంత్‌నగర్ సచివాలయ అడ్మినిస్ట్రేషన్ సెక్రటరీ డి.భాస్కరరావును కోరాడు. దీంతో సెక్రటరీ భాస్కరరావు హౌస్‌టాక్స్‌లో పేరు మార్చడానికి రూ.40 వేలు లంచం డిమాండ్ చేశాడు. దీంతో రూ.20 వేలు ఇవ్వడానికి అంగీకారం కుదిరింది. లంచం ఇవ్వడం ఇష్టంలేని సోమనాయుడు ఎసిబి అధికారులకు ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు అడిషనల్ ఎస్పీ శ్రావణి నేతృత్వంలోని ఎసిబి అధికారులు మంగళవారం అగనంపూడి ప్రశాంత్‌నగర్ సచివాలయంలో దాడులు నిర్వహించారు. బాధితుడు సోమనాయుడు నుండి రూ.20వేలు లంచం తీసుకుంటుండగా సచివాలయ అడ్మినిస్ట్రేషన్ సెక్రటరీ భాస్కరరావును రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. అతని నుండి లంచం సొమ్మును స్వాధీనం చేసుకున్నారు. లంచగొండిని అరెస్టు చేసి ఎసిబి న్యాయస్థానంలో హాజరుపరచనున్నట్టు అధికారులు తెలిపారు. ఈ దాడుల్లో అడిషనల్ ఎస్పీ శ్రావణితో పాటుగా డిఎస్పీ రమణమూర్తి, సిఐలు శ్రీనివాసరావు, సతీష్, కిషోర్‌కుమార్ తదితరులున్నారు.

### ఐదుగురి నుంచి రూ.లక్ష డిమాండ్

డాక్‌యార్డ్ ఉద్యోగి సోమనాయుడుతో పాటుగా మరో నలుగురు నుండి అగనంపూడి ప్రశాంత్‌నగర్ సచివాలయ సెక్రటరీ భాస్కరరావు రూ.లక్ష డిమాండ్ చేశాడు. కాగా వీరిలో ఒకరుమాత్రం ధైర్యం చేసి ఎసిబి అధికారులకు ఫిర్యాదు చేయడంతో లంచగొండి ఆట కట్టింది. ఇదిలా ఉండగా బాధితుడు సోమనాయుడు వైసిపి కార్యకర్తగా తెలుస్తుంది.

# రూ.4 కోట్లకు కుచ్చు టోపీ

7వ పేజీ తరువాయి

మభ్యపెట్టి ఏకంగా రూ. 4 కోట్ల వరకు కుచ్చుటోపీ పెట్టాడు. దీంతో బాధితులు పోలీసుల్ని ఆశ్రయించారు. వివరాలిలా ఉన్నాయి. నగరంలోని సత్యం జంక్షన్‌లో 'ఈక్విటీ నాక్స్' పేరిట జార్ఖండ్‌కు చెందిన రాహుల్ సింగ్(45) అనే వ్యక్తి స్టాక్ మార్కెట్ కార్యాలయాన్ని తెరిచాడు. షేర్ల కొనుగోలు విక్రయాల ద్వారా తాను సంపాదిస్తున్నానని అందర్నీ నమ్మించాడు. అంతేనా విశాఖలోని ప్రముఖ వ్యాపారులంతా గ్రూపుగా ఉన్న 'బిజినెస్ నెట్‌వర్క్' ఇంటర్నేషనల్ (బీఎన్ఐ) పెద్దల్ని పరిచయం చేసుకున్నాడు. తనతో వ్యాపారం చేస్తే నెలనెలా పెట్టుబడి కంటే అధికమొత్తంలో డబ్బు సంపాదించవచ్చని ప్రకటించుకున్నాడు. ఇలా అందరి నమ్మకాన్ని సంపాదించి ఒక్కొక్కరి నుంచి రూ.30వేలు, రూ50 వేలు చొప్పున పెట్టుబడులుగా తీసుకొన్నాడు. అధిక లాభాలొస్తే నిర్ణీత మొత్తమే ఇస్తానని, నష్టం వస్తే మాత్రం ఇబ్బంది లేకుండా తానే పూడ్చేస్తానని రాహుల్ సింగ్ చెప్పుకొచ్చేవాడు. ఇలా ఏడాది పాటు లాభాలు చూపిస్తూ రావడంతో చాలా మందే ఆయనకు పెట్టుబడి పెట్టేందుకు ముందుకొచ్చారు. తన తండ్రి, బావ, తానూ నేవీలో ఉద్యోగం చేరి రిటైరయ్యామని, తన భార్య తరపు వారంతా జార్ఖండ్‌లో అధికార పార్టీ నేతలేనని, తాను నగరంలోని ప్రముఖ విద్యా సంస్థలో గెస్ట్ లెక్చరర్‌గా పని చేస్తున్నానంటూ రాహుల్ చెప్పేవాడు. కానీ గత రెండు నెలలుగా ఫోన్ సరిగా ఎత్తకపోవడం, క్లాసులకెళ్లాలని చెబుతుండడం, ఆయన కార్యాలయ సిబ్బంది కూడా సరిగా సమాధానం చెప్పకపోవడంతో అనుమానం వచ్చి బాధితులు ఆరా తీయగా, కుటుంబ సభ్యులతో కలిసి పరారైపోయాడని తేలింది.

### కోల్‌కటా వెళ్లి వస్తానని...

గత నెల 16వ తేదీన షేర్ మార్కెట్ పనిమీద కోల్‌కటా వెళ్లి వస్తానని చెప్పి వెళ్లిన రాహుల్ సింగ్ ఇప్పటివరకు తిరిగి విశాఖ నగరానికి రాలేదు. ఎన్నిసార్లు ఫోన్ చేసినా సెల్ స్విచ్ ఆఫ్ వస్తుంది. నగరంలోని పంజాబ్ హోటల్ జంక్షన్ దారి జ్యోతినగర్ ప్రాంతంలో నివాసముంటున్న అపార్ట్‌మెంట్ ఫ్లాట్‌కు తాళాలు వేసి అతడి భార్య జార్ఖండ్ వెళ్లిపోవడం జరిగింది. ఆఫీసుకు కూడా తాళాలు వేసి ఉండడంతో చేసేదేమీ లేక బాధితులంతా పోలీసులను ఆశ్రయించారు. సోమవారం ఉదయం పోలీసు సమావేశం మందిరంలో జరిగిన స్పందన కార్యక్రమంలో డిసిపి క్రైమ్ జి.నాగన్న కలిసి ఫిర్యాదు చేశారు. ఆ తర్వాత ఎంవిపి పోలీసులను కలిసి బాధితులంతా తమ గోడును విలపించారు. ఈ సంఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# జగన్మోహాన్‌రెడ్డి చేసింది రిలే పాదయాత్ర

7వ పేజీ తరువాయి

ప్రజాస్వామ్యంలో పాదయాత్ర అనేది ఒక గొప్ప ప్రక్రియ వైఎస్ఆర్ చంద్రబాబు, జగన్మోహాన్‌రెడ్డి ఇప్పుడు లోకేష్ పాదయాత్ర చేస్తున్నారని అన్నారు. గతంలో జగన్ రిలే పాదయాత్ర విరామం తీసుకుని మళ్ళీ సోమవారం మొదలు పెట్టేవారు అని ఎద్దేవా చేశారు. లోకేష్ మాత్రం విరామం లేకుండా పాదయాత్ర చేస్తున్నారని లోకేష్ 2వేల కిలోమిటర్లు పాదయాత్రలో సెల్పీ ఛాలెంజ్ ఒక అద్భుత గుర్తింపు పొందింది. వైఎస్ఆర్ పార్టీ కొంత అడ్డంకి కల్గించారు. తరువాత రెవెన్యూ అధికారులతో అడ్డుకోవడానికి ప్రయత్నం చేశారు. పాదయాత్రకి వస్తున్న స్పందన చూసి ఒర్వ లేకపోతున్నారని అన్నారు. వైసీపీ నవరత్నాలు పథకాలపై మాట్లాడుతూ పథకంలో 98 శాతం అమలు చేశాం అంటారు మద్యపాన నిషేధం ఎక్కడ అమలు చేశారు అని ప్రశ్నించారు. ఎక్కడ గంజాయి దొరికినా అది మన రాష్ట్రంలో ఏరులై పారుతోంది. పెన్షన్‌ను మూడు వేలు చేస్తామన్నారు. ఇప్పటికి చేయ్యలేదు ప్రజలు అన్ని సందర్భంలో మోసపోయారు. రాజమండ్రిలో విడుదల చేసేన మేనిఫెస్టోతో వైసీపీలో వణుకు పుట్టింది విశాఖ రుషికొండ బీచ్ ప్రవేశ రుసుము 20 రూపాయలు అన్నారు. టూరిజం అధికారులు శ్రీనివాస్ పాణి అంతర్గత ఆదేశాలు పత్రాన్ని ఇచ్చారు. ప్రజా వ్యతిరేకతతో వెనక్కి తగ్గారు ఇప్పటికైనా రుషికొండ విషయంలో ప్రభుత్వం వెనక్కి తగ్గినందుకు కృతజ్ఞతలు చెపుతున్నామని చెప్పారు. జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రజలు సందర్శించే బీచ్‌లు మీద వసూలు చేయాలి అనుకోవడం దారుణం బీచ్‌లను ఆదాయ వనరుగా చూడటం శోభనీయం జనసేన అధినేత పవన్‌కళ్యాన్ గ్రామ వార్డు వాలంటీర్లు మీద మాట్లాడిన విషయానికి నోటీసులు ఇవ్వడం దారుణం దీనిపై విచారణ చేయాలి గాని నోటీసులు ఇవ్వడం సరికాదని చెప్పారు. వైసీపీ నేతలు విజయసాయిరెడ్డి సేవ్ వైజాగ్ పేరిట పోరాటాలు చేశారు. తిరిగి విశాఖలో ఆస్తులు కొల్లగొట్టారు దసపల్లా భూముల్లో స్వయంగా విజయసాయిరెడ్డి అల్లుడే కొనుక్కున్నారని ఆరోపించారు. ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవి మాట్లాడుతూ లోకేష్ పాదయాత్రలో ప్రతి వంద కిలోమీటర్‌కు వేసే శిలా ఫలకంపై ప్రజలకు ఇచ్చే హామీలు పొందపరుస్తున్నారని అన్నారు. లోకేష్ పాదయాత్రలో యువత, మహిళ, ఇతర వర్గాల బృంద సమావేశంలో అప్పటికప్పుడు సమాధానాలు ఇస్తున్నారని అన్నారు. రోజుకు షెడ్యూల్‌లో 10 కిలోమిటర్లు ఉంటే 13.5 కిలోమీటర్లు నడుస్తున్నారు. నాలుగేళ్ళలో ఒక ఉద్యోగ ప్రకటన లేదు కొన్ని లక్షల మంది ఉద్యోగ ప్రకటన కోసం ఎదురు చూస్తున్నారని అన్నారు. సమావేశంలో శాసనసభ మాజీ సభ్యులు తెలుగుదేశం పార్టీ దక్షిణ నియోజకవర్గం ఇన్‌చార్జి గండి బాబ్జీ ఉత్తర నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జి చిక్కాల విజయబాబు, భోగి రమణ, అకిరెడ్డి జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

# జివిఎంసీ స్థాయి సంఘం ఎన్నికల బరిలో 20 మంది అభ్యర్థులు

7వ పేజీ తరువాయి

చల్లా రజిని మద్దెల రామలక్ష్మి, ఉన్నారన్నారు. ఈనెల 12వ తేదీ ఉదయం 11 గంటలకు నామినేషన్లు ఉపసంహారణ గడువు ఉంటుందని, 19వ తేదీన ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందన్నారు.

APGVB we are with you!
ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్
చిన్నవాల్తేరు బ్రాంచి

మినీ వ్యాన్ వేలం / అమ్మకం

| వ.నెం. | రిజిస్ట్రేషన్ నెం. | కంపెనీ | మోడల్ | రిజర్వు ధర | ధరావత్తు |
|---|---|---|---|---|---|
| 1 | AP 31 TH 3250 | MAHINDRA JEETOX7-16 BSIII | 2016 | రూ.1,20,000/- | రూ.12,000/- |

1. వాహనమును సందర్శించుటకు సంప్రదించవలసిన ఫోన్ నెం.8333989024, 9394123457
2. ధరావత్తు ఖాతా నెం.95243033884 లో NEFT ద్వారా చెల్లించగలరు. IFSC Code : APGV0003388
3. వేలం జరుగు ప్రదేశం : APGVB, చిన్నవాల్తేరు బ్రాంచి
4. వేలం తేది మరియు సమయం : 26.07.2023 ఉ॥ 11.00 గం.ల నుండి మ॥ 12.00 గం.ల వరకు వేలం నిర్వహించబడును.
5. బిడ్ పెంపుదల మొత్తం : రూ.5,000/-
6. "ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలానే" అను పద్ధతిలో
7. వేలం రద్దు చేయుటకు / వాయిదా వేయుటకు బ్యాంక్ వారికి సర్వహక్కులు కలవు.

తేది : 11-07-2023 సం/-అధీకృత అధికారి, ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్

## అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలు : నర్సీపట్నం ఎమ్మెల్యే ఉమాశంకర్ గణేష్



నర్సీపట్నం, జూలై 11, ప్రభాతవార్త

అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలు అందజేస్తున్నామని నర్సీపట్నం ఎమ్మెల్యే ఉమాశంకర్ గణేష్ అన్నారు. నర్సీపట్నం మున్సిపాలిటీ 2వ వార్డులో రెండో రోజు మంగళవారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. గడపగడపకు వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అందుతున్నాయా అని అడిగి తెలుసుకున్నారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ వైసిపి నాలుగేళ్ల పాలనలో ఎన్నికల మేనిఫెస్టో లోని 99 శాతం హామీలను అమలు చేసిందన్నారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి రాజకీయాలకు అతీతంగా, అవినీతి రహితంగా నేరుగా లబ్ధిదారుల అకౌంట్లోకి నగదు బదిలీ చేయడం జరుగుతుందన్నారు. సంక్షేమ పథకాలు పొందుతున్న లబ్ధిదారులంతా సీఎం జగన్‌కు అండగా ఉండాలన్నారు. ఈ వార్డులో ప్రజలు రోడ్లు, కల్వర్టు, కావాలని కోరారు. వాటి మంజూరుకు ఎమ్మెల్యే గణేష్ హామీ ఇచ్చారు. మున్సిపల్ చైర్పర్సన్ బోడపాటి సుబ్బలక్ష్మీ, వైస్ ఛైర్మన్లు కోనేటి రామకృష్ణ తమరాన అప్పలనాయుడు, కౌన్సిలర్లు సిరసపల్లి నాని, కమిషనర్ కనకారావు, తహశీల్దార్ అన్నాజీరావు, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

## గొండోలు సచివాలయంలో జగనన్న సురక్ష కార్యక్రమం

అడ్డతీగల, జూలై11, ప్రభాతవార్త



అడ్డతీగల మండలం గొండోలు సచివాలయం పరిధిలో మంగళవారం ఎంపీడీవో కె.బాపన్న దొర ఆధ్వర్యంలో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రంపచోడవరం ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ధనలక్ష్మి మాట్లాడుతూ ప్రతి ఇంటికి సంక్షేమ పాలన అందించాలని ఉద్దేశంతో రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి జగనన్న సురక్ష కార్యక్రమం ప్రవేశపెట్టారని అన్నారు. ఈ కార్యక్రమం ద్వారా రోజుల వ్యవధిలోని అర్హులైన ప్రతి ఒక్కరికి ధ్రువపత్రాలు అందజేయడం జరుగుతుందని అన్నారు. ప్రతి సచివాలయ పరిధిలో ధృవపత్రాలకై దరఖాస్తు చేసిన ప్రతి ఒక్కరికి త్వరితిగతిన ధృవపత్రాలు అధికారులు అందజేస్తారని తెలిపారు. అనంతరం జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా మంజూరైన వివిధ రకాల ధృవపత్రాలను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అడ్డతీగల ఎంపిపి బొడ్డపాటి రాఘవ, జగనన్న సురక్ష కార్యక్రమం మండల ప్రత్యేక అధికారి రాఘవన్ ఈఓపిఆర్డి చిన్నబ్బులు, గొండోలు సర్పంచ్ నాగులపల్లి రాఘవ, బొడ్లంక సర్పంచ్ బోనెం రాఘవ, ఎంపీటీసీలు, సచివాలయ సిబ్బంది, గృహ సారథులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ధృవపత్రాలు మంజూరు 14,208 -పంపిణీ 6,812 : జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్

పాడేరు, జూలై 11,ప్రభాతవార్త

మంగళవారం జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమంలో 6,812 ధృవపత్రాలు పంపిణీ చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు. జిల్లా వ్యాప్తంగా 13 మండలాల పరిధిలోని 22 సచివాలయాల్లో జగనన్న సురక్ష ప్రత్యేక శిబిరాలు నిర్వహించారు. 19,250 గృహల నుంచి వాలంటీర్ల యాప్‌లో వివిధ సర్టిఫికెట్ల కోసం 19,127 వినతులు రాగా, 18,565 టోకెన్లు నమోదు చేయడం జరిగింది. 14,280 దరఖాస్తులను ఆన్‌లైన్ చేయడం జరిగిందని, అందులో 6,812 సర్టిఫికెట్లు పంపిణీ చేశామని, 123 దరఖాస్తులు తిరస్కరణకు గురి కాగా మిగిలిన 7,273 సర్టిఫికెట్లు పంపిణీ చేయటం జరుగుతుందని కలక్టర్ వివరించారు.

## వాలంటీర్లపై పవన్ కళ్యాణ్ వ్యాఖ్యలకు నిరసన

మాడుగుల, జూలై 11, ప్రభాతవార్త



జనసేన అధినేత పవన్ కళ్యాణ్ వాలంటీర్లపై అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు నిరసనగా మంగళవారం మాడుగుల వాలంటీర్లు నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. వారంతా ర్యాలీ నిర్వహించి బస్టాండ్ ఆవరణలో మానవహారం ఏర్పాటు చేసి పవన్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. నిత్యం ప్రజా సేవ చేస్తున్న తమపై పవన్ అనుచిత వ్యాఖ్యలు చేయడం సమంజసం కాదని వెంటనే పవన్ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. పవన్ కళ్యాణ్ డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా దిష్టిబొమ్మ దగ్ధం చేసినప్పుడు అక్కడే ఉన్న జనసేన కార్యకర్తలు వాలంటీర్లపై తీవ్రంగా మండిపడ్డారు మధ్య ఘర్షణ చోటు చేసుకున్న నేపథ్యంలో పోలీసులు రంగ ప్రవేశం చేసి ఇరువర్గాలను చెదరగొట్టారు.

## గొంప సచివాలయ భవనాన్ని ప్రారంభించిన ధర్మశ్రీ



చోడవరం, జూలై 11, ప్రభాతవార్త

చోడవరం నియోజకవర్గ పరిధిలో గల రావికమతం మండలం గోంప గ్రామంలో రూ.40 లక్షలతో నిర్మించిన సచివాలయ భవనాన్ని మంగళవారం ప్రభుత్వ విప్, స్థానిక ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గ్రామీణ వ్యవస్థకు జీవం పోసేందుకు మహాత్మా గాంధీ కలలు కన్న గ్రామ స్వరాజ్యం స్థాపించేందుకు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ముందుచూపుతో సచివాలయ వ్యవస్థను ఏర్పాటు చేశారని చెప్పారు. వ్యవస్థ ఏర్పాటు చేయడమే కాకుండా అందుకు కావలసిన సకల సదుపాయాలు కల్పించి సిబ్బందికి ఇబ్బంది లేకుండా ప్రజలకు సకాలంలో సేవలు అందించే విధంగా ఏర్పాటు చేస్తున్నారని దానిలో భాగంగానే వసతి సౌకర్యం ముఖ్యమన్నారు. ప్రతి సచివాలయంలో అధునాతన విధానాలతో నూతన భవనాలను నిర్మించడం జరుగుతుందని సచివాలయ సిబ్బంది కూడా ప్రభుత్వానికి మంచి పేరు వచ్చే విధంగా విధి నిర్వహణలో క్రమశిక్షణ పాటిస్తూ ప్రజా సేవలో ముందడుగు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ జడ్పిటిసి గ్రామ సర్పంచ్ స్థానిక ప్రజాప్రతినిధులు నాయకులు అధికారులు పాల్గొన్నారు.

## నెలాఖరు నాటికి నాడు-నేడు పనులు పూర్తి చేయాలి

చోడవరం, జూలై 11, ప్రభాతవార్త



చోడవరం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చోడవరం, మాడుగుల నియోజకవర్గాల్లో గల ఎనిమిది మండలాల మండల విద్యాశాఖాధికారులు, మనబడి నాడు నేడు ప్రధానోపాధ్యాయులు, ఫీల్డ్ ఇంజనీర్లకు, సి.ఆర్.పి లకు, ఎమ్మెన్ కో-ఆర్డినేటర్లకు, డేటా ఎంట్రీ ఆపరేటర్లకు, అకౌంటెంట్లకు సమీక్ష సమావేశం నిర్వహించడమైనది. ఈ సమావేశానికి జిల్లా విద్యాశాఖాధికారి వెంకట లక్ష్మమ్మ, అసిస్టెంట్ డైరెక్టర్ రవిబాబు, అసిస్టెంట్ స్టాటిస్టికల్ ఆఫీసర్ సత్యప్రసాద్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నారాయణ రావు, ఏ.పి.ఇ.డబ్ల్యు.ఐ డివిజనల్ ఇంజనీర్ ప్రసాద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖాధికారి మాట్లాడుతూ మన బడి నాడు నేడు పనులలో ఎటువంటి అలసత్వం లేకుండా ఈ నెలాఖరు నాటికి పనులు పూర్తి చేయాలని, జగనన్న విద్యా కానుక పంపిణీ పూర్తి చేసి శాతం శాతం ఆధెంటికేషన్ పూర్తి చేయాలని తెలియజేశారు. అసిస్టెంట్ డైరెక్టర్ రవిబాబు మాట్లాడుతూ మధ్యాహ్న భోజన పథకంలో మెనూ ఖచ్చితంగా పాటించాలన్నారు. వర్షాకాలంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని, డ్రైల్ ఇన్ఫో వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు. అనంతరం ఎనిమిది మండలాల నాడు నేడు ప్రధానోపాధ్యాయులతో పాఠశాలల వారీగా ప్రగతిని పరిశీలించి, చేయవలసిన పనులపై దిశా నిర్దేశం చేశారు. అసిస్టెంట్ స్టాటిస్టికల్ ఆఫీసర్ సత్యప్రసాద్ మాట్లాడుతూ చైల్డ్ఇన్ఫోలో (డ్రాప్ బాక్స్) వెంటనే క్లియర్ చేయాలని, బడి ఈడు పిల్లలు అందరూ బడిలోనే ఉండాలని అందుకు అందరూ కృషిచేయాలని, బైజూస్, ఇంటరాక్టివ్ ఫ్లాట్ పానెల్ గురించి వివరించడం జరిగింది. చోడవరం మండల విద్యాశాఖాధికారి -1 జయలక్ష్మి పాల్గొనగా, మండల విద్యాశాఖాధికారి -2 సింహాచలం అధ్యక్షత వహించారు.

## సకాలంలో బిఎన్ రోడ్డు పూర్తి చేయకపోతే ధర్నాకు దిగుతాం : కాంట్రాక్టర్కి హెచ్చరించిన విప్ ధర్మశ్రీ

చోడవరం, జూలై 11, ప్రభాతవార్త



సకాలంలో బి.ఎన్ రోడ్డు పనులు పూర్తి చేయకపోతే ధర్నాకు దిగుతానని స్థానిక శాసనసభ్యులు, ప్రభుత్వ విప్, కరణం ధర్మశ్రీ హెచ్చరించారు. మంగళవారం బుచ్చయ్యపేట మండలం వడ్డాది గ్రామంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ చోడవరం మండలం గంధవరం నుంచి చోడవరం వడ్డాది రావికమతం కొత్తకోట రోలుగుంట మీదుగా నర్సీపట్నం వరకు 120 కోట్లతో రోడ్డు నిర్మాణానికి రెండున్నర సంవత్సరాల క్రితం టెండర్ ఖరారు అయిందని చెప్పారు. కానీ వైసీపీ ప్రభుత్వానికి చెడ్డ పేరు తేవాలని ఉద్దేశంతో తెలుగుదేశం పార్టీ విధేయుడైన ఆ కాంట్రాక్టర్ రోడ్డు నిర్మాణ పనులు సక్రమంగా చేపట్టడం లేదని మండిపడ్డారు. వేసవికాలం చలికాలం మినహాయించి వర్షాకాలంలో పనులు ప్రారంభిస్తూ వర్షాలు పేరుతో మరల నిలుపు చేస్తున్నారని ఈ విధంగా రెండు సంవత్సరాల నుంచి కాలయాపన చేస్తూ ప్రజల దృష్టిని మరల్చే విధంగా వ్యవహరిస్తున్నారని దుయ్యబట్టారు. ఇప్పటికే కేవలం 15% నిధులు కూడా ఖర్చు చేయలేదని ఈ నేపథ్యంలో రోడ్డు మరమతుకు గురవడంతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారని కాబట్టి ఇప్పటికైనా కాంట్రాక్టర్ మేల్కొని సకాలంలో బిఎన్ రోడ్డు పనులు చేపట్టి పూర్తి చేయాలని లేనిచో ప్రభుత్వ పరమైన చర్యలతో పాటు ధర్నాకు దిగుతామని హెచ్చరించారు. అలాగే నియోజకవర్గ పరిధిలో మిగిలి రోడ్డు పనులు పూర్తి చేసేందుకు మరో ఎనిమిది కోట్ల 60 లక్షల రూపాయలు మంజూరు చేయించడం జరిగిందని తెలిపారు. అలాగే చోడవరం నుంచి గవరవరం వరకు రోడ్డు నిర్మాణానికి మరో రెండు కోట్ల రూపాయలు మంజూర్చేయించినట్లు చెప్పారు. వీటితోపాటు చోడవరం నుంచి సింహాద్రిపురం వరకు ప్రత్యేక మరమ్మతుకు 60 లక్షల రూపాయలు మంజూరు అయ్యాయని చెప్పారు. ఈ సమావేశంలో జడ్పిటిసి దొండ రాంబాబు వైసిపి నాయకులు పాల్గొన్నారు.

## మాడుగులలో పశుగ్రాస వారోత్సవాలు



మాడుగుల, జూలై 11, ప్రభాతవార్త

పశుగ్రాస వారోత్సవాల్లో భాగంగా మంగళవారం మాడుగుల లో పాడి రైతులకు పశుగ్రాసాల సాగు ప్రాముఖ్యతను మాడుగుల ప్రాంతీయ పశు వైద్యశాల సహాయ సంచాలకులు డా.వీ.చిట్టి నాయుడు వివరించారు. పశువైద్యశాలల ద్వారా గడ్డి విత్తనాలు అమ్మకానికి సిద్ధంగా ఉన్నాయన్నారు. కాకి జొన్న 5 కేజీలు ధర 460 సబ్సిడీ 345 పోను రైతు వాటా 115 రూపాయలు చెల్లించాలన్నారు. అలాగే అలసందలు 3 కేజిలు 296కాగా 222 సబ్సిడీ పోను రైతు వాటా 75 రూపాయలు చెల్లించాల న్నారు. మొక్కజొన్న 5కేజీలు 340కాగా సబ్సిడీ 255 పోను రైతు వాటా 85 రూపాయిలు చెల్లించాలని సూచించారు. పశువులకు మేలైన పోషణ అందివ్వడానికి మొక్కజొన్న, జొన్న, అలసందలు, హైబ్రిడ్ నేపియర్ (సజ్జలు), పిల్లిపెసర వంటి వాటిని పశు గ్రాసంగా పెంచుకోవాలనీ, ప్రధాన పొలంలోనే కాకుండా వీటిని పొలం గట్లపైన కూడా పెంచుకోవచ్చన్నారు. అయితే మనకున్న పొలాన్ని, నీటి వసతులని బట్టి వీటిని ఎంపిక చేసుకోవాలన్నారు. వర్షపాతం, నీటి పారుదల ఎక్కువగా ఉంటే హైబ్రిడ్ నేపియర్, మొక్కజొన్నలను ఎంపిక చేసుకోవాలి. నీటి వసతి లేకుంటే జొన్నలు, సజ్జలను ఎంచుకోవాలనీ, ధాన్యపు జాతి పశుగ్రాస పంటలు ఏక వార్షికాలు అయినా జొన్న, మొక్కజొన్న, సజ్జలు బహు వార్షికాలు పంటలైన జొన్న రకం కో.ఎఫ్.ఎస్. 29, కో.ఎఫ్.ఎస్.31 వంటి వాటిని ఎంచుకోవాలని చెప్పారు.పప్పు జాతి పశుగ్రాసాలులో ఏక వార్షికాలైన బొబ్బర్లు, ఉలవలు, గోరుచిక్కుడు, పిల్లపెసర, జనుము బహు వార్షికాలైన ల్యూసెర్న్, దశరథ గడ్డి గడ్డి జాతి పశుగ్రసాలైనా బాజ్రా నేపియర్ హైబ్రిడ్ లు, గినీగడ్డి, పారగడ్డి, దీనానాథ్ రెడ్డి, అంజన్ గడ్డి, రోడ్స్ గడ్డి సాగుకు అనుకూలమైన పశుగ్రాసపు చెట్లునీ చెప్పారు. సుబాబుల్, అవిశ, గంగరావి, మునగ, మల్బరి, మాద్రి తదితర నాణ్యత గల అధిక పచ్చిమేత దిగుబడిని పొందాలంటే పశుగ్రాస పంటల్ని 50% పూత దశలో కోయాలి. పశువుల మేతలో మూడు వంతులు గడ్డిజాతి పశుగ్రాసంతో పాటు ఒక వంతు పప్పుజాతి పశుగ్రాసాన్ని కలిపి మేపడము వలన అధిక పోషక విలువలున్న పచ్చిమేత లభిస్తుంది. పశుగ్రాసాన్ని కోసిన తరువాత చాఫ్ కట్టర్ (కత్తిరింపు యంత్రము) ద్వారా చిన్న ముక్కలుగా చేయడము వల్ల పశువులు తీసికొనే ఆహార పరిమాణము పెరుగుతుందని అంతేగాక పశుగ్రాస నష్టము తక్కువగా ఉంటుంది. జొన్న పశుగ్రాసాన్ని పూత దశ తరువాత మాత్రమే పశుగ్రాసాన్ని దశ తరువాత మాత్రమే పశుగ్రాసంగా ఉపయోగించాలి, లేనిచో పశువులకు నాము వ్యాధి సోకే అవకాశముందని బాజ్రా నేపియర్ హైబ్రిడ్ లను మొదటి కోత 70 రోజులకు, తదుపరి కోతలను 45 రోజుల వ్యవధిలో కోసుకోవాలన్నారు. ఈ గ్రాసములో 3సం.ల తర్వాత దుబ్బుకు 50-70 పిలకలు ఏర్పడతాయి. వాటిని అట్లే ఉంచినట్లయితే వేసిన ఎరువులు అన్ని పిలకలకు సరిపోక పచ్చిమేత దిగుబడి తగ్గిపోతుంది. అందుకని వాటిలో మంచిగా వున్న 4-5 పిలకల నుంచి మిగతా వాటిని తీసి వేరే చోట నాటుకోవాలనీ చెప్పారు. వేసవి కాలంలో సాగు చేసుకోవటానికి పశుగ్రాసపు సజ్జ అనువైన పంట తక్కువ తడులతో త్వరగా పెరిగి మూడు కోతల్లో ఎకరాకి 30 టన్నుల దిగుబడినిస్తుందని తెలిపారు. ఆమ్ల నేలల్లో మొక్కజొన్న (రకము ఆఫ్రికన్ టాల్), బజ్రా నేపియర్ హైబ్రిడ్‌లు, గినీగడ్డి పెంచుకోవాలని తెలిపారు. చౌడు నేలల్లో రోడ్స్ గడ్డి, సూడాన్ గడ్డి (రకము-ఎస్.ఎస్.జి-59-3), బాజ్రా నేపియర్ హైబ్రిడ్లు, సజ్జ, లూసర్న్, దశరథగడ్డి, పారాగడ్డి పెంచుకోవాలనీ వివరించారు. సున్నపు నేలల్లో జొన్న (పి.సి-6), సజ్జ, బాజ్రా నేపియర్ హైబ్రిడ్లు పెంచుకోవాలని నీరు నిలువ ఉండే నేలల్లోపారాగడ్డి, బాజ్రానేపియర్ హైబ్రిడ్లు (కొన్ని రోజుల వరకు తట్టుకుంటుంది) పెంచుకోవాలని తెలిపారు. బంజరు భూముల్లో అంజన్ గడ్డి, స్టైలో గడ్డి పెంచుకోవాలని వివరించారు. ఈ కార్యక్రమంలో లైవ్ స్టాక్ అసిస్టెంట్ సౌజన్య సిబ్బంది పాల్గొన్నారు.

## గడపగడపలోనూ విశేష స్పందన

### సమస్యలు పరిష్కారమే లక్ష్యం : ప్రభుత్వ విప్ ధర్మశ్రీ

చోడవరం, జూలై 11, ప్రభాతవార్త





ప్రభుత్వం నిర్వహిస్తున్న గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి గడప గడపలోను విశేష స్పందన లభిస్తుంది ప్రభుత్వ విప్, చోడవరం శాసనసభ్యులు కరణం ధర్మశ్రీ చెప్పారు. అలాగే ఈ కార్యక్రమం సమస్యలు తెలుసుకొని వాటి పరిష్కారానికి చక్కని వేదికగా మారిందని చెప్పారు. మంగళవారం ఆయన నియోజకవర్గ పరిధిలో గల రావికమతం మండలం గొంపా గ్రామంలో జరిగిన గడపగడపకు కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు ఈ సందర్భంగా ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ ఈ నాలుగేళ్ల కాలంలో ఒక కుటుంబానికి ఎంత మేర లబ్ధి చేకూరిందో వివరించారు. ముఖ్యంగా గ్రామీణ వికాసానికి సచివాలయ వ్యవస్థ ఒక నాంది వంటిదని అలాంటి వ్యవస్థకు రూపకల్పన చేసి ప్రజల అవసరాలను నేరుగా ఇంటి వద్ద తీర్చే విధంగా చర్యలు చేపట్టిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి ప్రతి ఒక్కరు అండగా నిలవాలని కోరారు. గ్రామంలో కల్పిస్తున్న మౌలిక సదుపాయాలు ఇతర అభివృద్ధి కార్యక్రమాల గురించి వివరిస్తూ ఇంకా అర్హులైన వారు ఎవరైనా ఉంటే వారికి కూడా సంక్షేమ కార్యక్రమాలు అందుబాటులోకి తెస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు అధికారులు వైసిపి నాయకులు పాల్గొన్నారు.

## టిడిపి ఆధ్వర్యంలో సంఘీభావం పాదయాత్ర





మాడుగుల, జూలై 11, ప్రభాతవార్త

జాతీయ తెలుగు దేశం పార్టీ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపడుతున్న యువగళం పాదయాత్ర 2000 కిలోమీటర్స్ పూర్తి చేసుకున్న సందర్భంగా మాడుగుల నియోజకవర్గం, దేవరాపల్లి మండలం, రైవాడ గ్రామం నుండి దేవరాపల్లి మండల కేంద్రము వరకు మంగళవారం మాడుగుల నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ పివిజి కుమార్ ఆధ్వర్యంలో సంఘీభావ పాదయాత్ర నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసిలు, పోతల పాత్రు నాయుడు, కసిరెడ్డి అప్పల నాయుడు, పోలుపర్తి సత్యవతి, అనకాపల్లి జిల్లా పార్టీ ఉపాధ్యక్షుడు చల్లా నానాజీ, క్లస్టర్ ఇన్చార్జిలు దోగ్గ దేముడు నాయుడు, గుల్లిపల్లి అర్జునరావు, పుప్పాల రమేష్, లెక్కల మల్లేశ్వరరావు, కన్నురు సూర్య నారాయణ, యూనిట్ ఇంఛార్జిలు రాజు నాయుడు, వెంకన్న దొర, మజ్జి బాబ్జీ, అప్పన వెంకటరమణ, రాళ్ళపల్లి శ్రీ రామమూర్తి, ఎక్స్ ఎంపీపీ సబ్బవరపు రాము నాయుడు, నియోజకవర్గం పోల్ మేనేజ్మెంట్ ఇంచార్జ్ జూ రెడ్డి రాము, కొమర బాబురావు, మాజీ మండల పార్టీ అధ్యక్షుడు బండారు రామారావు, చిరంజీవి, వెంకటేష్, వెంకటరావు, అప్పల నాయుడు, సాంబమూర్తి, ఎక్స్ వైస్ ఎంపీపీ కసిరెడ్డి గణపతి, ఈశ్వరరావు, సతీష్, వాకపల్లి పాత్రుడు, అధిరెడ్డి నాయుడు, మారేపల్లి గోవింద, మంగు నాయుడు, ఎక్స్ సర్పంచ్ రొంగలి అప్పలనాయుడు, పైల నర్సింమూర్తి, ములకల పల్లి ప్రసాద్, కడిమి నాగేశ్వరరావు, బొబ్బిలి సత్తిబాబు, శ్రీను, బండారు అప్పల నాయుడు, గొర్లి దేముల్లు, రావడ రమణ, పిల్లల రాజు బాబు, సర్పంచ్ బుజ్జి, నారాయణ మూర్తి, ఎక్స్ ఎంపీటీసీ రామారావు, బాబ్జీ, తమరబ్బ చిన్న, తనకల శివ, శంకర్, ఏరుకు నాయుడు, త్రిమూర్తులు, బండారు శ్రీనివాసరావు, తదితర నాయుకులు, కార్యకర్తలు పాదయాత్రలో పాల్గొని విజయవంతం చేశారు.

## విజయవంతంగా సాగిన అనిత పాదయాత్ర

### అడుగడుగునా మహిళలు నీరాజనాలు

నక్కపల్లి, జూలై 11, ప్రభాతవార్త



టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువ గళం పాదయాత్ర 2000 కిలోమీటర్లు పూర్తి చేసుకున్న సందర్భంగా పాయకరావుపేట మాజీ శాసన సభ్యురాలు, టిడిపి పొలిట్ బ్యూరో సభ్యురాలు, రాష్ట్ర టిడిపి మహిళా అధ్యక్షురాలు వంగలపూడి అనిత చేపట్టిన మద్దతు పాదయాత్ర మంగళవారం మండలంలోని గుడిచర్ల నుంచి కొత్తూరు వరకు విజయవంతంగా సాగింది. మండల పార్టీ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్ ఆధ్వర్యంలో చేపట్టిన ఈ పాదయాత్రకు మండల పార్టీ ఉపాధ్యక్షులు వైబోయిన రమణ, పార్టీ నాయకులు అల్లు చంటి, జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు గింజల లక్ష్మణరావు, మత్స్యకారి జిల్లా నాయకులు గోసల చిన్నతాతరావు, జిల్లా ఉపాధ్యక్షులు కురందాసు నూకరాజు, నానేపల్లి రాఘవులు, జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి లాలం కాశి నాయుడు, కొప్పిశెట్టి కొండబాబు, అయినంపూడి అప్పలరాజు తదితరులు స్వాగతం పలికారు. గుడిచర్ల జాతీయ రహదారి నుంచి అనితమ్మ నాయకత్వం వర్ధిల్లాలంటూ నినాదాలు చేస్తూ సాగిన పాదయాత్ర గుడిచర్ల గ్రామంలో ఇంటింటికి మహిళలు హారతులు పడుతూ మా ఆడపడుచు అంటూ ఆశీర్వదించారు. రెండు కిలోమీటర్లు సాగిన ఈ పాదయాత్రలో యువకులు పెద్దఎత్తున పాల్గొన్నారు. పాయకరావుపేట నియోజకవర్గ స్థాయిలో సాగిన ఈ పాదయాత్రలో జిల్లా మండల పార్టీ నాయకులు పెద్దిరెడ్డి చిట్టిబాబు, పెద్దిరెడ్డి శ్రీను, విలియం కేరి, చిక్కాల శ్రీను, గోసల శ్రీకాంత్, పల్లా రాంబాబు, సూర్య గణేష్, ఆకేటి శాంతి, అల్లు నరసింహ మూర్తి, గింజల శ్రీనివాసరావు, దార్ల కృష్ణ, కొప్పిశెట్టి బుజ్జి, దొర బాబు, మన బాలకొండ బాబు, అల్లాడ సన్యాసిరావు, తాతా రావు, అమల కంటి అబద్ధం, గుర్రం రామకృష్ణ, జనార్ధన్, కొప్పిశెట్టి జగదీష్, పిక్కి గంగరాజు, వారాగాంధీ, కొప్పిశెట్టి వీరబాబు తదితరులు ఉన్నారు.



## ఒక చేత్తో ఇస్తున్నారు... మరో చేత్తో లాగేస్తున్నారు....

### ఇది వీరు ఉచిత పథకాలు తీరు.... రాష్ట్ర టిడిపి మహిళ నేత అనిత



నక్కపల్లి, జూలై 11, ప్రభాతవార్త

ఉచిత పథకాల పేరుతో ప్రజలను పక్కదారి పట్టిస్తూ ఒక పక్క ఇచ్చి మరోపక్క ధరల పేరుతో లాక్కుంటున్నారని, ఇదేనా రాష్ట్ర ప్రభుత్వం ఉచిత పథకాలు తీరని రాష్ట్ర టిడిపి మహిళా అధ్యక్షురాలు, పొలిట్ బ్యూరో సభ్యురాలు, మాజీ ఎమ్మెల్యే వంగలపూడి అనిత విమర్శించారు. టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ 2000 కిలోమీటర్లు పాదయాత్ర పూర్తి చేసిన సందర్భంగా మండలంలోని గుడిచర్లలో నియోజవర్గ స్థాయి పాదయాత్రను మద్దతుగా నిర్వహించారు. మంగళవారం నిర్వహించిన ఈ కార్యక్రమం సందర్భంగా జరిగిన సభలో ఆమె మాట్లాడుతూ నారా లోకేష్ పాదయాత్రకు వస్తున్న స్పందన చూసి గుండెల్లో రైలు పరిగెడుతున్నాయని అన్నారు. సుమారు 150 రోజులు పాటు ఈ రాష్ట్రంలో లోకేష్ బాబు పాదయాత్ర సాగిందని ప్రజలు నీరాజనాలు పలుకుతున్నారని అన్నారు. వస్తున్న స్పందన 2024 ఎన్నికల్లో ముఖ్యమంత్రిగా చంద్రబాబు ఎన్నికవ్వ డం ఖాయమని ఆ అవసరం ప్రజలు గుర్తించారని అని అన్నారు. ఒకపక్క పథకాల పేరుతో ప్రజల ను మభ్యపెడుతూ మరోపక్క అధిక ధరలతో లాక్కుంటున్నారని ఎద్దేవా చేశారు. ఈ నియోజకవర్గంలో అభివృద్ధి జరిగింది అంటే అది ఒక టిడిపి అధికారంలో ఉన్నప్పుడే తప్ప ఈ ప్రభుత్వంలో ఏ అభివృద్ధి జరగలేదని చేసి ఉంటే డిబేట్‌కి సిద్ధమని సవాల్ విసిరారు. ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఎనిమిది సార్లు కరెంట్ బిల్లులు పెరిగాయని రైతులకు గిట్టుబాటు ధర లేదని నిరుద్యోగ సమస్య తీరలేదని ఇలా చెప్పుకుంటే ఏం సాధించారో చెప్పా లని ప్రశ్నించారు. పేద ప్రజల కోసం ప్రవేశపెట్టిన అన్నా క్యాంటీన్ తీసేసారు. చంద్ర చంద్రన్న బీమా లేకుండా చేశారు. ఇలా ఒకటే అన్ని కనిపించకుండా చేసి ఏదో ప్రజల కోసం చేశామంటూ గొప్పలు చెప్పుకోవడం దారుణం అన్నారు. ఇటువంటి ప్రభుత్వానికి గట్టిగా సమాధానం చెప్పే రోజులు దగ్గరలోనే ఉన్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి లాలం కాసినాయుడు, మండల పార్టీ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్, జిల్లా, మండల పార్టీ నాయకులు కొప్పిశెట్టి కొండబాబు, కురం దాసు నూకరాజు, గింజల లక్ష్మణరావు, గోసల చిన్న తాతారావు, వైబోయిన వెంకటరమణ, అల్లు చంటి, నానేపల్లి రాఘవులు, అయినంపూడి అప్పలరాజు, పెద్దిరెడ్డి చిట్టిబాబు, పెద్దిరెడ్డి శ్రీను, గోసల శ్రీకాంత్, వెలగా శ్రీనివాసరావు, విలియం కేరి, పల్ల రాంబాబు, అల్లు నరసింహమూర్తి, రమాకుమారి, దార్ల కృష్ణ, ఆకేటి శాంతి, మన బాలకొండ బాబు, గింజల శ్రీను, గుర్రం రామకృష్ణ, అమలకంటి అబద్ధం, పిక్కి గంగరాజు, అల్లాడ సన్యాసిరావు, తాతారావు, కొప్పిశెట్టి వీరబాబు, వారాగాంధీ, కొప్పిశెట్టి బుజ్జి, దొరబాబు, జనార్ధన్ తదితరులు ఉన్నారు.



# ర్యాబిస్ వ్యాధిపై అవగాహన అవసరం

### కుక్కలతో జర జాగ్రత్త.. జివిఎంసి పాత్ర కీలకం

విశాఖపట్నం, ప్రభాతవార్త

వర్షాలు ఊపు తగ్గింది. కాని గ్రామసింహాలు జోరు పెరిగింది. దీనితో పలు ప్రాంతాల ప్రజలు బెంబేలెత్తుతున్నారు. జివిఎంసి అధికారులు ఈ విషయమై దృష్టి సారించాలని కోరుతున్నారు. దీనికి సంబంధించాన వివరాలిలా ఉన్నాయి. ర్యాబిస్ వ్యాధి గురించి ప్రభాతవార్త పాఠకులకు అందజేస్తున్నాం.

**కుక్క విశ్వాసనం చాలా గొప్పది:** మానవునికి కుక్క ఎంతో విశ్వాసమైన పెంపుడు జంతువు. తనకు ప్రేమతో వేసిన అహారానికి రెట్టింపు ప్రేమను, విశ్వాసాన్ని అది కుటుంబసభ్యులుపై చూపుతుంది. కొన్ని సమయాలలో తన ప్రాణాలను కూడా ఎదురొడ్డి కుటుంబయానికి, ఈతని కుటుంబసభ్యులకు ప్రాణదానం, ధననష్ట నివారణను చేస్తుంది. అయితే అటువంటి పెంపుడు జంతువు కూడా కొన్ని సమయాలలో తాను రోగాలబారిన పడడమేకాకుండా, కుటుంబ యజమానులకు, వారి బంధుమిత్రులకు ప్రాణాలమీదకు తెస్తుంది. అయితే దీనిలో ఎక్కువ భాగం కుటుంబ యజమానుల నిర్లక్ష్యం వలనే అని చెప్పవచ్చు. అదే ర్యాబిస్ వ్యాధికి పెంపుడు కుక్క గురైనపుడు ఈ పరిస్థితి ఏర్పడుతుంది.

**ర్యాబిస్ అంటే ఏమిటి:** కుక్క కాటువలన కలిగే వ్యాధినే ర్యాబిస్ అంటారు. ఇది చాలా భయంకరమైన లిస్సా వైరస్ వలన వస్తుంది.దీనినే పిచ్చికుక్కవ్యాధి లేక జలభీతివ్యాధి(హైడ్రోఫోబియా) అనికూడా అంటారు. ఇది క్షీరదాలకు చెందిన జంతువులనుండి తోటి జంతువులకు వ్యాపించే ఒక వైరల్‌వ్యాధి. ఉదాహరణకు కుక్కలు, నక్కలు, తేడేళ్ళ, పిల్లులు, ఎలుగుబంట్లు, కోతులు తదితర కార్నివేరస్ జంతువులకు వ్యాపిస్తుంది.ఈ జబ్బుతో ఉన్న జంతువు మనిషిని కరచిందంటే ఈవ్యాధి మనుషులలోకూడా వ్యాపిస్తుంది. జంతువులలోనైనా, మనుషుల్లోనయినా ఈ వ్యాధి ముదిరందంటే మరణంతప్ప మందేలేదు. అందుకే ఏదైనా జంతువు మనిషిని కాటువేస్తే ముందస్తుగా ర్యాబిస్ నివారణా టీకాలు వేయించుకోవాలి. అతర్వాత దానికి ర్యాబిస్ వ్యాధి ఉందా లేదా అన్న విషయాన్ని పరిశీలించాలి.

**వైరస్‌గురించి కొంత సమాచారం:** ర్యాబిస్ వైరస్ అర్.ఎన్.ఎ జాతికి చెందిన లిస్సావైరస్ సిలిండ్రికల్ అకారంలో ఉండి 180 నానోమీటర్ల పొడవు, 75నానోమీటర్ల వ్యాసము కలిగి ఒక చివర గుండ్రముగాను, రెండవ చివర కుంభాకారం కలిగి ఉంటుంది. దీనిని లైపొప్రోటీన్ లో గ్లైకోప్రోటీన్ స్పైక్స్ ఉంటాయి. వీటినే రైబో న్యూక్లియా ప్రోటీన్ అంటారు. అర్ఎన్ఎ చాలాముఖ్యమైనది.

**వ్యాధి వ్యాపించే విధానం:** ఏక్షీరదమైనా మానవులతో కలిపి ఈవ్యాధికి గురికావచ్చు. ఈ వైరస్ ఉన్న జంతువు ఇతర జంతువులను, మనుషలను కరవడంవలన ఒకరినుండి ఇంకొకరికి ఈవ్యాధి వ్యాప్తి చెందుతుంది. కొన్ని సమయాలలో గాలిలో (ఎయిరోసాల్) ఈవైరస్ ఎగిరి వ్యాప్తిచెందే అవకాశం ఉంది. ఉదాహరణకు గనులలో పనిచేసే కార్మికులు అక్కడ తిరిగే ఈవ్యాధి ఉన్న గబ్బిలాలు కరవడంద్వారా, మనుషులకు మ్యూకస్ పొరలద్వారా వైరస్ సోకే అవకాశం ఉంది. ర్యాబిస్ వైరస్‌కు గురైన మనుషులు తోటి మనుషులను కరవడంవల్ల,చర్మంలేదా కార్నియా ట్రాన్సుప్లాంటేషన్ , చుంబనం(ముద్దులు) వలనకూడా వ్యాపించే అవకాశాలు ఉన్నాయి.

**వ్యాపించే వరసక్రమం:** ర్యాబిస్ వ్యాధితో బాధపడుతున్న ఏజంతువైనా మనుషలను కరిస్తే, వారి కిలుద్వారా మనిషి శరీరంలోకి చేరిన రేబిస్ వైరస్ బాహ్య నాడీమండలం ద్వారా కేంద్రనాడీమండలంకు చేరి వ్యాధి లక్షణాలు కలుగజేస్తాయి. ఇలా జరగడానికి పట్టేకాలం 9 రోజులునుండి 90 రోజులు వరకు ఉండవచ్చు. దీనినే ఇంకుబేషన్ కాలం అంటాము. మన శరీరం పై మెదడుకు ఎంత దగ్గరగా కరిస్తే అంత తొందరగా వ్యాధి మెదడుకు చేరే అవకాశం ఉంది.

**మనుషులలో వ్యాధిని గుర్తించేవిధానం:** రేబిస్ నరాలకు, మెదడుకు సంబంధించిన వ్యాధి. మెదడులో ఎన్-కెఫలైటిస్ అనే ఇన్ఫ్లమేషన్ లక్షణాలను కలగజేయును.

**వ్యాధి లక్షణాలు:** ఈవ్యాధితో బాధపడుతున్న జంతువు లేదా మనుషలలోను ఒకేవిధమైన లక్షణాలు ఉంటాయి. తల తిరుగుతుందని చెపుతుండడం, గాబరాగా ఉండడం, తికమకపడడం(కన్ఫ్యూజన్), మితిమీరిన భయం, భయంకరమైన చూపు, తనదైన లోకంలో విహరించడం, నోటినుండి చొంగకారడం, గొంతునొప్పి, ఏమీ మింగలేకపోవడం, నీటిని, ద్రావకాలను(నీటితోకూడిన పదార్ధాలను) చూస్తే భయపడడం, ఇతరులను చూసి భయపడి కరచివేయడం మొదలైనవి ప్రధానలక్షణాలు. ఈ లక్షణాలు ముదిరి గొంతు కండరాలు పక్షవాతానికి(పెరాలిసిస్) గురై మనిషి ఏమీ తినలేక తినకపోవడంతో కోమాలోకి వెళ్లిపోయి చనిపోయే ప్రమాదం ఉంటుంది. ఈ జబ్బు లక్షణాలు గమనించిన 2రోజులనుండి 10 రోజులలో ఎక్కువుగా చనిపోయే అవకాశాలు ఉంటాయి. ఒకవేళ అరుదుగా బతికినా మెదడు దెబ్బతిని పిచ్చివిడుగా బతుకుతారు.

**నివారణోపాయాలు:**

రేబిస్ వ్యాధినుంచి బయటపడేందుకు ఈక్రింది నివారణోపాయాలను పాటించాలి. మనుషులలోను, జంతువులలోను ఈవ్యాధి రాకుండా ముందస్తుగా టీకా మందు వేసుకొని కాపాడుకోవచ్చు. 1885లో లూయిపాశ్చర్ మరియు ఇమిలెరోక్స్ ఈవ్యాక్సిన్‌ను కనుగొన్నారు. దీనికి ఎఆర్‌వి(ఏంటీ ర్యాబిస్ వ్యాక్సిన్) అనిపేరు. దీనిని మొదట 9సంవత్సరాల జోసఫ్ మైస్టల్ అనే బాలునిపై 1885లో ప్రయోగించారు. ఎక్కువుగా పెంపుడు జంతువులతో గడిపేవారు, పశువైద్యులకు, పశువైద్యసిబ్బందికి, జంతుప్రదర్శనశాలలో పనిచేసేవారికి , రేబిస్ ఎక్కువుగా ఉన్న ప్రదేశాలలో తిరిగేవారికి ముంస్తుగా ఇవ్వాలి. వీరోసెల్ కల్చర్ వాక్సిన్ 1వ,7వ,14వ రోజులలో మూడు వ్యాక్సిన్లు తీసుకొని, ప్రతిసంవత్సరం 1డోస్ బూస్టర్ డోసుగా తీసుకోవాలి. ఇలా చేయడంవలన ఎటువంటి ప్రమాదం ఉండదు.

**చికిత్సా విధానం:**

ఈ కుక్కకాటు మైల్డ్, మోడరేట్, సివియర్ మూడు రకాలుగా విభజిస్తారు. ఏదైనా జంతువు లేక మనిషి కరిచిన చోట సబ్బుతో ముందుగా బాగా కడగాలి. యాంటీసెప్టిక్ లోషన్ రాయాలి. గాయము బాగా ఎక్కువైనా కుట్లు వేయకూడదు. ఇలా చేస్తే వైరస్ క్రిములు కుట్టులోపల ఉండిపోయి జబ్బు ఎక్కువఅవడానికి అస్కారముంటుంది. రోజూ పరిశుభ్రం చేసుకోవడం మంచిది. బాగా గాయం అయ్యేలా కాటువేసినట్లయితే గాయంచుట్టూ పాసివ్ వాక్సిన్ ఇంజక్షను చేయాలి. నొప్పి తగ్గడానికి డాక్టరు సలహామేరకు పెయిన్‌కిల్లర్ మాత్రలు వాడాలి. గాయము చీము పట్టకుండా యాంటిబయోటిక్స్ వాడాలి.

**ముందస్తుగా పాటించాల్సిన కొన్ని నియమాలు**

వాక్సిన్ ఇచ్చేముందు క్షతగాత్రుని(కుక్కకాటుకు గురైన వ్యక్తి) కుటుంబీకులు కొన్ని పరిశీలనలు చేసి, వారు వెళ్ళిన వైద్యునికి సమాచారం ఇవ్వాలి 1. తమను కరిసిన జంతువును 10రోజులుపాటు పరిశీలన చేసి, దానికి ర్యాబిస్ లక్షణాలు కుక్క పిచ్చిచూపులు చూస్తుండడం, నోటివెంట చొంగకారుస్తుండడం, కుక్కకు ఒంటిపై ఏమైనా గాట్లుతో కూడిన గాయాలు ఏమైనా ఉన్నాయా, పెంపుడు కుక్కా లేక ఊరిపై తిరిగే కుక్కా అన్న సమాచారం ఇవ్వాలి. మనము చెప్పిన సమాచారంబట్టి వైదు ్యలు వ్యాక్సిన్ డోసులను నిర్ధారిస్తారు. అదేవిధంగా వైద్యులు చెప్పిన జాగ్రత్తలు తప్పక పాటించాలి. లేనిచో మనకు ప్రాణనష్టం కలగడమేగాక, మరికొంతమందికి అవ్యాధి వ్యాపించే ప్రమాదం ఉంటుంది. అదేవిధంగా ఏకకాలంలో రెండు వైద్యాలు పనిచేయవు( అంటే ప్రభుత్వ వైద్యునిచే వైద్యం చేయించుకుంటూ ఎవరో బంధువులు చెప్పారని నాటువైద్యులను అశ్రయించి పసరుమందులు, ఇతర మందులు తీసుకోవడం వంటివి మంచిదికాదు. ఏజబ్బయినా వాడుతున్న మందులుపై రోగికి ఉన్న నమ్మకంబట్టే పనిచేస్తాయన్నది నిజం.

# పవిత్ర పుణ్యస్థలం.... సింహాచలం

విశాఖపట్నం, ప్రభాతవార్త

పవిత్ర పుణ్యస్థలం... సింహాచలం... ఇది ఎంతో పవిత్ర స్థలం... భక్తులు కోరిన కోర్కెలు తీర్చే స్వామిగా కొలువై ఉన్న శ్రీ లక్ష్మీనృసింహస్వామి. శ్రీ వరాహ లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానం, సింహాచలం అనే గ్రామంలో విశాఖపట్నంనకు 11 కి.మీ దూరంలో తూర్పు కనుమలలో పర్వతంపై ఉన్న ప్రముఖ హిందూ పుణ్యక్షేత్రం. ఈ క్షేత్రమున విశాఖ పరిసర ప్రాంతాల్లో ప్రజలు సింహాద్రి అప్పన్నగా పిలిచే వరాహ లక్ష్మీ నృసింహస్వామి కొలువై ఉన్నాడు. ఈ దేవాలయము సముద్ర మట్టానికి 244మీ ఎత్తున సింహగిరి పర్వతంపై ఉంది. ఇది దక్షిణ భారతదేశంలోని ముఖ్యమైన వైష్ణవ పుణ్యక్షేత్రాలలో ఒకటి. తిరుపతి తర్వాత అత్యధిక ఆదాయం (52 కోట్ల రూపాయలు) కలిగిన దేవాలయము. సంవత్సరానికి 12 గంటలు మాత్రమే ఈ దేవుని నిజరూప దర్శనం భక్తులకు లభిస్తుంది. మిగిలిన సమయంలో ఈ విగ్రహం చందనంతో కప్పబడి ఉంటుంది. నిజరూప దర్శన సమయాని న్ని చందన యాత్ర లేదా చందనోత్సవం అని అంటారు. ఇది ప్రతీ సంవత్సరం వైశాఖ మాసం శుద్ధ తదియనాడు మే నెలలో వస్తుంది.

### స్థల పురాణం

సింహాచలం చరిత్ర ఆధారాలతో సహా పదకొండవ శతాబ్దం వరకు కనిపిస్తుంది. కానీ భారత ఇతిహాసాల ప్రకారం ఇది ఇంకా పురాతనమైనదై ఉండవచ్చు. సింహాచలం అంటే సింహం యొక్క పర్వతము అని అర్థం. ఇక్కడ మహావిష్ణువు దశావతారాలలో నాల్గవదైన లక్ష్మీ నరసింహ అవతారమూర్తిగా వెలశాడు. ఇతిహాసం ప్రకారం రాక్షస రాజు హిరణ్యకశిపుడు విష్ణువుకు బద్ధవైరి. తన కుమారుడైన ప్రహ్లాదుడుని పుట్టుకతోనే విష్ణు భక్తుడు. అనేక విధాలుగా ప్రయత్నించి కూడా కుమారుని విష్ణు విముఖుణ్ణి చెయ్యలేకపోతాడు. చివరికి చంపించేందుకు కూడా ప్రయత్నిస్తాడు. కానీ ప్రతీసారి ప్రహ్లాదుని విష్ణుమూర్తి రక్షిస్తాడు. విసిగిన హిరణ్యకశిపుడు విష్ణువు సర్వవ్యాప్తమని చెబుతున్నావు కదా.. ఏడీ ఈ స్తంభంలో ఉన్నాడా? చూపించు అని స్తంభాన్ని పగులకొట్టగా శ్రీ మహావిష్ణువు నరసింహస్వామిగా స్తంభాన్ని చీల్చుకొని వచ్చి, హిరణ్యకశిపుని సంహరించి, ప్రహ్లాదుడిని రక్షించాడు.

స్థల పురాణం ప్రకారం ప్రహ్లాదుడు ఇక్కడ మొట్టమొదటిగా వరాహనరసింహ స్వామి విగ్రహాన్ని ఆరాధించాడు. ఆ తరువాత కాలంలో చంద్రవంశానికి చెందిన పురూరవుడు అనే రాజు విమానం మీద వెళుతుండగా ఈ స్థలానికి ఉన్న అత్యంత ప్రశస్తమైన శక్తి ప్రభావం వల్ల పురూరవుడి విమానం క్రిందకు ఆకర్షించబడింది. అతడికి పుట్టలో కప్పబడి ఉన్న వరాహనరసింహస్వామి కనిపించాడు. విగ్రహాన్ని సంవత్సరకాలం పాటు చందనంతో కప్పి ఉంచి వైశాఖ శుద్ధ తదియ రోజు మాత్రమే చందనం లేకుండా నిజరూప దర్శనం కలిగేటట్టు చేయమని ఆకాశవాణి పురూరవుడికి చెబుతుంది. ఆకాశవాణి పలికిన పలుకుల మేరకు పురూరవుడు వరాహనరసింహ స్వామికి దేవాలయాన్ని నిర్మించాడు. ఆ సాంప్రదాయం ఇప్పటికీ పాటించబడుతోంది. స్వామిలోని వేడిని చల్లార్చడానికి చందనంతో పూత పూస్తుంటారు. వరాహము నరుడు, సింహము రూపాలు కలిసిన ఈ నరసింహుని అవతార నిజరూపం త్రిభంగ ముద్రలో (ఆసనంలో) వరాహము తల సింహం తోక కలిగిన మనిషి శరీరంతో ఉంటుంది. మిగిలిన సమయంలో చందనంతో కప్పబడి లింగాకృతిలో స్వామి వారి నిత్యరూపం ఉంటుంది. ప్రతీ సంవత్సరం వచ్చే వైశాఖ శుద్ధ తదియ (వైశాఖ పూర్ణిమకు దగ్గరలో) నాటికి చందనం తీసివేసి నిజరూప దర్శనం ఇస్తారు.

### శాసన సమృద్ధి

క్రీ.శ.1087లో సింహగిరి స్వామి నరసింహదేవరగా ప్రఖ్యాతుడు. స్వామి వారి ప్రసూనాల కోసం తిరునందనవనం కల్పించే శాసనం. ఇప్పటి నుండి ఈ దేవాలయంలో ద్రావిడ శ్రీ వైష్ణవ సంప్రదాయం కనబడుతోంది. క్రీ.శ.1198లో వాయు స్పటికామలాభవపుషి సింహచల స్థాయినే... సింహాద్రి నాధుని స్పాటికామలాభ వపువుగా వర్ణించబడింది. క్రీ.శ. 1266లో గాంగ నరసింహ చక్రవర్తి స్వామి సన్నిధిలో సంకీర్తనం కోసం నూరుగురు స్త్రీలను స్వామివారికి సమర్పిస్తాడు. క్రీ.శ.1268లో ఒక శాసనం ఈనాటికీ వ్యవహారంలో ఉన్న అడవివరాన్ని పేర్కొన్నది. క్రీ.శ. 1201, 1291లో రెండు శాసనాలు దేవాలయంలో వేద పఠన, అధ్యయన వైభవాన్ని తెలియజేస్తున్నాయి. క్రీ.శ.1293లో అక్షయ తృతీయనాడు చందన కర్పూరాలు దాచడానికి ఒక నిబంధన చేస్తూ, ఆనాడే పాయసము, అప్పాలు మొదలైన పర్వారణాల ఆరగింపు కోసం నిబంధన కనబడుతోంది. క్రీ.శ.1342లో స్వామికి ఒక మహారాణి అనంత లక్ష్మీదేవి అనేక ఆభరణాలు సమర్పించింది. అందులో బంగారు పొగడపూల మాల, సంపెంగ మాలలున్నాయి. క్రీ.శ. 1350లో వీర నరసింహదేవుల రాణి గంగా మహాదేవి దేవునికి అనేక సమర్పణలు కావిస్తూ వేయించిన శాసనం. క్రీ.శ. 1371లో సింహాచలం అన్న పేరు సింహికారోగిరి నుండి వచ్చినట్టు చెబుతోంది. క్రీ.శ.1394లో సింహగిరి నరహరిని అహోబల దేవరగా పేర్కొనటం జరిగింది. ఈ దేవాలయము లాంగూల గజపతిచే నిర్మించబడినది. పలు శాసనములు తెలుపుచున్నవి. ఈ ఆలయము నందలి శాసనకాలము క్రీ.శ.1100 నుండి 7 శతాబ్దముల వరకు వ్యాప్తము తూర్పు గాంగులు, రెడ్డి రాజులు, సందపురమును పాలించిన శిలావంశయుజులు, మత్స్య వంశీయులు, గజపతులు స్వామికి అనేక దానములు గావించిరి. శక సం.1438, 1441లలో కృష్ణదేవరాయలు స్వామిని సేవించినాడు. శక సం.1438లో కృష్ణదేవరాయలు చిన్నాదేవీ తిరుమల దేవి సహితుడై ఇక్కడకేతించి స్వామిని అనేక అలంకారములు అర్పించెను. కైంకర్యములను అర్పించెను. అనేక గ్రామములను క్రీ.శ.1441లో ధారపోసినాడు. గజపతులు పతనమైన తరువాత కుతుబ్ షాహీ వంశము వారు ఈ ప్రదేశముపై దండెత్తి దేవాలయ సంపదను దోచుకొనినారు. క్రీ.శ.1604లో పద్మనాయక కులుడను విప్పర్ల గోత్రుడును, అగు సర్వప్ప అశ్వరాయుడు స్వామికి నిత్య నైవేద్య రాగభోగములను పునరుద్ధరించి అవి యవిచ్ఛిన్నముగా జరుగునిమిత్తము సరవ అనుగ్రామమును సమర్పించెను. మిధ్య యుగమున ఈ క్షేత్రము విద్యా కేంద్రమని పెక్కు శాసనముల వలన అవగతమగుచున్నది. శక సం.1275లో గంగానరసింహ భోగకాలమున పురాణములు పఠించు బ్రాహ్మణులకు జీతమిచ్చు నిమిత్తము ఈ భండారమున 52 మాడలను గంగాదేవి యొసగినది. శా.సం.1305లో సింహాచల మందలి బ్రాహ్మణులకు వేదము చెప్పుటకు జంపూ మహాసేనాపతి యొద్ద పెద్దిభట్టును నియమించెను. పురాణ కావ్య నాటక వ్యాకరణ కాండవ తైత్తిరీయశాఖలను బోధించు బ్రాహ్మణులకు అదే విధముగా నారాయణా సేనాపతి నిబంధముల నిచ్చెను. కూచిమంచి తిమ్మకవి (1690–1757) కట్టమూరి కామేశ్వరకవి (1830–90) సింహాచల మహత్య్మ శ్రీ లక్ష్మీ నృసింహ చరిత్రములను పేర పేర రచించిన ప్రబంధముల సింహసైల మహత్యమును వర్ణించిరి. కూచిమంచి తిమ్మకవి 5 అశ్వాసముల కావ్యముగా తెలుగులో రచియించి గౌరీ వల్లభునికి అంకితమిచ్చినాడు.

### ఆలయాన్ని సందర్శించిన ప్రముఖులు - సమర్పించిన కానుకలు

విశిష్టాద్వైతమునకు ఆద్యుడైన రామానుజులవారు శైవాగమ పద్ధతిని వైష్ణవ సాంప్రదాయంలోకి (ప్రస్తుత గర్భగుడిలో ఉండే విగ్రహం) మార్చారని ఇక్కడి పరిసర ప్రాంతాల ప్రజలు చెబుతుంటారు.

క్రీ.శ.1098 నాటి చోళరాజు కులోత్తుంగ చోళుడు వేయించిన శాసనం ద్వారా ఈ ఆలయ నిర్మాణంలో ఆయన పాత్ర ఉన్నట్టు విశదమవుతుంది. మరికొన్ని శాసనముల ద్వారా ఈ ఆలయ నిర్మాణంలో 11వ శతాబ్దంలో వేంగి చాళుక్యులు, 13వ శతాబ్దంలో తూర్పు గంగా సామ్రాజ్యధిపతి మొదటి నరసింహుడు పాలు పంచుకున్నట్టు తెలుస్తుంది. ఈ ఆలయ ప్రాంతంలోనున్న దాదాపు 252 శాసనాలు సింహాచలం ప్రాముఖ్యతను వివరిస్తున్నాయి. శ్రీ కృష్ణదేవరాయలు గజపతి ప్రతాప రుద్రుదుని ఓడించిన తర్వాత సింహాచల పుణ్యక్షేత్రాన్ని రెండు సార్లు క్రీ.శ.1516, క్రీ.శ.1519లో దర్శించుకుని స్వామివారి సేవల కోసం కొన్ని గ్రామాలను ఏర్పాటు చేశాడు. స్వామివారికి ఎన్నో విలువైన ఆభరణములను సమర్పించాడు. ఇప్పటికీ ఒక పచ్చల హారంలో ఆలయంలో ఉంది. 14–15 శతాబ్దములలో 1428 కళింగ దిగ్విజయ యాత్ర ముగించుకుని, సింహాద్రి నాధుని దర్శించి నిర్మించిన శ్రీ కృష్ణదేవరాయుల విజయ ధ్వజము శిలా శాసనము ఉంది. ఇదే కాక, క్షేత్ర పరిసరాలలో క్రీ.శ.1098 తరువాత చెక్కిన దాదాపు ఐదు వందల శిలాశాసనాలు ఉన్నాయి. గత రెండు శతాబ్దాలుగా విజయనగర రాజుల కుటుంబ సభ్యులు ఈ ఆలయానికి వంశపారంపర్య ధర్మకర్తలుగా వ్యవహరిస్తున్నారు.

# కట్టిపడేస్తోన్న విశాఖ ఏజెన్సీ ప్రకృతి సోయగాలు

ప్రభాతవార , విశాఖపట్నం

చలికాలం... ప్రకృతి సోయగాలకు నిలయం... మరే కాలంలోనూ కనిపించని ప్రకృతి అందాలు ఒక్క శీతాకాంలోనే కనువిందు చేస్తుంటాయి... జీవితాంతం గుర్తుండిపోయే జ్ఞాపకాలను అందిస్తుంటాయి... దట్టంగా అలముకునే పొగమంచు, మన చుట్టూ, చేతికి అందేంత ఎత్తులో తేలియాడ మేఘాలు.. చలికాలంలో మాత్రమే సాధ్యం... ప్రకృతి మధ్యలో నిల్చుంటే... దాని మజానే వేరు... వెన్నులో వణుకుపుట్టించేంతటి చలిని తట్టుకోవడానికి అవసరమైన దుస్తులను ధరించగలిగితేనే అందాలను ఆస్వాదించగలుగుతాం...

### స్వర్గంలా మారిన ఏజెన్సీ...

సూర్యుడి లేలేత కిరణాల వెచ్చదనాన్ని ఆస్వాదిస్తూ... మేఘాల మధ్య తిరుగాడటానికి ఏ పశ్చిమ కనుమలకో... లేదా ఊటికో వెళ్లనక్కర్లేదు... మన విశాఖపట్నం జిల్లా ఏజెన్సీ ప్రాంతం చాలు.మన రాష్ట్రంలో విస్తరించిన తూర్పు కనుమలు సరికొత్త అందాలను పుణికిపుచ్చుకున్నాయి. ఏజెన్సీ స్వర్గధామంలా మారింది అంటే అతిశయోక్తి కాదు. ఇదివరకెప్పుడూ లేనంతగా కనిష్ట స్థాయిలో ఉష్ణోగ్రతలు రికార్డవుతున్నాయి. ఫలితంగా... దట్టమైన మేఘాలు, పొగమంచు విశాఖ ఏజెన్సీ పర్వత పంక్తులను ఆవరించుకున్నాయి.

### అరుకు, లంబసింగికి తోడుగా....

ఇది వరకు విశాఖపట్నం ఏజెన్సీ ప్రాంతం మొదట గుర్తుకొచ్చేది అరకులోయ... అరకును సందర్శించడానికి పర్యాటకులు పోటెత్తే వారు. క్రమంగా అక్కడి అందాలు కనుమరుగవుతున్నాయి. పట్టణీకరణ పెరిగింది. ఫలితంగా... ఇదివరకటి రోజులతో పోల్చుకుంటే... అరకు కొంత సహజ స్వరూపాన్ని కోల్పోయినట్టే కనిపిస్తోంది. ఇదే సమయంలో లంబసింగి వెలుగులోకి వచ్చింది. ఏపీలో అత్యంత కనిష్టస్థాయి ఉష్ణోగ్రత నమోదయ్యేది ఇక్కడే అయిదారేళ్లుగా చలికాలంలో లంబసింగిలో పర్యాటకుల తాకిడి పెరిగింది.

### వంజంగి హిల్ స్టేషన్...

ఇప్పుడు మరో కొత్త హిల్ స్టేషన్ పేరు మారుమ్రోగుతోంది. అదే.. వంజంగి. లంబసింగి–అరుకులోయ మధ్యలో ఉంటుంది ఈ కొత్త పర్యాటకప్రాంతం. పాడేరుకు సమీపంలో ఉన్నటువంటి ఈ మండల కేంద్రం ప్రకృతి సోయగాలకు నిలయం. మండలకేంద్రం పాడేరు నుంచి అర కిలోమీటర్ల దూరం. విశాఖపట్నం నుంచి వంజంగి సరిగ్గా వంద కిలోమీటర్ల దూరంలో ఉంది. కార్లు, బైక్స్ ద్వారా రాకపోకలు సాగించడానికి రోడ్డు అనువుగా ఉంటుంది. విశాఖ నుంచి మూడు గంటల్లో వంజంగికి చేరుకోవచ్చు. పాడేరుకు సమీపించిన తరువాత పొగమంచు వల్ల రోడ్డు సరిగ్గా కనిపించదు.

### 3,400 మీటర్ల ఎత్తులో....

సముద్రమట్టం నుంచి 3,400 మీటర్ల ఎత్తులో ఉంటుంది ఈ వంజంగి హిల్ స్టేషన్. సాధారణంగా హిల్ స్టేషన్స్‌లో ఒకటి లేదా రెండు వ్యూ పాయింట్లు ఉంటుంటాయి. వంజంగిలో మాత్రం అయిదుకు పైగా వ్యూపాయింట్స్ ఉన్నాయి. వంజంగి వ్యూపాయింట్, వంజంగి క్లౌడ్ హిల్ టాప్, వంజంగి సన్ వ్యూ, కొత్తవలస వ్యూపాయింట్, ట్రెక్కర్స్ వ్యూ పాయింట్స్ ద్వారా అక్కడి అందాలను చూడవచ్చు. క్లౌడ్స్ ఆఫ్ ఓషన్‌గా పిలుస్తుంటారు ఇక్కడకు వచ్చిన పర్యాటకులు.

### అరకు-లంబసింగి- వంజంగి టూరిస్ట్ సర్క్యూట్...

అరకులోయ నుంచి లంబసింగి మధ్య దూరం సుమారు 90 కిలోమీటర్లు... పాడేరు మీదుగా ఈ రోడ్డు సాగుతుంది. అదే పాడేరుకు అర కిలోమీటర్ల దూరంలో ఉండే వంజంగిని కలుపుకొని టూరిస్ట్ సర్క్యూట్‌ఆ రూపొందించడానికి ఏపీ పర్యాటక మ ంత్రిత్వ శాఖ సన్నాహాలు పూర్తి చేసింది. లంబసింగి నుంచి 47, అరుకు నుంచి 50 కిలోమీటర్ల దూరంలో ఉంటుంది వంజంగి. అందుకే ఈ మూడు ఒకే మార్గంలో ఉండటం వల్ల దీన్ని టూరిస్ట్ సర్క్యూట్‌గా అభివృద్ధి చేస్తోంది.

# ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా ర్యాలీ



పీఎం పాలెం, జూలై 11 ప్రభాతవార్త

జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.పి.జగదీశ్వర రావు ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి వారి కార్యాలయం వద్ద జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. ఈ ర్యాలీ సత్యం జంక్షన్ మీదుగా మరలా జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి వారి కార్యాలయం వరకు జరిగింది. ఈ సంవత్సరం నినాదం స్వాతంత్ర అమృత మహోత్సవంగా కుటుంబ సంతోషం, శ్రేయస్సు కోసం కుటుంబ నియంత్రణ పద్ధతులు పాటిద్దామని ప్రతిజ్ఞ చేద్దామని నినాదాలు చేస్తూ ర్యాలీ కొనసాగింది. జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.పి.జగదీశ్వర రావు మాట్లాడుతూ ఇప్పుడు ప్రపంచ జనాభా 800 కోట్ల చేరువలో ఉంది. భారతదేశ జనాబా 142 కోట్ల చేరువలో ఉంది. మన ఆంధ్ర రాష్ట్ర జనాభా 5 కోట్ల చేరువలో ఉంది. అత్యధిక జనాభా కలిగిన దేశాల జాబితాలో 142 కోట్ల జనాభాతో భారతదేశం మొదటి స్థానంలో ఉంది. భారత జనాభా పెరగ దంతో పేదరికం పెరుగుతున్న దేశంగా మారుతుంది. జనాభా పెరుగుదల వలన అబివృద్ధి తగ్గుతుంది. నిరుద్యోగం, ద్రవ్యోల్బణం వంటి ఇతర సమస్యలను పెంచుతుంది. పేదరికాన్ని నిర్మూలించడం భారత దేశంలో దీర్ఘకాలిక లక్ష్యంగా ఉంది. భారతదేశ అభివృద్ధి మార్గంలో జనాభా పెరుగుదల ఒక అడ్డంకి, కుటుంబ ప్రణాళిక అవగాహనను యువతలో పెంచాలి. గర్భ నిరోధక సాధనముల వాడకాన్ని (కుటుంబ నియంత్రణ పద్ధతులను) ప్రోత్స హించాలి. చిన్న కుటుంబాలు వ్యక్తి శ్రేయస్సుకు భారతదేశ ఆర్థిక వ్యవస్థ అభివృద్ధికి దోహదం చేస్తాయి. భారతదేశం అధిక జనాభా ఆర్థిక మౌలిక సదుపాయాలపై చాలా ఒత్తిడి కలిగిస్తుంది. మన ఆర్థిక వ్యవస్థ మన దేశం పురోగతి కోసం ఈ పెరుగుతున్న జనాభా నియంత్రించ దానికి కుటుంబ నియంత్రణ పద్ధతులు తప్పనిసరిగా పాటించాలి. దీనివలన జనాభా స్థిరీకరణ, నాణ్యమైన వైద్యసేవలు అందించడం, మౌళిక సదుపాయాలు, మానవశక్తి అభివృద్ధి పెరుగుతాయి. కుటుంబ నియంత్రణ తాత్కాలిక పద్ధతులైన ఐయుసిడి, నోటిమాత్రలు, అంతర ఇంజక్షన్లు, నిరోథ్‌లు, శాశ్వత పద్ధతులైన ట్యుబెక్టమి, వేసేక్టమిలు అమలు పరచాలని తెలియచేశారు. ఈ ర్యాలీలో ప్రోగ్రాం అధికారులందరు, పట్టణ ఆరోగ్య కేంద్ర వైద్యులు, వైద్య ఆరోగ్య కార్యాలయ సిబ్బంది, ప్రభుత్వ నర్సింగ్ కళాశాల విద్యార్థినులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రపంచ జనాభా దినోత్సవం

పీఎం పాలెం, జూలై 11, ప్రభాతవార్త



మధురవాడలో ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా ప్రాధమిక ఆరోగ్య కేంద్రం, మధురవాడ వైద్యాధికారిణులు డా.ఎస్.ప్రశాంతి, డా.పి.దీపికా దేవి ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ, మానవహారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నర్సింగ్ విద్యార్థులు ఎఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, స్థానిక పీహెచ్ సీ వైద్య ఆరోగ్య సూపర్‌వైజర్లు సిబ్బంది అందరిలో ర్యాలీ నిర్వహించిన పిదప అవగాహన సదస్సును నిర్వహించారు. దీనిలో భాగంగా స్థానిక పీహెచ్‌సీ వైద్యాధికారిణి డా.ఎస్.ప్రశాంతి జనాభా పెరుగుదల వల్ల కలిగే అనర్థాలు, అలాగే నేటి జనాభా నియంత్రణలో రేపటి భవిష్యత్ తరాలు అస్వాదిస్తాయని తెలిపారు. అలాగే స్థానిక ఆరోగ్య బోధకులు ఎం.ఎస్.వి.ప్రసాద్ జనాభా నియంత్రణలో ప్రజల భాగస్వామ్యం, అధిక జనాభా వల్ల పేదరికం, నిరుద్యోగం, ద్రవ్యోల్బణం వంటి సమస్యలు ఉత్పన్నమయ్యి దేశ అభివృద్ధి వెనుకబాటుకు గురవుతుందని తెలిపారు. బి.ఎస్. ఆచార్యులు ఆరోగ్య విస్తరణాధికారి మాట్లాడుతూ జనాభా నియంత్రణలో తాత్కాలిక గర్భ నిరోధక పద్ధతులు, శాశ్వత కుటుంబ నియంత్రణ పద్ధతులు మగవారికి వేసక్టమీ, ఆడవాళ్లకు ట్యూబెక్టమీ శస్త్ర చికిత్సలు గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక మధురవాడ పిహెచ్‌సి సామాజిక ఆరోగ్య అధికారి ఎస్.సౌభాగ్యమణి, పి.సత్యవతి, స్థానిక టిబి సూపర్‌వైజర్స్ ఎన్.వెంకటరమణ, ఎస్.సురేష్ కుమార్, కె.వరలక్ష్మి, ఓ.అనూష, తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఎస్టీ జోసఫ్స్ స్కూల్ ఆఫ్ నర్సింగ్, ఎస్టీ లుక్స్ స్కూల్ ఆఫ్ నర్సింగ్ యండాడ కళాశాలల విద్యార్థులచే ర్యాలీ, మానవహారం నిర్వహించారు.

# నిరుద్యోగులను ఉద్యోగాలు ఇవ్వరా?

## ప్రభుత్వానికి సూటి ప్రశ్న, యువగళం పాదయాత్రలో: మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్



హుకుంపేట, జూలై 11, ప్రభాతవార్త

హుకుంపేట మండలంలో నారా లోకేష్ చేపడుతున్న యువగళం పాదయాత్ర సుమారుగా 2000 కిలోమీటర్లు పూర్తి చేసిన సందర్భంగా మండల అధ్యక్షుడు కొర్ర తులసిరావు ఆధ్వర్యంలో ములియపుట్టు పంచాయతీ దొరపేట నుండి కొంతిలి పంచాయతీ కేంద్రం వరకు తెలుగుదేశం పార్టీ అరకు నియోజకవర్గం ఇంచార్జి మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో టీడీపీ నాయకులు కార్యకర్తలతో ఉత్సాహంగా సంఘీభావ పాదయాత్ర సాగింది ఈ సందర్భంగా మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ గిరిజన ప్రాంతంలో నిరుద్యోగులకు ఒక్క ఉద్యోగం కల్పించిన దాఖలాలు లేవని జీవో నెంబర్.3 వైసీపీ ప్రభుత్వంలో ప్రజలు ఓట్లు వేసి గెలిపించిన ఏడు నియోజకవర్గం ఎమ్మెల్యేలు ఒక ఎంపీ కనీసం జీవో నెంబర్.3 కోసం కనీసం కోర్టులో రివ్యూ పిటిషన్ కూడా వేయలేని దుర్మార్గను స్థితిలో ప్రభుత్వం ఉందని తెలిపారు. గిరిజన ప్రాంతంలో జగన్ ప్రభుత్వం చేసిందేమి లేదని గిరిజన ప్రాంతంలో గత తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు పివీటిజి సోదరులకు సున్నా వడ్డీకే రుణాలు, 90%సబ్సిడీ రూపంలో లోన్లు ఇచ్చిన ఘనత చంద్రబాబు నాయుడిదేనని పేర్కొన్నారు. కనీసం అభివృద్ధి చేయలేని ప్రభుత్వం ఏదైనా ఉందంటే అది ఒక్క వైసీపీ ప్రభుత్వమేనని ప్రజలు గమనిస్తున్నారని రాబోయే 2024వ ఎన్నికలో తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడుని ముఖ్యమంత్రిగా చేయడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని చెప్పారు. రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వన్ని గెలిపించి తప్పు చేశామని ప్రజలు బాధపడుతున్నారని వైసీపీ ప్రభుత్వానికి బుద్ధి చెప్పడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని తెలుగుదేశం పార్టీ గెలుపు ఖాయమని మాజీ మంత్రి పేర్కొన్నారు. అరకు పార్లమెంట్ కోశాధికారి వంతాల నాగేశ్వరరావు, మండల ప్రధాన కార్యదర్శి సిర్గం సూర్యకాంతం, అరకు వేలి మండల అధ్యక్షులు శెట్టి బాబురావు, పెదబయలు మండల ప్రధాన కార్యదర్శి పాంగి నాగేశ్వరరావు, బాకురు సర్పంచ్ బాకూరు వెంకటరమణ రాజు దారెలా సర్పంచ్ పాంగి పాండు రంగ స్వామి, గూడ సర్పంచ్ కంబిడి సరోజినీ, అండీభ సర్పంచ్ తామర్ల సత్యనారాయణ, హుకుంపేట ఎంపీటీసీ కొమ్మ రమ, తాడ్డిపుట్టు సర్పంచ్ సోమేలి లక్ష్మయ్య, చీకుమద్దుల సర్పంచ్ బొంజుబాబు, గన్నేరుపుట్టు సర్పంచ్ కృష్ణారావు, అరకు అసెంబ్లీ ఎస్టీ సెల్ అధ్యక్షులు పలసీ శశిభూషణ్ నాయుడు, రాష్ట్ర తెలుగు యువత ఆర్గనైజర్ సెక్రటరీ కిల్లో సాయిరాం, అరకు పార్లమెంట్ టిఎన్ టియుసి ప్రధాన కార్యదర్శి మాంధ్యగురు స్వామి అరకు అసెంబ్లీ తెలుగు యువత ప్రధాన కార్యదర్శులు చెప్పలి శంకర్ రావు, దన్నయిక రమేష్, పెదబయలు మహిళా అధ్యక్షురాలు కిముడు మహేశ్వరి, రాపా మాజీ సర్పంచ్ శతక బొంజుబాబు, చిన్నలబుడు మాజీ ఎంపీటీసీ కిల్లో దయ, పాతకోట మాజీ సర్పంచ్ పెల్లమల రామలింగం, గూడ వార్డు మెంబర్ కిల్లో రాంబాబు, కొంతెలి వార్డు మెంబెర్ జడేజా, టీడీపీ సీనియర్ యువ నాయకులు కిల్లో శ్యామ్, శివ, దారా రవి చట్టు అప్పలరాజు, నాగేష్, సమారెడ్డి కొండలరావు, గంపరాయి ధనుంజయ, కోడా బలవదిరాజు, బెసు, గూడ మాజీ సర్పంచ్ పాంగి రామమూర్తి, తుడుము రాజుబాబు ఒలేసి ప్రసాద్, గొల్లోరి రాజు, కిల్లో దయనిది, బురిడీ గోకుల్ దాసు, కిల్లో వాసుదేవ్, రాజారావు,కోటి టీడీపీ యువకులు నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పవన్ కళ్యాణ్ వ్యాఖ్యలపై నిరసనగా ప్లాకార్డుల ప్రదర్శన

హుకుంపేట, జూలై 11, ప్రభాతవార్త



జనసేన అధినేత పవన్ కళ్యాణ్ వ్యాఖ్యలపై నిరసనగా మండల కేంద్రాంలో గ్రామవాలంటిర్లు ప్లాకార్డులను ప్రదర్శిస్తూ నిరసన తెలిపారు. స్థానిక ప్రభుత్వ ఆశ్రమ పాఠశాల నుంచి స్థానిక పోలీసు స్టేషన్ వరకు ర్యాలీ నిర్వహించి పవన్ కళ్యాణ్‌పై చర్యలు తీసుకోవాలని స్థానిక ఎస్ఐ సతీష్‌కు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వాలంటీర్ల యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి బర్లు కొండబాబు మాట్లాడుతూ వాలంటిర్లపై తప్పుడు వ్యాఖ్యలు చేయడం పవన్ కళ్యాణ్ చేతకాని తనమేనని అన్నారు. ఆయన మీద చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వాలంటిర్లు పాల్గోన్నారు.



# లింగంపేట నూకాంబిక దేవాలయంలో హుండీ చోరీ

గొలుగొండ, జూలై 11, ప్రభాతవార్త

గొలుగొండ మండలం లింగంపేట గ్రామంలో గల నూకాంబిక దేవాలయంలో హుండీనీ రామచంద్రాపురం గల గ్రామానికి చెందిన యువకుడు చోరీ చేశాడు. విషయం తెలుసుకున్న స్థానికులు ఆరా తీసి ఆ యువకుడునీ విచారించగా తనే హుండీలో గల డబ్బును తీసినట్టు ఒప్పుకోవడంతో స్థానికులు కృష్ణాదేవిపేట పోలీసులకు తెలియజేయడంతో నిందితుడిని అరెస్టు చేశారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తాత్కాలిక భవనంలో ప్రారంభించేందుకు మరమ్మతు పనులు

గొలుగొండ, జూలై 11, ప్రభాతవార్త



మండలంలో చీడిగుమ్మల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తాత్కాలిక భవనంలో ప్రారంభించేందుకు మరమ్మతు పనులు చేయిస్తున్నట్లు జడ్పిటిసి సుర్ల వెంకటగిరి బాబు తెలిపారు. ఇప్పటికే ఆరోగ్య కేంద్రం మంజూరై అయి భవన నిర్మాణానికి టెండర్‌కి వెళ్ళిన సంగతి అందరికీ తెలిసిందే. అయితే వైద్య సేవలు ప్రారంభించడానికి చీడిగుమ్మలలో ఉన్న పాత పంచాయతీ భవనాన్ని ఆధునీకరించి అందుబాటులోకి తీసుకొస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుతం గ్రామ సచివాలయం అందుబాటులోకి రావడంతో పాత పంచాయతీ భవనం ఖాళీగా ఉందని అన్నారు. ఈ మేరకు భవనంలో ఆధునీకరణ పనులు చేయిస్తున్నారు. ఇద్దరు డాక్టర్లు, సిబ్బంది ఇప్పటికే ప్రభుత్వం కేటాయించి వైద్య సేవలు గ్రామాల్లో అందిస్తున్నారు. 104 వాహనం చీడి గుమ్మల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం కేటాయించింది. ఈ 104 లోనే ప్రస్తుతం ప్రైమరీ హెల్త్ సెంటర్ డాక్టర్లు గ్రామాల్లో ఫ్యామిలీ డాక్టర్ వైద్య సేవలు అందిస్తున్నారు. త్వరలో ప్రారంభించే తాత్కాలిక భవనంలో పూర్తిస్థాయి అందుబాటులో వైద్య సిబ్బంది ఉంటారని ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించే ఉద్దేశంతో ప్రైమరీ హెల్త్ సెంటర్‌ను తాత్కాలిక భవనంలో అందుబాటులోకి తీసుకొస్తున్నట్లు గిరిబాబు తెలిపారు.

# సంక్షేమ పథకాలతో గిరిజనులకు మేలు : ఎమ్మెల్యే



హుకుంపేట, జూలై 11, ప్రభాతవార్త

ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో గిరిజనులకు ఎంతో మేలు కలిగిందని ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ అన్నారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా మంగళవారం మండలంలోని పట్టం పంచాయితీ కుమ్మరిపుట్టు, సిరసవలస, కోడితల గ్రామాల్లో ఆయన పర్యటించారు. ఈ నేపధ్యంలో ఆయ గ్రామాల్లో 302గడపలకు వెళ్లి అమ్మా, నాన్న, అవ్వ, తాతలు బాగున్నార అంటూ ఆత్మీయ పలకరింపుతో పలకరిస్తూ పథకాలపై వివరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజనులకు సంక్షేమ పథకాలు అందిస్తూ, గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం పెద్ద పీట వేస్తుందన్నారు. గిరిజనుల కష్ట, నష్టాల్లో గతంలో ఏ ప్రభుత్వం ముందుకు రాలేదని అన్నారు. జగనన్న ప్రభుత్వం రాగానే అందరికి పథకాలు అందిస్తూ ప్రజలు ఎలా ఉన్నారన్న విషయాన్ని తెలుసుకోవడానికి తమ గ్రామల్లో నాయకులను పంపిస్తున్నారన్నారు. జగనన్న ప్రభుత్వం హయంలో అందరికి మేలు కలుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జేడ్పిటీసీ రేగం మత్యలింగం, జిల్లా వాణిజ్యా విభాగం అధ్యక్షుడు ఒంటుబు శామ్యేల్, మండల అధ్యక్షుడు కొండబాబు, జేసీస్ కే.రామకృష్ణా, యువజన విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి నైని సత్తిబాబు, ఎంపిటిసి మజ్జి హరి, స్థానిక సర్పంచ్ కించాయి కృష్ణ, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, వైసిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# జగనన్న సురక్ష కార్యక్రమంలో పాల్గొనండి.... గ్రామస్తులకు వీసం పిలుపు .....పట్టణంలో ర్యాలీ



నక్కపల్లి, జూలై 11, ప్రభాతవార్త

ప్రతిష్టాత్మంగా నక్కపల్లి సచివాలయం పరిధిలో ఈనెల 17న జరిగే జగనన్న సురక్ష కార్యక్రమాన్ని జయప్రదం చేసే విషయంలో గ్రామస్తులు, వార్డు వాలంటీర్లు, సచివాలయం వాలంటీర్లు సహకరించాలని కోరుతూ మంగళవారం పట్టణంలోని ఇంటింటికి ఆహ్వానం అనే కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర పట్టణ మున్సిపల్ అడ్మినిస్ట్రేటివ్ ప్రభుత్వ శాఖ డైరెక్టర్ వీసం రామకృష్ణ స్వాగతం పలికారు. ముందుగా ఈ కార్యక్రమం జయప్రదంపై కార్యదర్శి పివిపి రాజ శేఖర్ ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ నిర్వహించి ఇంటింటికి జగనన్న సురక్ష విశిష్టతను తెలియజేశారు. ప్రభుత్వం అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి ఈ పథకం వర్తిస్తాదని ప్రతి ఒక్కరు ప్రభుత్వ పథకాలను పునః పరిశీలన చేసుకుని ఈ కార్యక్రమంలో లబ్ధి పొందే విధంగా సహకరించాలని కోరారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మీకోసం ఈ కార్యక్రమాన్ని ప్రవేశపెట్టారని రామకృష్ణ తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నేతల జయ రత్నకుమారి, ఎంపీపీ ఏనుగుపల్లి రత్నం, ఉపసర్పంచ్ వీసం రాజు, వార్డు సభ్యులు గొడుగులు బంగార్రాజు, అల్లాడ కొండబాబు, సురేష్, కొల్లాట నానాజీ, ఎల్లేటి సత్యనారాయణ, కర్రీ బాబ్జి, ముద్ద శ్రీను తోపాటు ఉపమాక మాజీ సర్పంచ్ మనబాల తాతారావు, వైకాపా నాయకులు కోమర్తి బాబురావు, సచివాలయ నిర్వాహకులు కుమార స్వామి, వాలంటీర్లు ఉన్నారు.

# బాలుడు మృతి



నక్కపల్లి, జూలై 11, ప్రభాతవార్త

ప్రమాదవశాత్తు రైలు బ్రిడ్జి గోడ తగిలి ఒక బాలుడు మృతి చెందిన సంఘటన మండలంలోని గుడిచర్ల కొత్తూరు బ్రిడ్జి వద్ద చోటుచేసుకుంది..! ఎస్సై శిరీష అందించిన వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని సిహెచ్చి అగ్రహారం చెందిన కిరణ్ (16) సోమవారం సాయంత్రం ఎలక్ట్రికల్ సామాన్లతో కలిగిన వ్యాన్‌లో వేసుకొని మండలంలోని గుడిచర్ల కొత్తూరు నుంచి గుడిచర్ల వైపు వస్తుండగా కొత్తూరు వద్ద ఉన్న బ్రిడ్జికి తల తగలడంతో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. ఆ సమయంలో ఒక్కసారిగా పడిపోయాడు ఆ సమయంలో తలకు, నడుంకి తీవ్ర గాయాలు అయ్యాయి. గాయపడిన బాలుడ్ని నక్కపల్లి ఆసుపత్రికి తరలించగా పరిస్థితి విషమిం చడంతో మృతి చెందాడు. పై విషయాలను తండ్రి రాజారావు ఫిర్యాదులో పేర్కొన్నట్లు చెప్పారు. మంగళవారం ఉదయం తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్ చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

# జగనన్న సురక్ష కార్యక్రమంపై పరిశీలన....



నక్కపల్లి, జూలై 11, ప్రభాతవార్త

ప్రతిష్టాత్మకంగా జరుగుతున్న జగనన్న సురక్ష కార్యక్రమంపై మండలంలోని జానకయ్య పేట, చిన్న దొడ్డు గళ్ళు–1కు సంబంధించి ఎండిఓ దెందుకూరు సీతారామరాజు మంగళ వారం పరిశీలించారు. బుధవారం ఈ రెండు గ్రామాల్లో జగనన్న సురక్ష కార్యక్రమాలు జరగనున్నాయి. అందులో భాగంగా గ్రామస్తుల నుంచి ఎన్ని దరఖాస్తులు వచ్చాయి, ఎన్ని అప్లోడ్ అయ్యాయి, అనేదానిపై కార్యదర్శి పివిపి రాజశేఖర్ తోపాటు జానకయ్య పేట కార్యదర్శులతో చర్చించారు. ఎక్కడ ఇటువంటి లోటుబాట్లు లేకుండా సభ సక్రమంగా జరిగేటట్లు ప్రతి ఒక్కరు కృషి చేయాలని సచివాలయ సిబ్బందికి సూచించారు. ఆయనతో పాటు మండల పరిషత్ అదనపు ఉపాధ్యక్షులు వెలగా ఈశ్వరరావు ఉన్నారు.

# జగనన్న సురక్షతో అందరికీ ప్రయోజనం : జిల్లా పరిషత్ చైర్పర్సన్ జల్లిపల్లి సుభద్ర

ముంచంగిపుట్టు, జూలై 11, ప్రభాతవార్త



ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నెలరోజుల పాటు నిర్వహిస్తున్న జగనన్న సురక్ష కార్యక్రమంతో అందరికీ ప్రయోజనం చేకూరుతుందని ఉమ్మడి విశాఖ జిల్లా పరిషత్ చైర్పర్సన్ జల్లిపల్లి సుభద్ర అన్నారు. ముంచంగిపుట్టు మండలం ఏనుగురాయి పంచాయతీలో మంగళవారం నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమానికి జెడ్పీ చైర్పర్సన్ సుభద్ర ముఖ్య అతిథిగా హాజరై టోకెన్లు జనరేట్ చేసుకున్న వారికి సర్టిఫికెట్లను అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అర్హత ఉండి ప్రభుత్వ సంక్షేమ పథకాలు పొందలేని వారు ఈ కార్యక్రమం వినియోగించుకోవాలని సూచించారు ప్రభుత్వమే మీ ఇంటి ముందుకు వచ్చి 11 రకాల సర్టిఫికెట్లు ఉచితంగా అందిస్తుందన్నారు. ఇదివరకు మండల కార్యాలయాలు చుట్టూ తిరిగినా రాని సర్టిఫికెట్లు నేడు వాలంటీర్లు, గృహసారథులు ఇంటి ముందుకే వచ్చి సర్టిఫికెట్లు అందించడం జరుగుతుందన్నారు. ఇటువంటి కార్యక్రమం ఇదివరకు ఎప్పుడూ ఏ ప్రభుత్వం చేసి ఉండలేదన్నారు. జగనన్న ప్రభుత్వం నిబద్ధతతో పారదర్శకమైన పాలన అందిస్తుందనడానికి ఈ కార్యక్రమాలు సాక్ష్యమన్నారు. అందుకే ప్రజలంతా పున:రాలోచించి ఉత్తమ పాలన అందిస్తున్న జగన్మోహన్ రెడ్డి మరోసారి ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ అరిసెల సీతమ్మ, వైస్ ఎంపీపీ భాగ్యవతి, వైఎస్ఆర్సిపి నాయకులు బాలరాజు, బంగారమెట్ట సర్పంచ్ రత్నాలమ్మ, బంగారుమెట్ట ఎంపీటీసీ కొండమ్మ, జెర్రెల సర్పంచ్ భాగ్యవతి, పనసపుట్టు సర్పంచ్ తిరుపతిరావు, జర్జుల సర్పంచు పద్మా రెడ్డి, బూచిపుట్టి సర్పంచ్ నాగేశ్వరరావు, వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు అరబీరు జగబంధు, మండల కన్వీనర్ కొండలరావు, నాయకులు రామకృష్ణ, రాంప్రసాద్, సన్యాసిరావు, దామోదరం, జయదేవ్, తదితరులు పాల్గొన్నారు.

# అమ్మ అంగన్వాడి టీచర్... కూతురు జిల్లా పరిషత్ చైర్పర్సన్...

## అమ్మ అంగన్వాడి సెంటర్‌లో కూతురు ఆకస్మిక తనిఖీలు

ముంచంగిపుట్టు, జూలై 11, ప్రభాతవార్త



అమ్మ అంగనవాడీ టీచర్. ..ఆమె కుమార్తె మాత్రం జిల్లా ప్రథమ పౌరురాలైన జెడ్పీ చైర్‌పర్సన్.... ఇదేదో సినిమాలో డైలాగ్ కాదు. నిజ జీవితంలో మాటే....అదే అమ్మ అప్పుడు అంగన్వాడీ టీచరే.. ఇప్పుడూ అంగన్వాడీ టీచర్... అమ్మ పనిచేస్తున్న అంగన్వాడీలో ఓనమాల దిద్దిన ఆ చిన్నారే.... నేడు జిల్లా పరిషత్ చైర్పర్సన్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. కానీ ఆ చైర్పర్సన్ అమ్మ ఇప్పటికీ అంగన్వాడీ టీచర్‌గానే సేవలందిస్తున్నారు. అక్షరాలు నేర్చుకున్న అంగనవాడికి జిల్లా పరిషత్ చైర్పర్సన్ హొదాలో మంగళవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించడం విశేషం. ఇదంతా ఉమ్మడి విశాఖ జిల్లా పరిషత్ చైర్ పర్సన్ జల్లిపల్లి సుభద్ర గురించి అరబీరు చంద్రకళ ముంచంగిపుట్టు మండలం బరడా పంచాయతీ వాంద్రంగుల అంగన్వాడీలో టీచర్‌గా సేవలందిస్తున్నారు. ప్రస్తుతం జిల్లా పరిషత్ చైర్పర్సన్‌గా పదవి బాధ్యతలు నిర్వహిస్తున్న జల్లిపల్లి సుభద్ర అరబీరు చంద్రకళ కుమార్తె చిన్నప్పటి నుంచి అమ్మ ఒడిలోనే ఉండి అదే అంగన్వాడీలో ఓనమాలు నేర్చుకున్న సుభద్ర గత స్థానిక ఎన్నికల్లో జెడ్పిటిసిగా పోటీ చేసి విజయం సాధించారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి చల్లని దీవెనల వల్ల జిల్లా పరిషత్ చైర్పర్సన్‌గా పదవిని అలంకరించారు. ఈరోజు బరడా గ్రామంలో పర్యటన సందర్భంగా సుభద్ర అమ్మ అంగన్వాడీ టీచర్ గా సేవాలందిస్తున్న కేంద్రంలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు.

# మాకిరెడ్డి దేముడు సేవలు సూర్పిదాయకం

## సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి కామ్రేడ్ జెవి.సత్యనారాయణమూర్తి



నర్సీపట్నం, జూలై 11, ప్రభాతవార్త

సిపిఐ సీనియర్ నాయకులు కామ్రేడ్ మాకిరెడ్డి దేముడు సేవలు స్ఫూర్తిదాయకమని సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి కామ్రేడ్ జెవి. సత్యనారాయణ మూర్తి అన్నారు. మంగళవారం రైతు సంఘం రాష్ట్ర నాయకులు కామ్రేడ్ రావు జగ్గారావు అధ్యక్షతన నర్సీపట్నం శ్రీ కృష్ణా ప్యాలెస్‌లో మాకిరెడ్డి దేముడు సన్మాన సభ నిర్వహించారు. ఈ సన్మాన సభలో ముఖ్య అతిథిగా హాజరైన సత్యనారాయణమూర్తి మాట్లాడుతూ ఉమ్మడి విశాఖ జిల్లా పలు ప్రాంతాలలో భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐగా నాటి నుండి ఉద్యమ స్ఫూర్తిని పొంది వర్గ రహిత సమాజ స్థాపనకై పోరు బాటను ఎంచుకున్న హిదు స్వభావి కామ్రేడ్ మాకిరెడ్డి దేముడు అన్నారు. నిరంతరం ప్రజలతో మమేకమై ప్రజా సమస్యలపై సుమారు 52 సంవత్సరాల నుండి సుధీర్ఘంగా పోరాటాలు చేశారు. ఆయన వయసు 92 సంవత్సరాలు అయినా కమ్యూనిస్టు పార్టీ సిద్ధాంతాలు. సోషలిస్టు సమాజం కోసం అంకితమైన భావనతో నేటికీ కొనసాగుతూనే ఉన్నారన్నారు. అనకాపల్లి జిల్లా సిపిఐ జిల్లా సమితి, ప్రజా సంఘాలులు. నాయకులు, సీనియర్ జర్నలిస్టుల సత్యనారాయణ, రాము సిఎస్ఐ ఉమ్మడి విశాఖ జిల్లా కార్యదర్శిలు బాలేపల్లి వెంకటరమణ, ఎమ్.పైడిరాజు, పొట్టిక సత్యనారాయణ మాట్లాడుతూ ప్రస్తుత అనకాపల్లి జిల్లా నర్సీపట్నం మండలం గబ్బాడ గ్రామ పంచాయతీ మూడు దశాబ్దాల పాటు ఏకగ్రీవంగా ఎన్నికై ప్రధమ పౌరుడిగా ఎన్నో సేవలు అందించి భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐతో పోరాటాలు చేసిన కామ్రేడ్ మాకిరెడ్డి దేముడు ఉ ద్యమ స్ఫూర్తితో పని చేయాలని ఘనంగా సన్మానం చేసి వక్తలు. కొనియాడారు. ఉమ్మడి విశాఖ జిల్లా సీపీఐ కార్యవర్గ సమితి సభ్యులు ప్రజాసంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పార్వతీపురం మన్యం
విజయనగరం
వార్త
25 Glorious years

## జగనన్న సురక్ష ప్రజలకు రక్ష : ఎమ్మెల్యే కడుబండి

శృంగవరపుకోట, జూలై 11 ప్రభాతవార్త



ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ ప్రవేశపెట్టిన జగనన్న సురక్ష పథకం ప్రజలకు రక్షణ కవచంగా మారిందని ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు తెలిపారు. మంగళవారం మండలంలోని సంతగైరమ్మపేట, పోతనాపల్లిలో జగనన్న సురక్ష పథకం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కడుబండి పాల్గొని ప్రసంగించారు. సురక్షా పథకం కింద ప్రజలకు 11 సేవలను జనన ధృవీకరణ, ఇన్‌కం, కులధృవీకరణ, మరణ ధృవీకరణ తదితర పత్రాలను అందిస్తున్నామని ఆయన తెలిపారు. ఒకనాడు ఈ పత్రాలను పొందాలంటే మండలం కార్యాలయాలు చుట్టూ తిరగాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఇప్పుడు గ్రామ సచివాలయానికి నేరుగా మండల అధికారులు వచ్చి ప్రజల వద్దకే పరిపాలన అందజేస్తున్నారని ఆయన తెలిపారు. జగనన్న సురక్ష పథకాన్ని ప్రతీ ఒక్కరూ వినియోగించుకుని ప్రభుత్వ సేవలను సద్వినియోగం చేసుకవోఅలని ఆయన తెలిపారు. సీఎం జగన్‌కు ప్రజల మద్దతు ఎప్పుడూ ఉంటుందని రానున్న ఎన్నికల్లో వైసీపీ మళ్లీ అధికారంలోకి రావడం ఖాయమని ఎమ్మెల్యే కడుబండి తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర డైరెక్టర్ వాకాడ రాంబాబు, వైస్‌ఎంపిపి వి.వెంకటరమణ, జెపిఎస్ మండల ఇన్‌ఛార్జి వాకాడ సతీష్, సంతగైరమ్మపేట సర్పంచ్ జి.కళావతి, కృష్ణాపురం, సర్పంచ్ యామినిదేవి, ఎంపిటిసి కె.శ్రీదేవి, వైసిపి నాయకులు కొట్టాం చంద్రరావు, వెంకటరావు, వి.బంగారునాయుడు, సచివాలయం కన్వీనర్లు, గృహ సారథులు, సచివాలయ సిబ్బంది, సంబంధిత అధికారులు, వాలంటీర్లు పాల్గొన్నారు.

## సీసీ కెమెరాల ఏర్పాటు

బలిజిపేట, జూలై 11 ప్రభాతవార్త



పార్వతీపురం ఎస్పీ సునీల్ ఆదేశాల మేరకు పార్వతీపురం రూరల్ సి.ఐ స్వామినాయుడు పర్యవేక్షణలో బలిజిపేటలో దొంగతనాలు, బైకు యాక్సిడెంట్ నియంత్రించే పనిలో భాగంగా బలిజిపేటలో ఉన్న గ్రామ పెద్దలతో మాట్లాడుతూ గ్రామ పెద్దలు స్వచ్ఛందంగా ముందుకు రావడంతో నాలుగు సీసీ కెమెరాలు తుమరాడ జంక్షన్, సంతాట జంక్షన్ వద్ద ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బలిజిపేట ఎస్.ఐ ప్రశాంత్‌కుమార్ కూడా పాల్గొన్నారు.

## జగనన్న సురక్ష కార్యక్రమంలో ఎమ్మెల్యే

రామభద్రపురం, జూలై 11 ప్రభాతవార్త



ప్రభుత్వం నెలరోజుల పాటు నిర్వహిస్తున్న జగనన్న సురక్ష శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని స్థానిక ఎమ్మెల్యే శంబంగి చిన అప్పలనాయుడు అన్నారు. రామభద్రపురం మండలం జన్నివలస గ్రామ సచివాలయ పరిధిలో శనివారం నిర్వమించిన జగనన్న సురక్ష శిబిరాలు ఏర్పాటు చేసి 11 రకాల ధృవపత్రాలు ఉచితంగా మంజూరు చేస్తుందన్నారు. సచివాలయ పరిధిలో ప్రజలు అభ్యర్థించిన 429 సర్వీసులకు గాను 321 మందికి ధృవపత్రాలు మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు. అనంతరం ఆయన చేతులు మీదుగా లబ్దిదారులకు ఆయా ధృవపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి చొక్కాపు లక్ష్మణరావు, సర్పంచ్ సారంగదొర, బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ రాయలు, జెసిఎస్ కన్వీనర్ చింతల సింహాచలం, ఎంపిడిఒ రమామని, ఉప తహశీల్దార్ సుబ్బారావు, పిఎసిఎస్ అధ్యక్షులు పత్తిగుళ్ల సత్యనారాయణ, వైసీపి నాయకులు చంద్రశేఖర్, ఏకనాథ్, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

శృంగవరపుకోట, జూలై 11 ప్రభాతవార్త



;సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్సీ రఘురాజు సతీమణి వైస్‌ఎంపిపి ఇందుకూరి సుధారాజు తెలిపారు. మంగళవారం మండలంలోని పోతనాపల్లి, సంతగైరమ్మపేట గ్రామాల్లో నిర్వమించిన జగనన్న సురక్ష పథకం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వైస్ ఎంపిపి సుధారాజు మాట్లాడుతూ రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలకు సమానంగా ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ అనేక సంక్షేమ పథకాలను అందిస్తున్నారని తెలిపారు. ముఖ్యమంత్రి జగన్ నిత్యం ప్రజా సేవకే అంకితమయ్యారని అలాంటి సీఎంను మనం ఎన్నడూ చూడలేదని ఆమె కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి సోమేశ్వరరావు, ఎంపిడిఒ శేషుబాబు, సర్పంచ్ జి.కళావతి, ఎంపిటిసి బోదల దేముడు, సచివాలయ కన్వీనర్లు, సిబ్బంది వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## సురక్షతో ప్రజల ముంగిటకే ప్రభుత్వం

గరివిడి, జూలై 11 ప్రభాతవార్త



జగనన్న సురక్ష కార్యక్రమం ప్రజలకు వరంలా నిలుస్తుందని ఎంపిపి ప్రతినిధి మీసాల విశ్వేశ్వరరావు, జడ్పీటీసీ సభ్యుడు వాకాడ శ్రీనివాస రావు అన్నారు. ప్రజా అవసరాలు తీర్చడంలో జగనన్న ప్రభుత్వం ముందుంటుందన్నారు. మండలంలోని దేవాడ గ్రామంలో జగనన్న సురక్ష కార్యక్రమం జరిగింది. 11 రకాల ప్రభుత్వ ధృవపత్రాలు పంపిణీ చేపట్టారు. సురక్షతో ప్రజల ముంగిటకే ధృవ పత్రాలు పొందే సౌకర్యం, సౌలభ్యం పొందే పరిస్థితి ఏర్పడటం ఒక్క వైఎస్సార్ ప్రభుత్వానికే సాధ్యమని, వాకాడ అన్నారు. పేదల ప్రభుత్వం, ప్రజావసరాలు తీర్చే సర్కార్ జగనన్న ప్రభుత్వమేనని వారు పేర్కొన్నారు. 99 శాతం హామీలు అమలు చేసి పేదలకు అక్కున చేర్చుకున్న జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వానికి ప్రతి ఒక్కరూ అండగా ఉండాలని జగన్మోహన్‌రెడ్డికి ఆశీర్వదించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో తొలుత ఎంపిడిఓ గొర్లె బాస్కరరావు, తహశీల్దార్ టి.గోవింద్, సురక్ష కార్యక్రమం ప్రాధాన్యత ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో దేవాడ సర్పంచ్ కె. రమణమ్మ, ఎంపిటిసి తోట లక్ష్మి, ఎ.ఎం.సి డైరెక్టర్ బూర్జ రావు, మాజీ ఎంపిపి కోటిశ్రీ కృష్ణం నాయుడు, మాజీ సెర్పు డైరెక్టర్ వలిరెడ్డి లక్ష్మణ, వైస్ ఎంపిపి 2 జి.వి శ్రీరాములునాయుడు తదితరులు పాల్గొన్నారు. గ్రామంలో ఉన్న సమస్యలు అడిగి తెలుసుకున్న పాలకులు సమస్యలు పరిష్కారానికి చర్యలు చేపడతామన్నారు. ప్రజల ముంగిటకే ప్రభుత్వ సేవల అందించటం సౌలభ్యం సురక్షతో సాధ్యమవుతుందన్నారు.

## మానసాదేవిని దర్శించుకున్న సందీప్

గరివిడి, జూలై 11 ప్రభాతవార్త



శ్రీ మానసాదేవి నాగశక్తి అమ్మవారిని ఉత్తరాంధ్ర వై.ఎస్.ఆర్ సి.పి యూత్ కన్వీనర్ ముత్తంశెట్టి వెంకట శివ సాయి సందీప్ దర్శించుకున్నారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ సాంప్రదాయాలు ప్రకారం వేదపండితులు స్వాగతం పలికి వేదాశీర్వచనాలు అందించారు. అమ్మవారి తీర్థప్రసాదాలు అందించిన వేద పండితులు మానసాదేవి చిత్రపటాన్ని బహూకరించారు. అమ్మవారు చిత్రపటాన్ని బహూకరించారు. అమ్మవారు ఆశీస్సులు ఉత్తరాంధ్ర ప్రజలపై ఉండాలని సందీప్ కోరారు. ప్రజలు ఆరోగ్య, సంతోషాలతో ఉండాలని అమ్మవారిని కోరినట్లు ఎం.వి.ఎస్.ఎస్.సందీప్ తెలిపారు. అమ్మవారిని దర్శించుకున్న సందీప్‌తో పాటు అవంతీస్ సెయింట్ థెరిస్సా ఇంజనీరింగ్ కళాశాల పరిపాలనాధికారి జి.అనిల్‌కుమార్, సర్పంచ్ సారిక మోహన తదితరులు ఉన్నారు.

## ఎంఎల్ఎస్ పాయింట్‌ను సందర్శించిన ఆహార కమిషన్ సభ్యుడు

చీపురుపల్లి, జూలై 11 ప్రభాతవార్త



రాష్ట్ర ఆహార కమిషన్ సభ్యుడు బి.కాంతారావు చీపురుపల్లి సివిల్ సప్లయి ఎంఎల్ఎస్ పాయింట్‌ను మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆహార ధాన్యాల లభ్యత నాణ్యతను పర్యవేక్షించి, స్టాక్ వివరాలతో కూడినటువంటి బోర్డు విధిగా ఉండాలని గోడౌన్ ఇన్‌చార్జికు పలు సూచనలతో కూడిన హెచ్చరికలు జారీ చేశారు. అదేవిధంగా జి.అగ్రహారం వద్ద గల ఎండియు వెహికల్‌లో రెండు రైస్ బ్యాగులు, పంచదార ప్యాకెట్ల విషయంలో వివరాలకు తగ్గ లభ్యత లేని కారణంగా కేసు నమోదుకు ఆదేశించారు. కర్లాం వద్ద గల రేషన్ డిపోలో స్టాక్ వివరాలను తగ్గ లభ్యత ఆ బ్యాగులు లేని కారణంగా కేసు నమోదు నమోదు చేయాలని చెప్పారు. తదనంతరం రేషన్ డిపో అర్ధాంతరంగా మూసివేయడం కారణంగా సదరు డీలర్ మెమో జారీ చేయవలసిందని డిటిసి సూచించారు. చీపురుపల్లి గల జిల్లా పరిషత్ ప్రాథమిక పాఠశాల మధ్యాహ్నం భోజన ఆహార పథకానికి సంబంధించి పర్యవేక్షించిలో భాగంగా ఆహార నాణ్యతను పరిశీలించి స్టోర్ రికార్డులు సంబంధించి 400 గుడ్లు అదనంగా ఉండటం మూలాన సదరు పాఠశాల ఇన్‌ఛార్జి మెమో జారీ చేయాల్సిందిగా విద్యాశాఖ ఎంఈఓకి ఆదేశించారు.

## యాంత్రీకరణ ద్వారానే వరిసాగు లాభదాయకం

**డాక్టర్ రెడ్డీస్ ఫౌండేషన్ ఏరియా మేనేజర్ దేవుడుబాబు**

నెల్లిమర్ల, జూలై 11 ప్రభాతవార్త



యాంత్రీకరణ ద్వారా వరి సాగు చేయడం వల్ల రైతులకు ఎంతో లాభం చేకూరుతుందని డాక్టర్ రెడ్డీస్ ఫౌండేషన్ ఏరియా మేనేజర్ దేవుడుబాబు అన్నారు. మండలంలోని మొయిద గ్రామంలో డాక్టర్ రెడ్డీస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సీడ్ డ్రిల్ ద్వారా వరి సాగు నిర్వహించారు. దీనివల్ల రైతులకు సుమారు ఎకరాకు పది వేలు వరకు ఆదా అవుతుందని అన్నారు. డ్రమ్ సీడింగ్ పద్ధతిని ఫౌండేషన్ ద్వారా రైతులకు అందిస్తున్న సేవలను వివరించారు. ఈ కార్యక్రమంలో పలువురు రైతులు పాల్గొని శిక్షణ కార్యక్రమాన్ని అవగాహన చేసుకున్నారు. కార్యక్రమంలో మండల సమన్వయకర్త శ్రీనివాసరావు ,రైతులు పాల్గొన్నారు.

## వైసిపి నాయకుల మాటలకు మరోసారి మోసపోకండి

**టిడిపి నియోజక వర్గ ఇన్‌చార్జ్ కర్రోతు బంగార్రాజు**

**నెల్లిమర్ల నుంచి జరజాపుపేటకు భారీ సంఘీభావ పాదయాత్ర**

నెల్లిమర్ల, జూలై 11 ప్రభాతవార్త



వైసిపి నాయకుల మాయ మాటలు నమ్మి మరో సారి ప్రజలు మోసపోవద్దని టిడిపి రాష్ట్ర కార్యదర్శి, నియోజక వర్గ ఇన్‌చార్ జ కర్రోతు బంగార్రాజు పిలుపునిచ్చారు. టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువగళం పాదయాత్ర 2000 కిలో మీటర్లకు చేరుకున్న సందర్భాన్ని పురస్కరించుకుని నియోజక వర్గ కేంద్రం నెల్లిమర్లలో ఇన్‌చార్జ్ బంగార్రాజు, పార్టీ సీనియర్ నాయకుడు సువ్వాడ రవిశేఖర్ ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక మొయిద జంక్షన్ నుంచి జరజాపుపేట వరకు నియోజక వర్గస్థాయి భారీ సంఘీభావ పాదయాత్ర జరిగింది. పాదయాత్రకు ముందు స్థానిక మొయిద జంక్షన్‌లో ఉన్న ఎన్‌టిఆర్ నిలువెత్తు విగ్రహానికి పార్టీ నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ పాదయాత్ర తామస్‌పేట, వాటర్‌వర్క్స్, లక్ష్మీదేవి పేట ప్రాంతాల మీదుగా జరజాపుపేటకు చేరింది. జరజాపుపేట మెయిన్‌రోడ్డులో పాదయాత్ర పూర్తయిన అనంతరం జరజాపుపేటలో పార్టీ సీనియర్ నాయకుడు సువ్వాడ రవిశేఖర్ అధ్యక్షతన జరిగిన సభలో కర్రోతు బంగార్రాజు ప్రసంగించారు. లోకేష్ చేపట్టిన పాదయాత్ర కు అడుగడుగునా ప్రజలు భారీ స్థాయిలో నీరాజనాలు పలుకుతున్నారని అన్నారు. వైసిపి హయాంలో పలు వ్యవస్థలు కుప్పకూలిపోయి ప్రజలు అల్లాడిపోతున్న ప్రస్తుత పరిస్థితిల్లో వైసిపి ప్రభుత్వంపై ప్రజలు వ్యతిరేకతతో ఉన్నారని అన్నారు. గత ఎన్నికల్లో ఒక్క సారి అవకాశం ఇవ్వండంటూ జగన్మోహనరెడ్డి ప్రజలను భ్రమ పెట్టి అధికారం అందుకున్నారని, ఇప్పుడు ప్రజలు ఆయన మాటలను మరో సారి నమ్మే పరిస్థితిలో లేరని అన్నారు. రానున న్న ఎన్నికల్లో టిడిపి ని గెలిపిస్తే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, కుటుంబంలో ఉన్న పిల్లలందరికీ అమ్మఒడి, ఏడాది మూడు గ్యాస్ బండలు అందజేయనున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకుడు సువ్వాడ రవిశేఖర్‌తో పాటు పార్టీ జిల్లా మాజీ అద్యక్షుడు మహంతి చిన్నంనాయుడు, పార్టీ మండల కమిటి అధ్యక్షుడు కడగల ఆనంద్‌కుమార్, జిల్లా మహిళా అధ్యక్షురాలు సువ్వాడ వనజాక్షి, డెంకాడ మాజీ ఎంపిపి కంది చంద్రశేఖరరావు, మాజీ జెడ్‌పిటిసి పతివాడ అప్పలనారాయణ, సీనియర్ నాయకుడు పతివాడ తమ్మినాయుడు, డెంకాడ, పూసపాటిరేగ, భోగాపురం మండల కమిటిల అధ్యక్షులు పల్లె భాస్కరరావు, మహంతి శంకరరావు, కర్రోతు సత్యనారాయణ, జిల్లా అధికార ప్రతినిధి గేదెల రాజారావు, జిల్లా కార్యదర్శి లెంక అప్పలనాయుడు, జిల్లా ఉపాధ్యక్షుడు ఆకిరి ప్రసాదరావు, నగర పంచాయితీ కమిటి అధ్యక్షురాలు బయిరెడ్డి లీలావతి, ప్రధాన కార్యదర్శి అవనాపు సత్యనారాయణ, యువనాయకుడు అట్టా శ్రీధర్ (బుజ్జి), జిల్లా పద్మశాలి చైర్మన్ వానపల్లి వీరభద్రరావు, తూర్పు కాపు చైర్మన్ చింతపల్లి వెంకటరమణ, రెడ్డి వేణు, పాణి రాజు, ఇజ్జురోతు ఈశ్వరరావు, జిల్లా మహిళా అధికార ప్రతినిధి కింతాడ కళావతి, కోట్ల సునీత, పోతల రాజప్పన్న, నల ్లం శ్రీనివాసరావు, బొంతు వెంకటరమణ, తాడ్డి సత్యనారాయణ, దన్నాన రామ్మూర్తి, భోగాపురం మండల నాయకులు నీలాపు అప్పలరామిరెడ్డి, సరగడ తోగుల్‌రెడ్డి, పిడుగు తోటారావు, తాతారావు తదితరులు పాల్గొన్నారు.

## వైసిపితోనే సంక్షేమ పాలన సాధ్యం

**ఎంఎల్ఏ బడ్డుకొండ, కొండవెలగాడలో గడప గడపకు మన ప్రభుత్వం**

నెల్లిమర్ల, జూలై 11 ప్రభాతవార్త



వైసిపి తోనే రాష్ట్రంలో సంక్షేమ పాలన సాధ్యమని ఎంఎల్ఏ బడ్డుకొండ అప్పలనాయుడు అన్నారు. మండలంలోని కొండవెలగాడలో మంగళవారం గడప గడపకు మన ప్రభుత్వంతో పాటు జగనన్న సురక్ష కార్యక్రమాలు నిర్వహించారు. ఇందులో భాగంగా ఎంఎల్ఏ బడ్డుకొండ, ఎంఎల్సి డాక్టర్ సురేష్‌బాబు , ఎంపీపీ అంబల్ల సుధారాణి, జెడ్‌పిటిసి గదల సన్యాసినాయుడు, పార్టీ నాయకులు ఇంటింటికి వెళ్లి వారికి అందుతున్న సంక్షేమ పథకాలు, ఆర్థిక సదుపాయాలు గురించి వివరించారు. రాబోయే ఎన్నికల్లో తిరిగి వైసిపి అదికారంలోనికి వచ్చే విధంగా తోడ్పాడు నందించాలని సూచించారు. ఈ సందర్భంగా గ్రామంలో జరిగిన బహిరంగ సభలో ఎంఎల్ఏ బడ్డుకొండ అప్పలనాయుడు మాట్లాడుతూ గతంలో ఏ ముఖ్యమంత్రి ఈ తరహా సంక్షేమ కార్యక్రమాలను అమలు చేయలేదని అన్నారు. ఎన్నికలకు ముందు పాదయాత్రలో ఇచ్చినహామీలను శత శాతం అమలుచేసిన ఘనత సిఎంజగన్‌మోహనరెడ్డిదేనని అన్నారు. మళ్లీ సిఎంగా జగనన్న వస్తే మరిన్ని పథకాలతో పాటు సంక్షేమ పాలన అందించడం జరుగుతుందని అన్నారు. ప్రతి కుటుంబానికి ఏటా లక్షలో ్ల ఆర్థిక పరమైన సదుపాయాలు అందుతున్నాయని, ఈ విషయాన్ని గుర్తుంచుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నూతనంగా మంజూరు చేసిన సర్టిపికేట్‌లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఎల ఎ బడ్డుకొండ, ఎంఎల్సి డాక్టర్ సురేష్‌బాబు, పరిశీలకుడు అందవరపు సూరిబాబు, ఎంపీపీ అంబల్ల సుధారాణి, దక్షిణ మధ్య రైల్వే సలహా మండలి సభ్యుడు అంబళ్ల శ్రీరాములనాయుడు, జెడ్‌పిటిసి గదల సన్యాసినాయుడు, డిసిసిబి వైస్ చైర్మన్ చనమల్లు వెంకటరమణ, వైస్ ఎంపీపీలు పతివాడ సత్యనారాయణ, సారికి వైకుంఠంనాయుడు, మండల వ్యవసాయ సలహా మండలి చైర్మన్ జమ్ము అప్పలనాయుడు, రాష్ట్ర టూరిజం కార్పొరేషన్ డైరెక్టర్ రేగాన శ్రీనివాసరావు, నాగవంశం కార్పొరేషన్ డైరెక్టర్ మద్దిల వాసు, కొండవెలగాడ పిఎసిఎస్ చైర్మన్ కోట్ల పైడినాయుడు, మాజీ చైర్మన్ గిరిబాబు, నగరపంచాయితీ కమిటి అధ్యక్షుడు చిక్కాల సాంబశివరావు, వైస్‌చైర్మన్‌లు సముద్రపు రామారావు, కారుకొండ వెంకటకృష్ణారవు, రాష్ట్ర ఆర్‌అండ్ బి కార్పొరేషన్ డైరెక్టర్ నౌపడ శ్రీనివాసరావు, పార్టీ నాయకులు సంగంరెడ్డి జగన్నాథం, కర్రోతు వెంకటరమణ, వాళ్లె అప్పలనాయుడు, బెల్లాన రామారావు, మక్కువ ఎంకటరమణ, ఎంపీడీఓ జి.గిరిబాల, తహసీల్దార్ కెవి రమణరాజు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## వాలంటీర్ల సేవలు కనిపించడం లేదా

కురుపాం, జూలై 11 ప్రభాతవార్త




జనసేన అధినేత పవన్ కల్యాణ్ వ్యాఖ్యలపై పార్వతీపురం మన్యం జిల్లా, కురుపాంలో వాలంటీర్లు భగ్గుమన్నారు. మంగళవారం కురుపాంలో వాలంటీరేలు దర్నా నిర్వహించారు. తాము అందిస్తున్న ప్రజాసేవలు కనిపించకపోవడం లేదా అంటూ మండిపడ్డారు. ప్రభుత్వ పథకాలు క్షేత్రస్థాయిలో ప్రజలందరికీ అందించాలని ఉద్దేశంతో ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి దేశంలో ఎక్కడా లేని విధంగా అందుబాటులోకి తెచ్చిన వాలంటీర్ వ్యవస్థపై విషం చిమ్మడాన్ని తప్పుబట్టారు. కరోనా వంటి విపత్కర సమయంలో ఇంటింటికి వెళ్లి సేవలందించిన వాలంటీర్లు నీకు కనిపించలేదా అంటూ ధ్వజమెత్తారు. దురుద్దేశ పూర్వకంగా దుష్ప్రచారం చేయడం తగదని, తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. ఇంటింటా సర్వేచేసి మహిళలు సమాచారాన్ని అసాంఘిక శక్తులకు వాలంటీర్లు అందజేస్తున్నారన్న పవన్ వ్యాఖ్యానాలపై వాలంటీర్లు కురుపాంలో సచివాలయం నుంచి బస్టాండ్ వరకు ర్యాలీ చేపట్టారు. అనంతరం మానవహారం చేపట్టారు. పవన్ కల్యాణ్ డౌన్ డౌన్ వాలంటీర్లకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. పవన్ కల్యాణ్ చిత్రపటాలను దగ్ధం చేశారు.

## జగనన్న సురక్ష కార్యక్రమంలో పత్రాల పంపిణీ

దత్తిరాజేరు, జూలై 11 ప్రభాతవార్త



జగనన్న సురక్ష కార్యక్రమంలో అర్హులైన ప్రతి ఒక్కరికి దృవపత్రాలు పంపిణీ చేయడం జరుగుతుందని ఎంపిపి సింహాద్రి అప్పలనాయుడు, జడ్పీటీసీ రౌతు రాజేశ్వరి అన్నారు. పెదమానాపురం, మరడాం, సచివాలయం వద్ద జగనన్న సురక్ష కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. లబ్దిదారులకు, కులదృవీకరణ పత్రాలు ఆదాయ, పత్రాలు ఫ్యామిలీ మెంబర్స్ ఇంటిగ్రేటెడ్ పత్రాలను 11 రకాల సేవలను దృవపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర ్భంగా ఎంపిపి మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఏ దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా మన రాష్ట్రంలో నాలుగేళ్ళ ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టి అర్హులైన, ప్రతి ఒక్కరికి కులమతాల పార్టీలకతీతంగా అర్హత ప్రామాణికంగా ప్రతి లబ్దిదారులకి ద్వార వాలంటరీ ద్వారా అందించిన ఏకైక ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిని గర్వంగా చెప్పోకోవచ్చన్నారు. ఇంకా అర్హులు ఎవరైనా మిగిలి ఉంటే వారికి కూడా జగనన్న సంక్షేమ కార్యక్రమంలో అందించడం జరుగుతుందన్నారు. రానున్న ఎన్నికల్లో వైఎస్సా ర్ ప్రభుత్వాని ్న ముఖ్యమంత్రి జగన్‌ని గెలిపించాలని ప్రజలను కోరారు. ఏ ప్రభుత్వ చేయని పనులను వైఎస్సా ర్ పార్టీ జగన్మోహన్‌రెడ్డి చేశారని ప్రజలు ఎవరు మంచి నాయకుడు ఎవరు చెడ్డవారు ఆలోచన చేసి మళ్ళీ అదికారంలోకి వైఎస్సా ర్ పార్టీని తీసుకురావాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో వైఎస్ ఎంపిపిలు, బమ్మిడి అప్పలనాయుడు, మిత్తిరెడ్డి రమేస్ నాయుడు, మాజీ జడ్పీటీసీ మంత్రి అప్పలనాయుడు, జెసిఎస్ కన్వీనర్ మహదేవ్, ఫణీంద్ర, ఎఎంసి వైస్ చైర్మన్ మండల శ్రీనివాసరావు, సర్పంచ్‌లు పోతల రామలక్ష్మి, గొటివాడ దాస్, ఎంపిడిఒ సుబ్రహ్మణ్యం, తహశీల్దార్ గురుమూర్తి, వైఎస్సా ర్ పార్టీ నాయకులు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## జనాభా నియంత్రణకు చర్యలు తీసుకోవాలి

పార్వతీపురం, జూలై 11 ప్రభాతవార్త



జనాభా పెరుగుదలతో పేదరికం పెరుగుతుందని, జనాభా నియంత్రణకు చర్యలు తీసుకోవాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి బగాది జగన్నాథరావు తెలిపారు. ప్రపంచ జనాభా దినోత్స వం సందర ్భంగా పట్టణంలో ర్యాలీ నిర్వహించిన అనంతరం స్థానిక ఎస్.జి.ఒ సమావేశమందిరంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ప్రపంచ జనాభా దినోత్స వం సందర్భంగా వ్యాసరచనలో గెలుపొందిన విద్యార్థులకు, చక్కని పనితీరు కనబరిచిన డాక్టర్లకు, సిబ్బందికి ప్రశంసా పత్రాలు, బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖాదికారి మాట్లాడుతూ దేశంలో జనాభాను నియంత్రణ చేయాల్సి న అవసరం ఉందన్నారు. జనాభా పెరిగితే పేదరికం పెరుగుతుందని, ప్రజలందరికీ కనీస అవసరాలు తీర్చుటకు అభివృద్ధికి కేటాయించాల్సి న నిధులను సంక్షేమ పథకాలకు ఖర్చు చేయటం వల్ల ఆర్థికాభివృద్ధి కుంటుపడుతుందని తెలిపారు. స్వాతంత్ర్యం వచ్చేనాటికి సంక్షేమ పథకాలకు ఖర్చు చేయడం వల్ల ఆర్థికాభివృద్ధి కుంటుపడుతుందని తెలిపారు. స్వాతంత్ర్యం వచ్చేనాటికి దేశ జనాభా 33 కోట్ల కాగా నేడు 142 కోట్లుకు చేరుకుని ప్రపంచంలో అత్యధిక జనాభాగల దేశంగా మారిందన్నారు. జనాభా పెరుగుదల దేశ సగటు 2 కాగా మనరాష్ట్రంలో చేపట్టిన నిరోధక చర్యలతో 1.7గా నమోదైందన్నారు. జనాభా పెరుగుదలతో నష్టాలతో పాటు లాభాలు కడా ఉన్నాయని, నేడు ప్రపంచంలోనే అత్యదిక యువత, మానవ వనరులు కలిగిన దేశం మనదేనన్నారు. అయినప్పటికీ జనాభా పెరిగితే జీవన ప్రమానాలు మెరుగుపరచాలని, భూమి జనాభా నిష్పత్తిలో చూచుకుంటే మితిమీరిన జనాభాకు విద్య వైద్య సౌకర్యాలు రలి ్పంచుటకు ఎక్కువ వనరులు అవసరమవుతాయని వాటిని సమకూర్చటం ప్రభుత్వాలకు కష్టంగా ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో ప్రాగాం ఆఫీసర్ దవళ బాస్కరరావు, డాక్టర్ విజయమోహన్, డాక్టర్ వినోద్ జనాభా పెరుగుదలతో వచ్చే విపత్తులపై నివారణ చర్యలపై ప్రసంగించారు. స్వాతంత్ర్య అమృత మహోత్స వం సందర్భంగా కుటుంబ సంతోషం, శ్రేయస్సు అనే అంశంపై నిర్వహించిన వ్యాసరచన పోటీలు నిర్వహించారు. వృత్తిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన గైనకాలజీ విభాగంలో డాక్టర్ బి.వాగ్దేవి, డాక్టర్ సి.హెచ్ కమలాకుమారి, వెసెక్టమీ ఆపరేషన్లు విభాగంలో డాక్టర్ ఎ.విజయ, ఉత్తమ ప్రేరేరకులు జి.అచ్చియ్యమ్మ, ఎ.తులసి, ఎ.ఎన్.ఎంలు పి.మాణిక్యం, బి.లక్ష్మి, ఆశావర్కర్లు, ఎస్.సుగుణవాణి, టి.రమణమ్మ, జి.మంజుల నగదు బహుమతులు మెమోంటోలు అందుకున్నారు. మెడికల్ ఆఫీసర్ ప్రశంసా పత్రాలు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు, వైద్య సిబ్బంది, ఎ.ఎన్.ఎంలు విద్యార్థులు పాల్గొన్నారు.

## సమస్యలు తెలుసుకొనేందుకు గడప గడప కార్యక్రమం

దత్తిరాజేరు, జూలై 11 ప్రభాతవార్త



గ్రామంలో ప్రజల సమస్యలు తెలుసుకునేందుకు గడపగడప కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రవేశ పెట్టిందని, స్థానిక ఎమ్మెల్యే బొత్స అప్పలనర్స య్య, ఎమ్మెల్సీ సురేష్‌బాబు అన్నారు. మంగళవారం వంగర గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను ఇంటింటికి వెళ్ళి కరపత్రాలను అందించి వారికి చెప్పడం జరిగిందన్నారు. ఇంకా ఏ సమస్యలు ఉన్నాయని అడిగి తెలుసుకున్నారు. ఇంకా సంక్షేమ పథకాలు అందని అర్హులు ఎవరైనా ఉంటే నా దృష్టికి తీసుకురావాలని ప్రజలకు తెలిపారు. గడపగడపలో వచ్చిన సమస్యలను వెంటనే అధికారులతో మాట్లాడి సమస్యలు పరిష్కారం చేస్తానని హామీ ఇచ్చారు. క్షేత్రస్థాయిలో ప్రజా సమస్యలు తెలుసుకునేందుకు తమ ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా చేపడుతున్నారని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి సింహాద్రప్పలనాయుడు, జడ్పీటీసీ రౌతు రాజేశ్వరి, వైస్ ఎంపిపిలు బమ్మిడి అప్పలనాయుడు, మిత్తిరెడ్డి రమేష్‌నాయుడు, మాజీ జడ్పీటీసీ మంత్రి అప్పలనాయుడు, ఎ.ఎం.సి వైస్ చైర్మన్ మండల శ్రీనివాసరావు, జిల్లా టెలికాం నెంబర్ చిరంజీవి సర్పంచ్ నారాయణప్పలనాయుడు, ఎంపిడిఒ సుబ్రహ్మణ్యం, తహశీల్దార్ గురుమూర్తి, సచివాలయ సిబ్బంది, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, వైఎస్సా ర్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## 64 ఏళ్ల వయస్సులో డిప్యూటీ స్పీకర్ సాహసం

**గంటపాటు నీటిపై తెలియాడే యోగాసన ప్రక్రియ సాధన**

విజయనగరం కార్పొరేషన్, జూలై 11 ప్రభాతవార్త



విజయనగరం స్థానిక ఎమ్మెలే ్య, రాష్ట్ర శాసనసభ డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి తన వయస్సు ను సైతం లెక్క చేయకుండా సాహసం చేశారు. గంటపాటు నీటిపై తెలియాడుతూ యోగా సాధన చేసి అందరినీ ఆశ్చర్యచకితులను చేశారు. క్రీడా రంగ విశిష్టతను, క్రీడల ప్రాధాన్యతను నేటి యువతారానికి తెలియజేయాలనే సంకల్పంతో ఆయన చేపట్టిన కార్యక్రమం విజయవంతంగా సాగింది. జాతీయ స్విమ్మింగ్‌పూల్ డేను పురస్కరించుకుని మంగళవారం స్థానిక ఆక్వా స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లోని స్విమ్మింగ్ పూల్‌లో డిప్యూటీ స్పీకర్ నిర్వహించిన జలాసన ప్రక్రియ అట్టహాసంగా జరిగింది. రాష్ట్ర శాసనసభ స్పీకర్ తమ్మినేని సీతారాం, డిప్యూటీ సీఎం పీడిక రాజన్న దొర, విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణలు హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. క్రీడల అవశ్యకతను తెలుపుతూ డిప్యూటీ స్పీకర్ నిర్వహిస్తున్న ఈ కార్యక్రమం భావితర క్రీడాకారుల్లో తప్పకుండా స్ఫూర్తి నింపుతుందని చైతన్యం కార్యక్రమం భావితర క్రీడాకారుల్లో తప్పకుండా స్ఫూర్తి నింపుతుందని చైతన్యం తీసుకొస్తుందని అభిప్రాయపడ్డారు. సామాజిక చైతన్యానికి ప్రజల ఆరోగ్యానికి ఇలాంటి ప్రక్రియలు ఎంతో దోహదపడతాయని పేర్కొంటూ డిప్యూటీ స్పీకర్ చేపట్టేన సాహసాన్ని అభినందించారు.



**అట్టహాసంగా కార్యక్రమం :**

డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి మంగళవారం తలపెట్టిన యోగాసన ప్రక్రియ అట్టహాసంగా జరిగింది. వందలాది మంది ప్రజలు ఆయన అభిమానులు వచ్చి వీక్షించారు. కరథాల ధ్వనులతో అభినందనలు తెలిపారు. స్థానిక ప్రజలు, అభిమానుల సౌకర్యార్థం ఆక్వా స్పోర్ట్స్ కాంప్లెక్స్ ఆవరణలో నగరంలో పలు చోట్ల ఎల్‌ఈడి స్క్రీన్లు ఏర్పాటు చేశారు. క్రీడల ప్రాధాన్యతను తెలియజేయాలన్నదే నా ఉద్దేశ్యం డిప్యూటీ స్పీకర్ మీడియాతో మాట్లాడుతూ క్రీడల ప్రాధాన్యతను నేటి యువతరానికి తెలియజేయాలన్నదే తన ముఖ్య ఉద్దేశమని అందుకే ఈ వయస్సులో కూడా ఇలాంటి సాహసాన్ని చేశానని పేర్కొన్నారు. సెల్‌ఫోన్లు, టీవీల మోజులో పడి యువత క్రీడలకు దూరమవుతున్నారని వాటి ఆవశ్యకతను తెలుసుకుని క్రీడల ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో ప్రయోజనకర నిర్ణయాలు తీసుకుందని ఈ సందర ్భంగా ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర శాసన సభ స్పీకర్ తమ్మినేని సీతారాం, డిప్యూటీ సీఎం రాజన్నదొర, విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ, మాజీ మంత్రి దర్మాన కృష్ణదాసు, జిల్లా పరిషత్ చైర్మన్ మ జ్జి శ్రీనివాసరావు, ఎమ్మె ల్యే సురేష్‌బాబు, ఎమ్మె ల్యేలు శంబంగి చిన వెంకట అప్పల నాయుడు, బొత్స అప్పల నర్స య్య, నగర మేయర్ వె ం వ డా వ ్ర విజయలక్ష్మి, జిల్లా ఎస్పీ ఎం.దీపికా, స్థానిక కార్పొరేటర్లు ఇతర ప్రజాప్రతి నిధులు, అధికా రులు పాల్గొన్నారు.

THE DISTRICT CO-OPERATIVE CENTRAL BANK Ltd., VIZIANAGARAM-535002

DCCB- VZM

Phone No 08922 226075 & 224615 Fax 224918

**Invites Applications for Internal Audit**

The District Co-operative Central Bank Ltd., Vizianagaram invites applications from eligible Firms / Chartered Accountants for conduction of Internal Audit of Our 20 Bank branches and Head Office for the Financial Year 2023-24. Interested Qualified chartered Accountants / Firms may download the details from our official website @ www.dccbvizianagaram.com

Dated: 10.07.2023. Sd/-
Place: Vizianagaram Chief Executive Officer

## అంతర్గత బదిలీలలో అంతరం.. నగరపాలక సంస్థ ఉద్యోగుల అంతర్మథనం

విజయనగరం కార్పొరేషన్, జూలై 11 ప్రభాతవార్త

విజయనగరం నగరపాలక సంస్థలో ఉద్యోగుల అంతర్గత బదిలీలు అడ్డగోలుగా జరిగాయనే ప్రచారం జరుగుతోంది. అంతరాత్మను పక్కనపెట్టి అంతర్గత బదిలీలు చేపట్టారనే వాదన ఉద్యోగుల నుంచి వినిపిస్తోంది. ఈ విషయంలో కమీషనర్ రెడ్డి శ్రీరాములునాయుడు వ్యవహరించిన తీరుపై ఉద్యోగులు అంతర్మథనం చెందుతున్నారు. ముఖ్యంగా సంవత్సరాలు తరబడి ఒకేచోట పనిచేస్తున్నవారి జోలికి వెళ్లకుండా కొంతమందిని మాత్రమే బదిలీ చేయడం పట్ల వారు ఆక్షేపణ వ్యక్తం చేస్తున్నారు. ముందు తయారు చేసిన బదిలీలు జాబితాను పక్కనపెట్టి చేర్పులు మార్పులు చేసి బదిలీలు చేయడం పట్ల వారిలో నిరసన వ్యక్తమవుతుంది. అంతరాత్మ తప్పు అని చెప్పినా... ఇతరుల మెప్పు కోసమో.... తాత్కాలిక ప్రయోజనం కోసమో కొంతమందికి అనుకూలంగా నిర్ణయం తీసుకోవడం పట్ల ఉద్యోగుల్లో నైరాశ్యం, నిత్తేజం అలుముకున్నాయి. రెవెన్యూ విభాగంలో సంవత్సరాలు తరబడి పనిచేస్తున్న రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లను కదపక పోవడమే కాకుండా ఓ రెవెన్యూ ఇన్‌స్పెక్టర్‌కి అదనపు బాధ్యతలు అప్పగించడం సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఈ విభాగంలో ఓ రెవెన్యూ ఇన్‌స్పెక్టర్‌పై సంవత్సరాల తరబడి కుప్పలు తెప్పలుగా అవినీతి ఆరోపణలు వస్తున్నా, ఆయనను బదిలీ చేయకపోవడం ఉద్యోగుల్లో చర్చనీయాంశమైంది. రాజకీయ పలుకుబడి, అధికారుల అండదండలు పుష్కలంగా ఉన్న ఆ రెవెన్యూ ఇన్‌స్పెక్టర్‌ను ఈ కమీషనర్ వచ్చిన కదపలేక పోతున్నారనే ప్రచారం జరుగుతోంది. వాస్తవానికి కమీషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన మొదట్లో నగరపాలక సంస్థ కార్యాలయాన్ని ప్రక్షాళన చేయాలని శ్రీరాములునాయుడు నిర్ణయించారు. అటెండర్ దగ్గర నుంచి సీనియర్ అసిస్టెంట్ వరకు అన్ని సీట్లును మార్పు చేయాలని అనుకున్నారు. వివిధ రాజకీయ కారణాలు నేపథ్యంలో అంతర్గత బదిలీలకు బ్రేకులు వేస్తూ వచ్చారు. అయితే తాజాగా చేపట్టిన అంతర్గత బదిలీల్లో కొంతమందికి మాత్రమే స్థాన చలనం కల్పించడం ద్వారా కమీషనర్ అపవాదును మూటగట్టుకున్నారని కార్యాలయంలో గుసగుసలు వినిపిస్తున్నాయి. టౌన్‌ప్లానింగ్ విభాగంలో జి-1 గుమస్తాగా పని చేస్తున్న సీనియర్ అసిస్టెంట్‌గా ఐ.రమేష్‌రాజును ప్రజారోగ్య విభాగంలో ఎఫ్-1 గుమస్తాగా నియమించారు. అక్కడ ఎఫ్-1 గుమస్తాగా పని చేస్తున్న సి.హెచ్.వి.ఎం. గాంధీని రమేష్‌రాజు స్థానంలో నియమించారు. సీనియర్ అసిస్టెంట్‌గా పని చేస్తున్న బి.నిర్మలను మీటింగ్ క్లర్ క్కు అసిస్టెంట్ క్లర్క్‌గా నియమించారు. అక్కడ పని చేస్తున్న వై.చంద్రకుమారిని ఇ-3 గుమస్తాగా, హౌసింగ్ విభాగంలో జూనియర్ అసిస్టెంట్‌గా పని చేస్తున్న ఎస్. శ్రీనివాసరావును ఎఫ్-2, ఎఫ్-3 గుమస్తాగా నియమించారు. ఎఫ్-2 గుమస్తాగా పని చేస్తున్న జూనియర్ అసిస్టెంట్ ఎస్.అన్నపూర్ణచారిని హౌసింగ్ విభాగంలో నియమించగా, ఎఫ్-3 గా పని చేస్తున్న టి.నవీన్‌కు సీటు కేటాయించలేదు. రెవెన్యూ విభాగంలో రెవెన్యూ ఇన్‌స్పెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న సీనియర్ అసిస్టెంట్ సాయిప్రసాద్‌కు ఆర్.ఐ విధులకు అధనంగా ఎ-1 గుమస్తా బాధ్యతలు అప్పగించారు. అక్కడ ఎ-1 గుమస్తాగా ఇంతవరకు పని చేసిన జూనియర్ అసిస్టెంట్ శంకరరావును ఎ-2 గుమస్తాగా నియమించారు. అసిస్టెంట్ కమీషనర్‌గా సీసీగా వ్యవహరిస్తున్న ఎం.కార్తీక్‌ను సి-2 గుమస్తాగా నియమించగా, రెవెన్యూ విభాగంలో డేటా ప్రాసెసింగ్ ఆఫీసర్‌గా విధులను నిర్వహిస్తున్న వెంకటరావును అసిస్టెంట్ కమీషనర్ సీసీగా నియమించారు.

## సీఎం ఆశయ సాధనలో అందరూ భాగస్వాములు కావాలి



సాలూరు, జూలై 11 ప్రభాతవార్త

సాలూరు పట్టణ మున్సిపల్ పరిధిలో ఉన్న బంగారమ్మ కాలనీ 7,8 వార్డుల్లో కమీషనర్ హనుమంత్ శంకరరావు ఆధ్వర్యంలో మంగళవారం ఉదయం జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించగా ముఖ్య అతిథులుగా చైర్‌పర్సన్ పువ్వుల ఈశ్వరమ్మ హాజరయ్యారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ లబ్దిదారులకు సంక్షేమ పథకాలను సచివాలయంల ద్వారా అర్హులైన వారికి సంక్షేమ పథకాల సర్టిఫికేట్‌లు సకాలంలో అందజేయాలన్నారు. ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి ఆశయ సాధనలో అందరూ బాగస్వాములు కావాలని కోరారు. అనంతరం లబ్దిదారులకు సర్టిఫికేట్లు అందించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్లు జరజాపు దీప్తి, వంగపండు అప్పలనాయుడు, జరజాపు సూరిబాబు, రాపాక మాధవరావు, గిరి రఘు, గొర్లె వెంకటరమణ, పప్పల లక్ష్మణ, పిరిడి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## లోకేష్‌బాబును ఆశీర్వదించండి :మాజీ ఎమ్మెల్యే డాక్టర్ కె.ఎ.నాయుడు

గజపతినగరం, జూలై 11 ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర రెండువేలుకి పూర్తి చేసుకున్న సందర్భాన్ని పురస్కరించుకుని మాజీ ఎమ్మెల్యే నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ ఆధ్వర్యంలో సంఘీభావం పాదయాత్ర మంగళవారం గజపతినగరంలో చేపట్టారు. నియోజకవర్గ పార్టీ కార్యాలయం నుంచి తహశీల్దార్ కార్యాలయం మీదుగా గణేష్ కోవెల వరకు సంఘీభావ పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ కె.ఎ.నాయుడు మాట్లాడుతూ రాష్ట్రంలో జగన్మోహన్‌రెడ్డి అరాచక పాలన అంతమొందించడానికి లోకేష్ బాబు చేపడుతున్న పాదయాత్రకు విశేష స్పందన లభిస్తుందన్నారు. పాదయాత్రతో వైకాపా నాయకుల్లో భయం మొదలైందన్నారు. లోకేష్‌బాబును ప్రజలు ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ బండారు బాలాజీ, తెలుగు యువత జిల్లా నాయకులు వేమలి చైతన్యబాబు, మండల పార్టీ అధ్యక్షుడు అట్టాడ లక్ష్మునాయుడు, కొండపల్లి బాస్కరరావు, వైకుంఠం ప్రదీప్‌కుమార్, పలువురు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మెట్టు వ్యవసాయాలకు రక్షణ చేపట్టాలి

పాచిపెంట, జూలై 11 ప్రభాతవార్త



ఖరీఫ్ సీజన్లో ప్రారంభంలో ఐదేళ్లు కురుస్తున్న వర్షాలు వల్ల మెట్టు వ్యవసాయాలకు పంట నష్టం వాటిల్లకుండా రక్షణ చర్యలు చేపట్టాలని సాలూరు వ్యవసాయ సహాయ సంచాలకులు మధుసూదనరావు తెలిపారు. మండలంలో మంగళవారం పాంచాలి, మాతుమూరు బరోసా కేంద్రాలను ఆయన పరిశీలించారు. వర్షాలు కురవడం వల్ల ఎక్కువ నీరు పోతుండని వేసవి దుక్కులు వేయడం వల్ల భూమిలో నీరు నిల్వ ఉంటుందని కాని పత్తిలో వృధాగా పోతుందన్నారు. పాంచాలి, మాతుమూరు రైతు భరోసా కేంద్రాలను పరిశీలిస్తున్న అందుబాటులో ఉన్న రైతులతో మాట్లాడుతూ మొక్కజొన్న పంటకు నీరు నిల్వ ఉండే దిగుబడి తగ్గిపోతుందని కాబట్టి నిల్వ నీరు పోయే సదుపాయాన్ని కల్పించాలని వర్షాలు తగ్గిన వెంటనే మొక్కజొన్న, పత్తి పంటలో రక్షణ చర్యలు చేపట్టాలని తెలిపారు.

**దశ పత్ర కషాయం పంపిణీ :**

అనంతరం రైతులకు దశపత్ర కషాయాన్ని పంపిణీ చేశారు. ఈ కషాయాన్ని అన్ని పంటలలో రసం పీల్చుపురుగులు,కాయతొలుచు పురుగులను నివారిస్తుందని ఎకరానికి కేవలం యాభై రూపాయలు ఖర్చుతో పురుగులను నివారించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి కె.తిరుపతిరావు వి.ఎ దినేష్ కుమార్, పి.ఆర్.పి తిరుపతినాయుడు, రైతులు పాల్గొన్నారు.

## పవన్ కళ్యాణ్ వ్యతిరేకంగా నినాదాలు



గజపతినగరం, జూలై 11 ప్రభాతవార్త

జనసేన పార్టీ అధినేత పవన్‌కల్యాన్ ఇంటివల వాలంటీర్లపై చేసిన వ్యాఖ్యలకు నిరసనగా మంగళవారం గజపతినగరంలోని నాలుగు రోడ్ల జంక్షన వద్ద పవన్ కళ్యాణ్ వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ పవన్ కళ్యాణ్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ కారణంగా కొద్దిసేపు ట్రాఫిక్‌కు అంతరాయం కలిగింది. ఈ కార్యక్రమంలో పలువురు వైసిపి నాయకులు పాల్గొన్నారు.

## శాకాంబరి అవతారంలో శంబర పోలమాంబ


మక్కువ, జూలై 11 ప్రభాతవార్త



మక్కువ మండలం శంబర గ్రామంలో పవిత్ర గోముఖీ నది తీరాన వెలసిన ఉత్తరాంధ్ర ప్రాంత గిరిజన ఆరాధ్యదేవత శ్రీ శంబరం పోలమాంబ అమ్మవారి ఆలయంలో శాకాంబరి ఉత్సవాలు అత్యంత ఘనంగా జరిగింది. ఆషాడ మాసం సందర్భంగా శాకాంబరి అవతారంలో మంగళవారం అలంకరించారు. సుమారు 40 విధిధ రకాల కూరగాయలతో శ్రీ పెద్ద పోలమాంబ అమ్మవారిని, చదురుగుడి పోలమాం అమ్మవారిని, వనంగుడి తదుపరి ప్రముఖ రుత్వికులచే ప్రత్యేక పూజలు జరుపబడినవి, అమ్మవార్లను దర్శించుకోవడానికి గ్రామ ప్రజలతో పాటు విశాఖపట్నం శ్రీకాకుళం జిల్లాల నుంచి అత్యధికంగా భక్తులు విచ్చేసి అమ్మవారిని దర్శించుకుని వనంలో వృక్షం చేశారు. శంర పోలమాంబ అమ్మవారి ఆలయంలో మెట్టమొదటిసారిగా శాకాంబరి ఉత్సవాలు జరపడం విశేషం. భక్తులకు ఏ విధమైన అసౌకర్యాలు లేకుండా తగు చర్యలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త మండలి చైర్మన్ పూడి దాలినాయుడు, కమిటీ సభ్యులు గ్రామ పెద్దలు, ఆలయ ఆశాదీలు పాల్గొన్నారు.

## పవన్‌కళ్యాణ్ అనుచిత వ్యాఖ్యలకు నిరసన తెలిపిన వాలంటీర్లు

వీరఘట్టం, జూలై 11 (ప్రభాతవార్త)



సీఎం జగన్మోహన్‌రెడ్డి ఎటువంటి దళారీ వ్యవస్థ లేకుండా పైసా అవినీతికి తావు లేకుండా అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి పథకాలు అందిస్తున్నారని ఇందులో కీలక పాత్ర పోషిస్తున్న వాలంటీర్లపై చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా మంగళవారం అంబేద్కర్ జంక్షన్లో మానవహారాన్ని చేపట్టి వాలంటీర్లు తమ నిరసన వెలిబుచ్చారు. పవన్‌కళ్యాణ్ చేసిన అనుచిత వ్యాఖ్యలు వెంటనే వెనక్కి తీసుకోవాలని లేదంటే రాష్ట్రంలో ఉన్న వాలంటీర్లు అందరు ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని వారు హెచ్చరించారు. వాలంటీర్లు మనోభావాలను దెబ్బతీసే విధంగా ఉన్నాయన్నారు. ఒంటరి మహిళలు వితంతువుల వివరాలు సేకరించి సంఘ విద్రోహ శక్తులకు సమాచారం అందిస్తున్నారనడం సమంజసం కాదని వారన్నారు.

## నూతన బస్‌స్టేషన్ నిర్మాణానికి శంకుస్థాపన చేసిన బొత్స



రాజాం, జూలై 11 (ప్రభాతవార్త)

రాజాంలో నూతనంగా నిర్మించబడుతున్న బస్‌స్టేషన్ నిర్మాణానికి రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యన్నారాయణ మంగళవారం శంకుస్థాపన చేశారు. సుమారు 6 నెలల్లోగా ఈ నిర్మాణం పూర్తి చేసి ప్రజలకు అంకితం చేయాలని అధికారులను ఆదేశించారు. భవిష్యత్తులో ఆర్టీసీ బస్‌స్టేషన్‌తో పాటు గ్యారేజ్ కూడా ఒకే చోట ఉండేటట్లుగా ప్రణాళికలు చేయాలని ఆర్టీసీ అధికారులకు మంత్రి దిశా నిర్దేశం చేశారు. ఏన్నో ఏళ్ల తరబడి ఉన్న ఈ సమస్య నేటితో తెర పడినందుకు స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో విశ్వరూప్, స్థానిక ఎమ్మెల్యే కంబాల జోగులు, విజయనగరం ఎంపీ బెల్లాన చంద్రశేఖరరావు, విజయనగరం జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, ఎమ్మెల్సీ పాలవలస విక్రాంత్‌బాబు, ఆర్టీసీ చైర్మన్ మల్లిఖార్జునరెడ్డి, ఆర్టీసీ ఎండి ద్వారకా తిరుమలరావు, విజయనగరం డిపో మేనేజర్ శ్రీనివాసరావు, పలు డిపో మేనేజర్లు పాల్గొన్నారు.

## ప్రతి పౌరునికి మేలు చేయడమే జగనన్న సురక్ష

### జెడ్పీటీసీ జంపు కన్నతల్లి

వీరఘట్టం, జూలై 11 (ప్రభాతవార్త)



ప్రతి పౌరునికి మేలు చేయడమే జగనన్న సురక్ష కార్యక్రమం యొక్కముఖ్య లక్ష్యమని జెడ్పీటిసి జంపు కన్నతల్లి అన్నారు. మండలం కత్తులకవిటి గ్రామ సచివాలయం పరిధిలో మంగళవారం నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమంలో పాల్గొన్న సందర్భంగా మాట్లాడారు. గ్రామ సచివాలయం సిబ్బంది, గ్రామ వాలంటీర్లు, గృహసారధులు కలిసి ఇంటింటికి వెళ్లి జగనన్న సురక్ష కార్యక్రమంకు సంబంధించిన సర్వే చేపట్టారన్నారు. ప్రజలకు ప్రభుత్వ సేవలు పట్ల గాని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు విషయంలో గాని ఎటువంటి సమస్యలు ఉన్నాయా అని ప్రజలను అడిగి తెలుసుకుని గ్రామ సచివాలయం ద్వారా పరిష్కరించిన సమస్యలకు సంబంధించిన ధృవపత్రాలను నేడు జగనన్న సురక్ష క్యాంపులో ఎటువంటి సర్వీసు చార్జీ లేకుండా ఉచితంగా ఇవ్వడం జరిగిందన్నారు. ప్రజలకు ఉపయోగపడే ఎన్నో కార్యక్రమాలను సిఎం వైఎస్ జగన్ తన పరిపాలన ద్వారా అందిస్తున్నారు. ఇటువంటి ప్రజారంజక పరిపాలన అందిస్తున్న వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వంకే ప్రజలు అందరి మద్దతు రాబోయే ఎన్నికల్లో ఉండాలని ప్రజలకు కన్నతల్లి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న డిఆర్‌డిఎ పీడీ కిరణ్‌కుమార్ చేతుల మీదుగా ధృవీకరణపత్రాలు అందజేశారు. ఎంపీడీఓ జయంత్‌ప్రసాద్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో సర్పంచ్ గేదెల సరోజనమ్మ, ఎంపీటీసీ కొత్తవలస పరిమళ, రౌతు రుషికేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## జనసేన నాయకుల అరెస్ట్

ఇచ్ఛాపురం, జూలై 11 ప్రభాతవార్త

స్థానిక జనసేన నాయకులు దాసరి రాజును పోలీసులు ముందస్తు అరెస్ట్ చేశారు. సోంపేటలో పవన్‌కళ్యాణ్ దిష్టిబొమ్మ దహనం చేయడంతో వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ పిరియా సాయిరాజ్ మరియు ఇతర నాయకుల మీద పోలీస్ కేసుల్లో ఫిర్యాదు చేసేందుకు వెళ్తుండగా గృహనిర్బంధం చేశారు. అనంతరం కార్యకర్తలు నినాదాలు చేసి ర్యాలీ చేయడంతో అరెస్ట్ చేసి స్టేషన్‌కు తరలించారు. స్టేషన్‌లో ఫిర్యాదుపత్రం అందజేశారు. కార్యక్రమంలో రాష్ట్ర సంయుక్త కార్యదర్శి తిప్పన దుర్యోధనరెడ్డి, నాగుల హరిబెహరా, ఈశ్వర్, నీలవేణి, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాప్రతినిధులు అండదండలతో అధికారులు సరిగ్గా పని చేయడంలేదు

### సంచలన వ్యాఖ్యలు చేసిన మంత్రి బొత్స సత్యన్నారాయణ

రాజాం, జూలై 11 ప్రభాతవార్త



రాజాంలో ఒక కళ్యాణ మండపంలో మంత్రి బొత్స సత్యన్నారాయణ ఉన్నారు. నియోజకవర్గంలో అభివృద్ధి పనులు పురోగతి తెలుసుకోవడానికి అధికారులతో సమీక్ష సమావేశాన్ని ఏర్పాటు చేశారు. సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు ఆయా నిర్మాణ పనులపై ఆయా శాఖల అధికారుల నుంచి వాటి నిర్మాణాలు, అభివృద్ధి పనుల గురించి అడిగి తెలుసుకున్నారు. నియోజకవర్గంలో అన్ని మండల కేంద్రాల్లో నిర్మాణం చేపడుతున్న సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు ఆగస్టు మొదటి వారంలో ప్రజలకు అందుబాటులోకి తేవాలని అధికారులకు దిశా నిర్దేశం చేశారు. పూర్తయిన సచివాలయాలను త్వరగా నిర్మాణం చేపట్టి ప్రారంభోత్సవానికి ప్రజాప్రతినిధులు రాకపోయిన యెడల స్థానిక ఎంపీపీ, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు సమక్షంలో ప్రారంభోత్సవాలు చేయాలని ఈ సమావేశంలో చెప్పారు. కొన్ని సచివాలయాలకు సిమెంట్ సక్రమంగా సరఫరా చేయడం లేదని నిర్మాణదారులు చెప్పగా అక్కడక్కడే అధికారుల నుంచి సమాధానాలు అడిగి తెలుసుకున్నారు. గాయత్రి కాలనీ నుంచి జిఎంఆర్ ఐటి చేపడుతున్న రహదారుల నిర్మాణ పనులు వేగవంతం చేయాలని ఆర్అండ్‌బి అధికారులకు, మున్సిపల్ అధికారులకు ఆదేశించారు. ప్రజాప్రతినిధుల అండదండలు ఉండడం వల్ల అధికారులు సరిగా పని చేయడం లేదని, ఇలా అయితే కుదరదని ముక్తకంఠంతో ఈ సమావేశంలో తేల్చి చెప్పారు. ఈ సమావేశంలో ఎంపీ బెల్లాన చంద్రశేఖరరావు,స్థానిక ఎమ్మెల్యే కంబాల జోగులు, ఎమ్మెల్సీ పాలవలస విక్రాంత్‌బాబు, పాలవలస శ్రీనివాసరావు, అధికారులు, వివిధ మండలాల నుంచి సర్పంచ్‌లు, జెడ్పీటీసీలు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆటోడ్రైవర్ల సమస్యలను పరిష్కరించాలి

పార్వతీపురం రూరల్, జూలై 11 ప్రభాతవార్త :



మున్సిపల్ క్లాప్ ఆటోడ్రైవర్ల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మంగళవారం ఉదయం సిఐటియు జిల్లా కోశాధికారి గొర్లె వెంకటరమణ ఆధ్వర్యంలో క్లాప్ ఆటో డ్రైవర్స్ అందరూ కలిసి మున్సిపల్ కమిషనర్ అప్పలనాయుడుకి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా గొర్లె వెంకటరమణ మాట్లాడుతూ రెండు నెలలుగా పెండింగ్‌లో ఉన్న జీతాలు ఇవ్వాలన్నారు. జీవో నెంర్ ఏడుఅమలు చేసి కనీస వేతనం 18,500 చెల్లించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షుడు రమణారావు, పట్టణ పౌర సంక్షేమ సంఘం కార్యదర్శి పాకల సన్యాసిరావు, క్లాప్ డ్రైవర్స్ నేరడిపల్లి అప్పలరాజు, సారిక సాయి, మామిడి మధు, శిరేల ప్రతాప్, నక్క త్రినాధరెడ్డి, మురళీకృష్ణ, నేతల రాజశేఖర్ తదతరులు పాల్గొన్నారు.

## ఎన్నికలు ఎప్పుడు వచ్చినా ఓటరు జాబితా సిద్దంగా ఉండాలి

గుమ్మలక్ష్మీపురం, జూలై 11 ప్రభాతవార్త :



ఎన్నికలు ఎప్పుడు నిర్వహించిన బూత్ లెవెల్ అధికారులు సిద్దంగా ఉండాలని పాలకొండ డివిజన్ సబ్ కలెక్టర్ నూరుల్ కోమర్ సూచించారు. ఆయన మంగళవారం స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో బిఎల్ఒలతో రానున్న ఎన్నికల దృష్ట్యా ఓటర్ల జాబితాలో చేర్పులు మార్పులు సమీక్ష సమావేశాన్ని నిర్వమించారు. ఈ సందర్భంగా సబ్‌కలెక్టర్ మాట్లాడుతూ బిఎల్ఒలు ఇంటింటికి వెళ్ళి సర్వే నిర్వహించే స్త్రీ, పురుషులు ఓటర్లు ఎంతమంది ఉన్నారని క్షేత్రస్థాయిలో పరిశీలించాలని ఆదేశించారు. అలాగే మృతి చెందిన ఓటర్లను తొలగించడంలో కుటుంబ సభ్యులను అడిగి తొలగించాలని తెలపారు. ఎన్నికలకు మరో ఆరు నెలలు గడువు ఉండటంతో ఓటర్లు జాబితాను త్వరితగతిన సిద్దం చేసేందుకు బిఎల్ఒలు తగు చర్యలు తీసుకోవాలని సబ్ కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో సబ్‌కలెక్టర్‌తో పాటు తహశీల్దార్ రాములమ్మ పాల్గొన్నారు.

## యువగళం పాదయాత్రతో యువత భవిష్యత్

### మాజీ మంత్రి కోండ్రు



రాజాం, జూలై 11 ప్రభాతవార్త

యువగళం పేరుతో తలపెట్టిన పాదయాత్ర మంగళవారం కావలి నియోజకవర్గం కొత్తపల్లె వద్ద 2000 కిలోమీటర్లు మైలురాయి దాటిన శుభ సందర్భంగా 153 రోజులకే 4000 కిలోమీటర్లు లక్ష్యంగా సగభాగం దూరం పూర్తిచేసిన లోకేష్ పాదయాత్రకు సంఘీభావంగా తెలుగుదేశం పార్టీ మాజీ మంత్రి, రాజాం టీడీపీ ఇన్‌చార్జ్ కొండ్రు మురళీమోహన్ నియోజకవర్గంలో ఉన్న నాయకులతో, కార్యకర్తలతో, అభిమానులతో, తెలుగుదేశం పార్టీ కార్యాలయం నుంచి బొబ్బిలి జంక్షన్ వరకు పాదయాత్ర చేపట్టారు. అనంతరం కొండ్రు మాట్లాడుతూ యువతలో చైతన్యం పెంచేందుకు సిఎం జగన్మోహన్‌రెడ్డి వైఫల్యాలను ప్రజలకు వివరిస్తూ యువగళం పాదయాత్రలో అన్ని వర్గాల ప్రజు, మైనార్టీలు, అణగారిన వర్గాల ప్రజా సమస్యలను తెలుసుకుంటూ యువతను చైతన్యపరుస్తూ అలుపెరగని లోకేష్ పాదయాత్ర రాష్ట్రానికి భవిష్యత్తుగా ఈ సమావేశంలో చెప్పారు. మహానాడు కార్యక్రమంలో ప్రవేశపెట్టిన మినీ మేనిఫెస్టోను చూసి వైసీపీ నాయకులకు వణుకు పుట్టించేలా చేస్తుందని ఎద్దేవా చేశారు. రానున్న రోజుల్లో వైసీపీ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పవల్సిందిగా నియోజకవర్గం నాయకులకు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలో ఉన్న నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మృతి చెందిన వారి పేర్లు నమోదు చేస్తే కఠిన చర్యలు

కోటబొమ్మాళి, జూలై 11 ప్రభాతవార్త



మహాత్మాగాంధీ జాతీయ ఉపాధిహామీ పథకంలో పని చేస్తున్న క్షేత్రసహాయకులు మస్టర్లలో మృతి చెందిన వారిపేర్లు నమోదు చేస్తే కఠిన చర్యలు తప్పవని జిల్లా నీటియాజమాన్య సంస్థ పథక సంచాలకులు జి.వి.చిట్టిరాజు హెచ్చరించారు. మండలంలోని అన్ని గ్రామాల్లో 19-6-23 నుంచి 10-7-23 వరకు జరిగిన 15విడత సామాజిక తనిఖీకి సంబంధించి మంగళవారం స్థానిక ఎంపిడిఓ కార్యాలయం ఆవరణలో జరిగిన ప్రజావేదికలో ఆయన పాల్గొన్నారు. మొత్తం 1458 పనులకు గాను 18కోట్ల 81లక్ష 79వేల 939 రూపాయలు సామాజిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మృతి చెందిన వారికి మస్టర్లలో నమోదు చేసినవారు తక్షణం ఆ మొత్తాన్ని చెల్లించాలని ఇలాంటి వాళ్లకు ఉపేక్షించేది లేదని వసూలు చేయడం, విధుల నుంచి తొలగించడం, క్రిమినల్ కేసులు వంటివి పెట్టడం జరుగుతుందన్నారు. కురుడు పంచాయతీలో ఇరువురు మృతి చెందిన వారికి దంత పంచాయతీలో ముగ్గురు మృతి చెందిన వారికి మస్టర్లలో నమోదైనట్లు సామాజిక తనిఖీ బృందం గుర్తించారు. ఒకే కుటుంబానికి ఒకే జాబ్‌కార్డు ఇవ్వాలని, విడదీసినట్లయితే అలాంటి వాటిని తొలగించాలని ఎపిఓ అరుణ్‌కుమార్‌కు ఆయన ఆదేశించారు. కన్నేవలస గ్రామంలో ఆశా వర్కర్‌కు వేతనం ఇవ్వడం జరిగిందని సామాజికతనిఖీ బృందం గుర్తించారు. హరిశ్చంద్రపురం పంచాయతీ ఉప్పరిపేట గ్రామ వేతనదారులు పనులు కల్పించాలని తనిఖీ బృందానికి రాతపూర్వకంగా ఫిర్యాదు చేశారు. చీపుర్లపాడు పంచాయతీ సూర్యనారాయణ చెరువులో రెండు వారాలు పని చేయకుండా మస్టర్లులో వేతనదారుల పేర్లు నమోదు చేసినట్లు తనిఖీ బృందం గుర్తించారు. ఈ కార్యక్రమంలో ఎపిడి గోపాలకృష్ణ, ఎంపిపి రోణంకి ఉమామల్లేశ్వరరావు, జెడ్పీటీసీ సభ్యులు దుబ్బ వెంకటరావు, కళింగ కార్పోరేషన్ రాష్ట్ర డైరెక్టర్ సంపతిరావు హేమసుందరరాజు, బుంగ సిమ్మన్న, సీనియర్ నాయకులు అన్నెపు రామారావు, పేడాడ వెంకటరావు, చీపుర్లపాడు ఎంపీటీసీ మరియు మండల విప్ బొడ్డు అప్పన్న, ఎంపిడిఓ కె.ఫణీంద్రకుమార్, క్లస్టర్ జెఇ జి.హరిప్రసాద్, ఎస్ఆర్‌పి, డిఆర్‌పిలు, క్షేత్రసహాయకులు పాల్గొన్నవారిలో ఉన్నారు.

## ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా ర్యాలీ

పాతపట్నం, జూలై 11 ప్రభాతవార్త



ప్రపంచ జనాభా దినోత్సవం కార్యక్రమాన్ని బైదలాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది, ప్రభుత్వ గిరిజన బాలుర ఉన్నత ఆశ్రమ పాఠశాల బాలలు, ఉపాధ్యాయ సిబ్బందితో ర్యాలీ, సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వైద్యులు డాక్టర్ సదాశివ, డాక్టర్ శ్రీధర్, జనాభా పెరుగుదల వలన జరిగే ఇబ్బందుల గురించి వివరించుట జరిగింది. అలాగే ఎన్నో నష్టాల గురించి ఎంపిహెచ్ఈఓ లింగమూర్తి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య సిబ్బంది, పాఠశాల సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఉద్యమంలా జగనన్న సురక్ష : ఎమ్మెల్యే రెడ్డి శాంతి

హిరమండలం, జూలై 11 ప్రభాతవార్త

రాష్ట్రంలో ఒక ఉద్యమంలా జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని నిరుపేదల సమస్యల పరిష్కారానికే జగనన్న సురక్ష కార్యక్రమని పాతపట్నం నియోజకవర్గ శాసనసభ్యురాలు రెడ్డి శాంతి అన్నారు. మంగళవారం మండలంలోని కిట్టాలపాడు, అంబావిల్లి సచివాలయాల పరిధిలో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో శాచ్యురేషన్ పద్ధతిలో అర్హులైన ప్రతి ఒక్కరికీ సిఎం జగనన్న ప్రభుత్వం మంచి చేస్తుందని, అర్హులై ఉండి ఏ కారణం చేతనైనా ఇంకా ఎవరైనా మిగిలిపోతే వారికి కూడా సంక్షేమ పథకాలు అందాలన్న లక్ష్యంతో సంక్షేమ పథకాలు, ప్రజాసమస్యలు సంతృప్త స్థాయిలో పరిష్కారమే లక్ష్యంగా జనగన్న ప్రభుత్వం తీసుకువచ్చిన జగనన్న సురక్ష కార్యక్రమం అని తెలిపారు. 11 రకాల ధృవపత్రాలు ఉచితంగా జగనన్న అందిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వైసీపీ అధ్యక్షులు మీసాల రామకృష్ణ, జెఎస్‌సి కన్వీనర్ అందవరం వెంకట సురేష్, ఎంపీటీసీలు, అధికారులు, సచివాలయ సిబ్బంది, గ్రామ వాలంటీర్లు, వైస్సార్‌సీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన ఏ ఒక్కరూ సంక్షేమ పథకాలకు దూరం కాకూడదు

### ఏపీ శాసనసభాపతి తమ్మినేని సీతారాం

బూర్జ, జూలై 11 ప్రభాతవార్త



అర్హులైన ఏ ఒక్కరూ సంక్షేమ పథకాలకు దూరం కాకుండా ప్రభుత్వ సేవలను ప్రజలకు మరింత చేరువ చేయడమే జగనన్న సురక్ష కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని ఏపీ శాసనసభాపతి తమ్మినేని సీతారాం పేర్కొన్నారు. మంగళవారం చీడివలస, గుత్తావల్లి గ్రామాల సచివాలయల పరిధిలో నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. అర్హులందరికీ సంతృప్తికర స్థాయిలో, సంపూర్ణంగా సంక్షేమ పథకాలు అందించడమే జగనన్న సురక్ష కార్యక్రమ ప్రధాన ఉద్దేశమని అన్నారు. ప్రజలకు వివిధ రకాల సర్టిఫికేట్లను స్పీకర్ చేతుల మీదుగా అందించారు.

**వాలంటీర్లపై పవన్‌కళ్యాణ్ వ్యాఖ్యలు సరికావు:**

జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్‌కళ్యాణ్ గ్రామ వాలంటీర్లను అవమానకంగా మాట్లాడి మహిళల పట్ల ఆయనకున్న చిత్తశుద్ధిని మరోసారి నిరూపించుకున్నారని ఏపీ శాసనసభాపతి తమ్మినేని సీతారాం అన్నారు. ముందుగా మహిళా వలంటీర్ల ముందుకు వచ్చి పవన్‌కళ్యాణ్ క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. మహిళల పట్ల గౌరవం ఉన్న ఏ వ్యక్తి కూడా ఆ విధంగా మాట్లాడడని, ఆయన మాట్లాడిన తీరు చూస్తే సభ్యసమాజం తలదించుకునే విధంగా కనబడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కర్నేన దీప, జెడ్పీటీసీ బెజ్జిపురపు రామారావు, మండల పార్టీ అధ్యక్షులు, టిడ్కో డైరెక్టర్ ఖండాపు గోవిందరావు, వైస్ ఎంపీపీలు బుడుమూరు సూర్యారావు, కరణం కృష్ణమనాయుడు, మార్కెట్ కమిటీ మాజీ అధ్యక్షులు గుమ్మడి రాంబాబు, స్థానిక సర్పంచ్ జీడి వేణు, స్థానిక ఎంపీటీసీ బురిశ్రీరామ్ తదితర వైఎస్సార్‌సీపీ పార్టీ సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, నాయకులు, కార్యకర్తలు, అధికారులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.


## దేశంలోనే ఆదర్శ పాలనకు నిదర్శనం ఏపీ

జలుమూరు, జూలై 11 ప్రభాతవార్త



మండలంలోని చల్లవానిపేట, జోనంకి సచివాలయపరిధిలో జగనన్న సురక్ష గ్రామ సభలు మంగళవారం జరిగాయి. ప్రత్యేక ఆహ్వానితులుగా పోలాకి జెడ్పీటీసీ, యువకులు ధర్మాన కృష్ణచైతన్య మాట్లాడుతూ 98శాతానికి పైగా హామీలు అమలు చేసి దేశంలోనే ఆదర్శ పాలనకు నిదర్శనము ఆంధ్రప్రదేశ్ అని కొనియాడారు. ఎవరికైనా సచివాలయ పరిధిలో అర్హత కలిగిన వారికి పథకాలు అందకపోతే తక్షణమే అందజేస్తామని తెలిపారు. పార్టీలకు, వర్గాలకు అతీతంగా ఎటువంటి బేధము లేకుండా సంక్షేమ పథకాలు అందజేస్తున్నట్లు అన్నారు. ఈ కార్యక్రమంలో ఎటువంటి ఫీజు లేకుండా 11 రకాల సర్టిఫికేట్లును ఉచితంగా అందజేస్తున్నట్లు తెలిపారు. చల్లవానిపేటలో 83, జోనంకిలో 230 సర్టిఫికేట్లును అందజేసినట్లు ఎమ్మార్వో బి.సత్యం, ఎంపీడీఓ ఎల్.వి.అప్పారావు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ వానగోపి, వైస్ ఎంపీపీ మురళీకృష్ణ, మండల పార్టీ అధ్యక్షులు కనుసు సీతారాం, చల్లవానిపేట పిఎసిఎస్ అధ్యక్షులు పాగోటి రాజప్పలనాయుడు, జెసిఎస్ కన్వీనర్ ధర్మాన జగన్ జోనంకి సర్పంచ్ గురుబిల్లి వెంకటరమణమ్మ, ఎంపీటీసీ ప్రతినిధి విజయభారతి, అధికారులు, డిటీ శ్రీనివాసరావు, ఇఓపిఆర్‌డి ఉమామహేశ్వరరావు, ఎఇ వెంకటేశ్వరరావు, హౌసింగ్ ఎఇ ప్రసాదరావు, ఎఓ సురేష్, ఆర్‌డబ్ల్యుఎస్ జెఇ చైతన్య, నాయకులు పాల్గొన్నారు.

## ఎ.జి.పి.గా దేవరాజురెడ్డి




ఇచ్ఛాపురం, జూలై 11 ప్రభాతవార్త

అసిసె ంట్ గవర్నమెంట్ ప్లీడర్‌గా ప్రముఖ సీనియర్ న్యాయవాది రేవాడ దేవరాజురెడ్డి నియమితులయ్యారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం నుంచి న్యాయశాఖ ఉత్తర్వులు విడుదల చేసింది. ఈయన మూడేళ్ల పాటు పదవిలో కొనసాగుతారు. కాగా దేవరాజురెడ్డి ప్రస్తుతం బార్ అసోసియేషన్ అధ్యక్షునిగా కూడా ఉన్నారు. ఈయన నియామకం పట్ల న్యాయవాదులు ఎన్.రామయ్య, ఎ.బైరాగి, ఎన్.వి.ఎస్.రంగారావు, ఎస్.ఎల్.నారాయణ, కె.ప్రసాద్, మనోజ్‌కుమార్ సామంతో, ఐ.ఎ.ఎల్. రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నాగరాజుపాత్రో తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

## వాటర్ ప్లాంట్ ప్రారంభించిన స్థానిక నేతలు

గుర్ల, జూలై 11 ప్రభాతవార్త :



స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పది లక్షల రూపాయలతో వాటర్ ప్లాంట్‌ను జిల్లా వైఎస్సార్ పార్టీ ప్రదాని కార్యదర్శి కె.వి.సూర్యనారాయణరాజు,జడ్పీటీసీ శీర అప్పలనాయుడు, పాట్నూరు సన్యాసినాయుడులు మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కళాశాలలో చదువుతున్న విద్యార్థినీ విద్యార్థులు, స్వచ్ఛమైన తాగునీరు ఇవ్వాలని ఉద్దేశంతో పది లక్షల రూపాయలతో వ్యయంతో నిర్మించిన వాటర్ ప్లాంట్‌ను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి తోట తిరుపతిరావు, సర్పంచ్ ప్రసాద్, ఎంపిటిసి సీతారాం, రమేష్, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.


# నేరేడులో పోషకాలు పుష్కలం



**నేరేడు పండ్లు పుష్కలంగా దొరికే కాలం ఇది. నల్లగా నిగనిగలాడే అల్ల నేరేడు పండ్లు రుచిలో వగరూ, తీపి, పులుపు కలగలిపి ఉంటాయి. వీటిల్లో పోషకాలు మాత్రం పుష్కలంగా లభిస్తాయి. వీటితో పాటు ఈ చెట్టు ఆకులూ, బెరడుల్లోనూ ఔషద గుణాలు మెండుగా ఉంటాయి.**

- నేరేడులో కెలోరీలు తక్కువ. ఎ,సి-విటమిన్లూ ఖనిజాలూ ఫైటోకెమికల్సూ పుష్కలంగా ఉంటాయి. అందుకే సీజన్‌లో వచ్చే ఈ పండ్లు నేరుగా తినడమే కాదు. ఐస్‌క్రీములూ స్మూదీలూ జామ్‌లూ సలాడ్‌ల తయారీలోనూ వాడుతుంటారు.
- వానాకాలంలో వచ్చే అతిసారం, కలరా వ్యాధులతోపాటు ఇతరత్రా ఇన్ఫెక్షన్లనీ నేరేడు అరికడుతుంది. దంతాలు, చిగుళ్ల వల్ల సమస్యల్నీ జలుబు వైరస్‌ల్నీ అడ్డుకుంటుందని చెబుతోంది. ఆయుర్వేద శాస్త్రం.
- క్యాన్సర్, గుండె, కాలేయ చికిత్సలో వాడే మందుల ప్రభావాన్ని తగ్గించే గుణం నేరేడులోని పోషకాలకి ఉంది. నేరేడులోని ఫైటో కెమికల్సూ పాలీఫినాలిక్ ఆమ్లాలూ రోగనిరోధక శక్తిని పెంచుతాయి.
- . కడుపులో పేరుకుపోయిన మలినాలను, శరీరంలోని వ్యర్థాలను బయటకు పంపడానికి ఇందులోని పోషకాలు చక్కగా పనిచేస్తాయి. పిండి, పదార్థాలు, కొవ్వు భయం ఉండదు. కనుక నేరేడు పండ్లను అధిక బరువు ఉన్నవారు. మధుమేహ బాధితులు సైతం వీటిని రోజుకు ఆరు నుంచి ఎనిమిది దాకా తినవచ్చు.
- రక్తహీనత ఉన్నవాళ్లు తింటే.. హిమోగ్లోబిన్ స్థాయిని పెంచుతుంది. శరీరంలోని అన్ని అవయవాలకూ ఆక్సిజన్ సరఫరాని పెంచి చురుగ్గా ఉండేట్టు చేస్తుంది.
- ఈ పండ్లలోని ఆమ్లాలు జీర్ణక్రియకు తోడ్పడే ఎంజైమ్‌లను స్రవించేలా చేసికాలేయం పనితీరుని మెరుగుపరుస్తాయి. నేరేడులోని పొటాషియం రక్తనాళాల్లో క్యాల్షియం పేరుకోనీయదనీ తద్వారా హృద్రోగాలనీ నియంత్రించుకోవచ్చనీ పలు అధ్యయనాలు చెబుతున్నాయి. ❑

# ప్రతి రైతు సాగుని లాభసాటిగా..



**'కోటి విద్యలూ కూటి కోసమే' కదా! అయినా ఎసి గదుల్లో కూర్చుని ఉద్యోగాలెన్ని చేసినా.. గుప్పెడు మెతుకుల్ని మాత్రం పుట్టించలేం. కోట్లాది మంది కడుపులు నిండాలంటే.. అన్నదాత ఆరుగాలం శ్రమించాల్సిందే. కానీ, అదెప్పుడూ రైతుకి లాభసాటి కావడం లేదని ఆవేదన చెందిన ఆమె.. సాగు ఉత్పత్తును వ్యాపారంగా ఎలా మార్చుకోవచ్చో రైతన్నలకు నేర్పించాలనుకున్నారు. ఇందుకోసమే.. 'అగ్రిఘర్' పేరుతో పరిశ్రమ ఏర్పాటు చేశారు హైదరాబాద్‌కి చెందిన డా.సౌమిని సుంకర. ఆమె గూర్చి తెలుసుకుందాం..**

రైతులంతా బతుకుదెరువు కోసం పట్టణాలకు, ఉద్యోగాల కోసం యువత నగరాల బాట పడితే, దేశానికి తిండి పెట్టేదెవరు?.. ఈ ఆలోచనే కాస్త భయం పుట్టించింది. నిజానికి గ్రామాల్లో వ్యవసాయ రంగంతో ముడిపడ్డ ఉపాధి అవకాశాలెన్నో ఉన్నాయి. వాటిపై అవగాహన వస్తే.. ప్రతి కర్షకుడూ సాగుని లాభసాటిగా మలచుకోగలడన్న నమ్మకమే నన్ను అగ్రిఘర్ ఏర్పాటు దిశగా నడిపించింది. వరంగల్‌లో పుట్టి పెరిగా. డిగ్రీలో కాకతీయ విశ్వవిద్యాలయం బంగారు పతక విజేతను. హైదరాబాద్ కోఠీ ఉమెన్స్ కాలేజీలో బయో కెమిస్ట్రీలో పిజి చేశా.

2003లో కనపర్తి కల్యాణ్‌తో పెళ్లయ్యింది. ఆయనకు సాఫ్ట్‌వేర్ సంస్థ ఉంది. అత్తింటి వారు ప్రోత్సహించడంతో జెఎన్‌టియూలో బయోటెక్నాలజీలో ఎంటెక్ చదివా. ఇక్రిశాట్‌లో టిష్యూకల్చర్‌పై పిహెచ్‌డి చేశా. వేరుశెనగకు బూజు పట్టినప్పుడు టాక్సిన్స్ విడుదల అవుతాయి. వాటిని నిలువరించడం మీద నా పరిశోధన సాగింది.

**ధైర్యం చేయకపోవడంతో..** ల్యాబ్‌లో పరిశోదనల కంటే, క్షేత్ర స్థాయిలో ప్రయోగాల ద్వారానే ఫలితాలు త్వరగా లబ్ధిదారులకు చేరతాయనిపించింది. ఆ సమయంలోనే తెలంగాణ 'సెర్ప్'లో వరల్డ్ బ్యాంకు ప్రాజెక్టు కన్సల్టెంట్‌గా చేరాను. 14 మండలాల్లో నిర్వహించిన ఈ పైలట్ ప్రాజెక్టు ద్వారా 18 నెలల్లో వేల మందికి సాగు విధానాలు, ప్రభుత్వ పథకాలు వంటి ఎన్నో విషయాలపై అవగాహన కల్పించా. ఈ క్రమంలోనే రైతుల బాధలు, మహిళల స్థితిగతులు అర్థం చేసుకున్నా. రైతులూ, మహిళలూ, యువతనీ ఆహారరంగ పరిశ్రమలు ఏర్పాటు చేసుకోమని ఎంత ప్రోత్సహించినా ధైర్యం చేసేవారు కాదు. దాంతో అందరికీ ఆదర్శంగా నిలబడాలని నేనే ఆ పని చేయాలనుకున్నా. ఈలోగా సీడ్ సెక్టార్‌లో ఇండో-జర్మన్ ప్రాజెక్టుకి తెలంగాణలో 'నేషనల్ ప్రోగ్రాం కో-ఆర్డినేటర్'గా అవకాశం వచ్చింది. ఆ విధులు నిర్వర్తిస్తూనే, మరో పక్క పరిశ్రమకు పునాదులు వేసుకున్నా. ఎన్నో బ్యాంకులకు తిరిగా. చివరికి నా ఆలోచనల్ని పరిగణనలోకి తీసుకుని.. పూచీకత్తు లేకుండానే ఓ ప్రైవేట్ బ్యాంక్ రూ.1.95 కోట్లు రుణంగా ఇచ్చింది. నా సొంత సొమ్ము 35 లక్షలు జోడించి చౌటుప్పల్‌లోని మల్కాపురం హరిత పారిశ్రామిక పార్కులో అగ్రిఘర్‌ని ఏర్పాటు చేశా.

**విలువ పెంచుతాం..** పంటలకు విలువ పెరగాలంటే వాటిని వివిధ రూపాల్లోకి మార్చి అమ్ముకోవాలి. మా దగ్గరికొస్తే ధాన్యం, పప్పులు, గింజలు, పండ్లు, కాయలు.. వంటి వాటిని ఎన్నిరకాలుగా మార్చొచ్చో చూపిస్తాం. వారే సొంతంగా ఎలా చేసుకోవచ్చో నేర్పిస్తాం. వాళ్ల ఊళ్లోనే సొంతంగా చేసుకోవడాన్నీ. మధ్యవర్తులు లేకుండా అమ్ముకునే విధానాల్నీ చెబుతాం. పండ్లు, కూరగాయలు నిల్వ ఉంటే కుళ్లిపోతాయని రైతులు తక్కువ రేటుకే అమ్ముతుంటారు. ఆ భయం లేకుండా ఎండబెట్ట నిల్వ చేసే పద్ధతులను నేర్పిస్తాం. ఆసక్తి ఉన్న వారికి సొంత యూనిట్ ఏర్పాటుకు బ్యాంకు రుణం ఎలా పొందాలీ. వ్యాపార ప్రణాళిక వంటివీ సూచిస్తాం. ఉచితంగా వ్యాపార మెలకువలు నేర్పిస్తే విలువుండదని, నామమాత్రపు రుసుము వసూలు చేయాలని నిర్ణయించుకున్నా. మా పరిశ్రమను మోడల్ యూనిట్‌గా మార్చి.. దీని ద్వారా రైతుల ఉత్పత్తులను ఎగుమతి చేయడానికి నా సొంతంగా 'నెయిశా' బ్రాండ్‌ని తీసుకొచ్చా. ఈ పేరుతో సోలార్‌తో డ్రై, రెడీ టు ఈట్, రెడీ టు కుక్ ఉత్పత్తులెన్నో చేస్తున్నాం. మా పరిశ్రమ ద్వారా 30 మందికి ఉపాధి కల్పించడం సంతోషాన్నిస్తుంటుంది. ఇప్పటికే రైతు ఉత్పత్తిదారుల సంఘాలకు శిక్షణ ఇచ్చా. రైతులు లాభాల బాట పట్టాలి. యువతకు ఊళ్లే ఉపాధినివ్వాలన్న లక్ష్యంతో మరిన్ని ప్రాంతాల్లో ఈ తరహా పరిశ్రమలను ఏర్పాటు చేసే పనిలో ఉన్నా. ❑

# గంట నిద్ర తగ్గినా..

**రోజుకి ఒక వ్యక్తికి 8 గంటల నిద్ర అవసరం. దానిలో ఒక్క గంట తగ్గినా శరీరానికి మనం నిద్ర బాకీ పడ్డట్టే! ఏదో ఒక్కసారి అంటే ఎలాగోలా భర్తీ చేయొచ్చు. రోజూ అలాగే సాగుతోంటే.. అనారోగ్యాన్ని కొని తెచ్చుకున్నట్లే అంటున్నారు నిపుణులు.**

- పనిపై అనాసక్తి.. చిన్నవాటికే కోపం.. గమనించారా? నిద్ర సరిపోకపోయినా ఈ సమస్యలొస్తాయి. పనులన్నీ పూర్తవ్వాలంటే ఉదయాన్నే లేవాలి. ఇక నిద్ర ఎలా సరిపోతుంది. అంటారా? ఉదయం తప్పనిసరి అయితే రాత్రి వేళలను మార్చుకోండి. మామూలుగా కంటే కనీసం గంట ముందు నిద్రకు ఉపక్రమించినా బాకీ తగ్గుతుంది కదా!
- మధ్యాహ్న వేళ నిద్ర మంచిదే! రోజంతా బిజీగా గడిపేవారైతే వీలు చూసుకొని కొద్దిసేపు నిద్రపోవడానికి ప్రయత్నించండి. ఇంట్లో ఉండేవారైతే మధ్యాహ్న భోజనమయ్యాక పడుకునే అలవాటుంటే ఆ సమయాన్ని వీలైనంత తగ్గించుకోండి. రాత్రి నిద్రే దేహానికి మేలు. శరీరం తనకు తాను రిపేర్ చేసుకునేదీ ఆ సమయంలోనే కాబట్టి. ఎక్కువ ప్రాధాన్యం దీనికే ఇవ్వండి మధ్యాహ్న నిద్ర మనం కునుకులానే ఉండాలి.



- ఒక్కోరోజు ఒంట్లోంచి జీవమంతా తీసేసినట్లు అలసటగా ఉంటుంది. పక్కమీద నుంచి లేవబుద్ధి అవదు. సరిపడని నిద్రా కొన్నిసార్లు నీరసానికి దారితీస్తుంది. అయినా బలవంతంగా లేస్తుంటాం. రోగనిరోధక శక్తి తగ్గి ఆరోగ్యంపై ప్రభావం పడగలదు. ఆ రోజుకి బాధ్యతలు ఎవరికైనా అప్పగించి నిద్రను భర్తీ చేసుకోండి. శరీరానికి ఉత్సాహం.. కుటుంబసభ్యులకీ ఇంటి బాధ్యత అలవాటు అవుతుంది.
- వారాంతాల్లో ఆలస్యంగా లేవడం.. ఉద్యోగినులకు అలవాటే? మిగతారోజుల్లో కరవైన దాన్ని ఆరోజు భర్తీ చేసుకుంటారు. అంత మాత్రాన శరీరమేమీ పుంజుకోదు. మిగతా రోజుల్లో పోగుపడిన బాకీ అలాగే ఉంటుంది. ఇది పెరగొద్దంటే రోజూ నిర్ణీత సమయానికి నిద్రపోవడం అలవాటు చేసుకోవాలి. ఇన్నిచేసినా కునుకు రావడం లేదు. నిద్ర సరిపోవడం లేదు అనిపిస్తే.. చిన్నవిషయమే అని తేలిగ్గా తీసేయక.. వైద్యులను సంప్రదించడం మేలు. ❑

## చెలి చిట్కా



నల్లదుస్తులపై సబ్బు మరకలు నివారించాలంటే. ఉతికాక వెనిగర్ కలిపిన నీళ్లలో జాడించి ఆరేయాలి.

# సహజ పరిమళాలివి..



ఈ కాలంలో చెమటకు తడిచిన దుస్తులు, మేజోళ్ల వాసనలు ఇబ్బంది పెడుతుంటాయి. వాటిని తొలగించడానికి మార్కెట్లో దొరికే రసాయన ఫ్రెషనర్లను వాడుతుంటాం. బోలెడంత ఖర్చేకాదు. గాఢత ఎక్కువై అనారోగ్యాలనూ తెచ్చిపెడతాయి. వంటింట్లో దొరికే కొన్ని వస్తువులతో ఇంట్లోనే ఎయిర్ ఫ్రెషనర్లను తయారు చేసుకోండిలా...

**కర్పూరం..** నాలుగైదు కర్పూరాలను తీసుకుని మెత్తగా పొడి చేసి సీసాలో వేసి.. దానిలో నాలుగైదు చుక్కల గులాబీనీరు వేసి గిలక్కొట్టండి. దీనికి కాస్త నీళ్ల కలిపి వాసనలు వచ్చే చోట స్ప్రే చేస్తే చాలు. ఇల్లు తాజా సువాసనలతో నిండిపోతుంది.

**అరోమా థెరపీ...** యాంటీ బ్యాక్టీరియల్, ఫంగల్, వైరల్ గుణాలు ఉండే యూకలిప్టస్, నిమ్మ, లావెండర్ నూనెలను తీసుకోండి. మరిగించిన నీటిలో రెండు మూడు చుక్కల నూనెను వేయండి. దాని నుంచే వచ్చే సువాసనలకు గదంతా పరిమళిస్తుంది.

**కాఫీ..** చెడు వాసనలను ఎదర్కొవడానికి కాఫీ మంచి ఆయుధం. కాఫీపొడిని అవెన్‌లో వేడిచేయండి. తర్వాత అవెన్ తలుపు తెరిచి ఉంచితే సరి. ఉల్లి, వెల్లుల్లి, చెత్త దుర్వాసనలు.❑

# అందానికి బియ్యంపిండి

చర్మాకాంతికి బియ్యంపిండి చాలువనని ఆయుర్వేద నిపుణులు అంటున్నారు. రెండు టేబుల్ స్పూన్ల బియ్యం పిండిలో అదే పరిమాణంలో టీ డికాక్షన్, టేబుల్ స్పూన్ తేనె కలిపి ఆ మిశ్రమాన్ని ముఖానికి రాసుకోవాలి. గంట తర్వాత ముఖాన్ని గోరు వెచ్చని నీటితో కడుక్కుకంటే మృత కణాలు తొలగి చర్మం మృదువుగా మారు తుంది.



చల్లటి పాలతో కొంత బియ్యం పొడి కలిపి పేస్టులా చేసి.. ముఖానికి పట్టించాలి. 15 నిమిషాలు అలాగే ఉంచండి. ఆపై చల్లటి నీటితో శుభ్రం చేసుకోండి. వారానికి ఒకసారైనా ఇలా చేస్తే.. ఒకటి లేదా రెండు నెలల తర్వాత చర్మం కాంతివంతం కావడాన్ని గమనించ వచ్చు. ఇలాచేస్తే కంటి కింద నల్లటి వలయాలు తొలగి పోతాయి.

అలాగే ముప్పావు కప్పు గులాబీ నీటిలో పావుకప్పు గ్లిజరిన్, ఒకటేబుల్ స్పూన్ చొప్పున వెనిగర్, తేనె కలిపి సీసాలో బద్ర పరచండి. దీన్ని సన్ స్క్రీన్ లోషన్‌గా ఉపయోగిస్తే మంచి ఫలితం వుంటుంది. టేబుల్‌స్పూన్ పాల పొడిలో, కొద్దిగా కీర దోసరసం, చెంచా పెరుగు కలిపి ముఖానికి రాసుకోవాలి. ఇలా తరచూ చేస్తుంటే చర్మంపై మచ్చలు తొలగిపోతాయి. ❑

# జంతికలు కరకరలాడేలా ..

జంతికలంటే చాలా మందికి ఇష్టం చేస్తుంటే మెత్తగా వస్తాయి. ఒక్కోసారి మరీ వేగిపోయి.. నములుతుంటే నోరు నెప్పెడుతుంది. గుల్లగా, కరకరలాడే జంతికలు రావడానికి చిట్కాలు..

జంతికలు కరకలాడే రావడానికి చాలా పద్ధతులు ఉంటాయి. అందులో ఒక పద్ధతి ఇది. కప్పు బియ్యప్పిండికి.. రెండు కప్పుల సెనగపిండి తీసుకుని ఉండల్లేకుండా జల్లెడ పట్టుకోవాలి. రెండు చెంచాల వెన్నపూసని కాచి వేడిచేసి పిండిలో వేయ్యాలి. జంతికల పిండిని చన్నీళ్లతోకాక గోరువెచ్చని నీళ్లతో కలిపి చూడండి. పిండిని మరీ గట్టిగా, మరీ జారుగా కాకుండా కలపాలి. అలాగే ముద్ద కలిపిన



తర్వాత తడి వస్త్రంతో కప్పేయాలి. ఓ పదిహేను నిమిషాలు ఉంచిన తర్వాతే ఆ పిండిని వాడాలి. అలాగే వేయించేటప్పుడు జంతికలని ఎక్కువ సేపు నూనెలో ఉంచొద్దు. అలా ఉంచితే జంతికలు గట్టిగా ఉంటాయి. రంగుమారగానే జంతికల్ని బయటకు తీసేయాలి. జంతికలు మరీ లావుగా ఉండే గొట్టం నుంచి వేయొద్దు. అవి సరిగా వేగక మెత్తగా ఉంటాయి. పిండిలో చెంచా వాము వేసి చూడండి. చాలా రుచిగా ఉంటాయి. అజీర్తి సమస్యలు రాకుండా ఉంటాయి. ❑

# గాంధారి శాపం



**యుద్ధభూమిలో విగతజీవులై** పడి ఉన్న పుత్రులను, ఇతర కౌరవ వీరులను చూసిన గాంధారి దుఃఖానికి అంతులేకపోయింది. కృష్ణుణ్ణి చూసిరోదిస్తూ కౌరవ పాండవ యుద్ధాన్ని నివారించ లేకపోయావు. న్యాయాన్యాయాలు తెలిసిన సమర్థుడిని అయ్యుండీ మృదుమధుర మాటలతో పనులు చక్కబెట్టలేదు. దుర్యోధనుణ్ణి నాశనం చేయడానికే రాయబారం చేశావు. రాజ్యం బీడువారింది. నువ్వు చేసిన దారుణానికి నీ వైభవమంతా ఎలా నాశనమైపోతుందో చూడు! దాయాదులు వాళ్లలో వైరం పెంచుకుని చనిపోయేట్టు చేశావు. నీ దాయాదులు కూడా ఇలాగే కలహించుకుని నశిస్తారు. సరిగ్గా 36 సంవత్సరాల తర్వాత.. నీ దగ్గర ఎవరూ లేని సమయంలో దిక్కుమాలిన చావు చస్తావు. యాదవ స్త్రీలు భర్తల్ని, బంధువుల్ని పోగొట్టుకొని ఇలాగే కుమిలి కుమిలి ఏడుస్తారు. ఇది సత్యం అంటూ సుదీర్ఘ కాలం పతివ్రతగా గడిపిన పుణ్యఫలం వల్ల కలిగిన తపశక్తితో శపించింది గాంధారి. శ్రీకృష్ణుడు చిరునవ్వుతో యాదవులకు మునీశ్వరులు ఇచ్చిన శాపాన్నే మళ్లీ ఇచ్చావు. ఇదేమీ కొత్తది కాదు. యాదవులకు నాశనమె లాగూ తప్పదు. వాళ్లను దేవతలు కూడా చంపలేరు. కానీ వాళ్లలో వాళ్లు కొట్టుకుని మరణిస్తారని మునులు శాపమిచ్చారు అంటూ శాంతవదనంతోనే వివరించాడు. అటు మునులూ, ఇటు గాంధారీ ఇచ్చిన శాప ఫలితంగా ముసలం పుట్టుకతో యాదవ వంశం అంతమయ్యింది. ❑



ఆధ్యాత్మికం


# అభిప్రాయ భేదాలు సహజం

**భార్యాభర్తలన్నాక ఏదో విషయంలో** ఎప్పుడో ఒకప్పుడు అభిప్రాయ భేదాలు రావడం సహజం. ఒక్కోసారి గట్టిగా గద్దించినట్లు మాట్లాడినా.. అది క్షణికావేశం మాత్రమే. ఆ సందర్భం దాటగానే వాతావరణం మామూలైపోతుంది. అందుకే అది ఆత్మీయ బంధం. ఒకరు లేనిదే రెండోవారు లేనట్టే ఉంటుంది. ఆ ప్రేమ ఇంకిపోకుండా జీవితాంతం కొనసాగాలంటే కొన్ని సూత్రాలు పాటించ మంటున్నారు ఫ్యామిలీ కౌన్సెలర్లు...

**ఆశలు కుదించుకోవాలి..** భాగస్వామి నుంచి అతిగా ఆశిస్తున్నారా? పుట్టిన రోజుకు భారీ కానుక ఇవ్వాలి. దేశవిదేశాలకు పర్యటనకు తీసుకెళ్లాలిలాంటి కోరికలు తీరడంలేదా? అవేమీ దురాశలు కాదు, నిజమే. కానీ సెలవు రీత్యా, ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా ఒక్కోసారి కుదరకపోవచ్చు. అనుకున్నది సాధ్యం కానంతలో నిరాశా నిస్పృహలకు గురికావద్దు. ఇచ్చింది చిరుకానుకైనా అందులో ఉన్న ఆత్మీయతను ఒడిసిపట్టుకోండి. వీలైనంత బడ్జెట్‌లో అవకాశం ఉన్న ప్రాంతానికి వెళ్లి ఆనందంగా గడపండి.

**చిరాకులూ పరాకులూ...** పనులూ బాధ్యతలతో అలసిపోతున్నారా? ఈ భారం మోయలేకపోతున్నానంటూ విసుక్కుంటున్నారా? పైగా మన అశాంతి భాగస్వామి మీదే చూపగలం కానీ పక్కింటి వాళ్ల మీద కాదుగా అనుకుంటున్నారా?! కానీ తరచుగా కోపతాపాలు చూపితే పర్యవసానంగా అవతలి వ్యక్తికీ అసహనం కలుగుతుంది. అప్పుడిక గొడవలూ ఘర్షణలూ తప్పవు. అందుకే నెమ్మదించండి. కోపానికి బదులు మీ బాధను, అంతర్మథనాన్ని వ్యక్తం చేయండి. పనుల్లో సాయం కావాలని అడగండి. చేయూత దొరుకుతుంది. ప్రశాంతత చేకూరుతుంది.

**పెళ్లి తర్వాత ప్రేమ..** భార్యాభర్తలంటే ఒకర్నొకరు నిందించుకోవడం, నిష్టూరాలాడటం ఉంటూనే ఉంటుంది. ప్రేమికులకు మల్లే సరసల్లాపాలు కుదరదులే. అనేవాళ్లూ



ఉన్నారు. కొన్ని జంటల్ని చూస్తే అది నిజమే అనిపించినా వాళ్లనే ఎందుకు ఆదర్శంగా తీసుకోవాలి? పెళ్లయ్యాక ప్రేమెందుకు ఉండదు? పెళ్లి కోసం ఆత్మీయతను తాకట్టు పెట్టాలా ఏంటి? కనుక ఆదేం అసాధ్యం కాదు. అధిపత్యం చెలాయించడం, అవమానించడం, అవహేళన చేయడం అనే మూడు లక్షణాలను వదిలించుకోండి చాలు. ఎంచక్కా అన్యోన్యంగా ఉండొచ్చు. ❑

# జుట్టుకు గోరింటాకు !

**పోషకాహార లోపం, కాలుష్యం, ఒత్తిడి.. వీటన్నింటి ప్రభావం జుట్టుపై పడుతుంది. ఫలితంగా చుండ్రు, జుట్టు పొడిబారడం, రాలడం, నెరవడం, లాంటి సమస్యలు వస్తాయి. వీటిని నియంత్రించాలంటే ఈ ప్రత్యేకమైన పూతలను ప్రయత్నించండి.**

**ఒత్తుగా పెరిగేందుకు..** గోరింటాకుపొడి (హెన్నా) లో కొద్దిగా ఆలవ్‌నూనె కలిపి రాత్రంతా నానబెట్టాలి. మర్నాడు కాస్తంత చక్కెరవేసి తలకు పట్టించాలి. రెండు గంటల తర్వాత కడిగేయాలి. చుండ్రు పోయేందుకు హెన్నాలో కాస్తంత టీపొడి, నీళ్ల పోసి ఏడెనిమిది గంటలపాటు ఉంచాలి. ఆ తర్వాత తలకు రాయాలి. ఇలా చేసే ముందు కొబ్బరినూనె రాసుకుంటే మంచిది.

**నెరపు తగ్గేందుకు..** ఈ సమస్య తగ్గాలంటే.. కాస్తంత గోరింటాకు పొడిలో కొద్దిగా మెంతిపొడి వేసి, కొన్ని నీళ్ల పోసి బాగా కలిపి కాసేపు నానబెట్టాలి. ఆ తర్వాత జుట్టుకు పట్టించి గంటాగి కడిగేయాలి. దీన్ని క్రమం తప్పకుండా వేసుకోవడం వల్ల నెరుపు క్రమంగా తగ్గుతుంది. ❑

## అర్హతే కొలమానంగా సంక్షేమ పథకాలు



కవిటి, జూలై 11 ప్రభాతవార్త

అర్హతే కొలమానంగా రాజకీయాలకతీతంగా సంక్షేమ పథకాలు అందిస్తున్న ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికే చెల్లిందని మాజీ ఎమ్మెల్యే ఇచ్ఛాపురం నియోజకవర్గ సమన్వయకర్తతోపాటు ఎంఎల్‌సి నర్తు రామారావులు అన్నారు. ఈమేరకు మంగళవారంనాడు కవిటి మండల కేంద్రం లోగల కవిటిసచివాలయం-2పరిదిలో జగనన్న సురక్ష కార్యక్రమము జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా విచ్చేసిన పిరియా సాయిరాజుతోపాటు ఎంఎల్‌సి నర్తు రామారావులు మాట్లాడుతూ ప్రతి పేదవాడికి అర్హతగల వ్యక్తులకు తమకు అవసరమైన దృవపత్రాలు ఎటువంటి రుసుము లేకుండా ఎటువంటి కష్టము లేకుండా అందించే కార్యక్రమమే జగనన్న సురక్ష అంటూ తెలిపారు. ఈ అర్హత పత్రాలు ద్వారా మీరు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను పొందవచ్చునని అన్నారు. ఈ కార్యక్రమములో ఎంపిపి కడియాల పద్మప్రకాష్, సర్పంచ్ పూడి లక్ష్మణరావు, ఎఎంసి ఉపాధ్యక్షులు యలమంచి నీలయ్య, జెసిఎస్ మండల అధ్యక్షులు జల్లు యుగంధర్, ఎంపిడిఒ సూర్యనారాయణ, డిటి రామచంద్రరరావు, నేతలు బెందాళం రమణమూర్తి, బర్ల నాగభూషణం, పిన్నింటి జైరామ్, దువ్వు క్రిష్ణారెడ్డిలతోపాటు పలువురు నేతలు పాల్గొన్నారు.

## జనసేన నేత పవన్ కళ్యాణ్‌పై చట్టపరమైన చర్యలు తీసుకోండి

కవిటి, జూలై 11 ప్రభాతవార్త:



జనసేన పార్టీ నేత పవన్ కళ్యాణ్‌పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలంటూ కవిటిమండలానికి చెందిన వందలాదిమంది వాలంంటీర్లు ముక్తకంఠంతో పిలుపునిచ్చారు. ఈమేరకు మంగళవారంనాడు కవిటిమండలకేంద్రంలో పవన్‌కళ్యాణ్ వాలంటీర్లు, ముఖ్యముగా మహిళా వాలంటీర్లుపై చేపట్టిన అనుచిత వాఖ్యలు విడ్డూరంగా ఉన్నాయని మమ్మల్లి కించపరడమేనంటూ వారంతా పవన్‌కళ్యాణ్‌కు వ్యతిరేఖంగా నినాదాలు చేస్తూ పురవీధుల్లో ర్యాలీలు నిర్వహించి అనంతరం కవిటి ఎస్‌ఐ కె రాముకు వినతిపత్రం అందించారు. పవన్‌కళ్యాణ్ మాపై చేసిన వాఖ్యలుపై క్షమాపణ చెప్పాలని మేము ఎప్పుడు మీకు బుద్ధిచెప్పాలో చెప్పగలమని అన్నారు. ఈ కార్యక్రమములో వాలంటీర్ల జిల్లా అధ్యక్షులు కాళీ, మండలంకు చెందిన ప్రతినిధులు, వందలామంది వాలంటీర్లు పాల్గొన్నారు.

## రానున్న ఎన్నికల్లో తెలుదేశం ప్రభుత్వానిదే విజయం



కవిటి, జూలై 11 ప్రభాతవార్త:

రానున్న ఎన్నికల్లో తెలుగుదేశంపార్టీ విజయదుందిబి మోగిస్తుందని ఇచ్ఛాపురంనియోజక వర్గానికి చెందిన పలువురు నేతలు ఘంటాపధం తెలిపారు. ఈమేరకు మంగళవారంనాడు యువగళం నిర్వహించి 2వేల కిలోమీటర్లు పాదయాత్ర చేసిన నారా లోకేష్‌కు సంఘీబావంగా తెలుగుదేశం శ్రేణులు కవిటిపురవీధుల్లో నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించి స్వర్గీయ ఎన్‌టిఆర్ విగ్రహానికి పూలమాలలు వేసారు. అనంతరం కవిటి శ్రీచింతామణి దేవస్థానంలో కేక్‌కట్‌చేసారు. ఈ సందర్భముగా పలువరు వ్యక్తులు మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వంపై ప్రజలు విసుగుచెందారని ఎన్నికలు ఎప్పుడు వచ్చినా తెలుగుదేశం విజయం కాయం అంటూ ఘంటాపధం తెలిపారు. ఈ కార్యక్రమములో మాజీ జెడ్‌పిటిసిలు బెందాళం రమేష్, పొందల క్రిష్ణారావు, ఇచ్ఛాపురం మాజీ ఎంపిపి దక్కత డిల్లీరావులతోపాటు పలువురు నేతలు పాల్గొన్నారు.

## కిడ్నీ బాధితురాలకు ఎస్‌జిఎఫ్ అండ

కవిటి, జూలై 11 ప్రభాతవార్త:



కిడ్నీ బాధితురాలకు అండగా నిలిచారు ఎస్‌జిఎఫ్ ప్రతినిధులు. ఈమేరకు మంగళవారంనాడు కవిటిమండలం ఎర్రగోవిందపుట్టుగ గ్రామానికి చెందిన కన్ను కురమ్మ అనే కిడ్నీ బాదితురాలకు మందుల ఖర్చుల నిమిత్తమై 6వేల రూపాయిల ఆర్థిక సహకారం అందించి ఆదుకున్నారు. మరిన్ని సేవసంస్థలు ముందుకు వచ్చి ఈ కుటుంబాన్ని కురమ్మను ఆదుకోవాలని ఎస్‌జిఎఫ్ ప్రతినిధులు కోరారు.

## సంక్షేమ పథకాల సమస్యలకు సత్వర పరిష్కారం జగనన్న సురక్ష

### ఎమ్మెల్యే రెడ్డి శాంతి



కొత్తూరు, జూలై 11 ప్రభాతవార్త

సంక్షేమ పథకాల్లోని పలు సమస్యలకు సత్వర పరిష్కారం చూపేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన ఎంతో ప్రతిష్టాత్మక కార్యక్రమం జగనన్న సురక్ష అని ఎమ్మెల్యే రెడ్డి శాంతి అన్నారు. మంగళవారం మండలంలోని సిరుసువాడ, బలద గ్రామాల్లో జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమాల్లో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అర్హులై ఉండి ఏ కారణం చేతనైనా ఇంకా ఎవరైనా మిగిలిపోతే వారికి కూడా సంక్షేమ పథకాలు అందాలన్న మహోన్నత లక్ష్యంతో సంక్షేమ పథకాలు ప్రజా సమస్యలు సంతృప్తస్థాయిలో పరిష్కారమే లక్ష్యంగా జగనన్న ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని తీసుకు వచ్చిందన్నారు. కుల, మత, వర్గ పార్టీలకు అతీతంగా లంచాలకు వివక్షకు తావు లేకుండా నూటికి నూరు శాతం సంతృప్తి స్థాయిలో పారదర్శకంగా సంక్షేమ ఫలాలు అందించాలన్నదే కార్యక్రమ ప్రధాన ఉద్దేశ్యంగా ఎమ్మెల్యే రెడ్డి శాంతి అభివర్ణించారు. రెండు చోట్ల సుమారు 600 మంది లబ్ధిదారులకు పైగా సర్టిఫికేట్లను ఆమె చేతుల మీదుగా అందజేశారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే రెడ్డి శాంతి వెంట కొత్తూరు మండల వైకాపా అధ్యక్షులు ఎస్.ప్రసాదరావు, పిఎసిఎస్ అధ్యక్షులు సిహెచ్.సూర్యనారాయణ, కొత్తూరు ఎంపీటీసీ ప్రతినిధి జి.ఆనందరావు, జిల్లా వైకాపా ప్రధాన కార్యదర్శి బి.శ్రీనివాసరావు, బలద సర్పంచ్ ఎస్.భారతి, కొత్తూరు జెడ్పీటీసీ కె.భాగ్యవతి, కె.త్రినాధరావు, పారాపురం ఎంపీటీసీ వి.లక్ష్మీనారాయణ, సర్పంచ్ కె.రత్నం, కురిగాం సర్పంచ్ ఎస్.అశోక్‌కుమార్, ఎన్.వైకుంఠరావు, పంకజ్‌దాస్, బమ్మిడి మాజీ సర్పంచ్ బి.రామకృష్ణ, స్థానిక ఎంపీడీఓ ఎం.పావని, తహశీల్దార్ ఎం.చక్రవర్తి, ఈఓపిఆర్‌డి కె.కృష్ణారావు, సచివాలయ సిబ్బంది, గ్రామ వాలంటీర్లు, గ్రామస్తులు, మహిళలు పాల్గొన్నారు.

## పేకాట శిబిరంపై దాడి: ఆరుగురు అరెస్ట్

సంతబొమ్మాళి, జూలై 11 ప్రభాతవార్త

పేకాట శిబిరంపై దాడి చేసి ఆరుగురిని అరెస్ట్ చేసినట్లు నౌపడ పోలీసులు తెలిపారు. మంగళవారం జరిగిన ఈ ఘటన మండలంలో విష్ణుచక్ర గ్రామ సమీపంలో కొబ్బరి తోటల్లో చోటు చేసుకుంది. ఎస్సై కిషోర్‌వర్మ తెలిపిన వివరాల ప్రకారం విష్ణు చక్ర గ్రామ సమీపంలో పేకాట శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు పోలీసులకు సమాచారం అందింది. ఈ మేరకు దాడి చేసి ఆరుగురిని అరెస్ట్ చేసి వారి నుంచి రూ.14490 స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.

## యువగళం సంఘీభావ పాదయాత్రలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కలమట

మెళియాపుట్టి, జూలై 11 ప్రభాతవార్త



తెలుగుదేశం ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన యువగళం పాదయాత్ర 2వేల కిలోమీటర్ల మైలురాయిని దాటడంతో పాత పట్నం నియోజకవర్గం మెళియాపుట్టి మండలం మారేడుకోట గ్రామ పంచాయతీ పరిధిలో గల కొత్త మారేడుకోట, పాత మారేడుకోట, సవరపోలూరు, నాయుడుపోలూరు, చీడిపాలెం గ్రామాల్లో యువగళం సంఘీభావ పాదయాత్రలో మెళియాపుట్టి మండల తెదేపా నాయకులతో కలిసి పాల్గొని తదుపరి భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా గ్రామ ప్రజలకు మినీ మేనిఫెస్టోని పాతపట్నం మాజీ శాసనసభ్యులు కలమట వెంకటరమణమూర్తి తెలిపారు. కార్యక్రమంలో మండల నాయకులు, క్లస్టర్ ఇన్‌చార్జ్‌లు, యూనిట్ ఇన్‌చార్జ్‌లు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## గంగువాడలో జగనన్న సురక్షలో ఎమ్మెల్యే రెడ్డి శాంతి



పాతపట్నం, జూలై 11 ప్రభాతవార్త

మండలం గంగువాడ గ్రామంలో జగనన్న సురక్ష కార్యక్రమం సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాతపట్నం శాసనసభ్యురాలు రెడ్డి శాంతి పాల్గొని గంగువాడ సచివాలయ పరిధిలో గల ప్రజలు సమస్యలపై చర్చించారు. వారికి అవసరమైన ధృవపత్రాలను అందజేశారు. మండల ప్రత్యేకాధికారి మంచు కరుణాకరరావు, ఎంపీపీ దొర సావిత్రమ్మ, మండల సచివాలయ కన్వీనర్ ఏనుగుతల సూర్యం, ఎఎంసి చైర్మన్ కొండాల అర్జునరావు, జిల్లా ఆదివాసి సంఘ అధ్యక్షుడు గురాడి అప్పన్న, సర్పంచ్‌లు పనుకు మోహనరావు, రంజిత్, ఢిల్లేశ్వరరావు, మండల ఈఓఆర్‌డి నరసింహ ప్రసాద్‌పండా, సచిఆవలయం సిబ్బంది, కన్వీనర్లు, గృహసారధులు, వాలంటీర్లు, కార్యకర్తలు, అభిమానులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## కదం తొక్కిన వాలంటీర్లు

### -ర్యాలీగా వెళ్లి నిరసన వ్యక్తం చేసిన వాలంటీర్లు

ఆముదాలవలస, జూలై 11 ప్రభాతవార్త



గ్రామ వాలంటీర్లు వ్యవస్థపై సినీ నటుడు పవన్ కళ్యాణ్ చేసిన అభ్యంతరకరమైన వ్యాఖ్యలపై తక్షణమే భేష రుతుగా క్షమాపణ చెప్పాలని గ్రామ వాలంటీర్లు డిమాండ్ చేశారు. ఆముదాలవలనకు చెందిన మూడు మండలాల వాలంటీర్లు పవన్‌కళ్యాణ్ చేసిన ఆరోపణలను తీవ్రంగా ఖండించారు. జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్‌కళ్యాణ్ ఆదివారం ఏలూరులో నిర్వహించిన సభలో వాలంటీర్లపై చేసిన అనుచిత వ్యాఖ్యలకు తీవ్ర నిరసనలు వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వాలంటీర్లను ఉద్దేశించి వైసీపీ యువనేత తమ్మినేని వెంకట చిరంజీవినాగ్ మాట్లాడారు. నిస్వార్థంగా పని చేస్తున్న వాలంటీర్లపై పవన్ వ్యాఖ్యలు బాధాకరమన్నారు. వాలంటీర్లు తమ నిస్వార్థ సేవలతో ప్రజల మనసు గెల్చుకున్నారని పేర్కొన్నారు. కోవిడ్ సమయంలో ప్రతి ఇంటి తలుపు తట్టి సేవలను అందించారని ఇటువంటివారిపై హ్యూమన్ ట్రాఫికింగ్ చేస్తున్నారని అనడం సరి కాదని అన్నారు. ఇళ్లలో యువతులు, ఆడవారి గురించి సమాచారం ఇస్తున్నారా అని ధ్వజమెత్తారు. వాలంటీర్లుకు వెంటనే క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. వాలంటీర్ వ్యవస్థని రద్దు చేస్తామని చెప్పే ధైర్యం పవన్‌కు ఉందా అని ఆయన ప్రశ్నించారు. వాలంటీర్‌ను దెబ్బతీయడానికే పవన్ ఇలాంటి చౌకబారు ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. మహిళను రెడ్ లైట్ ఏరియాకు అమ్మేస్తున్నారని మాట్లాడవచ్చా అని ప్రశ్నించారు. ఈమేరకు వలంటీర్లు పవన్ దిష్టిబొమ్మ దహనం చేశారు. తమపై నిరాధార ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. పేదల కోసం నిస్వార్థంగా సేవ చేస్తున్న వాలంటీర్ల సేవలు కనిపించడం లేదా అని ప్రశ్నించారు. ఈ వ్యవస్థను నిర్వీర్యం చేయాలని చూస్తున్నారి ఆగ్రహిస్తూ తక్షణమే తమకు పవన్ క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆముదాలవలస మార్కెట్‌లో ర్యాలీ నిర్వహించి పలు నినాదాలు చేశారు. మార్కెట్ నడుమ మానవహారంగా చేరి పవన్‌కళ్యాణ్ చేసిన వ్యాఖ్యలను వెంటనే ఉపసంహరించుకోవాలని అదే విధంగా క్షమాపణ చెప్పాలని వాలంటీర్లు కోరారు. ఈ కార్యక్రమంలో తొగరాం సర్పంచ్ తమ్మినేని వాణి సీతారాం, పిఎసిఎస్ అధ్యక్షులు గురుగుపల్లి శ్రీనివాసరావు, వైస్ ఎంపీపీ బుడుమూరు సూర్యారావు, జెకె వెంకటబాబు, కూటికుప్పల సన్యాసిరావు, పొన్నాడ చిన్నారావు, మామిడి రమేష్‌కుమార్, గొంటి కృష్ణ, బొడ్డేపల్లి నిరంజన్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

## యుసిసిపై అవగాహన కార్యక్రమం

నందిగాం, జూలై 11 ప్రభాతవార్త



టెక్కలి ఐతం కాలేజీలో టెక్కలి మండల విద్యాశాఖాధికారి తులసిరెడ్డి ఆధ్వర్యంలో జిల్లాస్థాయిలో వివిధ మండలాల ప్రభుత్వ ఉపాధ్యాయుల శిక్షణ తరగతులు నిర్వహిస్తున్న సందర్భంలో వెయ్యి మంది ఉపాధ్యాయులకు ప్రధాని నరేంద్రమోదీ దేశ ప్రజల ఔన్నత్యానికి ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టనున్న యుసిసి బిల్‌పై డాక్టర్ హనుమంతు ఉదయ్‌భాస్కర్, టెక్కలి నియోజకవర్గం బిజెపి నాయకులు యుసిసిపై అవగాహన కార్యక్రమం చేపట్టి టోల్‌ఫ్రీ నెంబర్‌కు కాల్ చేయించి ఏకీకృత చట్టం కోసం వారి వారి ఆమోదం తెలియజేసే కార్యక్రమం చేపట్టారు. ఎంఇఒ తులసిరెడ్డికి వాసు మాస్టారుకు ఉదయ్‌భాస్కర్ కృతజ్ఞతలు తెలిపారు.

## ఒకే వృత్తి కలిగిన కులానికి ఒకే కేటగిరి కల్పించాలి

సోంపేట, జూలై 11 ప్రభాతవార్త



భారత రాజ్యాంగం బీసీ ప్రజలకు ఇచ్చిన హక్కులను ప్రభుత్వాలు, అధికారులు అమలు జరపడంలో నిర్లక్ష్యం వహిస్తున్నాయని ఆలిండియా బీసీ సంఘం వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బీన ఢిల్లీరావు అన్నారు. మంగళవారం సోంపేట పట్టణంలో దుర్గమ్మ ఆలయం ప్రాంగణంలో ఏర్పాటు చేసిన బీసీ నాయకుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్రంలో కొన్ని జాతులకు రిజర్వేషన్ పరంగా కొన్ని ఇబ్బందులు ఉన్నవి. ఒకే వృత్తి కలిగి మూడు నాలుగు జాతులు బీసీ ఎగా గుర్తింపు పొందినప్పుడు అదే వృత్థి కలిగిన కొన్ని కులాలకు రాష్ట్రమంతా ఒక కులానికి బీసీఏగా గుర్తింపు ఉన్నప్పటికీ అదే వృత్తి కలిగిన ఇంకో కులానికి బీసీ బీగా గుర్తిస్తున్నారు. ఇలాంటి తేడాలు చాలా వరకుఉన్నవి. ఇలాంటి తేడాలను గుర్తించి దేశంలో ఒకే వృత్తి కలిగిన కులాలను ఒకే కేటగిరి కింద గుర్తించాల్సిన ఆవశ్యకత ఉందని ఈ తేడాలను నేషనల్ బీసీ సంఘం అధ్యక్షులు ఆర్.కృష్ణయ్య దృష్టికి తీసుకు వెళ్లడం జరుగుతుందని తన ద్వారా ఈ ప్రతిపాదనలను రూపకల్పనలోకి తెచ్చే విధంగా పోరాటాలు ఉంటాయని తెలిపారు. ఈ సందర్భంగా బారువ పట్టణానికి చెందిన ఈరోతు శ్రీనివాసరావును మండల కార్యదర్శిగా నియమిస్తూ ఆయన నియామకం పట్ల సంఘ అధ్యక్షుడు గజ్జి ఢిల్లీరావు యాదవ్, కార్యదర్శి దుమ్ము మోహనరావు, ఇచ్ఛాపురం నియోజకవర్గం కార్యదర్శి పిన్నింటి జోగారావు యాదవ్ హర్షం వ్యక్తపరిచారు. ఈ సమావేశంలో బీసీ సంఘం నాయకులు పైడి పట్టాభి రామారావు, పిట్ట హేమ సుందరరావు, ఇంటివెనుక లోకనాథం, బీన అశోక్, మామిడిబత్తుల రంజిత్‌కుమార్, సంధి లోకనాథం, తదితరులు పాల్గొన్నారు.

## జగనన్నది పేదల ప్రభుత్వం : తిలక్

నందిగాం, జూలై 11 ప్రభాతవార్త



ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పాలన పేదల కోసమే కొనసాగుతుందని ఇది పేదల ప్రభుత్వమని రాష్ట్ర కళింగ కార్పోరేషన్ చైర్మన్ పేరాడ తిలక్ అన్నారు. మంగళవారం రధజన బొడ్డపాడు గ్రామంలో సర్పంచ్ బొడ్డపాటి తిరుపతిరావు అధ్యక్షతన జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమంలో తిలక్ పాల్గొని మాట్లాడారు. జగన్మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత ఈ నాలుగేళ్లలో రాజకీయాలకతీతంగా కుల, మతాలకు అతీతంగా అవినీతి రహితంగా మధ్యవర్తిత్వం లేకుండా కేవలం పేదరికమే ప్రామాణికంగా అన్ని సంక్షేమ పథకాలు అర్హులకు అందించి పేద ప్రజల మనసుల్లో జగన్మోహన్‌రెడ్డి చిరస్థాయిగా నిలిచిపోయారని అన్నారు. అన్ని వర్గాల సంక్షేమంతో పాటు నిరుపేదలు ఆర్థికంగా అభివృద్ధి చెందుతున్నారని అన్నారు. నందిగాం ఎంపీపీ నడుపూరు శ్రీరామ్మూర్తి మాట్లాడుతూ జగనన్న సురక్ష కార్యక్రమంలో నిరుపేదలకు న్యాయం చేయడం జరుగుతుందని, అర్హులైన అందరికీ సంక్షేమ పథకాలు అందించడం జరుగుతుందని అర్హులైన అందరికీ సంక్షేమ పథకాలు అందించడం జరుగుతుందని ఈ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని కోరారు. అనంతరం 11 రకాల సర్టిఫికేట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు బార్నాన బాలకృష్ణ, సైలాడ లవన్న ఎంపీడీఓ శివప్రసాద్, డిప్యూటీ తహశీల్దార్ భాగ్యలక్ష్మి, మండల పరిషత్ ప్రత్యేక ఆహ్వానితులు చిన్న జోగారావుయాదవ్, వైస్ ఎంపీపీ ప్రతినిధి ఆర్.కూర్మారావు, మాజీ జెడ్పీటిసి కింతల ధర్మారావు, మండల జెసిఎస్ కన్వీనర్ జద్యాడ జయరాం, రాంపురం పంచాయతీ ఇన్‌చార్జ్ తిర్లంగి వెంకటరావు, సుభద్రాపురం సర్పంచ్ బోరుభద్ర సోమేశ్వరరావు, వ్యవసాయశాఖ అధికారి శ్రీకాంత్‌వర్మ, పలువురు మండలస్థాయి అధికారులు, సచివాలయ సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు.

## అర్హులందరికీ సంక్షేమం

కోటబొమ్మాళి, జూలై 11 ప్రభాతవార్త



అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి సంక్షేమం అందించడమే ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి లక్ష్యమని దాంట్లో భాగంగా జగనన్న సురక్ష కార్యక్రమం ప్రవేశపెట్టడం జరిగిందని టెక్కలి నియోజకవర్గం సమన్వయకర్త దువ్వాడ వాణి అన్నారు. మంగళవారం కోటబొమ్మాళి సచివాలయం వద్ద కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 11 రకాల వివిధ ధృవపత్రాలు లబ్ధిదారులకు ఉచితంగా అందించడం జరుగుతుందన్నారు. సచివాలయంకు వచ్చి సమస్యలు చెప్పుకోలేని వారు ఇంకా ఉన్నారేమోనని గ్రహించి ప్రజలకు ఎంతో మరింత చేరువ చేయాలన్న ధ్యేయంతో ప్రతిష్టాత్మకంగా ఈ కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. లబ్ధిదారులకు వివిధ ధృవపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు దుక్క రోజా రామకృష్ణారెడ్డి, సర్పంచ్ కాళ్ల సంజీవరావు, ఉపసర్పంచ్ అనపాన బాలకృష్ణ, డబ్బీరు ప్రదీప్, మండల ప్రత్యేకాధికారి డాక్టర్ మందలోకనాధం, తహశీల్దార్ జామి ఈశ్వరమ్మ, ఎంపిడిఒ కె.ఫణేంద్రకుమార్, సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు, లబ్ధిదారులు పాల్గొన్నవారిలో ఉన్నారు.

శ్రీకాకుళం వార్త 25 Glorious years



## మూలపేట పోర్టుపై దువ్వాడ సోదరులు పెత్తనం మాకొద్దు

### -విజయసాయిరెడ్డి, సజ్జలకు ఫిర్యాదు చేసిన మూలపేట సర్పంచ్





సంతబొమ్మాళి, జూలై 11 ప్రభాతవార్త

సంతబొమ్మాళి మండలం మూలపేటలో నిర్మితమవుతున్న గ్రీన్‌ఫీల్డ్ పోర్ట్ పనుల్లో ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ పెత్తనం ఏంటని స్థానిక సర్పంచ్ జీరు బాబూరావు రాజ్య సభ్యులు విజయసాయిరెడ్డికి, రాష్ట్ర మంత్రికి సజ్జల రామకృష్ణారెడ్డికి లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. ప్రభుత్వం కోరిన మేరకు మేము చేసిన త్యాగాలకు ఇదేనా మాకు ఇచ్చే గౌరవమని ఆయన ప్రశ్నించారు. పోర్ట్‌కు భూసమీకరణ జరుగుతున్న సమయంలో స్థానికులకు ఉద్యోగాలు కల్పిస్తామని, స్థానికులకే కాంట్రాక్ట్ పనులు అప్పగిస్తామని ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ మభ్యపెట్టి తమ గొంతు కోశారని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు దువ్వాడ శ్రీనివాస్ సోదరుల పెత్తనంపై గ్రామస్తులకు కనీసం సమాధానం చెప్పుకోలేని పరిస్థితుల్లో ఉన్నామని జీరు బాబూరావు ఆవేదన వ్యక్తం చేశారు. మూలపేట గ్రీన్‌ఫీల్డ్ పోర్ట్ కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిపై అపారమైన నమ్మకంతో ఈ ప్రాంత రైతులు, ప్రజలు త్యాగాలు చేశారని గుర్తు చేశారు. వారి త్యాగాలకు విలువ లేకుండా పోర్టు మొదటి దశలోనే నిర్వాసితులకు తీవ్ర అన్యాయం జరుగుతుందని వినతిపత్రంలో పేర్కొన్నారు. పిడిఎఫ్ గ్రాంట్ కింద నష్టపరిహారం అందుతాయని ప్రజలను ఒప్పించి పోర్టు కోసం ప్రభుత్వం నిర్ణయానికి ఎటువంటి అడ్డంకులు కనిపించకుండా సహకరించామని తెలిపారు. ఇప్పుడు చాలా మందికి పిడిఎఫ్ గ్రాండ్ అందలేదని, కనీసం యువతకు ఉపాధి అవకాశాలు కల్పించలేదని కాంట్రాక్ట్ వర్క్ సైతం తమకు ఇవ్వడం లేదని ఆదేవన వ్యక్తం చేస్తూ వీటి కోసం పెత్తందారులు చుట్టూ తిరగాల్సి వస్తుందని ఇదెక్కడి న్యాయమని ప్రశ్నించారు. ఉద్యోగాలు కాంట్రాక్ట్ పనులు అన్ని కూడా దువ్వాడ సోదరులే తీసుకుంటున్నారని మరి మాకు ఎక్కడ విలువ అంటూ ఆవేదన వ్యక్తం చేశారు. సత్వరమే చర్యలు చేపట్టకపోతే ప్రజలు తిరగబడే అవకాశాలు ఉన్నాయని తెల్పగా దీనిపై విజయసాయిరెడ్డి, మంత్రి సజ్జల రామకృష్ణారెడ్డి స్పందించి చర్యలు చేపడతామని భరోసా కల్పించినట్లు సర్పంచ్ జీరు బాబూరావు తెలిపారు.

## చేసిన సేవలే గుర్తింపునిస్తాయి



సంతబొమ్మాళి, జూలై 11 ప్రభాతవార్త

ఉద్యోగులు పని చేసిన కాలంలో చేసిన సేవలే వారికి గుర్తింపు నిస్తాయని ప్రధానోపాధ్యాయులు పి.రామకృష్ణారావు అన్నారు. మండలంలోని బోరుభద్ర ఉన్నత పాఠశాలలో ఇంత వరకు సేవలు అందించి బదిలీ మీద వెళ్లిన ప్రధానోపాధ్యాయులు తంగి వెంకటరమణమూర్తి, ఉపాధ్యాయులు పి.తిరుపతిరావు, బి.తాతారావు, బి.లక్ష్మణరావు, చమళ్ల కృష్ణారావు, పి.ఎర్రయ్య, బి.శాంతారావు, పి.అప్పలరాజులను ఉపాధ్యాయులు, విద్యార్థులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ ఉపాధ్యాయులు బాధ్యతాయుతంగా పిల్లల విద్యాభివృద్ధికి కృషి చేస్తే సమాజ మన్ననలు పొందగలరని అన్నారు. పాఠశాలను మౌళిక సౌకర్యాలు పరవరంగా, విద్యాపరంగా అభివృద్ధి చేయడంలో బదిలీ మీద వెళ్లిన ఉపాధ్యాయుల కృషిని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు పి.రామకృష్ణ, టి.వి.రమణమూర్తి, ఉపాధ్యాయులు టి.లోకేశ్వరరావు, డి.ఉమాశంకర్, ఎ.వెంకటరెడ్డి, కె.త్రినాధరావు, బాడాన రాజు, డి.ఉమాదేవి, కె.రమణమ్మ, టి.విజయలక్ష్మి, బి.నాగమణి, కె.తవిటిరెడ్డి, రజిని, జగదాంబ, బి.శ్రీనివాసరావు, పి.తిరుమతిరావు, ఎ.శంకరరావు, కమలకుమారి, గోపాలరెడ్డి, సుశీలాదేవి, కృష్ణారావు పాల్గొన్నారు.

## భగవద్గీత బోధించిన శ్రీకృష్ణుడే జగద్గురువు

నరసన్నపేట, జూలై 11 ప్రభాతవార్త



ఆషాడమాసం గురుపౌర్ణమిని పురస్కరించుకుని మంగళవారం నరసన్నపేట మండలంలోని పోతయ్యవలస గ్రామంలో త్రైత సిద్ధాంత భగవద్గీత ప్రచార కార్యక్రమం నిర్వహించారు. దేవుడే మనిషిగా జన్మిస్తే ఆయనను మాత్రమే గురువు అని అనాలని, ఆషాడ మాసంలో చంద్రుడు గుండ్రంగా పెద్దగా ఉండుట వలన గురుపౌర్ణమిగా నిర్ణయించి సాక్షాత్తు శ్రీకృష్ణుడుని జగద్గురువుగా భావించి గురుపూజ చేయాలని ప్రచారం చేశారు. త్రైత సిద్ధాంత ఆదికర్త శ్రీఆచార్య ప్రబోదానంద యోగీశ్వరుల వారు త్రైత భగవద్గీతలో శ్రీకృష్ణుని నిజ భావంను పొందుపరిచారని, శ్రీకృష్ణుడే జగద్గురువు అని నిరూపించారని అన్నారు. కాబట్టి ప్రతి మనిషి త్రైత సిద్ధాంత భగవద్గీత చదివి గురుపౌర్ణమి రోజున శ్రీకృష్ణ పరమాత్మనే గురువుగా పూజించాలని తెలిపారు. కార్యక్రమంలో త్రైత సిద్ధాంతం ప్రబోధ సేవాసమితి ఇందు జ్ఞాన వేదిక తలసముద్రం కమిటీ అధ్యక్షులు, సభ్యులు శ్రీనివాస్, శివ, నాగరాజు, అఖిల్, రాము, సాయి, రాజారావు, మంజు, మౌనిక, తేజమ్మ, భాగ్యలక్ష్మి తదితరులు ప్రచారంలో పాల్గొన్నారు.

## మూలపేట తీరానానికి కొట్టుకొచ్చిన మృదేహం

సంతబొమ్మాళి, జూలై 11 ప్రభాతవార్త



సంతబొమ్మాళి మండలం మూలపేట సముద్రతీరానికి మంగళవారం ఉదయం ఒక మృతదేహం కొట్టుకొచ్చింది. స్థానికులు మృదేహన్ని గుర్తించి నౌపడ పోలీసులకు సమాచారం అందించారు. ఈ మేరకు పోలీసులు సంఘటనా స్థలానికి వెళ్లి పరిశీలించారు. గార మండలం బందరువానిపేట సముద్రతీరంలో రెండు రోజుల క్రితం వేటకు వెళ్లి పడవ బోల్తా పడిన ఘటనలో మరో వ్యక్తి మృతదేహం మూలపేట తీరానికి కొట్టుకు వచ్చినట్లు మెరైన్ పోలీసులు గుర్తించారు. మృతుడు బందరువానిపేటకు చెందిన గుంటు గణపతిరావుగా గుర్తించి కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. ఇంతకు ముందు బందరువానిపేట గ్రామానికి చెందిన పుక్కళ్ల లక్ష్మయ్య మృతదేహం సంతబొమ్మాళి మండలం చెరువుగట్టువానిపేట సముద్రతీరానికి సోమవారం కొట్టుకొచ్చిన విషయం తెల్సిందే. దీంతో పడవ బోల్తా పడిన ప్రమాదంలో మృతి చెందిన ఇద్దరు వ్యక్తుల మృతదేహాలు లభ్యమయ్యాయి. దీనిపై నౌపడ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## నాణ్యమైన పశుగ్రాసాలు పండించి అధిక పాల ఉత్పత్తి సాధించవచ్చు

కోటబొమ్మాళి, జూలై 11 ప్రభాతవార్త



నాణ్యమైన పశుగ్రాసాలు పండించి శాస్త్రీయ పద్ధతుల్లో పశువులకు మెపినట్లయితే అధిక పాల ఉత్పత్తులు సాధించవచ్చునని పశుసంవర్ధకశాఖ సహాయ సంచాలకులు డాక్టర్ మంద లోకనాధం అన్నారు. పశుగ్రాస వారోత్సవాల్లో భాగంగా మంగళవారం పాడిరైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పశుగ్రాసాలు సులభంగా జీర్ణమవుతాయని, కాల్షియం, భాస్వరం వంటి ఖనిజ లవణాలు మరియు ఎడిఇ వంటి విటమిన్‌లు మెండుగా ఉంటాయన్నారు. అలాగే మాంసకృత్తులు, పిండి పదార్థాలు, కొవ్వు పదార్థాలు లభ్యమవుతాయని ఆయన అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో నిమ్మాడ పశువైద్యాధికారి డాక్టర్ కె.వెంకటేష్, సిబ్బంది శాంతారావు, తదితరులు ఉన్నారు.

## శ్రేయకు ప్రత్యేక జ్యూరీ అవార్డు



పాతపట్నం, జూలై 11 ప్రభాతవార్త

పాతపట్నం హౌసింగ్ బోర్డ్‌కు చెందిన జాతీయ అవార్డు గ్రహీత శ్రేయమిశ్రాకు ప్రత్యేక జ్యూరీ అవార్డు వరించింది. విశాఖపట్నంకు చెందిన నాట్య రవళి మ్యూజిక్ అండ్ డాన్స్ అకాడమీ, ఆంధ్రా యూనివర్శిటీ సంగీత నృత్య విభాగం వారు సంయుక్తంగా నిర్వహించిన అఖిల భారత సంగీత నృత్య పోటీల్లో శ్రేయమిశ్రా ప్రదర్శించిన కూచిపూడి ప్లేట్ డాన్స్‌కు ప్రత్యేక జ్యూరీ అవార్డును అందుకున్నారు. విశాఖపటనంలోని ఆంధ్రా యూనివర్శిటీ అంబేద్కర్ అసెంబ్లీ హాల్‌లో జూలై 7, 8, 9 తేదీల్లో నిర్వహించిన ఈ పోటీల్లో ఒడిశా, మధ్యప్రదేశ్, చత్తీస్‌ఘడ్, తెలంగాణ, తమిళనాడు రాష్ట్రాల నుంచి వచ్చిన నృత్య కళాకారులు కూచిపూడి, భరతనాట్యం, జానపదం, ఒడిస్సి, పోటీల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేఇసన సెంచూరియన్ యూనివర్శిటీ ఛాన్సలర్ బిఎస్ఎన్‌రాజు ముఖ్యఅతిథిగా పాల్గొని శాస్త్రీయ నృత్యం వలన మానసిక ఉల్లాసంతో పాటు ఆరోగ్యం లభిస్తుందని అన్నారు. వ్యాఖ్యాతగా నిర్వహించిన రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ ప్రాచీన నృత్య సంగీతాలను కాపాడేందుకు అందరూ కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆంధ్ర యూనివర్శిటీ సంగీత నృత్య విభాగం అధిపతి ప్రొఫెసర్ అనురాధ, ప్రొఫెసర్ సులేమాన్, మహమ్మద్ ఖాన్‌లు పాల్గొన్నారు. నాట్య రవళి వ్యవస్థాపకుడు మహేష్‌బాబు ఆధ్వర్యంలో జరిగిన ఈ జాతీయ స్థాయి నృత్య పోటీలకు నటరాజ్ పరమేశ్వరన్, విజయవాణి న్యాయనిర్ణేతలుగా వ్యవహరించారు.




Printed and Published by Giresh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 1 -187, Kushalpuram, Srikakulam Dist. PIN: 532005 Ph. 270684, 271144, 9848387562 Fax : 08942-271146, RNI No. AP TEL/2004/13708 Editor :*Damerla Sai Baba *Responsible for selection of News under the PRB Act. Regd.: No.J/RNP/VM111 Air Surcharge: Delhi : 40 Ps.